Reffered Journal &
Peer Reviewed Journals

RNI No.
APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Web : www.bhavaveena.com

Vol : 23 Issue No. 04 Monthly April 2026 ISSN No. 2456-4702 Rs. : 15/-



హేతువాది

## కొండవీటి వెంకట కవి

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# భావవీణ

(కళలు - సాహిత్య - సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. : 2456-4702 | RNI No. : APTEL/2003/12253



# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522 034.
Mail : bhavaveena2024@gmail.com
Cell : 99499 29674, 79890 88274.

**BHAVAVEENA**
(SPECIAL MAGAZINE)
Journal - Arts, Literature, Culture and Language Study

Reffered Journal & Peer Reviewed Journals
ISSN No. : 2456-4702
RNI No. : APTEL/2003/12253

| | | |
|---|---|---|
| ముద్రణ | : | **ఏప్రియల్ - 2026** |
| ప్రతులు | : | **500** |
| వెల | : | **రూ. 15/-** |
| కాపీలకు | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| గమనిక | : | **ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - సంపాదకవర్గం.** |
| ఎడిటోరియల్ చిరునామా | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | **తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్ గుంటూరు జిల్లా, సెల్ : 94 94 660 509.** |




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

***Founder :***

Kolla Sri Krishnarao (Late)

***E-mail :***

bhavaveena2024@gmail.com

7989781963
9949929674
7989088274

# 135-14-716, Dwaraka Nagar,
12th Lane, Nagaralu, Guntur - 522034.

**Vol. 23 - Issue. 04 - April 2026 - Reffered Journal & Peer Reviewed Journals - Rs. : 15/-**
**| ISSN No. : 2456-4702 | RNI No. : APTEL/2003/12253 |**



## EDITORIAL BOARD

*Honourable Editor*
**Dr. PITTA SANTHI**
*M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),Ph.D.*

*Chief Editor*
**Dr. PAYARDA NAGAIAH**
*M.A.(Tel), M.A(Pol-Sci).,M.Ed.,Ph.D.*
# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

## ADVISORY COMMITTEE

1. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Former Vice Chancellor,
Dravidian University, Kuppam, A.P.

2. **Prof. G. Yohan Babu,** (Rtd.) M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.

3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.

4. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Hyderabad Central University, Hydetabad, Telangana.

5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil
(Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics
and Transalation Studies, Universityof Heidelberg, Germany.

6. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San).,
M.A (Ling)., PhD.
HOD, Dept. of Telugu
Sri A.S.N.M. Govt. Degree College,
Palakollu, West Godavari Dist., A.P.

7. **Prof. T. Rama Prasad Reddy**
Dean, Faculty of Arts & Education,
Yogi Vemana University, Kadapa, Andhra Pradesh.

8. **Dr. T. Swarupa Rani,** M.Sc., M.Ed., M. Phil., Ph.D.
Principal,
St.Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

## ASSOCIATE EDITORS

1. **Prof. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.

2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI,
Tamilnadu.

3. **Dr. D. SESHU BABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.

4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Dr. CHINTHAM PRAVEEN KUMAR**
HOD, Dept of Telugu
University Arts & Science College (UASC),
Kakatiya University Subedari - 506001
Hanumakonda,Warangal, Telangna.

7. **Prof. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Prof. N. Eswar Reddy,** M.A., PhD.
Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46,
Hyderabad, Telangana.

11. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu
Central University, Gachibowli, Hyderabad,
Telangana.

12. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Associate Professor, Dept. of Telugu
P.G. Centre, Gadwal,
Palamuru University,
Mahabobnagar, Telangana.

**LEGALADVISER**

**Pitta Sundara Babu**, ***M.A., B.L.,***
Advocate, Narasapur.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, Guntur - 2. Cell : 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11 Brodipet, Guntur - 522 002, Andhra Pradesh. Cell : 7386529274, 7989781963, E-mail : parisodhanatelugu@gmail.com.
Printed at : GLS Enterprises, Guntur - 522 002. Ph. 94 94 660 509.

# హేతువాది కొండవీటి వెంకట కవి

(జననం : 25, 1918 - మరణం : 7 ఏప్రిల్1991)

ప్రముఖ తెలుగు సాహితీ వేత్త, సుప్రసిద్ధ కవి, రచయిత హేతువాది, చలనచిత్ర రచయిత, తెలుగు సమాజాన్ని చైతన్య పరిచిన వైతాళికుడు కొండవీటి వెంకట కవి. అతి సామాన్యుడిగా కనిపించే అసాధారణ తాత్వికుడు. వీరి అసలు పేరు కొండవీటి వెంకటయ్య. వీరు గుంటూరు జిల్లా (ప్రస్తుతం పల్నాడు జిల్లా) సత్తెనపల్లి తాలూకా విప్పర్ల గ్రామంలో కొండవీటి నారాయణ, శేషమ్మ దంపతులకు 1918, జనవరి 25వ తారీఖున జన్మించాడు. వీరి ప్రాథమిక విద్యాభ్యాసం తన తండ్రి వద్దనే జరిగింది. ఆ తర్వాత నరికొండ నమ్మాళ రాజు వద్ద సంస్కృత కావ్య పఠనము, చిట్టి గూడూరు నరసింహ సంస్కృత కళాశాలలో దువ్వూరి వెంకటరమణ శాస్త్రి వద్ద భాషా ప్రవీణ పట్టా పొందారు. 1936లో కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేశారు. తరువాత 1944-45లో శరభయ్య గుప్త హైస్కూల్లో తెలుగు పండితుడిగా ఉద్యోగ జీవితం ప్రారంభించాడు. 1946 నుండి 1952 వరకు జిల్లా మాచర్ల బోర్డ్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేశారు. 1952 నుంచి పొన్నూరులోని శ్రీ భవన్నారాయణ స్వామి వారి సంస్కృత కళాశాలలో ఆంధ్ర ఉపన్యాసకులుగా పనిచేశారు. కొండవీటి వెంకట కవికి తెలుగు కవులు బట్టు మూర్తి మరియు పరవస్తు చిన్నయ సూరి అంటే విపరీతమైన ప్రేమాభిమానం. అందుకే తన కుమారుడికి కొండవీటి చిన్నయ్య సూరి అని నామకరణం చేశారు. వీరు రాజనీతి శాస్త్ర విశ్రాంతి ఆచార్యులు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్. ప్రస్తుతం వీరు రాజనీతి అతిథి ఆచార్యులుగా ప్రపంచ దేశాలకు తన సేవలను అందిస్తున్నారు. సామాజిక సేవలో తండ్రికి మించిన తనయుడు ఆచార్య కొండవీటి చిన్నయ్య సూరి.

కొండవీటి వెంకట కవి తన 14 సంవత్సరాల ప్రాయంలోనే తెలుగు సాహిత్యం, రచనా వ్యాసంగంపై ఆసక్తిని పెంచుకొని అనేక వైవిధ్యమైన రచనలు చేశాడు. 1932 లో "కర్షక శతకం", 1942 లో "హితబోధిని", 1940 లో "చెన్నకేశవ శతకం", 1954లో "నెహ్రూ చరిత్ర" రచించాడు. బుద్ధుడు, వేమన, గాంధీ గురించి మూడు శతకాలు రాసి దాన్ని "త్రిశతి" పేరుతో 1960లో ముద్రించాడు. నిడుబ్రోలుకు చెందిన ప్రముఖ విద్యా పోషకులు పాములపాటి బుచ్చియ్య నాయుడు దీని కులపతి. అంతేకాకుండా 1984లో కడప జిల్లాలో కంది మల్లయ్య పల్లి లోని బ్రహ్మంగారి మఠానికి ఆస్థాన కవిగా ఉన్నారు. శ్రీ శ్రీ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాములు వారి ఆదేశానుసారం "శ్రీ వీరబ్రహ్మేంద్ర సుప్రభాతమును" సంస్కృతంలోకి రచించారు. కొండవీటి వెంకట కవి యొక్క తెలుగు పాండిత్యాన్ని గుర్తించిన నవరస నటనా సార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు వీరిని 1977లో స్వయంగా పిలిపించి దాన వీర శూర కర్ణ చిత్రానికి సంభాషణలు రాయించారు.

అదేవిధంగా "శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర" చిత్రానికి కూడా 1984లో సంభాషణలు సమకూర్చాడు. ఆంధ్ర విశ్వ కళా పరిషత్ వీరికి 'కళా ప్రపూర్ణ' పురస్కారంతో గౌరవించింది. 1953 జనవరిలో కవి రాజు అనే బిరుదును పొందాడు.

కొండవీటి వెంకట కవి వివాహానికి ముందు అచల మతములో దిగంబరిగా అనేక ఊరులు సంచరించే వారు. 1945 ప్రాంతంలో బాబాల గురించి వివరాలు తెప్పించి ఏ బాబా ఎలాంటి వాడు, వారి పూర్వపరాలు ఎలాంటివో మొదలు అంశాలతో పత్రం ప్రచురించాడు. మతం పేరుతో ఈ బాబాలు చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియపరిచాడు. త్రిపురనేని రామస్వామి భావజాలంతో హేతువాదిగా మారి అనేక రచన చేశాడు. కొండవీటి వెంకట కవికి ఇంగ్లీషు రాదు కానీ అష్టావధానాలు చేశాడు. భువన విజయాలలో పాల్గొన్నారు. లౌకిక వివాహాలు జరిపించాడు అంటే మంగళ సూత్రాలు లేకుండా అని అర్థం. త్రిపురనేని రామస్వామి రాసిన పెళ్లి సూత్రాలు చదివించి వివాహాలను జరిపించాడు. ఆవుల మంజులత గారి పెళ్లి నరిశెట్టి ఇన్నయ్యతో కలిసి హైదరాబాద్ ఎగ్జిబిషన్ మైదానంలో లౌకిక వివాహం జరిపించాడు. ఈ వివాహంలో పురోహితుడు కొండవీటి వెంకట కవి. వీరు త్రిపురనేని రామస్వామి సాంగత్యంతో హేతువాదిగా మారాడు. సాహిత్యంతో పాటు ఎంతో సామాజిక సేవ చేసిన గొప్ప సామాజిక వ్యక్తం వీరు ఏప్రిల్ 7, 1991 సంవత్సరంలో పరమ పదించి వీరు సర్వదా చరస్మరణీయులు.

- చీఫ్ ఎడిటర్

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో "వీరులపాడు" గ్రామం, ఎన్టీఆర్ జిల్లా - పరిశీలన | - డా॥. ముసుగు శ్రీనివాసరావు | 8 |
| 2. | తెలుగు సినీ సాహిత్యం - సాంస్కృతిక ప్రతిబింబం - ఒక పరిశీలన | - యెల్ల విజయ | 13 |
| 3. | తెలుగు - బంజారాల పొడుపు కథలు - ఒక పరిశీలన | - డా॥. భూక్యా వీరన్న | 19 |
| 4. | చలం నవలలు - స్త్రీ పాత్ర చిత్రణ | - డా॥. జి. తిరుమల రెడ్డి | 25 |
| 5. | ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలో నృత్య ప్రదర్శన కళారీతులు | - డా॥. సిహెచ్. శేఖర్ | 30 |
| 6. | తెలంగాణ ఉద్యమ కవిత్వం - ప్రజా చైతన్యం | - డా॥. ఇలాసాగర్ ప్రభాకర్ | 37 |
| 7. | కసిరెడ్డి వెంకటరెడ్డికి వివిధ సంస్థలతో అనుబంధం, సంపాదకీయ వ్యాసాల్లో వైవిధ్యం | - జి. నరేందర్ | 43 |
| 8. | గిరిజన మహిళల అలంకారము ఆభరణములు, ఒక పరిశీలన | - నునావత్ నాగలక్ష్మీ | 50 |
| 9. | చాటు పద్యాలలో హాస్యం | - మాచిరాజు దుర్గ | 55 |
| 10. | మనసు తలుపులు తెరిచే కవిత్వం - "అర్ర తలుపులు" కవిత్వం | - పి. మృదుల | 60 |
| 11. | స్త్రీవాద ఉద్యమ పోరాటంలో 'నీలి మేఘాలు' సంకలనం - ఒక పరిశీలన | - డా॥. డి. సత్యలత | 64 |
| 12. | చిత్తూరు జిల్లా స్త్రీవాద రచయిత్రుల కథలు - స్త్రీ జీవిత చిత్రణ | - టి. మంజుల | 70 |
| 13. | డిజిటల్ యుగంలో తెలుగు సాహిత్యం | - కళ్ళెం ధనోజ | 76 |
| 14. | తెలంగాణ ధూం ధాం ప్రదర్శనలు, పాటల్లో సామజిక చైతన్యం | - బంటు నర్సిములు | 80 |
| 15. | నల్గొండ జిల్లా రైతాంగ పోరాట కవిత్వం - వస్తు విశ్లేషణ | - పల్లె ప్రేమ్ కుమార్ | 87 |
| 16. | పోరాటంలో రూపుదిద్దుకున్న నూతన మానవుడు 'రాగో' | - ఎ. మల్లేష్ | 91 |
| 17. | శ్రీకృష్ణ తులాభారం నాందీ పద్యం - ద్వ్యర్థీభావం | - హరిజన నరసింహమూర్తి<br>- డా॥. ఎ.కె. వేణుగోపాల రెడ్డి | 97 |

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/



# స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో "వీరులపాడు" గ్రామం, ఎన్టీఆర్ జిల్లా - పరిశీలన

డా॥. ముసుగు శ్రీనివాసరావు
అసోసియేట్ ప్రొఫెసర్, పీఠాధిపతి (ఐ/సి), చరిత్ర, సంస్కృతి, పురావస్తుశాస్త్ర పీఠం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, శ్రీశైల ప్రాంగణం - 518 101, ఆంధ్రప్రదేశ్.
సెల్ : 94413 70591, Email : srao.musugu@gmail.com

సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.O.A) : 28-03-2026 ప్రచురణ (D.O.P) : 01-04-2026

**వ్యాస సంగ్రహము :**

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఎంతోమంది రక్తం చిందించారు. ఎంతో కన్నీరు వరదలై పారింది. ఎందరో త్యాగధనులు ఆత్మార్పణం చేశారు. వేరువేరు పాయలుగా ప్రవహించిన వివిధ జాతీయ ప్రజా ఉద్యమాల అవిరళ కృషి ఫలితంగానే దేశానికి బానిస సంకెళ్ళు వదిలాయి.

"ఏదేశమేగినా, ఎందుకాలిడిన
ఏ పీఠమెక్కినా, యెవ్వరెదురయిన
పొగడరా, నీ తల్లి భూమి భారతిని
నిలుపరా, నీ జాతి నిండు గర్వమ్ము"

అని మాతృదేశం గురించి గర్వపడమన్నారు రాయప్రోలు సుబ్బారావు గారు. ప్రస్తుత నా పరిశోధనా పత్రంలో తెల్పబడుచున్న 'వీరులపాడు' గ్రామం కృష్ణా జిల్లాలోని నందిగామ పట్టణమునకు ఈశాన్యంగా 20 కి.మీ. దూరంలోనూ, సుప్రసిద్ధ బౌద్ధక్షేత్రమైన అల్లూరు గ్రామమునకు పశ్చిమంగా 8 కి.మీ. దూరంలో ఉన్నది. ఈ గ్రామం కొంతకాలం నందిగామ తాలూకాలోనూ, తరువాత కంచికచర్ల తాలూకాలోనూ అంతర్భాగంగా ఉండి, నేడు 26 గ్రామాలకు మండల కేంద్రంగా విలసిల్లుచున్నది.

వీరులపాడు గ్రామమునకు తూర్పున పెద్దాపురం, పశ్చిమంగా కూడలి సంగమేశ్వరం, దాములూరు, ఉత్తరమున వైరా ఏరు (కట్లేరు), ఖమ్మం జిల్లాలోని చిలుకూరు, దక్షిణంగా కొణతానపల్లి గ్రామాలు సరిహద్దులుగా కలవు.

**కీలక పదాలు :**

స్వాతంత్ర్యం, దేశం, భూమి, వీరులపాడు, కృష్ణా జిల్లా.

**ప్రవేశిక :**

క్రీ.శ. 1885వ సంవత్సరంలో ఏర్పడిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ ప్రభావం దేశీయులలో ఏర్పడిన విధంగానే, ఈ (మా) గ్రామంపై కూడా కొంత ప్రభావం చూపింది. గ్రామంలో జాతీయ కాంగ్రెస్‌ను ప్రచారం చేసినవారిలో పాటిబండ్ల సంగయ్య, పాటిబండ్ల నాగయ్య, జంగా హనుమయ్య చౌదరి, పాటిబండ్ల వెంకట్రామయ్య మొదలగువారు ముఖ్యులు.

**గ్రామంలో వందేమాతరం ఉద్యమం :**

క్రీ.శ. 1905వ సంవత్సరంలో బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా సాగిన వందేమాతర ఉద్యమంలో స్వరాజ్య స్థాపనయే అంతిమ లక్ష్యమని జాతీయ కాంగ్రెస్ పేర్కొనడంతో, 'వందేమాతరం' నినాదం ప్రతి గ్రామంలో ప్రతిధ్వనించింది. వీరుపాలడు గ్రామంలోని యువకులు, పెద్దలందరూ కూడా ఈ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. క్రీ.శ. 1907వ సంవత్సరంలో అయ్యదేవర కాళేశ్వరరావు గారి జన్మస్థలం మరియు తాలూకా కేంద్రమైన నందిగామలో కృష్ణా జిల్లా రాజకీయ మహాసభ జరిగింది. ఈ మహాసభ ప్రభావం గ్రామంపై పడింది.

**ప్రథమాంధ్ర మహాసభ :**

క్రీ.శ. 1913వ సంవత్సరంలో బాపట్లలో జరిగిన ప్రథమాంధ్ర మహాసభకు గ్రామ ప్రతినిధిగా వాసిరెడ్డి మాదయ్య గారు పాల్గొని, తన వాక్చాతుర్యంతో అనేకుల మన్ననలందుకొన్నట్లు తెలియుచున్నది. పేరుకు గ్రామమైనప్పటికీ దేశ రాజకీయాలలో చురుగ్గా పాల్గొంటు వీరులపాడు గ్రామం ఒక ప్రత్యేకతను సంతరించుకున్నది.

**సహాయ నిరాకరణోద్యమం :**

క్రీ.శ. 1919లో సహాయ నిరాకరణోద్యమంలో భాగంగా గ్రామంలోని ప్రజలు విదేశీ వస్త్రాలను విసర్జిస్తూ, స్వదేశీ దీక్షను చేపట్టినారు. జాతీయోద్యమ సందేశాన్ని వివరిస్తూ, విదేశీ వస్త్రాలను బహిష్కరించవలసిందిగా ప్రజలకు బోధించిన వారిలో వాసిరెడ్డి మల్లయ్య గారు ముఖ్యులు. వీరు గుంటూరు ఏ.సి. కళాశాలలో విద్యార్థిగా ఉంటూ, కళాశాల వదిలిపెట్టి వచ్చి స్వగ్రామంలో ఉద్యమకర్తలైనారు. అదే సమయంలో పాటిబండ్ల వెంకట్రామయ్య గారి ఆధ్వర్యంలో గ్రామంలోని స్త్రీ, పురుషులు రాట్నాలలో నూలు వడుకుచూ, విదేశీ వస్త్రాలను బహిష్కరించి, స్వదేశీ వస్త్రాలనే ధరించాలని పేర్కొంటూ, విదేశీ వస్త్రాలను కాల్చివేసినారు. వట్టికొండ రంగయ్య, చావ జానకి రామయ్య గార్ల ఆధ్వర్యంలో ఈ ఉద్యమం గ్రామంలో మిగుల ఉత్సాహంగా సాగింది. ఈ క్రమంలో రంగయ్య, జానకి రామయ్య గార్లు ఖద్దరు వస్త్రాలను ధరించి, తలపై ఖద్దరు టోపీలను పెట్టుకొని, చంకలో సైతం ఖద్దరు సంచులను తగిలించుకొని, వీధుల వెంబడి వందేమాతర నినాదం చేయుచూ గ్రామస్తులందరినీ చైతన్యవంతులను గావించినారు. ఈ క్రమంలో గ్రామంలోని అనేకమంది యువకులు ఖద్దరు ధరించెదమని, స్వాతంత్రోద్యమంలో పాల్గొనెదమని శపథం చేయడం గ్రామ చరిత్రలో ఒక మహోజ్వల సంఘటన.

క్రీ.శ. 1920వ సంవత్సరంలో విజయవాడలో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ సమావేశం యొక్క ప్రభావం కూడా గ్రామం మీద పనిచేసింది. గ్రామం నుండి కొంతమంది యువకులు ఈ సమావేశంలో పాల్గొనిరి.

**ఉప్పు సత్యాగ్రహోద్యమం :**

క్రీ.శ. 1930 ఏప్రిల్ 6వ తేదీన గాంధీజీ నాయకత్వంలో సాగిన దండి (ఉప్పు) సత్యాగ్రహ యాత్రను పురస్కరించుకొని నందిగామ తాలూకాలో వేదాంతం శంభుశాస్త్రి గారి ప్రభావంతో, వీరులపాడు గ్రామంలో వాసిరెడ్డి వీరయ్య, సూర్యదేవర కృష్ణయ్య, పాటిబండ్ల వెంకటసుబ్బయ్య చౌదరి, పాటిబండ్ల రామకోటయ్య, చాగర్లమూడి వెంకటరమణయ్య గార్లు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, జైలుశిక్షను అనుభవించారు. వీరిలో చాగర్లమూడి వెంకటరామయ్య గారు సంవత్సరం

మూడు మాసాలు కఠినశిక్షకు గురియై రాజమండ్రి, తిరుచునాపల్లి, అల్లీపురం జైళ్ళలో శిక్షను అనుభవించారు. గాంధీ ఇర్విన్ ఒప్పందంతో 1931 మార్చి 14న విడుదలైన వీరు, 1932 శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొని మళ్ళీ మూడు మాసాలు కఠిన శిక్షను రాజమండ్రి, బళ్ళారి జైళ్ళలో అనుభవించారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవనాన్ని విముక్తం చేయడానికి జరిపిన సత్యాగ్రహంలో లాఠీ దెబ్బలు తిని, పొట్టివాడైన బ్రిటీష్ సార్జెంట్, ఆజానుబాహుడైన వెంకట్రామయ్య గారిని ఎగిరి చెంపదెబ్బకొట్టగా, వారు రెండవ చెంపచూపగా ఆ సార్జెంట్ నవ్వి మిన్నకుండినాడట. నాడు జైలుశిక్షను అనుభవించిన స్త్రీలలో శ్రీమతి సూర్యదేవర అన్నపూర్ణమ్మ, చాగర్లమూడి హనుమాయమ్మ, చావ కనకమ్మ గార్లు ముఖ్యమైన వారు. శాసనోల్లంఘన ఉద్యమం కూడా వీరులపాడు గ్రామాన్ని మిగుల ఉత్తేజపర్చింది. అనేకమంది యువకులు ఉద్యమంలో పాల్గొని జైళ్ళకు వెళ్లటానికి వెనకాడలేదు. ఈ ఉద్యమాన్ని గాంధీజీ విరమింపచేయుటతో గ్రామంలోని అతివాద కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కువ నిరాశకు గురైనారు.

**గ్రామ కాంగ్రెస్ సంఘం (1934) :**

గ్రామంలో జాతీయోద్యమం పనిచేస్తున్నప్పటికీ, గ్రామంలోని యువకుల ప్రోద్భలంతో పాటిబండ్ల వెంకటపతి రాయలు గారి అధ్యక్షునిగా గ్రామ కాంగ్రెస్ సంఘం ఏర్పడింది. క్రీ.శ. 1935 వ సంవత్సరము నాటికి అఖిల భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పడి యాభై ఏండ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా గ్రామంలో కూడా స్వర్ణోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంలో గ్రామ కూడలి (మూలరాయి) వద్ద దీపోత్సవంతోపాటు, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఒక పత్రం చదువబడింది. ఒకవైపు ఈ కార్యక్రమాలు జరుగుచుండగానే, మరొకవైపు అతివాద భావాలు కూడా గ్రామంలో పనిచేయసాగినాయి. కాంగ్రెస్‌లోని అతివాద వర్గానికి చెందిన ఆచార్య రంగా గారి నాయకత్వంలో కొందరు పనిచేయుచూ, ప్రజలలో తీవ్రవాద భావాలను విస్తరింపచేసినారు.

**రాజకీయ శిక్షణ శిబిరాలు :**

క్రీ.శ. 1937 మే నెలలో కొత్తపట్నంలో జరిగిన రాజకీయ శిక్షణకు గ్రామం నుండి వాసిరెడ్డి నారాయణరావు గారు పాల్గొని, శిక్షణ పొంది, గ్రామంలో అతివాద రాజకీయాలకు కారకులైనారు. అదే సమయంలో గ్రామంలో ఆంగ్ల విద్యను కూడా కొందరు నేర్చుకొని, నిష్ణాతులైనారు. ఇదే సంవత్సరము గ్రామంలో కూలీ సంఘం (కమ్యూనిస్టు - మార్క్సిస్టు) ఏర్పాటు గావించబడినది. దీనిలో వాసిరెడ్డి నారాయణరావు, చావ రామలింగయ్య మరియు వాసిరెడ్డి రాధా కృష్ణయ్య గార్లు ఉత్సాహంగా పాల్గొనిరి. ఈ కూలీ సంఘానికి తోడు యువజన సంఘం కూడా ఏర్పడి గ్రామంలో తీవ్రంగా పనిచేస్తూ ఎర్రజెండా నినాదాలతో గ్రామం నలుమూలలా ప్రతిధ్వనిస్తూ 'రెడ్ విలేజ్'గా గుర్తింపు పొందింది. ఆరంభంలో గ్రామంలో కూలీ సంఘంకు, యువజన సంఘానికి కొంతవైరమైనా చివరికి కూలీ సంఘం బలపడి, ఎక్కువ కూలీ కొరకై సంఘటితంగా పోరాడుతూ, సమ్మెలు చేయసాగారు. గ్రామంలో నిరంతరం అశాంతితో ఉండసాగింది. పర్యవసానంగా గ్రామ రాజకీయశక్తి రెండుగా విభజించబడి, కూలీ సంఘాన్ని, ఎర్రజెండాను అభిమానించిన వారు కమ్యూనిస్టులుగానూ, మిగిలనవారు కాంగ్రెస్ వాదులుగా రెండు గ్రూపులు ఏర్పడినవి. సోషలిస్టు భావజాలంతో పనిచేయుచున్న కమ్యూనిస్టులకు అనుబంధంగా కూలీ సంఘం, యువజన సంఘం వీటికి తోడుగా రైతుసంఘం మరియు మహిళా సంఘాలు తోడ్పడి పనిచేయసాగినాయి. దీనితో కాంగ్రెస్ - కమ్యూనిస్టుల మధ్య వర్గపోరు తారాస్థాయికి చేరింది. క్రీ.శ. 1937వ సంవత్సరంలో గ్రామంలో కొనసాగిన కూలీ సంఘోద్యమం నాడు దేశంలోనే అరుదైన ఉద్యమంగా చెప్పవచ్చును. దేశంలోనే ఇటువంటి అరుదైన ఉద్యమం గ్రామంలో జరుగుట విశేషంగా చెప్పవచ్చును.

**2వ ప్రపంచ యుద్ధ ప్రభావం :**

క్రీ.శ. 1939వ సంవత్సరము రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో మాత్రం బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా

కాంగ్రెస్, కమ్యూనిస్టు మరియు సోషలిస్టు పార్టీలు ఏకమైనాయి. గ్రామంలో యుద్ధనిధి వసూలు చేయుట కొరకు నాటి కృష్ణా జిల్లా సబ్-కలెక్టర్ డన్‌లప్ (స్విట్జర్లాండ్) చేసిన ప్రయత్నాన్ని ప్రజలంతా తిప్పికొట్టారు. క్రీ.శ. 1941వ సంవత్సరంలో వ్యష్టి సత్యాగ్రహంలో పాల్గొన్న సూర్యదేవర రాజ్యలక్ష్మిదేవి గారు వ్యష్టి సత్యాగ్రమం జరిపి 14 మాసాలు జైలుశిక్షను అనుభవించారు. వీరు జైలు జీవితం గడుపుతూనే హిందీ, ఆంగ్ల భాషలను నేర్చుకొని, రాష్ట్రస్థాయి నాయకురాలుగా ఎదిగినారు. క్రీ.శ. 1948వ సంవత్సరంలో వీరి ఆధ్వర్యంలోనే 'తెలుగుదేశం' వారపత్రిక విజయవాడలో ప్రారంభించబడి, ఆంధ్ర-తెలంగాణా ప్రజల భావ సమన్వయానికి కృషి చేసి 12 సంవత్సరములు నిరాటంకంగా కొనసాగింది. క్రీ.శ. 1952లో శాసనసభకు జరిగిన ఎన్నికల్లో రాజ్యలక్ష్మిదేవి గారు ములుగు నియోజకవర్గం నుండి, క్రీ.శ. 1962లో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి 150 ఓట్ల తేడాతో విజయం సాధించలేకపోయినారు. ది. 08-08-2010న వీరు స్వర్గస్థులైనారు.

**క్విట్ ఇండియా ఉద్యమం :**

క్రీ.శ. 1942వ సంవతస్సరంలో గ్రామ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బాలసంఘాన్ని ఏర్పాటుచేసి, చిన్నతనం నుండే ఎర్రజెండా భావాజాలాన్ని పాడుకొనేట్లు చేసింది. క్రీ.శ. 1942 ఆగష్టు 8న నాటి క్విట్ ఇండియా ఉద్యమకాలంలో గ్రామంలో కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య వైరంతో ఒకరికొకరు విమర్శించుకుంటూ, అంతగా జాతీయ ఉద్యమంలో ఎక్కువమంది పాల్గొనలేకపోయినారు. ఈ స్థితిలో సూర్యదేవర రాజ్యలక్ష్మీ దేవి గారు జయప్రకాష్ నారాయణ గారిచే నియమితులై, ఆర్గనైజర్లలో ఒకరుగా ఉండి, అజ్ఞాతంలో పనిచేస్తూ గ్రామానికి ఎనలేని గౌరవాన్ని తీసుకువచ్చారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం క్రీ.శ. 1946లో రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో గ్రామ కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య తీవ్రపోరాటం జరిగింది. నాటి కృష్ణా జిల్లా ద్విసభ్య నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ తరపున పుచ్చలపల్లి సుందరయ్య, కాట్రగడ్డ నారాయణ రావు గార్లు, కాంగ్రెస్ పక్షాన కొల్లిపర సూరయ్య, నూకల వీరరాఘవయ్య గార్ల మధ్య పోటీ జరుగగా, కాంగ్రెస్ నాడు ఘనవిజయం సాధించగా, గ్రామ కాంగ్రెస్ ఎంతో ఉత్సాహంతో పండుగ జరుపుకుంది.

**స్వేచ్ఛాజీవులుగా :**

క్రీ.శ. 1947 ఆగష్టు 14వ తేదీ అర్ధరాత్రి బ్రిటీష్ ప్రభుత్వం భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని ప్రకటించగా, గ్రామ కాంగ్రెస్ వాదులంతా జయజయధ్వానాలతో జాతీయజెండాను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టినారు. కానీ, కమ్యూనిస్టులకు ఈ అర్ధరాత్రి స్వాతంత్ర్యాన్ని అంతగా ఆనందం కలిగించలేదు. దీనిని వారు తెల్లదొరల స్థానంలో నల్లదొరలను కూర్చుండబెట్టిన స్వతంత్రంగా అభివర్ణించి, నిజమైన ప్రజాస్వాతంత్ర్యం ఇంకా సాధించవలసి ఉందని పేర్కొన్నారు.

**చైతన్య వాహినిగా :**

గ్రామంపై జాతీయోద్యమ ప్రభావం ఇంతగా చూపుటకు కారణం, గ్రామలో క్రీ.శ. 1860 సంవత్సరము నాటికే వీధిబడులు ఏర్పాటు, 1890వ సంవత్సరంలో క్రైస్తవ మిషనరీల ప్రవేశం, క్రీ.శ. 1905లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు అదే సంవత్సరంలోనే వందేమాతర ఉద్యమ ప్రభావం, క్రీ.శ. 1910వ సంవత్సరంలో తపాలా సౌకర్యం, 1929వ సంవత్సరంలో గ్రంథాలయం ఏర్పాటు, క్రీ.శ. 1930లో హరిజనోద్యమం, క్రీ.శ. 1937లో కూలీసంఘం ఏర్పాటు, క్రీ.శ. 1939లో సహకారపరపతి సంఘం, క్రీ.శ. 1942లో గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు, క్రీ.శ. 1948వ సంవత్సరంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు, క్రీ.శ. 1946-48 తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట సమయంలో 'రెడ్‌విలేజ్'గా గుర్తింపు, క్రీ.శ. 1950లో ఉన్నత పాఠశాల మొదలగునవి స్థాపించబడుటతో గ్రామం రాజకీయ చైతన్యం కల్గి, అనేక ఉద్యమాలలో అంతర్భాగమైంది.

జాతీయోద్యమంలో గ్రామం నుండి యాభై మందికి పైగా పాల్గొనిరి. వీరిలో జైలు జీవితాలను గడిపి కీర్తిశేషులైన వారిలో వాసిరెడ్డి వీరయ్య, సూర్యదేవర కృష్ణయ్య, పాటిబండ్ల వెంకటసుబ్బయ్య, అడుసుమిల్లి వెంకటసుబ్బయ్య, చాగర్లమూడి హనుమాయమ్మ, చాగర్లమూడి వెంకట్రామయ్య, సూర్యదేవర అన్నపూర్ణమ్మ, సూర్యదేవర (వాసిరెడ్డి) రాజ్యలక్ష్మీదేవి, పాటిబండ్ల జానకిరామయ్య, డా॥. వాసిరెడ్డి సూర్యనారాయణ, పాటిబండ్ల కోదండరామయ్య, వాసిరెడ్డి భాస్కరరావు, వాసిరెడ్డి కోటేశ్వరరావు, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, చావ రామలింగయ్య, చావ వీరభద్రయ్య, సూర్యదేవర వెంకయ్య, వాసిరెడ్డి మల్లయ్య, వాసిరెడ్డి హనుమయ్య, వాసిరెడ్డి శ్రీమంతు, వాసిరెడ్డి పాపయ్య, పాటిబండ్ల ప్రకాశరావు, సూర్యదేవర శ్రీమంతు, వాసిరెడ్డి వెంకట సుబ్బయ్య, అద్దంకి వెంకయ్య, పాటిబండ్ల నాగరత్నమ్మ, వాసిరెడ్డి అన్నపూర్ణమ్మ, వాసిరెడ్డి ఝాన్సీ, వాసిరెడ్డి లక్ష్మీనర్సమ్మ, పాటిబండ్ల హనుమాయమ్మ, కిలారు హైమావతి, పాటిబండ్ల రాజ్యలక్ష్మి మొదలగువారెందరో గలరు.

**ముగింపు :**

ఈ విధంగా వీరులపాడు గ్రామం నుండి అనేకమంది జాతీయోద్యమంలో పాల్గొని గ్రామ చరిత్రను భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండేటట్లు చేసినారు. అదేవిధంగా గ్రామంలో అనేకమంది వివిధ రంగాలలో పురోభివృద్ధిని సాధించి చరిత్రగతిలో వీరులపాడు గ్రామం చైతన్యవాహినిగా సువర్ణాక్షరాలతో లిఖింపబడినదనుటలో అతిశయోక్తి కాదని చెప్పవచ్చును.

**ఉపయుక్త గ్రంథ సూచి :**


1. లక్ష్మీనారాయణ ఉన్నవ : మాలపల్లి.
2. వెంకటనరసయ్య ఏటుకూరి : క్షేత్రలక్ష్మి.
3. బలరామమూర్తి ఏటుకూరి కృష్ణారావు వై.వి. : ఆంధ్రప్రదేశ్ దర్శిని, హైదరాబాద్, 1976.
4. జె.ఎ.హెచ్.ఆర్.యస్. : నం. 35, హైదరాబాద్, 1976, పుట - 405.
5. కృష్ణా జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం : భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర, విజయవాడ, 1984.
6. వెంకటపతిరాయలు పి. : చరిత్ర గతిలో చైతన్యవాహిని వీరులపాడు, హైదరాబాద్, 1992.
7. రాజగోపాల్ యం.వి. : ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిక్ట్ గెజిటీర్స్, కృష్ణా, హైదరాబాద్, 1977.
8. శ్రీనివాసరావు ముసుగు : అభివృద్ధిపథంలో దళితులు - వీరులపాడు గ్రామం పరిశీలన (పరిశోధక పత్రం), ''గిరిజన స్రవంతి'', గుంటూరు, 2000, పుటలు : 16-18.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/



# తెలుగు సినీ సాహిత్యం - సాంస్కృతిక ప్రతిబింబం - ఒక పరిశీలన

**యెల్ల విజయ**
తెలుగు అధ్యాపకురాలు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వ), రామగిరి, నల్గొండ.
సెల్ : 8125446832 Email : yellavijaya1982@gmail.com

సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.O.A) : 28-03-2026 ప్రచురణ (D.O.P) : 01-04-2026

**వ్యాస సంగ్రహము :**

తెలుగు సినీ సాహిత్యం అనేది సమాజపు సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాలు, భావోద్వేగాలను ప్రతిబింబించే ముఖ్యమైన మాధ్యమంగా పనిచేస్తుంది. సినిమాల ద్వారా ప్రజల కుటుంబ విలువలు, భాషా వైవిధ్యం, ఆచార వ్యవహారాలు, పండుగలు స్పష్టంగా ప్రతిఫలంప చేస్తాయి. పల్లె జీవితం నుంచి నగర జీవితం వరకు వర్గాల సంస్కృతిని తెలుగు సినిమాలు చక్కగా చూపిస్తున్నాయి.

ఆధునిక సినిమాల్లో సామాజిక మార్పులు, యావత్ భావాలు, సాంకేతిక ప్రభావం కనిపిస్తున్నాయి. పాత సినిమాల్లో సంస్కారాలు, నైతిక విలువలు ప్రధానంగా చూపించారు. పాటలు, సంభాషణలు, కథల ద్వారా తెలుగు భాష యొక్క మాధుర్యం, సాంస్కృతిక గొప్పతనం ప్రేక్షకులకు ఆకట్టుకునేలా చేస్తాయి.

మొత్తానికి, తెలుగు సినీ సాహిత్యం సమాజానికి అద్దం లాంటిది. ఇది కాలానుగుణంగా మారుతూ, మన సంస్కృతిని సంరక్షిస్తూ, కొత్త తరాలకు పరిచయం చేస్తూ ముందుకు సాగుతుంది.

**కీలకాంశాలు :**

1. సినీ సాహిత్య పరిచయం
2. సినీ సాహిత్యం అంటే ఏమిటి?
3. తెలుగు సినిమా వస్తు వైవిద్యం
4. పురాణం/జానపదాల ప్రభావం - మూలాల బలం
5. కుటుంబ విలువలు మరియు మానవ సంబంధాలు
6. సామాజిక స్పృహ మరియు సంస్కరణ సమాజ చిత్రణ

7. గ్రామీణ సంప్రదాయాలు మరియు సంస్కృతి
8. ప్రాంతీయ మరియు మాండలికాలు - వైవిధ్యం
9. శాస్త్రీయ కళల ప్రోత్సాహం
10. పాటల సాహిత్యం - సామాజిక ప్రతిబింబం
11. ఉపసంహారం
12. గ్రాంథ సూచి

**ప్రవేశిక :**

తెలుగు సినిమా తెలుగు ప్రజల జీవన విధానం, సంప్రదాయాలు, ఆచారాలు, సంస్కృతి, భావజాలం వంటి అనేక అంశాలను ప్రతిబింబించే శక్తివంతమైన మాధ్యమంగా నిలిచంది. సినిమా కేవలం వినోదానికి మాత్రమే కాకుండా సమాజంలోని ఆలోచనలు, విలువలు, సంస్కృతిని గూర్చి తెలియజేసే సాధనంగా కూడా పనిచేస్తుంది.

తెలుగు సినిమా ప్రారంభ దశలో పురాణ, ఇతిహాస కథల ఆధారంగా రూపొందిన చిత్రాలు ఎక్కువగా వచ్చాయి.

**ఉదాహరణ :**

భక్త ప్రహ్లాద వంటి చిత్రాలు భక్తి, ధర్మం, నీతి వంటి భారతీయ సంస్కృతిక సంబంధించిన విలువలను ప్రజలకు పరిచయం చేశాయి. తక్కువ కాలంలో సామాజిక కథలతో సినిమాలు రూపొందుతూ సమాజంలో ఉన్న ఆచారాలు, కుటుంబ వ్యవస్థ, గ్రామీణ జీవనం వంటి అంశాలను చూపించాయి.

అందువల్ల సినిమాలు నేటి యువతకు ప్రేరణ, అవగాహన మరియు మంచి విలువలను అందించే ప్రభావవంతమైన మాధ్యమంగా నిలుస్తున్నాయి.

**2. విషయ వివరణ :**

తెలుగు సినిమా భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రాచీనమైన మరియు ప్రభలమైన విభాగం. 1931 లో వచ్చిన భక్త ప్రహ్లాదతో ప్రారంభమై తెలుగు సినిమా రంగం, నేటి డిజిటల్ యుగంలో ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచింది. కాలానుగుణంగా ప్రజల అభిరుచులు కథన శైలులు, సాంకేతికతను, సామాజిక విలువలు మారిపోవడంతో తెలుగు సినిమా రూపం కూడా మారిపోయింది.

తెలుగు సినిమాల్లోని పాటలు, సంభాషణలు, భావోద్వేగాలు, సంస్కృతి, భాష వైభవం, సామాజిక విలువలను భద్రపరచి, వాటిని తరతరాలకు అందించింది. నాటక రంగం నుంచి వచ్చిన తొలితరం రచయితలు, దర్శకులు సినిమాను ఒక సాంస్కృతిక ప్రచార సాధనంగా చూశారు. 1930లో తొలి టాకీ చిత్రం వచ్చినప్పటి నుండి, సినిమా కథనంలో, సాహిత్యంలో తెలుగువారి జీవన విధానం స్పష్టంగా కనిపిస్తుంది.

**2.1 సినీ సాహిత్యం అంటే ఏమిటి?**

తెలుగు సినిమా భారత దేశంలో అతయంత ప్రభావంతమైన కళారూపాలలో ఒకటి. సినిమాలలో ఉపయోగించే పాటలు, సంభాషణలు, కథలు కలిపి ఏర్పడే సాహిత్యాన్ని సినీ సాహిత్యం అంటారు.

**2.2 తెలుగు సంస్కృతిపై సినిమా ప్రభావం :**

తెలుగు సినిమాల్లో పండుగలు, వివాహ సంప్రదాయాలు, భాష మాధుర్యం, పాటలు, నృత్యాలు వంటి అంశాలు స్పష్టంగా కనిపిస్తాయి. అలాగే రైతుల జీవితం, గ్రామీణ సంస్కృతి, కుటుంబ బంధాలు వంటి విషయాలు కూడా సినిమాల్లో ప్రధానంగా చూపించబడతాయి.

**2.3 తెలుగు సినిమా వస్తు వైవిధ్యం :**

నైతిక ప్రధానంగా ఉండే సినిమాలు, భక్తి, కుటుంబ విలువలు, దేశభక్తి, ప్రేమ, సంఘసంస్కరణ, సస్పెన్షన్, యువత సమస్యలు.

**2.4 పురాణం / జానపదాల ప్రభావం – మూలాల బలం :**

తెలుగు సినీ సాహిత్యం యొక్క పునాది పురాణాలు మరియు ఇతిహాసాలు. రామాయణం, మహాభారతం, భాగవతం వంటి గ్రంథాల నుండి కథాంశాలు, పాత్రల రూపకల్పన, ధర్మ-అధర్మాల మధ్య సంఘర్షణను తీసుకొని అనేక చిత్రాలు రూపొందించబడ్డాయి.

**ప్రాముఖ్యత :**

ఈ చిత్రారలు ప్రజలకు తమ మతపరమైన, సాంస్కృతిక మూలాలను గుర్తుచేశాయి. నైతిక విలువలను బోధించాయి. నందమూరి తారక రామారావు వంటి నటులు దైవపాత్రలకు ప్రాణం పోసి, ఆ పాటల పట్ల తెలుగు వారి భక్తిని, గౌరవాన్ని మరింత పెంచారు. ఉదాహరణ : లవకుశ, శ్రీకృష్ణపాండవీయం, దాన వీర శూర కర్ణ వంటి చిత్రాలు తెలుగువారి వాసరత్వంలో భాగమయ్యాయి. జానపద కథలు కూడా అద్భుతమైన కథనాల వారసత్వంలో భాగమయ్యాయి. జానపద కథలు కూడా అద్భుతమైన కథనాలతో ప్రాంతీయ కళారూపాలతో ప్రేక్షకులను అలరించాయి.

**2.5 కుటుంబ విలువలు మరియు మానవ సంబంధాలు :**

తెలుగువారి ఆత్మ సంస్కృతిలో కుటుంబ వ్యవస్థకు మానవ సంబంధాలకు అత్యంత ప్రాధాన్యత ఉంది. సినీ సాహిత్యం ఈ విలువలను బలంగా ప్రతిబింబించింది. ఉమ్మడి కుటుంబాల గొప్పదనం, బంధుత్వాలు, త్యాగం, అనుబంధం వంటి అంశాలు కథనానికి వెన్నుముకగా ఉన్నాయి. ఉదాహరణ : బలగం.

ఈ సినిమాలో కుటుంబ సభ్యుల మధ్య ఉన్న తగాదాలు, చివరకు కలిసిపోవడం ద్వారా కుటుంబ ఐక్యత ఎంత ముఖ్యమైనదో తెలుస్తుంది. చిన్న చిన్న గొడవల వల్ల బంధాలు దూరం కావద్దని ఈ సినిమా చెబుతుంది. పెద్దలపట్ల గౌరవం మరియు ప్రేమ ఎంత ముఖ్యమైనదో తెలియజేస్తుంది. డబ్బుకోసం కుటుంబ బంధాలను కోల్పోవడం తప్పని చెప్పబడింది. గ్రామంలో ఉన్న మనుషుల మధ్య పరస్పర సహాయం, ప్రేమ చూపించడం ద్వారా సమాజంలో మనుషుల మధ్య మానవత్వం ఉండాలి అనే భావనను ప్రోత్సహిస్తుంది.

**2.6 సామాజిక స్పృహ మరియు సంస్కరణ సమాజ చిత్రణ :**

తెలుగు సినీ సాహిత్యం ఎప్పుడూ సమాజానికి దూరంగా లేదు. ఆయా కాలాల్లో సమాజాన్ని పట్టి పీడించిన అంటరానితనం, కట్నం, భూసామ్య వ్యవస్థ, అణచివేత, బాల్యవివాహం వంటి సమస్యలపై ప్రశ్నించింది.

**సంఘ సంస్కరణ :**

గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం వంటి సంస్కర్తల ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాయి. పేదరికం, దోపిడీ, అవినీతి వంటి అంశాలపై పోరాడిన కథానాయకులు ప్రజల ఆశయాలకు ప్రతీకగా నిలిచారు. ఉదాహరణ : కె. విశ్వనాథ్, దాసరి నారాయణరావు వంటి దర్శకులు తమ చిత్రాల ద్వారా సామాజిక మార్పునకు కృషి చేశారు. కన్యాశుల్కం, మట్టిలో మాణిక్యం, మాలపిల్ల, ఊరు ఉమ్మడి బతుకులు వంటి చిత్రాలు సామాజిక కోణాన్ని ఆవిష్కరించాయి. పాత గణపతి సినిమాలు కూడా సమాజ మార్పులు లక్ష్యంగా చేసుకున్నాయి. కొత్తరకపు సినిమాలు వ్యక్తిగత భావాల్ని, యువత ఆశయాలను ప్రతిబింబిస్తున్నాయి. కానీ రెండు తరాల ప్రజల మనసుల్లో విలువైన స్థానాన్ని సంపాదించాయి. పాత తరపు సినిమా అనేది ఒక పాఠశాల అనే భావన ప్రధానంగా ఉండేది.

కన్యాశుల్కం నాటకకర్త గురజాడ అప్పారావు. ఇదే కథాంశాన్ని ఆధారంగా తీసుకొని కన్యాశుల్కం పేరుతో సినిమాగా తీశారు. ఈ సినిమా ద్వారా సమాజంలో ఉన్న బాల్య వివాహాలు, కన్యాశుల్కం అనే చెడు ఆచారం, మహిళల అన్యాయం వంటి సమస్యలను ప్రజలకు తెలియజేశారు.

మట్టిలో మాణిక్యం సినిమాలో మట్టిలో దాగి ఉన్న మాణిక్యం ఎలా విలువైనదో అలాగే సాధారణంగా కనిపించే ప్రక్రియల్లో కూడా గొప్ప గుణాలుంటాయని ఈ సినిమా తెలియజేస్తుంది. కృషి పట్టుదల ఉంటే మనిషి ఉన్నత స్థితికి తీసుకెళ్తాయని చెప్పబడింది. కష్టాలు వచ్చినా నిజమైన మార్గాన్ని విడిచిపెట్టకూడదని సందేశాన్ని ఇస్తుంది. 'మాలపిల్ల' సినిమా కులవివక్షతను వ్యతిరేకిస్తే, సమానత్వం మరియు మానవత్వం గొప్పది అని సమాజానికి విలువైన సందేశం ఇచ్చింది.

**2.7 గ్రామీణ సంప్రదాయాలు మరియు సంస్కృతి :**

సినిమాలలో గ్రామం అంటే కేవలం ఒక స్థలం కాదు. అది పాత్ర, అక్కడి మనుషులు, వ్యవసాయం, సంప్రదాయాలు, ప్రేమ, కష్టాలు, సామాజిక విలువలు అన్ని చిత్రాలలో మానవీయ కోణంలో చూపించబడతాయి.

వ్యవసాయం మరియు రైతు జీవితం వర్షాలపై ఆధారపడిన వ్యవసాయం, భూమి పట్ల ప్రేమ, కష్టజీవి రైతు సమస్యలు ముఖ్యాంశాలుగా ఉంటాయి.

పండుగలు, కళారూపాలు, జానపద గీతాలు, జాతరలు మొదలగు గ్రామీణ జీవిత సౌందర్యాన్ని చూపిస్తాయి.

**ఆధునికత మరియు సంప్రదాయం :**

పట్టణ జీవనశైలి గ్రామ జీవితంపై చూపే ప్రభావాన్ని కూడా అనేక సినిమాలలో చర్చించాయి.

**గ్రామీణ భాషా వాడకం :**

సినిమాల్లో గ్రామీణ ప్రాంతాల భాష ప్రత్యేకత కూడా చూపించబడుతుంది. స్థానిక మాండలికాలు, జానపద పదజాలం, మాటల తీరును ప్రేక్షకులకు నిజమైన గ్రామ అనుభూతిని కలిగిస్తాయి. ఇటీవల కాలంలో కూడా గ్రామీణ నేపథ్య చిత్రాలు మళ్లీ ఉత్సాహంగా తీసుకుంటున్నాయి. ఉదాహరణ : రంగస్థలం వంటి చిత్రాలు గ్రామీణ జీవనంఖులని మానవీయతను, భావోద్వేగాలను మళ్లీ తెరపైకి తెచ్చాయి. గ్రామీణ జీవితం కేవలం దృశ్య సౌందర్యంగా కాకుండా సామాజిక సత్యం, సాంస్కృతిక మూలంగా ప్రతిబింబిస్తుంది. అది మన తెలుగు సంస్కృతికి ప్రానం. తెలుగు సినీ సాహిత్యం యొక్క అతి పెద్ద సాంస్కృతిక సేవ దాని భాషా సౌందర్యం. సినీ గేయ రచయితలు కవిత్వాన్ని కేవలం కొన్ని పేజీలకే పరిమితం చేయకుండా, పాటల రూపంలో కోట్లమంది ప్రజలకు చేర్చారు.

ఆత్రేయ, డా॥. సింగిరెడ్డి నారాయణరెడ్డి, వేటూరి సుందరరామమూర్తి, సిరివెన్నెల సీతారామశాస్త్రి వంటి మహనీయులు తమ పాటల్లో తెలుగు భాషా మాధుర్యాన్ని పండిత ప్రయోగాలను, భావుకతను పొందుపరిచారు.

**2.8 ప్రాంతీయ మరియు మాండలికాలు – వైవిధ్యం :**

తెలుగు సంస్కృతి ప్రాంతాలవారీగా భిన్నంగా ఉంటుంది. ఈ వైవిధ్యాన్ని ఇటీవలే తీసే సాహిత్యం బలంగా ప్రతిబింబిస్తోంది. వివిధ మాండలికాలు (రాయలసీమ, తెలంగాణ, కోస్తా) మరియు ప్రాంతీయ ఆచారాలు, కథనాలు అంతర్భాగమయ్యాయి.

**మాండలిక ప్రయోగం :**

ఒకప్పుడు కేవలం శుద్ధమైన తెలుగు మాత్రమే కనిపించేది. కానీ ఇప్పుడు సంభాషణల్లో, పాటల్లో కూడా తెలంగాణ మాండలికం రాయలసీమ భాష కనిపిస్తుంది. ఇది సినిమాను ప్రజలకు మరింత దగ్గర చేసింది. ఫిదా, బలగం వంటి చిత్రాలు వివిధ ప్రాంతాల జీవనశైలిని, ఆచారాలను యథాతథంగా చూపించాయి. ఉదాహరణ : రంగస్థలం

సినిమా 1980 కాలం గ్రామీణ ఆంధ్రప్రదేశ్ నేపథ్యంలో రూపొందింది. అందుకే ఇందులో గోదావరి ప్రాంతపు గ్రామీణ తెలుగుభాష మాటల తీరు, సామెతలు సహజంగా కనిపిస్తాయి. ఏమయ్యా - ఏమయిందిరా? "రా బంగారం", అది ఏమి పని రా?, బిడ్డా - పిల్లాడా / ప్రియంగా పిలిచే మాట, పోరా/రా - స్నేహంగా పిలిచే మాట, ఏందిరా - ఏమిటి?, వచ్చిండు, పోయిండు వంటి పదాలు, "నిప్పు లేకుండా పొగరాదు" "చేతిలో ఉన్న పిట్ట అడవిలో ఉన్న పది పిట్టల కంటే మేలు" - అంటే మన దగ్గర ఉన్నది విలువైనది ఆశపడి ఉన్నదాన్ని కోల్పోవద్దు అనే భావం తెలుపుతుంది. "పులిని చూసి నక్కవాతలు పెట్టుకున్నట్టు", "ఎద్దు ముందుకు నడిస్తేనే బండి ముందుకు పోతుంది", "డబ్బు కంటే బంధాలు గొప్పవి", "చేసిన పనికి ఫలితం తప్పదు" ఈ విధమైన సామెతలు నిజ జీవితానికి దగ్గరగా ఉంటాయి. "మహిష్మతి సామ్రాజ్యం", దేవసేన, ప్రభో! గౌరవపూర్వకమైన భాష మరియు చారిత్రక వాతావరణం కనిపిస్తుంది. ఈ విధమైన భాష వల్ల తెలంగాణ గ్రామీణ సంస్కృతి స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. ప్రస్తుత ధోరణులు & గ్లోబలైజేషన్ సాంస్కృతిక ఘర్షణ, ప్రస్తుతతరంలో ప్రపంచీకరణ (గ్లోబలైజేషన్) ప్రభావం వల్ల తెలుగు సినీ సాహిత్యం కొత్త మలుపు తీసుకుంది. సంప్రదాయ విలువలకు ఆధునిక పాశ్చాత్య సంస్కృతికి మధ్య జరిగే సంఘర్షణ అనేక కథనాలకు కేంద్రంగా మారింది.

**మారుతన్న విలువలు :**

కథల్లో వేగం పెరిగింది. అయినా కూడా యువ దర్శకలు తమ కథనాల్లో తెలుగు ఆచారాలు, పండుగలు, పాతకాలపు జ్ఞాపకాల వంటి సాంస్కృతిక అంశాలను ఫలితం చేస్తూనే ఉన్నారు.

**సాంకేతిక :**

విజువల్ ఎఫెక్ట్స్ మరియు అంతర్జాతీయ స్థాయి కథనాలలో తెలుగు సినిమా తెలుగు సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేస్తోంది. ఉదాహరణ : బాహుబలి వంటి చిత్రాలు భారతీయ ఇతిహాసాల స్ఫూర్తిని వేదికలపై నిలబెట్టాయి.

**2.9 శాస్త్రీయ కళల ప్రోత్సాహం :**

కె. విశ్వనాథ్ వంటి దర్శకులు భారతీయ శాస్త్రీయ కళలు (సంగీతం, నృత్యం) అంతరించపోకుండా వాటి గొప్పదనాన్ని, ప్రాముఖ్యతను తమ చిత్రాల ద్వారా చాటి చెప్పారు. ఉదాహరణ : శంకరాభరణం (శాస్త్రీయ సంగీతం) సాగర సంగమం (శాస్త్రీయ నృత్యం) చిత్రాలు తెలుగువారి కళాత్మక వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేశాయి. ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహమణ్యం, పి. సుశీల వంటి గాయకులు పాటల ద్వారా తెలుగువారి సంగీత సంస్కృతిని ఉన్నత శిఖరాలకు చేర్చారు.

**2.10 పాటల సాహిత్యం – సాంస్కృతిక ప్రతిబింబం :**

తెలుగు పాటల ప్రేమ, జాతి ప్రేమ, మానవతా భావలు వ్యక్తమయ్యాయి. భాషలోని పదములు మధురములు అనే భావం పాటల సాహిత్యంలో ప్రతిఫలిస్తుంది. కవులు సిరివెన్నెల సీతారామశాస్త్రి, వేటూరి ప్రభాకర శాస్త్రి, ఆరుద్ర, శ్రీశ్రీ, డా॥. సింగిరెడ్డి నారాయణరెడ్డి, దాశరథి కృష్ణమాచార్యులు వంటి వారు సినీ గీతాల ద్వారా తెలుగు భాషా సౌందర్యాన్ని పెంచారు. తెలుగు సినీ సంగీతం ఒక సొంత సంస్కృతిని సృష్టించింది. ఇది కర్ణాటక సంగీతం, హిందుస్థానీ శైలిల నుండి జానపద, పాశ్చాత్య రీతుల వరకు విస్తరించింది. పాటలు ప్రజల జీవితంలో భాగమయ్యాయి. వివాహాలు, శృంగారం, వేదాంతం, సామాజిక అంశాలు, ప్రకృతి వంటి అనేక విషయాలపై అత్యంత లోతైన కవితా దృష్టిని అందించాయి. విద్యార్థి జీవితంలో కూడా సినీ గీతాలు స్ఫూర్తిగా నిలిచాయి.

**ఉప సంహారం :**

తెలుగు సినీ సాహిత్యం ఒకప్పుడు కేవలం వినోదం మార్గంగా మొదలై నేడు తెలుగు ప్రజల సాంస్కృతిక ప్రణాళిక (కల్చరల్ బ్లూ ప్రింట్)గా నిలిచింది.

తెలుగు సినిమా కాలం గడిచేకొద్దీ తన రూపం, భాష, సాంకేతికత మార్చుకున్నప్పటికీ దాని ప్రాణం తెలుగు సంస్కృతి మాత్రం మారలేదు. పాత తరపు నిబద్ధత, కొత్తతరపు సృజనాత్మకత కలయికే తెలుగు సినిమా భవిష్యత్తు.

పురాణాల నుండి కుటుంబ విలువలు, సామాజిక సంస్కరణల నుండి భాషా సౌందర్యం వరకు ప్రతి అంశాన్ని తనలో ఇముడ్చుకుంది. కేవలం చరిత్రను ప్రతిబింబించడమే కాదు, భవిష్యత్తు తరాలకు తెలుగు సంస్కృతి యొక్క సారవంతమైన వారసత్వాన్ని, పరిణామక్రమాన్ని అందించే ఒక జీవన గ్రంథం.

**గ్రంథసూచి :**

1. సిరివెన్నెల సీతారామశాస్త్రి - సినీ సాహిత్య సంకలనాలు.
2. వేటూరి సుందరరామమూర్తి - సినీ పాటల సంకలనాలు.
3. తెలుగు సినిమా చరిత్ర - తెలుగు సినిమా అభివృద్ధి, సామాజిక ప్రభావం.
4. ఎస్.వి. శ్రీనివాస్ - తెలుగు సినిమా సాంస్కృతిక రాజకీయాలు.
5. ఎం.ఎల్. నరసింహం - భారతీయ సినిమాపై వ్యాసాలు మరియు పరిశోధనలు.
6. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ప్రచురించిన నివేదికలు.
7. తెలుగు సినిమాపై వచ్చిన వ్యాసాలు - ఈనాడు ఆదివారం పత్రి, ఆంధ్రజ్యోతి వారపత్రిక మొదలైనవి.

★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# తెలుగు - బంజారాల పొడుపు కథలు - ఒక పరిశీలన

**డా॥. భూక్యా వీరన్న**
అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలుగు శాఖ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, నల్లగొండ.
సెల్ : 95428 37542

సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.O.A) : 28-03-2026 ప్రచురణ (D.O.P) : 01-04-2026

పరిచయం :

పొడుపు కథలను లంబాడీలు 'వదోడ్' అని అంటారు. కథలు కల్పితం కావచ్చు లేదా నిజమైన సంఘటనలను కలిగినవి కావచ్చు. కాని పొడుపు కథలు జనుల అనుభవంలోంచి పుట్టుకొచ్చినవి. అవి సార్వజనీనమైనవి. ప్రతీకలకు, అలంకారాలకు ఆలవాలమై విజ్ఞానదాయకాలై ఉంటాయి. కాని సూటిగా అర్థాన్ని ఇవ్వవు.

పిట్ట కొంచెం కూత ఘనమన్నట్లుగా పొడుపు కథలు తక్కువ పదాలలో - ఎక్కువ అర్థాన్ని కలిగి ఉంటాయి. పొడుపు కథలు ఒక ప్రత్యేకతను కలిగిన జానపద సాహిత్య రూపాలు. జానపద సాహిత్యంలో పొడుపు కథలకు ఒక విశిష్ట స్థానం ఉంది.

వినని జానపదుని ఇందుకుదాహరణంగా తీసుకోవచ్చు. నేటికీ వాగ్రూప భాషలుగానే మిగిలి ఉన్న తెలుగుదేశంలోని గోండుల భాష, లంబాడీల భాష పరిశీలిస్తే గేయాలు ప్రథమ దశలో ఆవిర్భవించేవే అని అంగీకరిస్తాం. కేవలం గేయాలే కాక కథా గేయాలు కూడా ప్రథమ దశకు చెందినవే. గద్యకథనాలు రెండవ దశకు చెందినవి. గేయాల్లోని విషయాన్ని స్పష్టంగా వ్యాఖ్యానించే గద్యకథనమవసరం. గేయంలోని రాగ, లయ, తాళాల వల్ల అర్థం అడవిదారి పట్టిందనుకున్నప్పుడు గద్యాన్ని ఆశ్రయించక తప్పదు. అందువల్ల గద్యకథనాలు మానవ సంస్కృతి, చరిత్రలో రెండవదశకు చెందినవిగా అంగీకరించవచ్చు. ఇక పొడుపు కథలు తృతీయ ఘట్టంలో (చివరి దశలో) ఆవిర్భవించినవనే అభిప్రాయం ఆలోచించాల్సి ఉంది.

**బంజారాల పొడుపు కథలు**

బంజారాల పొడుపు కథలను ఈ కింది విధంగా వర్గీకరించవచ్చు.

1. వ్యవసాయాధారమైన పొడుపు కథలు

2. ప్రకృతి ఆధారమైన పొడుపు కథలు
3. శరీరాధారమైన పొడుపు కథలు
4. గృహజీవనాధారమైన పొడుపు కథలు
5. వస్త్రాధారమైన పొడుపు కథలు

**1. వ్యవసాయాధారమైన పొడుపుకథలు**

**పొడుపు కథ** : కాళస్ గట్లాపర ధ్వాళ్ డాంగ్ పడీ (యాంటి)

**అర్థం** : నల్లని గట్టు మీద తెల్లని కర్ర పడి ఉంది (పురితాడు)

**వివరణ** : ఈ పొడుపుకథలో ప్రకృతిసిద్ధమైన చీకటిని నల్లని గట్టుతోనూ, 'పురితాడు' (వరిగడ్డితో మెలి తిప్పబడిన తాడు)ను తెల్లని కర్రతోనూ పోల్చడం జరిగింది. బంజారాలు గడ్డి పురితాడును 'యాంటి' అంటారు. బంజారాలు నివసించే మారుమూల ప్రాంతాలలో పూర్వం విద్యుత్ సౌకర్యం ఉండేది కాదు. గడ్డివాములు సాధారణంగా నివాసాలకు దూరంలో పొలం గట్ల వెంట ఉండేవి. బంజారాలు రాత్రిళ్లు పశువుల కోసం గడ్డిని తేవడానికి వెళ్లినప్పుడు బహుశా వారికి చీకట్లో పురితాళ్లు కనిపించినప్పుడు అవి తెల్లగా కనబడడం వల్ల వారికి కలిగిన స్పందనను ఈ విధంగా పొడుపు కథ రూపంలో వెలిబుచ్చి ఉంటారు. పురితాళ్ల వినియోగం వ్యవసాయదారులకు ఇంతంతని చెప్పలేం.

**పొడుపు కథ** : గాపణ్ గోయీ, గట్లా చడేని (బండి).

**అర్థం** : కడుపుతో ఉన్న ఉడుము, గట్టెక్కదు (బండి).

**వివరణ** : బంజారాలు జీవించే పరిసరాలలో జంతువులనేకం కనిపిస్తుంటాయి. వాటిని తమ దైనందిన జీవనంలోని సంఘటనలతో పోల్చి చెప్పడం సాధారణం. ఈ పొడుపుకథలో బస్తాల బరువును మోస్తున్న బండి గర్భంతో ఉన్న ఉడుముతో పోల్చబడింది. బరువుగల బండి వెంటనే గట్టును ఎక్కజాలదు. ఉడుము కూడా చాలా బలాన్ని కలిగి ఉంటుంది. ఏదైనా పట్టిందంటే విడవదు. పట్టిన పట్టు విడవని వారిని ఉడుంపట్టు అని కూడా అనడం జరుగుతుంది. బంజారాలు పండిన పంటలను ఎడ్ల బండ్లపై సంతకు తరలించి అమ్ముకుంటారు. ధాన్యాన్ని బస్తాల్లో నింపి బండ్లపై తరలించేటప్పుడు దారిలోని ఎత్తయిన ప్రదేశాల్లో బండ్లు ఎక్కడం చాలా కష్టంగా ఉంటుంది. ఈ సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని పుట్టిందే ఈ పొడుపు కథ.

**2. ప్రకృతి ఆధారమైన పోడుపు కథలు**

**పొడుపు కథ** : కాళస్ గాఫ్డీరో, కొళ్జో మీటో (మంగా ళేర్ మాళో)

**అర్థం** : ఆవు నల్లనిది, దాని కాలేయం తియ్యగా ఉంది. (తేనెతుట్టె)

వివరణ: బంజారాల జీవనంలో పశుపక్ష్యాదులు ఒక భాగం. వారు వాటిని ఎప్పుడూ తమ దైనందిన కార్యకలాపాల్లో వినియోగించడం జరుగుతుంది. ఈ పొడుపు కథలో తేనెతుట్టెను నల్లావుతో పోల్చడం ఒక చక్కని భావన. తేనెతుట్టె నల్లగా ఉంటుంది. అందులోని తేనె తియ్యగా ఉంటుంది. తేనె తుట్టెను నల్లావుతోనూ అందులోని తేనెను కాలేయంగానూ చెప్పడం జరిగింది. లంబాడీలకు తేనెను సేకరించడం తెలుసు. ఈ సందర్భంలో నుండి పుట్టిందే ఈ పొడుపు కథ.

**పొడుపుకథ** : ఖండీ భరీ జారేమా, ఎక్కజ్ కాంక్ర (చంద మామ)

**అర్థం** : పుట్టెడు జొన్నల్లో, ఒకే ఒక రాయి (చంద్రుడు)

**వివరణ** : లంబాడీలు తమ ఆహారంలో జొన్నలు, సజ్జలు, మొక్కజొన్నలు, రాగులు మొదలైన వాటిని ఎక్కువగా

స్వీకరిస్తారు. వాటికి సంబంధించిన పంటలను పండిస్తారు. వీరికి జొన్నరొట్టెలంటే ఎంతో ఇష్టం. అనునిత్యం జొన్నలు వీరి కళ్లకు కనిపించడం వల్ల వాటిని చుక్కలతో పోల్చారు. అందుకే పుట్టెడు జొన్నల్లో ఒక్కటే రాయి అనే సామెత ప్రచారంలోకి వచ్చింది. బంజారాలు వ్యవసాయాన్ని ప్రధాన వృత్తిగా కలిగి ఉన్నందున వారి చుట్టూ ఉండే వస్తువులు, ఆహార ధాన్యాల ఆధారంగా పొడుపు కథలు పుట్టుకొచ్చాయి.

**పొడుపుకథ :** కాటతో కటేని, మారతో మరేని (ఛాంది)

**అర్థం :** కోస్తే తెగదు, కొట్టినా చావదు (నీడ)

**వివరణ :** నీడ స్వభావాన్ని ఈ పొడుపుకతలో చెప్పడం జరిగింది. నీడను కోస్తే తెగదని, ఎంత కొట్టినా అంతం కాదని దీని సారాంశం ఇది ప్రకృతికి చెందిన పొడుపు కథ. అయినా ఈ పొడుపు కథను బాగా పరిశీలిస్తే గీతలోని 'నైనంఛ్ఛిందంతి శస్త్రాణి' అన్న శ్లోకం గుర్తుకొస్తుంది. నిజానికి కోస్తే తెగనిది, కొట్టినా చావనిది ఆత్మ కూడా. ఆత్మస్వభావాన్ని అభివ్యక్తం చేస్తున్న పొడుపు కథ ఇది.

లంబాడీల పొడుపు కథలను పరిశీలించినప్పుడు వారిది పూర్తిగా వ్యవసాయక కుటుంబ వాతావరణమని, వారి జీవనవిధానం అరణ్య జీవన విధానమని తెలుస్తుంది.

### 3. శరీరాధారమైన పొడుపు కథలు

**పొడుపు కథ :** కోరస్ కొళ్లీ మా, తోతబాయి నాచ్రీ జీబ్.

**అర్థం :** కొత్త ముంతలో, చిలుక నాట్యం చేస్తుంది నాలుక

**వివరణ :** కొత్త ముంతలో చిలుక నాట్యం చేస్తుందని నోటిని కొత్త ముంతతోనూ, నాలుకను చిలుకతోనూ పోల్చి చెప్పిన పొడుపు కథ ఇది. నాలుకను పోల్చడంలో కొత్తదనం ఉంది. ముఖం రంగస్థలమైతే, నాలుక నాట్యం చేసే చిలుకయ్యింది. అప్పుడు మనిషి బుద్ధి సూత్రధారి అవుతుంది. నాలుక నటి అవుతుంది. మంచి ప్రదర్శన ఇస్తే ప్రేక్షకులు ఆనందిస్తారు. మనం నాలుకతో చక్కగా సంభాషిస్తే అందరూ మెచ్చుకుంటారు. లేకుంటే నొచ్చుకుంటారు. వారు తమ చుట్టూ కనిపించే ప్రకృతిలోని అందాలే ఎప్పుడూ కళ్ల ముందు మెదులుతాయి కాబోలు నోటిని కొత్త కుండతోనూ, నోట్లోని నాలుక తోనూ పోలుస్తూ ఈ పొడుపు కథను చెప్పడం జరిగింది. దీనివల్ల బంజారాల

ప్రకృతిలో జీవిస్తారని, వారి జీవనం ప్రకృతిలోని అంశాలకు దగ్గరగా ఉంటుందని అర్థమవుతుంది.

**పొడుపు కథ :** పోలస్ లాకడే మా, బత్తీస్ ఇండా (దాంత్)

**అర్థం :** బుర్రలాంటి మొద్దులో ముప్పై రెండు గుడ్లున్నాయి (దంతాలు)

**వివరణ :** శరీరంలోని నోటి భాగం బుర్రలాంటి కర్ర మొద్దుతో పోల్చబడింది. అందులోని ముప్పై రెండు గుడ్లు ఏవో కావు, నోటిలోని పళ్లు. నోటిని గూడుతోనూ నోట్లోని పళ్లను పిట్టగుడ్లతోనూ పోలుస్తూ ఈ పొడుపు కథను చెప్పడం జరిగింది. దీనివల్ల కూడా బంజారాలు ప్రకృతిలో జీవిస్తారని, వారి జీవనం ప్రకృతిలోని అంశాలకు దగ్గరగా ఉంటుందని అర్థమవుతుంది.

### 4. గృహ జీవనాధారమైన పొడుపుకథలు

**పొడుపు కథ :** చాల్తీ గాప్టీర్, దూద్ రడ (ఘట్టి)

**అర్థం :** నడిచే ఆవుకు, పాలు కారుతున్నాయి (ఇసుర్రాయి)

**వివరణ :** లంబాడీల ప్రధాన వృత్తి వ్యవసాయమని ఇదివరకే చెప్పుకొన్నాం. వీరిలో చాలా మంది గోపాలకులు. వీరి జీవనంలో ఆవులు ముఖ్యపాత్ర వహిస్తాయి. వీరు హిందువులు కాబట్టి ఆవులను పూజిస్తారు, పవిత్రమైనవిగా

భావిస్తారు. బంజారాల శ్రమ జీవనాన్ని ప్రతిబింబించే పొడుపు కథలు ఎక్కువగా ప్రచారంలో ఉన్నాయి. ఇసుర్రాయిని నడిచే ఆవుతో పోల్చడం ఈ పొడుపు కథలోని విశేషం. ఇసుర్రాయి ఆవు అయితే, అది తిరుగుతున్నప్పుడు పాలు. ఈ పొడుపుకథ లంబాడీల వస్తు సంస్కృతిని ప్రతిబింబిస్తుంది.

**పొడుపు కథ** : బాప్ బేటో, బేటా ఫర్రో (బింద్యాన్, లోటా)

**అర్థం** : తండ్రి కూచుంటే, కొడుకు తిరుగుతున్నాడు (బిందె, చెంబు)

**వివరణ** : ఈ పొడుపు కథలో ఒక చక్కని పోలిక ఉంది. తండ్రిని బిందెతోనూ, కొడుకును చెంబుతోనూ పోల్చడం జరిగింది. ఎదిగిన కొడుకులు ఉన్నప్పుడు వాళ్లను పని కోసం బయటకు పంపించి తండ్రులు ఇంట్లోనే ఉండడానికి అవకాశం ఉంది. నీళ్ల బిందెను ఒకచోట కుదురుగా పెట్టి చెంబుతో నీటిని అందరికీ ఇవ్వడం మనకు అలవాటే. ఇందులో ఒక చక్కని అంశం దృశ్యమానం అయింది. కుటుంబ మర్యాదను, కుటుంబ సభ్యుల మధ్య ఉన్న అనుబంధానికి కూడా గుర్తుగా ఉందీ పొడుపు కథ.

**పొడుపు కథ** : అవడాకో నందియా, ఖీంచన్ భాందియా (పీస)

**అర్థం** : ఉన్నది కొంచెమైనా గట్టిగా కట్టాలి (డబ్బులు)

**వివరణ** : ఉన్నది కొంచెమైనా చక్కగా దాచుకోవాలని డబ్బును ఉద్దేశించే చెప్పినదే ఈ పొడుపు కథ. లంబాడీలు పైసలను 'పీసా' అంటారు. డబ్బులను దాచుకోవడానికి వారికి భోషాణాలుండవు. సాధారణంగా బట్టలో కట్టి దాచుకొంటారు. పూర్వకాలంలో రూపాయికున్న విలువ నేటి రూపాయి కంటే గొప్పదే. ఆ కాలంలో నాణాలే చలామణిలో ఉండేవి. సామాన్య గృహస్థులే కాక గిరిజనులు కూడా ప్రతి పైసకు ఎంతో విలువనిచ్చేవారు. ఒక పైస కింద పడితే తీసుకొని కళ్లకద్దుకొని సంచిలో వేసుకొనే ఆచారం ఉంది. కాబట్టే పైస చిన్నదైనా దాన్ని ఎక్కడో ఒక చోట వస్త్రంలో ముడివేస్తే అది చాలా భద్రంగా ఉంటుంది. స్త్రీలైతే కొంగులో ముడివేసుకుంటారు. మగవాళ్లయితే రుమాలులో భద్రపరుచుకునేవారు. ఇంట్లో కూడా నాణాలను బట్టలో ముడివేసి భద్రంగా దాచిపెడతారు. అందుకే కొంచెం డబ్బు ఉన్నా కట్టుకుంటామని పొడుపు కథ రూపంలో చెప్పడం జరిగింది. ప్రతి పైసను జాగ్రత్తగా వాడుకొనే నేపథ్యంలోంచి వచ్చిందే ఈ పొడుపు కథ. దీనివల్ల బంజారాల ఆర్థిక స్థితిగతులతో పాటు డబ్బును అపురూపంగా భావించే వారి మనస్తత్వం కూడా గోచరిస్తుంది.

**పొడుపు కథ** : సాప్ సర్క, తిత్తర్ లట్క (బొక్న)

**అర్థం** : పాము జారుతూ ఉంది, కంజు పిట్ట వేలాడుతూ ఉంది (చాంతాడు, బొక్కెన)

**వివరణ** : చాంతాడును పాముతోను, బొక్కెనను కంజుపిట్టతోనూ పోలుస్తూ వ్యక్తీకరించిన పొడుపు కథ ఇది. ఇక్కడ పాము జారుతూ ఉంటే, కంజు పిట్ట వేళ్లాడుతూ ఉందని ఊహ. ఆ ఊహ వెనుక అసలు వస్తువులు చాంతాడు, బొక్కెనలు. లంబాడీలు సాధారణంగా అడవుల్లో నివసించడం వల్ల వీరికి పాములతోను, పక్షులతోను, జంతువులతోను ఒక రకమైన అనుబంధం ఏర్పడుతుంది. ఇవన్నీ వీరి జీవనంలో భాగంగా కలిసిపోతుంటాయి. బంజారాలు కంజు పిట్టను 'తిత్తర్' అంటారు. కంజు పిట్టలు, తీతువలు, అడవికోళ్లు, కుందేళ్లు, అడవి పందులు మొదలైన వాటిని తరచుగా వేటాడుతారు. బంజారాలు తమ చుట్టూ ఉన్న జంతుజాలంతో పోలుస్తూ పొడుపు కథలను ప్రచారంలోకి తెచ్చారని ఈ పొడుపు కథ వల్ల మనకు తెలుస్తుంది.

**పొడుపు కథ** : అడ్డాకో మాటి, కొళ్లఘాల్లేన్ బ్యాటో (బింద్య)

**అర్థం** : పొట్టిమనిషి కడెం తొడుక్కొని కూచున్నాడు (బిందె)

**వివరణ** : బిందెను కడియం తొడుక్కొని కూర్చున్న చిన్న పిల్లవానితో పోల్చి చెప్పిన పొడుపు కథ ఇది. బంజారాల

ఇళ్లలో నీళ్లను నిలువచేయడానికి ఇత్తడి బిందెలను వాడుతారు. ఆ బిందెలు పెద్దగా ఉండి రెండు వైపులా వలయాకారపు కడియాలు కలిగి ఉంటాయి. ఈ కడియాలను పట్టుకొని' బిందెలను ఒక చోట నుండి మరొక చోటికి తీసుకొని పోవడం జరుగుతుంది. బంజారాలలో మగవారు చేతులకు లావుపాటి వెండి కడియాలను తొడుగుతారు. వాటిని వారు అలంకరణగా భావిస్తారు. చిన్న పిల్లలు కూడా అలాంటి కడియాలను తొడుక్కోవడం జరుగుతుంది. తలకు రుమాలు, చేతులకు కడియాలు లంబాడీల సాధారణమైన అలంకరణలు. అరుగుల మీద బిందెలను పెట్టినప్పుడు బహుశా అవి కడాలను తొడుక్కొని కూర్చున్న పిల్లల్లాగా కనిపించి ఉండవచ్చు. అందుకేనేమో ఈ పొడుపు కథ ఇంతగా ప్రచారంలోకి వచ్చింది. దీనివల్ల బంజారాల దైనందిన జీవనంలోని వస్తు సంస్కృతి మనకు అవగతమవుతుంది.

**పొడుపు కథ** : అత్తా జావూ వత్త జావూ, బనా డాండీర్ లీంబూ లావూ (ఈండా)

**అర్థం** : అక్కడ ఇక్కడా పోయి, కాడలేని నిమ్మకాయ తెస్తా (గుడ్డు)

**వివరణ** : ఈ పొడుపు కథ ఒక ప్రత్యేకమన కథనాన్ని తెలుపుతూ ఉంది. అక్కడిక్కడా వెతికి కాడలేని నిమ్మకాయ తెస్తానని అనడంలో గుడ్డును ఎక్కడో వెతికి తెచ్చిన కథనం తెలుస్తుంది. గుడ్డును కాడలేని నిమ్మకాయతో పోల్చి చెప్పడం బంజారాలకే చెల్లింది. వాళ్లకు కోళ్ల పెంపకం గురించి ఒకరు చెప్పవలసిన పని లేదు. తద్వారా కోడి గుడ్లతో నిత్యానుంబంధం ఏర్పడడం సహజం. గుడ్డును వెతికి తేవడం వెనక బంజారాల గృహజీవనంలోని కొన్ని అంశాలు దాగి ఉన్నాయి. లంబాడీలు సాధారణంగా ఇంట్లో పశువులతో పాటు కోళ్లను కూడా పెంచినప్పుడు అవి కొన్నిసార్లు గుడ్లను ఇంట్లో కాకుండా బయట దొడ్లోనో లేదా చేసులోనో పెడ్తుంటాయి. ఒక్కోసారి కోడిగుడ్లను అక్కడక్కడా వెతికి తీసుకురావలసి వస్తుంది. ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొనే ఈ సామెతను చెప్పినట్లు తెలుస్తున్నది. ఈ సామెతలో ఒక చక్కని వైవిధ్యభరితమైన బంజారాల జీవనదృశ్యం కనిపిస్తుంది. గుడ్డును నిమ్మకాయతో పోల్చడంలో నూతనత్వం ఉంది.

**పొడుపు కథ** : సాసూ, బ్వాడీ, నణద్, భౌజాయి, తీన్ బాటీ కిదీ, సారీ సారీ ఖాదీ (తీన్ బాటి)

**అర్థం** : అత్త, కోడలు, ఆడపడుచు, వదినలు మూడే రొట్టెలు చేసి, తలా ఒకటి తిన్నారు. (మూడే రొట్టెలు)

**వివరణ** : బంజారాలు గృహజీవనంలో తమవారి మధ్య ఉన్న బంధుత్వాలను అనుసరించి కూడా పొడుపు కథలను చెప్పడం జరిగింది. ఈ పొడుపు కథలో ఒక యుక్తిసహితమైన అంశం ఉంది. అత్త, కోడలు, ఆడపడుచు, వదిన అని నాలుగు రకాలవాళ్లున్నా వ్యక్తులు మాత్రం ముగ్గురే. ఆ ముగ్గురూ కలిసి మూడు రొట్టెలను చేసి ముగ్గురూ ఒక్కొక్కటి చొప్పున తిన్నారని అర్థం. కాని చూడడానికి నలుగురు వ్యక్తులు మూడు రొట్టెలను ఒక్కొక్కటి చొప్పున ఎలా తిన్నారని అనిపిస్తుంది. ఇది 'మెదడుకు మేత' లాంటిది. దీన్ని తికమక పెట్టే పొడుపుకథగా పేర్కొనవచ్చు.

**పొడుపు కథ** : ఊ రతో బంచియా, నరతో బంచా కోని (పాణి)

**అర్థం** : అవి ఉంటేనే బతుకుతాం, లేకుంటే బతకలేం (నీళ్లు)

**వివరణ** : ఈ పొడుపు కథలో నీటి గొప్పతనం చెప్పబడింది. మానవ జీవనంలో నీటికి అత్యంత ప్రాధాన్యం ఉంది. నీరు లేనిదే మనం బతకడం కష్టం. అందుకే నీరుంటేనే బతకగలం, లేకుంటే బతకలేమనే పొడుపు కథ బంజారాలలో వ్యాప్తి చెందింది. బంజారాలు అడవిలోనైనా తమ నివాసాలను ఏర్పరచుకుంటారు. మంచి గాలి, వెలుతురు, నీరు అందుబాటులో ఉంటే వీరికి ఇంకేమీ అనసరం లేదు. కొన్ని లేకున్నా సర్దుబాటు చేసుకుంటారు కాని నీరు మాత్రం అందుబాటులో లేకుంటే ఓర్చుకోలేరు. ఉదాహరణకు మన రాష్ట్రంలో బంజారాలు ఎక్కువగా కృష్ణా గోదావరి నదీ పరీవాహక ప్రాంతాల్లోనే ఉండడం గమనించదగ్గ విషయం.

**5. వస్త్వాధారమైన పొడుపు కథలు**

**పొడుపు కథ** : అబ్డీ క్ పిట్టీ, ఝూడ్ ఝూడ్ కూటి (కొరాడీ)

**అర్థం** : చిన్న పిట్ట, చెట్టూ చెట్టూ కొడ్తుంది (గొడ్డలి)

**వివరణ** : ఇందులో గొడ్డలి చిన్న పిట్టతో పోల్చబడింది. అది ప్రతిచెట్టునూ కొడ్తుందని ఈ పొడుపు కథలోని భావం. బంజారాల ప్రధాన వృత్తి వ్యవసాయం. అడవి నుండి కట్టెలను తెచ్చి అమ్ముకొని కూడా జీవనాన్ని సాగిస్తారు. గొడ్డలిని చెట్లను నరకడానికి ఉపయోగిస్తారు. గొడ్డలి చేతిలో లేకుండా సాధారణంగా బంజారాలు అడవికి వెళ్లరు. తమ దైనందిన జీవనంలో ఉపయోగించే వివిధ వస్తువులను మేళవించి పొడుపుకథలను చెప్పడం వీరికి అలవాటే. ఈ పొడుపు కథ ద్వారా బంజారాలు అడవుల్లో కట్టెలు కొట్టి వాటిని అమ్ముకొని జీవిస్తారని తెలుస్తున్నది.

**ముగింపు :**

బంజారా భాషకు లిపి లేని కారణంగా అక్షరరూపంలో వీరి కథలేమీ మనకు లభించవు. అక్కడక్కడ వృద్ధులు చెప్పుకొనే కథల్ని అనుసరించి వారి జీవన విధానాన్ని గ్రహించాలి. వీరి కథల్లో అప్పులిచ్చినవాళ్లు పెట్టే బాధలు, మరదళ్లను వదినలు హింసించే తీరుతెన్నులు, చెల్లెళ్లపై అన్నలకున్న అనురాగాలు, పక్షులకు, జంతువులకు సంబంధించిన విచిత్ర సన్నివేశాలు - ముఖ్యంగా హాస్యరస ప్రధానమైన కథలు మనకు వాగ్రూపంలో లభిస్తున్నాయి. వీరి పొడుపు కథల్ని 'వదోడ్' అంటారు. వీరి పొడుపు కథలు వస్తు దృష్ట్యా ఐదు రకాలుగా విభజింపబడ్డాయి. బంజారాల పొడుపు కథల్లో వస్తుసంస్కృతి, గృహ, వ్యవసాయ జీవనవిధానాలు తెలుస్తున్నాయి.

**ఆధార గ్రంథాలు :**


1. సుగాలి సంస్కృతి, భాషా సాహిత్యాలు, సిద్ధాంత గ్రంథం - ఆచార్య ఎం. గోనానాయక్
2. నల్లగొండ జిల్లా బంజరా సాహిత్యం - జీవన చిత్రణ - ఆచార్య సూర్యాధనంజయ్
3. డా॥ జనపాల శంకరయ్య, తెలుగు లంబాడీల గేయ సాహిత్యం
4. ఆచార్య జి.ఎన్.రెడ్డి. తెలుగు పొడుపు కథలు


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# చలం నవలలు - స్త్రీ పాత్ర చిత్రణ

**డా॥. జి. తిరుమల రెడ్డి**
పాఠశాల సహాయకులు (తెలుగు), ఆత్మకూరు, నెల్లూరు జిల్లా.
సంచారవాణి : 9490945268

సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.O.A) : 28-03-2026 ప్రచురణ (D.O.P) : 01-04-2026

**వ్యాస సంగ్రహం**

స్త్రీకి కూడా శరీరం ఉంది. దానికి వ్యాయామం కావాలి. ఆమెకు మెదడు ఉంది. దానికి జ్ఞానం ఇవ్వాలి. ఆమెకు హృదయం ఉంది. దానికి అనుభవం ఇవ్వాలి. అంటూ స్త్రీల ప్రగతిని కాంక్షించి, కథలు, నవలలు, నాటికలు, మ్యూజింగ్స్, ప్రేమలేఖలు రాసి వచన సాహిత్యానికి ఒక నూతన ఒరవడిని సృష్టించారు. స్త్రీ, పురుషుల ప్రణయం గురించి తెలిపారు. వీరు స్త్రీ, పురుష సంయోగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన రచయితగా కనిపిస్తారు. వీరి నవలలో స్త్రీ పాత్రలను చిత్రించిన రీతిని పరిశీలిద్దాం.

**కీలక పదాలు**

రసానందభరితం, సౌందర్యోపాసన, ప్రణయం, సంఘర్షణ, ఆత్మార్పణ, పురుషాధిక్యం, ఆత్మహుతి, జీవితాదర్శం.

## 1. ప్రవేశిక

తెలుగు సాహిత్యంలో గుడిపాటి వెంకట చలం గారికి ఒక విశిష్ట స్థానం ఉంది. స్త్రీవాద పక్షపాతిగా వారి అభివృద్ధికి పాటుపడే నవలలు రచించి, స్త్రీ పక్షపాతి ముద్ర పడ్డ విశిష్ట రచయిత గుడిపాటి వెంకట చలం. తెలుగు నవలా సాహిత్యంలో దూషణ, భూషణలను చవి చూసిన రచయిత చలం. ఈయన కాల్పానిక వాది. వీరి రచనలలోని విలక్షణతను పరిశీలించిన తరువాత వీరి నవలలపై వ్యాసం రాయాలనే సంకల్పంతో ఈ వ్యాసం రాశాను.

## 2. విషయ వివరణ

చలం ముఖ్యంగా శశిరేఖ, దైవమిచ్చిన భార్య, అమీన, వివాహం, బ్రాహ్మణీకం, అరుణ, జీవితాదర్శనం, నవలలు రచించారు. వీరి నవలల్లోని స్త్రీ పాత్రలను చిత్రీకరించిన తీరుతెన్నులు ఇలా ఉన్నాయి.

### 2.1 శశిరేఖ

చలం రాసిన మొదటి నవల ఇది. ఇది గ్రాంథికంలో ఉన్నప్పటికి సంభాషణ అంతా వ్యవహారంలో సాగుతుంది.

ఈ నవల చదివితే ఇంద్రియ నిగ్రహం అదుపు తప్పుతుంది. అంతటి మానసిక కల్లోలానికి గురి చేసి, పాఠకుని హృదయాన్ని రసానందభరితం చేస్తుంది. బాల్య వివాహాల వలన వారి దాంపత్య జీవితం ఎలా చిన్నాభిన్నం అవుతుందో తెలిపారు. ఇందులో శశిరేఖ ప్రధాన పాత్ర. ఈమెలో ప్రేమ, సౌందర్యోపాసన, స్వేచ్ఛ ఉన్నాయి. శశిరేఖ తన ప్రణయానికి అడ్డు తగులుతున్న భర్త, తండ్రి, అందరినీ విడిచి పెట్టి, తనకు నచ్చిన కృష్ణునితో తోడై ఇంటి నుండి పారిపోతుంది. అతను అందించే ప్రణయ సౌఖ్యానుభవాన్ని తనివి తీరా ఆస్వాదిస్తుంది. శశిరేఖ తనకు నచ్చింది చేసే మొండిపట్టు కలది. కృష్ణుడితో సౌఖ్యం అనుభవిస్తూనే సుందరరావు అనే మరొక వ్యక్తితో సంబంధం ఏర్పాటు చేసుకుంటుంది. వీరిద్దరిలో కృష్ణుడిది ప్రేమ, సుందరరావుది కామం. కామం క్షణికం, ప్రేమ శాశ్వతం. వీరిలో ఎవరో ఒకరితో ఉండి ఉంటే జీవితం బాగుండేది. అస్థిరత్వం కలిగిన మనస్తత్వం కావడం వలన సామాజికంగా పతనమవుతుంది. శశిరేఖ మొదట భర్తను, తరువాత కృష్ణుడు, సుందరరావు, రామారావు, ధర్మారావు, లాంటి వాళ్ళతో ఎంత మందితోనో ఆమె జీవితం ముడిపడింది.వ్యవస్థా ధిక్కారం స్త్రీని ఎంతటి నీచ స్థాయికి దిగజార్చుతుందో శశిరేఖ పాత్ర ద్వారా తెలిపారు.

ఈ నవలలో సామాజిక వ్యవస్థకు, వైయుక్తిక స్వేచ్ఛకు రెండింటి మధ్యగల సంఘర్షణను తెలియజేయడం జరిగింది. స్త్రీ పురుషుల మధ్య ప్రణయం వికసించడానికి సంకుచిత అధికారం, నిష్ప్రయోజనం లేని బాల్య వివాహం దోహదపడలేదని ఈ నవలలో తెలిపారు. వివాహం అంటే ఏమిటో అర్థం చేసుకోలేని వయసులో జరిగే బాల్యవివాహాలు స్త్రీల జీవితాన్ని ఏవిధంగా కుదిపేస్తాయో తెలిపారు. ఇష్టంలేని భర్త దగ్గర లభించని ప్రేమ, అభిమానం, స్వేచ్ఛ కోసం వారు చేసే సాహసాలను ఇందులో వివరించారు. అయితే వ్యవస్థకు వ్యతిరేఖంగా నడిచిన వారు వైఫల్యానికి గురిగాక తప్పరని చలం నిరూపించారు.

**2.2 దైవమిచ్చిన భార్య**

వివాహం అయిన కూడా తనకు ఇష్టంలేని వ్యక్తితో ప్రణయ సౌఖ్యాన్ని పొందడం ఇష్టంలేక సంప్రదాయానికి తిలోదకాలు వదిలి ఆదర్శ ప్రణయం కోసం అర్రులు చాచిన పద్మావతి పాత్ర 'దైవమిచ్చిన భార్య' నవలలో ప్రధాన పాత్ర. బాల్యంలో తన మేన మామతో వివాహం అవుతుంది. అతను చదువు ధ్యాసలో పడి పద్మావతిని నిర్లక్ష్యం చేస్తాడు. సంపన్న కుటుంబం కాబట్టి పద్మావతి కూడా చదువుకుంది, తెలివైంది. తన భర్త నుండి సరైన తోడ్పాటు లభించకపోవడం వలన చిన్న నాటి స్నేహితుడు అయిన రాధాకృష్ణతో సంబంధం ఏర్పరుచుకుంటుంది. భర్తతో కలిసి కాపురం చేయడమా? ప్రియునితో లేచిపోవడమా? అనే సంఘర్షణకు లోనవుతుంది. చివరికి ప్రియునితో లేచపోవడానికి నిర్ణయించుకొని, ఆ మార్గాన్నే ఎంచుకుంటుంది. ఆమెకు ఆ సంతోషం ఎంతోకాలం నిలువలేదు. భర్త అధికారానికి, ప్రియుని ప్రేమకు మధ్య సతమతమై చివరికి ఆత్మార్పణకు పాల్పడుంది.

ఇందులో ఒక స్త్రీ సమాజం, సంప్రదాయం, పురుషాధిక్యం నుండి స్వేచ్ఛగా బతకాలనుకొనే క్రమంలో ఆమెను పురుష సమాజం పావులాగా ఎలా వాడుకుంటుందో చూపిస్తాడు. నిజానికి 'ప్రేమ అనేది ఆకాశంలో దానంతట అది వెలిగే జ్యోతి కాదు. మనం దానిని భద్రంగా పెంచి, కాపాడి పోషించాలి. లేకపోతే పూవులోని మృదుపరిమళం వలె ఎగిరి పోతుంది' అనే జీవిత సత్యాన్ని రచయిత ఈ నవలలో ప్రబోధించాడు. పద్మావతి జీవితంలో ఎదురైన సంఘర్షణ, ఆమె ఎదుర్కొన్న సమస్యలు వాటి నుండి ఆమె అధిగమించడానికి చేసిన ప్రయత్నాలు స్త్రీల ఆలోచనల్లోని మార్పులకు సంకేతాలుగా భావించవచ్చు. ఇందులో పద్మావతిని స్త్రీల భావాల రూపమే గాని వ్యక్తి అనుకోవడానికి వీలులేదు. శశిరేఖలో నాయిక సంఘం తెచ్చిన ఒత్తిడిని తట్టుకోలేక పోయింది. దైవమిచ్చిన భార్యలో పద్మావతి విరుద్ధమైన ప్రేమను కోరి, సంఘర్షణను పొంది హింసకు లోనై ఆత్మహుతి గావించుకుంటుంది. పాశవికమైన పురుషాధిక్యం, సంఘక్రౌర్యం పద్మావతిని బలిగొంటాయి.

**2.3 అమీనా**

ఇది నాలుగు భాగాలున్న రచన. ఇది పూర్తి కావడానికి 16 వంవత్సరాల కాలవ్యవధి పట్టింది. దీనిని చలం ఆత్మకథగా భావించవచ్చు. ఇందులో చలం స్వేచ్ఛా ప్రణయానికి చిహ్నంగా తన అంతరాత్మకు ప్రతిబింబంగా చిత్రించుకున్నాడు. అమీనాలోని సాధారణమైన కోరికలు, భావాలు తప్ప మరే ఇతరమైన అసాధారణతలు కనిపంచవు. రచయితకు అమీనా అంటే అమిత ఇష్టం. కానీ రచయిత స్నేహితురాలు డాక్టరు రావడంతో రచయిత ఆలోచనలు నుండి అమీనా మాయమవుతుంది. డాక్టరు వెళ్ళిపోవడంతో తిరిగి రచయిత మనసులో అమీనా ఆలోచనలు మెదులుతాయి. ఈ భావాన్ని గమనిస్తే, స్వేచ్ఛా ప్రణయం తప్ప మిగిలినవి అశాశ్వితం అని తెలుస్తుంది. రచయిత శ్యామల ఆకర్షణకు లోనై ఆమె ఊరికి వెళ్తాడు. శ్యామల అతనిని తిరస్కరిస్తుంది. చివరి భాగంలో రచయిత భార్య సుబ్బులు రాకతో మరలా అమీనా మీద వలపు తగ్గి కథ మలుపు తిరుగుతుంది. సుబ్బులు రచయితకు శాశ్వితంగా తగిలించిన అమీనాకు ఒక ముసలి వాడితో వివాహం అవుతుంది. చివరికి అమీనా తన భావాన్ని అర్థం చేసుకోకుండా వెళ్ళిపోయిందని బాధపడతాడు. రచయితకు అందకుండా తిరిగి రాని లోకాలకు వెళ్ళిపోతుంది. చలం ఆశించిన స్వేచ్ఛ, ఆదర్శం ఈ లోకంలో ఎదగని పువ్వుల్లో, పసిపిల్లలలో కనిపిస్తుందని దాన్ని అందుకోవాలంటే సర్వ త్యాగికి సాధ్యమని తెలుస్తుంది.

**2.4 మైదానం**

మైదానం నవలలో ప్రధాన పాత్ర రాజేశ్వరి. ఇది ఉత్తమ పురుషలో తన స్నేహితురాలికి ఉత్తరం రాస్తున్న ధోరణిలో కథ సాగుతుంది. సుఖానుభావానికి వివాహం అవసరంలేదని, ఇరువురికీ ఇష్టంలేని వివాహం చేయరాదని, కులం, వయస్సు, స్థలం ప్రధానం కావని చలం ఈ నవల ద్వారా తెలియజేశాడు.

రాజేశ్వరి బ్రాహ్మణ యువతి. ఒక ఛాందస్సునితో వివాహం అవుతుంది. తన కంటే పెద్దవాడైన భర్తతో సౌఖ్యాన్ని పొందలేక మహ్మదీయ యువకుడు అమీర్‌తో పరిచయం ఏర్పడి అతనితో కలిసి మైదానానికి వెళ్తుంది. అమీర్‌కి వేరే అమ్మాయితో వివాహం కావడంతో రాజేశ్వరిని తిరస్కరిస్తాడు. దీంతో రాజేశ్వరి మరో మహ్మదీయ యువకుడు మీరాతో పరిచయమవుతుంది. ఈ విషయం తెలిసిన అమీర్ మీరాను చంపబోయి తనకు తానే రాజేశ్వరి ఎదుట ఆత్మహత్యకు పాల్పడతాడు.

ఎక్కడ అణచివేత ఉంటుందో అక్కడ తిరుగుబాటు ధోరణలు అంటాయి అనడానికి ప్రతీకగా ఈ నవల నిలుస్తుంది. ఇవి వర్గం, వర్ణాలలో కాకుండా వ్యక్తులలో కూడా ఉంటాయని చలం స్త్రీ పురుష సంబంధాలలో వ్యక్తం చేసి చూపారు. వివాహ వ్యవస్థకు మూలాధారం అయిన శృంగారాన్ని, దానిలోని స్వేచ్ఛను నిర్లక్ష్యం చేస్తే, సున్నిత మనస్కులు, స్వేచ్ఛా ప్రియులు అటువంటి వివాహ వ్యవస్థకు ఎదురుతిరిగి విశృంఖల జీవితానికి అలవాటుపడతారని మైదానం నవల తెలియజేస్తుంది.

**2.5 వివాహం**

వివాహం నవలలో రవణ ప్రధాన పాత్ర. రవణ వెంకన్న పంతులుకి కూతురు వరుస అవుతుంది. తండ్రి మరణంతో రవణ వెంకన్న పంతులు చెంతకు చేరుతుంది. అసమర్థుడైన గోపాలరావుతో వివాహం అవుతుంది. భర్త నుండి తనకు ఎటువంటి సుఖం లేనందువలన జీవన స్రవంతిలో కొట్టుమిట్టాడుతూ ఉంటుంది. వెంకన్న పంతులు అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆమెని లొంగదీసుకోవాలని ప్రయత్నిస్తాడు. కానీ రవణ ముందు అతని ప్రయత్నాలు వీలుపడలేదు. రవణ తన వ్యక్తిత్వం నిలుపుకోవాలని, తన చాతుర్యం, సొంత తెలివి నశిస్తే, తాను నశించినట్లు అనే వ్యక్తిత్వం కలిగిన దృఢ చిత్తురాలు. ఆమెను పొందాలనుకొన్న వెంకన్న పంతులు, వాగ్లీల దుష్ట బుద్ధిని ముందే పసిగట్టిన ఆమె వారి పరిచయాలను హకద్దులు దాటనీయకుండా జాగ్రత్తపడుతుంది. వీరి మనస్తత్వాలు తెలుసుకున్న

రవణ 'స్త్రీ బ్రతుకింతే, పురుషుని అండలేనిదే స్త్రీ బ్రతుకు లేదు' అని కుమిలి పోతుంది. పరిస్థితుల ప్రభావంతో, సమాజ ద్వేషంతో రవణ, గోపాలరావు ప్రేమ ఫలవంతమౌతుంది. రవణ, గోపాలరావుకు తన ప్రాణాలను అర్పిస్తుంది.

ఈ నవలలో చలం భావన ఏమిటంటే వివాహ బంధం అనేది స్త్రీ పురుషుల మధ్య ప్రణయానురాగాలతో జీవించడానికే గాని, నిరంతరం పురుషులు స్త్రీలపై అధికారం చెలాయించడానికి కాదని నిరూపిస్తుంది. స్త్రీకి మనస్సులో లక్షవాంఛలు ఉన్నా అవి మనసు లోపల అణచుకోవాల్సిందే గానీ వాటిని ఆచరణలోనికి తీసుకురావడం సాధ్యం కాదనే విషయం తెలుస్తుంది. భర్త యముడిగా గానీ అశక్తుడుగా గానీ అయితే ఒకసారి అతని కబంధ హస్తాలలో చిక్కుకుంటే చివరికి తనువు చాలించాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని ఈ నవల నిరూపిస్తుంది.

**2.6 బ్రాహ్మణికం**

ఇందులో సుందరమ్మ ప్రధాన పాత్ర. రోగగ్రస్తుడైన సుందరమ్మ భర్త తన స్వార్థానికి ఉపయోగించుకొని, అనుభవించి, అర్థాంతరంగా ఒంటరి దానిని చేసి లోకం వదలి వెళ్ళి పోతాడు. పేరుకు తగినట్లు సౌందర్యరూపిణి అయిన సుందరమ్మ, చంద్రశేఖర్‌ను నమ్ముకొని, అతనే సర్వస్వంగా జీవిస్తుంది. దీనిని అదునుగా చేసుకొని, చంద్రశేఖర్ ఆమెను తన స్వార్థానికి బలిచేస్తాడు. వివాహం చేసుకున్న వెంటనే ఆమెను తిరస్కరిస్తాడు. వారిద్దరి గుర్తుగా ఒక బిడ్డకు జన్మనిస్తుంది. ఆ బిడ్డ అనారోగ్యం పాలవుతాడు. మందులు కొనడానికి డబ్బులు లేక రామయ్యనాయుడ్ని ఆశ్రయిస్తుంది. తన కులాన్ని అవహేళన చేసిన బ్రాహ్మణ కుల స్త్రీని అనుభవించాలనే వింత కోరిక గల ఆయన ఆమెను అనుభవిస్తాడు. సుందరమ్మ తనువుని అతనికి అర్పించి, తనువు చాలిస్తుంది. కులాల అంతరాల వలన మనుష్యుల్లో ఎంతటి దుర్మార్గపు ఆలోచనలు కలుగుతాయో ఈ నవల తెలియజేస్తుంది.

బ్రాహ్మణీకం నవల చలం నవలల్లో కెల్లా విషాదాంతమైన ఇతివృత్తం కలిగిన నవల. పురుష పిశాచీల వలన దేవతాంగన లాంటి స్త్రీలు బలైపోవడం ఈ నవలలోని ప్రధానాంశంగా కనిపిస్తుంది. కాలాధిపత్యం సుందరమ్మ జీవితాన్ని, ఆమెకు సంబంధించిన సమస్త అంశాలను ధ్వంసం చేస్తుంది. సుందరమ్మకు సంపదలేని తనం కంటే ఆమె సుందరతనం ఆమెకు శాపంగా మారింది. పురుష ప్రకృతిలోని పైశాచికత్వం, స్త్రీ ప్రకృతిలోని దయ, కరుణ, క్షమ మొదలైన సౌమ్య భావాలు ప్రకటించబడి సంఘంలో నేటికీ బలీయంగా స్థిరపడ్డ పురుషాధిక్యాన్ని తిరస్కరించడం నవల ధ్యేయంగా కనిపిస్తుంది.

**2.7 అరుణ**

స్వేచ్ఛాప్రణయం, ప్రణయంలో స్త్రీ పురుషుల కాల్పానిక ప్రవృత్తి వైఫల్యాలను చలం 'అరుణ'లో చిత్రించాడు. అరుణ రచయితకు ఒకప్పటి ప్రేయసి. శారీరక సుఖంతో విరక్తి చెంది, శరీరానికి అతీతమైనదేదో సాధించాలని ఆశపడ్డాడనిపిస్తుంది. అరుణలో అమలినశృంగార ఛాయ ధ్వనిస్తుంది. అరుణ భర్త జయరావు. వీరికి బాల్యంలో వివాహం కావడం చేత భర్త అంటే ఇష్టం లేదు. ఆమె అభిప్రాయంలో ఉండే సౌందర్యారాధకుడైన పురుషుడి కోసం అన్వేషిస్తుంటుంది. అరుణ ఏ ఒకరికో సొంతం కాదు, ఎవరికి వశం కాదు. ఆమెకు నచ్చిన వాళ్ళను తప్ప మిగిలిన వాళ్లను దరిచేరనీయదు. రచయిత అరుణను గురించి కన్న కలలు కలలుగానే మిగిలిపోతాయి. చలం అరుణ పాత్రను దేవతలాగా ప్రవేశపెట్టాడు. అరుణ ఆకాశం నుండి జాలువారిన వెన్నెల రేఖ లాగా మలిన మంటకుండా కరిగిపోతుంది. అరుణ వ్యవస్థ ద్వారా వంచితురాలు కాబట్టి వ్యవస్థను అధిగమించి వెళ్ళిపోతుంది.

ఇందులో స్వేచ్ఛాప్రణయం, స్త్రీపురుషల కాల్పానికి ప్రవృత్తి వైఫల్యాలు చిత్రించబడ్డాయి. అతి బాల్య వివాహాలు, ఇష్టం లేని వివాహాలు స్త్రీ జాతిని ఎలా వికసించకుండా చేస్తున్నాయో అరుణ నవలలో వివరించడం జరిగింది. పురుషుడు పొందే దివ్యానుభూతిని అవ్యక్త పరిచే దృష్టాంతం అరుణ. అది శారీరకమైందా? మానసికమైనదా? ఆధ్యాత్మికమైనదా? అనే అంశం ఈ నవలలో చర్చనీయంశంగా ఉంటుంది.

### 2.8 జీవితాదర్శం

ఇందులో ప్రధాన పాత్ర లాలస. లాలసకు లక్ష్మణసింగుతో వివాహం అవుతుంది. లాలస విలాస వంత జీవితానికి అలవాటుపడి, భర్తను వదిలి మాల్వంకర్, దేశికాచారి అనే వ్యక్తుల పరిచయాలతో జీవితాన్ని చిన్నాభిన్నం చేసు కుంటుంది. చివరికి దేశికాచారి దగ్గర స్థిరపడి పోతుంది.

జీవితాదర్శం జీవితాన్ని అనేక రకాలుగా అనుభవించిన తరువాత చివరకు శాంతిమయ జీవితం కోసం తీవ్ర అన్వేషణ సాగించిన చలం ఆలోచనల ప్రతిఫలం జీవితాదర్శం నవలగా అనిపిస్తుంది. స్త్రీల యొక్క స్వాతంత్ర్యానికి పురుషుడు అడ్డు కట్ట వేయరాదని ఆమెకు స్వేచ్ఛ ఇచ్చి వారి అభ్యున్నతికి తోడ్పడాలనే దృక్పథంతో ఈ నవల రచించినట్లు తెలుస్తుంది.

### 3. ఉపసంహారం

చలం ప్రసిద్ధ నవలలను పరిశీలించిన తరువాత చలం ఒక తాత్వికుడిగా కనిపిస్తారు. వీరు నవలలో ముఖ్యంగా స్త్రీ, పురుషుల మధ్య ఉండే లైంగిక సంబంధానికి ప్రాధాన్యతనిచ్చి రాశారు. స్త్రీలు లైంగిక స్వేచ్ఛ లేదని దాని కారణంగా వారు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వీరి నవలలో తెలియజేసినట్లు తెలుస్తుంది. స్త్రీలు సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, వివాహం, కుటుంబం, మొదలైన వాటి ముసుగులో చిక్కుకొని సర్వస్వం కోల్పోతున్నారని చలం ఆవేదన చెందినట్లు తెలుస్తుంది. చలం స్త్రీ అభ్యుదయాన్ని కాంక్షించే రచయితగా కనిపిస్తారు.

### ఉపయుక్త గ్రంథాలు

1. సాంఘిక నవల - కథన శిల్పం - మృణాళిని.సి
2. నవలా శిల్పం - వెంకటసుబ్బయ్య వల్లంపాటి
3. చలం నవలలు - వెంకట చలం గుడిపాటి

★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలో నృత్య ప్రదర్శన కళారీతులు



డా॥. సిహెచ్. శేఖర్
**Inspector of police, Kukatpally, Hyderabad, Telangana.**
**Ph :712596926.**

సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.O.A) : 28-03-2026 ప్రచురణ (D.O.P) : 01-04-2026

**Keywords :**
జానపద కళలు, అస్తిత్వం, సంస్కృతి, గిరిజన నృత్యాలు, ప్రజాకవులు, వాయిద్య పరికరాలు, నృత్యకళాకారులు, యాక్షగానం, కోలాటం, డప్పునృత్యం

**వ్యాసంగ్రహం :**
ఆయా కళలలో ఆంధ్ర, తెలంగాణలో నున్న ప్రసిద్ధ కళాకారులు, కళాఖండాలు వివరాలు విపులంగా నృత్యకళ 5 భాగములుగా విభజించవచ్చును. అవి 1. ఆరాధన నృత్యములు 2. శాస్త్రీయ నృత్యములు 3. సంప్రదాయ నర్తనములు 4. జానపద నృత్యములు 5. గిరిజన నృత్యములు

సామాన్య ప్రజలు వినోదార్ధము చేయు నృత్యములు జానపద నృత్యములని పిలుతురు. కుమ్మి, గొబ్బి, బతుకమ్మ మొదలైనవి స్త్రీల నృత్య బృందములచే ప్రదర్శింపబడేవి. తప్పెట గుండ్లు, కోలాటము మొదలైనవి పురుషులచే ప్రదర్శింపబడుతాయి. గరగరలు, కత్తి సాము, కర్రసాము మున్నగునవి ఈ వర్గమునకు చెందినవి. గిరిజన నృత్యములు తెలంగాణలోని కొండలలో, అరణ్యాలలో నివసించే కోయలు, చెంచులు, గోండులు, లంబాడీలు మొదలైన వారిచే ప్రదర్శింపబడే నృత్యములు గిరిజన నృత్యములందురు.

ఇలా అడవిగాచిన వెన్నెల అవుతున్న యువత భవితను సరిదిద్దుటకు మన ప్రజాకవులు, కళాకారులు తమ కలాల ద్వారా గళాల ద్వారా మేలుకొలుపు గీతాలను ఆలపిస్తూ మోడుబారిన బతుకులను చిగురింపజేయుటకు, అక్రమమార్గంలో పయనిస్తున్న వారిని సక్రమ మార్గంలో నడిపించుటకు, చీకట్లలో చిక్కుకున్న వారిలో వెలుగురేఖలు నింపుటకు, ఎంతగానో కృషి చేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు. నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్న యువతలో నిత్య చైతన్యాన్ని నింపుతూనే ఉన్నారు. సోమరితనంతో గమ్యాన్ని, ధ్యేయాన్ని మరచిన యువతలో కర్తవ్యాన్ని బోధిస్తూ

వారు తమ బాధ్యతలను తెలుసుకుని ముందుకు సాగుటకు కావలసిన గుండెధైర్యాన్ని నింపుటకు ప్రజాకవులు, కళాకారులు ప్రయత్నం చేస్తున్నారు. వీరి చేసే వివిధ నృత్యాలను ఈ వ్యాసంలో వివరించడం జరిగింది.

**ఉపోద్ఘాతం :**

కళ అంటే మనిషియొక్క బుద్ధి విశేషజన్యమై చాతుర్యంతో కూడి, సృష్టికి ప్రతిరూపమై మానసిక వికాసం, ప్రశాంతత, మనోరంజకత్వం పరమలక్ష్యాలుగా అలవోకగా వికసనం చెందిన వృత్తి విశేషంగా చెప్పుకోవచ్చు. అసలు కళలకు ప్రకృతి అనుకరణమే ఆలంబన అంటారు పరిశోధకులు. మేఘాల నడకనుబట్టి చిత్రలేఖనం, ఉరుములనుబట్టి ప్రాకృతిక వస్తు విన్యాసాలు, స్వరూప స్వభావాలనుబట్టి నాట్యము మొదలైనవి రూపుతొడిగియుండవచ్చు. కళాత్మకమైన ప్రకృతే కళలకు మూలాధారమనడం నిర్వివాదాంశం. పల్లెపట్టుల్లో నివసించే జనసమూహాన్ని జానపదులంటారని, జనపథమే జానపదమని అనేకులు నిర్వచించిందే. ''కృతయజ్ఞశ్చ మేథావీ బుధోజానపదశ్శుచి'' అని వ్యాసభారతంలో జానపదుల ప్రస్తావన కనుపిస్తుంది. వేదవ్యాసుడు జానపదులను ఎంతో పవిత్రమైన వారిగను, పండితులతో సమానులుగను పేర్కొన్నారు. పండితులతో సమానంగా భారత దేశ సాంస్కృతిక మూలాలను కాపుగాచి పరిరక్షిస్తున్న వారిలో జానపదులస్థానం ప్రధానమైనదేగాక ప్రశస్తమైనదికూడా.

''జానపదుల్ పురీజనులు సంతసముం బ్రమదంబెలర నీ
దైన శుభోదయంబ హృదయంబుల గోరుచునున్న వారు స
మ్మానమునొంది కౌరవ సమాజము నిన్ను భజింప భూరితే
జోనిధివై వెలింగెదవు సూర్యుని చాడ్పున నీవ యిమ్మహిన్ '' (ఎఱ్ఱన భారతం 3.34)

ఎఱ్ఱన రచించిన భారతఅరణ్యపర్వములోని ఈ పద్యం కూడా జానపదులంటే గ్రామీణులు అనే అర్థంలోనే చెప్పబడింది. తెలుగు జానపదులకు తక్కిన ప్రాంతాల పల్లీయుల కంటే భిన్నమైన సంస్కృతి, సంప్రదాయాలున్నాయి. ఒక ప్రత్యేక విజ్ఞానం ఉన్నది. జానపదవిజ్ఞానాన్ని స్థూలంగా 1) కథలు, గేయాలు, సామెతలు, పొడుపుకథలు గాను 2) సాంఘిక ఆచారాలుగాను, 3) వస్తుసంస్కృతి గాను 4) జానపదకళలు గాను అధ్యయన సౌలభ్యంకోసం విభాగించారు ఆంధ్రుల జానపద విజ్ఞాన వివేచనకారులు డా॥. ఆర్.వి.యస్ సుందరం. సాంస్కృతిక పరిరక్షణకు మన తెలుగునేలన జానపదకళలు ఎంతో భూమికను నిర్వర్తిస్తున్నాయి. వీటిలో నృత్య ప్రదర్శన కళారీతులు ప్రసిద్ధిపొందాయి.

**నృత్య ప్రదర్శన కళారీతులు – విశ్లేషణ :**

**గోండు నృత్యం :**

ఇది గోండు తెగ ప్రదర్శించే కళారూపం. ఈ నృత్యం అదిలాబాద్ జిల్లా కేస్లాపూర్లోని భీమ్ దేవ్ ఆలయం గోండు తెగకు సంబంధించినది. ఇక్కడ గోండు తెగ 15 రోజులపాటు జాతరను జరుపుకుంటారు. గాయకులు, నృత్యకారులు హాజరై భక్తిగీతాలు పాడుతూ వివిధ రకాల నృత్య ప్రదర్శనలు చేస్తారు. ఈ ఉత్సవాల్లో పెండ్లికూతుళ్లు ప్రధాన పాత్ర పోషిస్తారు.

**పులి నృత్యం :**

తెలుగు ప్రాంతాల్లో ప్రతి పల్లెలో ఈ నృత్యాన్ని ప్రదర్శి స్తారు. పులి నృత్యాన్ని ముఖ్యంగా దసరా, పీర్లపండుగ, సంక్రాంతి పండగల సందర్భాల్లో ప్రదర్శిస్తారు. పులి వేషం జంతు నృత్యాలకు అనుకరణం ఈ కళారూపాన్ని ఎక్కువగా పల్లె ప్రజలు ప్రచారంలోకి తీసుకువచ్చారు.

**గుస్సాడీ నృత్యం :**

ఆదిలాబాద్ జిల్లాలోని రాజగోండులు ఈ నృత్యాన్ని ప్రదర్శిస్తారు.

సమూహాలుగా చేరి నృత్యాన్ని ప్రదర్శిస్తారు. ఈ సమూహాలను దండాలి సమూహాలు అంటారు. వీరు నెమలి ఈకలు పొదిగిన, జింక కొమ్ములున్న తలపాగా, కృత్రిమ మీసాలు, గడ్డాలు, మేక చర్మాన్ని ధరిస్తారు. ఇందులో వాయిద్యాలు, డప్పు, తుడుము, పిప్రి, కొలికమ్ము. నృత్యం అయిన తర్వాత వీరు కాళ్ల కడిగి గౌరవాన్ని వ్యక్తం చేయడం ఈ నృత్యం ప్రత్యేకత.

**ఉరుముల నృత్యం :**

ఉరుము అనేది ఒక చర్మ వాయిద్యం. ఈ ప్రదర్శనలో రమణీయమైన నృత్యాన్ని ప్రదర్శిస్తారు. కాబట్టి ఉరుముల నృత్యం అంటారు. ఈ నృత్యానికి కనీసం ఇద్దరు వ్యక్తులుండాలి. గరిష్ఠంగా ఎంతమందైనా వుండవచ్చు. సాధారణంగా దీనిలో ఐదుగురు సభ్యులు పాల్గొంటారు. ఆకాశంలో ఉరుముశబ్దం ఎలా వుంటుందో ఉరుము అనే చర్మ వాయిద్యాన్ని వాయిస్తే ఆవిధమైన శబ్దం వస్తుంది.

**గరగ నృత్యం :**

గరగ అంటే కమండలం, మట్టికుండ లేదా ముంత అనే అర్థం వస్తుంది. ద్రౌపది పాండవులను పెండ్లి చేసుకున్న తర్వాత ఆనందంతో తన చేతిలో వున్న చెంబును తల పెట్టుకొని నాట్యం చేసిందని ఆ చెంబు ఎంతో పవిత్ర మైనదని దాన్నే ఇప్పుడు గరగగా పిలుస్తుందని జీ.ఎస్.మోహన్ తన జానపద విజ్ఞానాధ్యయనంలో పేర్కొన్నాడు. ఈ గరగ నృత్యాన్ని తెలంగాణలో బోనాలు, దేవీ నవరాత్రుల్లోను, గ్రామ దేవతల జాతరలో ప్రదర్శిస్తారు.

**సిద్ధి నృత్యం :**

సిద్దిల పూర్వీకులు ఆఫ్రికా నుంచి వలస వచ్చారు. వీరు పండుగ, శుభకార్యాల సమయాల్లో నృత్యాలు చేస్తుంటారు. పురాతనమైన దేశీయ వేషాన్ని ధరించి వివిధ కత్తులు ధరించి నృత్యం చేస్తారు.

**కొండరెడ్ల మామిడి కొత్త :**

ఖమ్మం జిల్లాలోని గిరిజన రైతులు (కొండరెడ్లు, బైసన్రెడ్లు) మామిడి పంట చేతికి వచ్చే సమయానికి ముత్యాలమ్మ కొండదేవత వంటి దేవతలను పూజిస్తూ ఈ నృత్యం చేస్తారు. ఈ నృత్యంలో ఎలాంటి వేషాలు వేయరు.

**మయూరి నృత్యం :**

ఖమ్మం ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే తెగలు తలకు కొమ్ములను ధరించి వాయిద్య పరికరాలను వాయిస్తూ చేసే నృత్యాన్ని మయూరి నృత్యం అంటారు.

**లంబాడీ నృత్యం (సుగాలీ నృత్యం) :**

వీరు వరినాట్లు, కోతలు ఇంకా ఇతర వ్యవసాయ పనుల్లో వుండే లంబాడీలు చేసే నృత్యాన్నే లంబాడీ నృత్యం లేదా సుగాలీ నృత్యం అంటారు. వీరు తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో ఎక్కువగా కనిపిస్తారు. ఆంధ్రప్రదేశ్లో అనంతపురం జిల్లాలో కూడా వున్నారు. అనంతపురం జిల్లా ధర్మవరం మండలంలో ప్రతి సంవత్సరం కాముని పున్నమి రోజున తప్పకుండా నృత్యం చేస్తారు. ఇందులో స్త్రీ, పురుషులు కలిసే నృత్యం చేస్తారు. ఒక పురుషుడు డప్పు కొడితే దానికనుగుణంగా స్త్రీలు రకరకాల అడుగులు వేస్తూ గుండ్రంగా తిరుగుతారు. ఇందు 10 మంది వరకు నృత్య కళాకారులు పాల్గొంటారు.

**జ్యోతి నృత్యం :**

ఇది కులపరమైన జానపద కళారూపం. రాయల సీమలో తొగట వంశస్తులు భక్తితో తయారు చేసిన జ్యోతిని వెలిగించి నెత్తిమీద పెట్టుకొని చౌడేశ్వరీ దేవిని వర్ణించే పాటల కనుగుణంగా చేసే నృత్యం జ్యోతినృత్యం!

**జోగువారి నృత్యం :**

ఈ నృత్యాన్ని శవాలను శ్మశానానికి తీసుకెళ్ళే సమయంలో ఒక ప్రత్యేక పద్ధతిలో చేసే నృత్యాన్ని జోగువారి నృత్యం అంటారు.

**డప్పు నాట్యం :**

జంతువుల తోలుతో తయారు చేసిన వాయిద్య పరికరమైన డప్పులను కొడుతుంటే వచ్చే శబ్దం ఆధారంగా నాట్యం చేస్తారు. దీనినే డప్పు నాట్యం అంటారు.

**వీర నాట్యం :**

మహబూబాబాద్ జిల్లాలోని కొరవి, కొత్తకొండ ప్రాంతాల్లో వున్న వీరభద్ర ఆలయాల్లో ఈ నృత్యం చేస్తారు. ఒక చేతితో కత్తి మరొక చేతిలో డోలును ధరించి వీరణమనే పెద్ద డప్పు వంటి చర్మ వాయిద్యం మోగుతుండగా భక్తులు ఈ నృత్యాన్ని ప్రదర్శిస్తారు. సాధారణంగా శివాలయంలో జరిగే ధూప దీప నైవేద్యం సందర్భంగా ఆలయం ముందు వీధుల మధ్యలో వీర నాట్య కార్యక్రమాలు జరుగుతాయి. ఈ నాట్యాన్ని గోదావరి జిల్లాలో కూడా ప్రదర్శిస్తుంటారు.

**కోలాటం :**

కోలాటం అంటే వివిధ ప్రాంతాల్లో రకరకాలుగా పిలుస్తుంటారు. కోలాటం జట్టులో 20 నుంచి 40 మంది ఆటగాళ్లుంటారు. ప్రతి ఆటగాడి చేతిలో రెండు కోలలుంటాయి. ఈ కోలలను రంగు దారాలతో కానీ గంటలతో కాని అలంకరిస్తారు. ఇందులో పాటలు పాడానికి ఒక గురువుంటాడు. అందరిని గుండ్రంగా నిల్చోబెట్టి ఈయన మధ్యలో వుంటాడు. ఈయన పాట పాడుతుంటే అందుకనుగుణంగా నాట్యం చేస్తుంటారు.

**కోయ నృత్యం :**

కోయలు పండుగలు, పెండ్లి ఉత్సవాల్లో ఎద్దు కొమ్ము నృత్యాన్ని ప్రదర్శిస్తారు. పురుషులు ఎద్దుకొమ్ములను తలపై ధరించి రంగు రంగు దుస్తులను ధరిస్తారు. ఈ నృత్యంలో సుమారుగా 30 నుంచి 40 మంది పాల్గొంటారు. ఈ నృత్యాన్ని ప్రదానంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలోని షెడ్యూల్డ్ ప్రాంతాల్లో వుండే కోయలు ప్రదర్శిస్తారు. తెలంగాణలో వరంగల్, ఖమ్మం జిల్లాలో కూడా ఈ నృత్యాన్ని ప్రదర్శిస్తారు.

**కుర్రు నృత్యం :**

పండుగలు, పెండ్లిళ్లు, పంటలు కోసే సమయంలో ఈ నృత్యాన్ని ప్రదర్శిస్తారు. ఇందులో 20 నుంచి 30 మంది పురుష కళాకారులు మాత్రమే పాల్గొంటారు. ముగ్గురు వేణువు, ముగ్గురు డ్రమ్‌లను మోగిస్తుండగా ఆ శబ్దాలకు అనుగుణంగా నృత్య ప్రదర్శన చేస్తారు. ఈ నృత్యాన్ని కోయలు ప్రముఖంగా ప్రదర్శిస్తుంటారు.

**థింసా నృత్యం :**

ఈ నృత్యాన్ని రాజ్ గోండులు ప్రదర్శిస్తారు. పండుగలు, పెండ్లిళ్లలో ఈ నృత్యాన్ని స్త్రీలు, పురుషులు ఎవరికి వారే విడిగా సంగీతానికి అనుగుణంగా చేస్తారు. ఈ నృత్యంలో ఉపయోగించే పరికరాలు - పెప్రె, ఢోలు, కాళికోం మొదలైనవి.

**జానపద నృత్యం :**

ప్రదర్శింపబడే జానపదకళల్లో అత్యంత ప్రాచీన విభాగానికి చెందిన ప్రక్రియ నృత్యం ఇది. మతాచారణ కార్యకలాపాల్లో ఒక భాగంగా అవతరించి తర్వాత లౌకిక కళగా మార్పును పొందింది. ఆదిమానవుల నృత్యాలకు మూలమైన ఆధారాలు.

నృత్య దాతువునుండి నృత్యం అనే పదం ఉత్పన్న మైంది. నృత్ అంటే గాత్ర విక్షేపం ఇది ఆంగికభయాన్ని

సూచిస్తుంది. నృత్యమంటే ఒక సంగీత సరణి యొక్క తాళలయలను అనుసరించి అంగ, ప్రత్యాంగ, ఉపాం గాలను క్రమపద్ధతిలో విన్యాసం చెయ్యడం. అంటే రస భావాలు తక్కువైనా, తాళలయలను అనుసరించి చేయబడి అంగ విక్షిపమే నృత్యం.

ఒక సంగీతం సరణి యొక్క అర్థాన్ని కూడా అనుస రించి భావభినయం చేయడం నృత్యం. సంగీత సరణిలో పొదగబడిన సాహిత్యాన్ని గమనించి అందులోని ప్రతి పదం యొక్క అర్థాన్ని ఆంగిక చలనాదులతో ప్రదర్శిం చడం నృత్యంలోని విశిష్టత అనగా భావతాళయుతమైన గీతాభినయమే నృత్యం. ఇది దేహానికే గాక మనసుకు కూడా క్రమశిక్షణ అలవాటు చేసేకళ. ఇది మానవుని మనోగతాభిప్రాయాలను ఆంగిక చలనం ద్వారా శక్తి వంతంగా వెల్లడించే ప్రక్రియ. తెలంగాణ రాష్ట్రము ఆదివాసులకు ప్రసిద్ధి. వీరిలో ఎక్కువగా జాతుల వారు ఆదిలాబాద్ జిల్లాల్లో ఉన్నారు. ఈ జిల్లాలో అడవి చాలా ఎక్కువ ఆదివాసిలలో సుమారుగా 33 జాతులున్నాయి. జానపద, గిరిజన నృత్యాల్లో యక్షగానం, కోలాటం, గుస్సాడి నృత్యం, ధూలానృత్యం లాంటి మొదలగు నృత్యాలు ముఖ్యమైనవి.

**ఘులా నృత్యం :**

ఘులా అనే కళారూపం సర్కారు ఆంధ్రదేశంలోని కాని, రాయలసీమ ప్రాంతంలో కాని ఎక్కడా కనిపించక పోయినా, తెలంగాణ ప్రాంతంలో మాత్రం అధిక ప్రచారంలో ఉంది.

ఇది ముఖ్యంగా శ్రమజీవుల కళారూపమని, అంత కంటే ముఖ్యంగా ముస్లింలు జరుపుకునే పీర్లపండుగకు సంబంధించిందనీ, జయధీర్ తిరుమలరావు గారు 'ప్రజా కళారూపాలు' అనే తమ గ్రంథంలో వివరించారు. ఇది శ్రమజీవుల కళారూపమైనా శ్రమజీవులందరూ ఈ కళారూపంలో పాల్గొన్నట్లు మనకు పెద్ద ఆధారాలు లేవు. ఇందులో అందరూ కలిసి సామూహిక నృత్యం చేస్తారు. పాటకూ, పాటకూ సంబంధించిన ఆటకూ సంబంధించిన జానపద కళారూపం ఘూల కళారూపానికి సంబంధించిన పాటల్లోగాని, పదాల్లోగాని అతిచిన్నదిగాను, అంతకంటే కథావస్తువు అతి చిన్నదిగానూ ఉంటుంది.

**డప్పునృత్యం :**

డప్పు అనేది ఒక వాయిద్యం రెండు నుండి మూడు అడుగుల వ్యాసార్థం గల గుండ్రటి చెక్క చట్రానికి లేత మేకతోలుతో చేసిన వాద్యపరికరమైన డప్పులను పుల్లలతో కొడుతుంటే పుట్టుకొచ్చే నాద ప్రభంజనం చూసే వారిని కూడా నాట్యం చేయిస్తుంది. వాయిద్యాన్ని వాయించే టప్పుడు నిప్పు మంట సెగతో కాపుతారు. ఆ వేడికి చర్మ కణకణ్ మనే శబ్దాన్నిస్తుంది. దీని చట్రానికి ఒక చోట ఒక తాడు దూర్చుతారు. ఈ తాడు భుజానికి తగిలించు కోవడానికి వీలుగా ఉంటుంది. ఈ తాడుతో డప్పును భుజానికి తగిలించుకొని డప్పును పొట్టభాగంలో ఆనించి ఎడమచేతి డప్పును బిగుతుగా పట్టుకుంటారు. ఈ చేతిలో ఒక అడుగు పొడవు ఉన్న పుల్ల ఉంటుంది. కుడిచేతిలో దాదాపు 9 అంగుళాలు పొడవు అంగుళం మందం ఉండే కర్ర ఉంటుంది. ఈ కర్ర పుల్లను కుడిచేలో డప్పుపై లయబద్ధంగా కొడుతుంటారు. కుడిచేతి కర్రతో కొట్టిన తర్వాత ఎడమచేతి పుల్లతో ఒకసారి డప్పు కొడుతారు. కుడిచేతి కర్రశబ్దం పెద్దగాను ఎడమచేతి పుల్లశబ్దం చిన్నగాను ఉండి, రెండు వేరువేరు ధ్వనులతో వినడానికి ఇంపైన శబ్దానిస్తాయి. ఈ డప్పు పై కుడి చేతి కర్రముక్కతో రకరకాల జతులు వాయిస్తారు. చేయి తిరిగిన కళాకారులు ఎడమచేతి పుల్లతోను రకరకాల లయ విన్యాసాలు చేస్తారు. ఇలా లయబద్ధంగా డప్పును కొడుతు ఆ శబ్దానికి అనుగుణంగా అడుగులు వేస్తు డప్పు నృత్యం చేస్తుంటారు.

ఈ డప్పు చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే గ్రామాధి కారులు వ్యవస్థలో ప్రభుత్వ ఆదేశాలను వార్తలను ప్రజలకు అందజేయడానికి చాటింపుద్వారా డప్పును వాడేవారు. గ్రామదేవతల జాతర్లలో అమ్మవారికి బోనాలు పెట్టేటప్పుడు అమ్మవారికి మేకపోతులను బలిచ్చేటప్పుడు బోనాల ఊరేగింపులో కొలుపుల ఊరేగింపులో డప్పు దరువులు ప్రధానపాత్ర

వహించేవి తర్వాత ఆవే డప్పులు లయ విన్యాసాలతోపాటు నృత్య విన్యాసాలను సంత రించుకున్నాయి. పెండ్లిండ్లు, శవాల ఊరేగింపులకు, ఉత్సవాలు ఊరేగింపులకు డప్పు దరువులు ప్రధాన మయ్యాయి. తర్వాత వినోద కళారూపంగా వేదికలపై రకరకాల సర్కస్పద్ధతి విన్యాసాలను సమకూర్చుకుని కులుకులతో కమ్మని ధ్వనులతో మంచి కళారూపంగా ఎదిగింది. గిరిజన సంస్కృతిలోను, హరిజన సంస్కృతి లోను ప్రథమభాగంగా జనించిన డప్పు ఈ రోజు జానపద సంస్కృతిలో నాయకా పాత్రలో ఉంది. పలురకాల ఆకారంలో భారతదేశమంతటా కన్పించే ఈ డప్పు తెలంగాణ రాష్ట్రంలో శాస్త్రీయ సంగీత లయ విధానాన్ని జోడించుకున్నది. తద్వారా సినిమాలలో చోటు చేసుకున్నది. మాదిగ కులంవారికే పరిమితమైన డప్పు విస్కృత ప్రచారానికి రావడానికి, చాలా కులాల వారికి నేర్చుకునేందుకు ప్రీతిపాత్రమవడానికి బీజాలు పడింది. 15-20 మందిగల నాట్యబృందం కాళ్లకు గజ్జలు కట్టి డప్పులను వాయిస్తు చేసే నాట్యాన్ని ఉత్సవాలు, ఊరే గింపులకు ముందుగా ఏర్పాటు చేసారు. దేశంలోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన ఈ రసవత్తర నాట్యాన్ని అన్నీ ప్రాంతాలకు, అన్నీ రాష్ట్రాలకు వినోద కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది.

తెలుగు జానపద కళలను మరొక రకంగా విభజించే వీలుంది. ఎవరు ఎవరికి ప్రదర్శిస్తున్నారు అనే విషయాన్ని ఆధారం చేసుకుని ఈ విభజన చేయవచ్చు. వీటిని అనియతాశ్రయ కళారూపాలు, ఆశ్రిత కళా రూపాలు అని రెండు రకాలుగా విభజించవచ్చు. అనియతాశ్రయ కళారూపాలు అంటే కళాకారులు వారి కళలు ఎవరికోసమైనా ప్రదర్శిస్తారని అర్థం. ఉదాహరణకి ఒక పాములవాడు తన కళను గ్రామంలో ఉన్న అందరికి ప్రదర్శిస్తాడు. కొన్ని కులాల వారికి ప్రదర్శించాలి, కొన్ని కులాల వారికి ప్రదర్శించకూడదు అనే నియమము ఏమీ లేదు. అదే విధంగా ఒక హరిదాసు గ్రామంలోని అన్ని ఇండ్లకు వెళ్ళి తన కథను కానీ, పాటను కానీ ప్రదర్శించి తనకు రావలసిన దాన్ని పుచ్చుకుంటాడు. అదే విధంగా బహురూపులు అంటే పగటి వేషగాళ్ళు కూడా ఊరి వారందరికీ తమ కళను ప్రదర్శిస్తారు. తోలు బొమ్మలాటలు, చెక్క బొమ్మలాట వంటి ప్రదర్శన కళలు కూడా అందరికోసం ప్రదర్శింపబడతాయి. ఈ కళలను కళాకారులు ఊరివారందరి కోసం ప్రదర్శిస్తారు. అందువలన వీటిని అనియతాశ్రయ కళారూపాలు అంటారు. కేవలం ఒక కులం వారికి మాత్రమే ప్రదర్శింపబడే జానపద కళారూపాలు కూడా ఉన్నాయి. ఆశ్రిత జానపద కళలు అంటారు. ఆశ్రిత జానపద కళలకు కొన్ని ఉదాహరణలు చెప్పవచ్చు. అవి ఏమిటంటే ఒక రుంజ కథాగాయకుడు గ్రామానికి వస్తే అతను ఆ కళను గ్రామం మొత్తానికి ప్రదర్శించే వీలు లేదు. అతను కేవలం అతని దాతలైన విశ్వకర్మ లేదా విశ్వబ్రాహ్మణ కులం వారైన ఐదు వృత్తుల వారికి మాత్రమే రుంజకథను ప్రదర్శిస్తాడు. అతని కళారూపాలలో ప్రధానంగా ప్రదర్శించే కథ విశ్వకర్మ పురాణం ఇంకా ఆ కులానికి చెందిన కొన్ని కథలు మాత్రమే. ఆ కథలతో మిగతావారికి అవసరం ఉండదు. అతని కళా ప్రదర్శన అతని ధాతృకులమైన విశ్వబ్రాహ్మనులకు మాత్రమే ఉంటుంది. అదే విధంగా పిచ్చుకుంటివారి కళా ప్రదర్శన వారి దాతలైన రెడ్లకు మాత్రమే పరిమితమై ఉంటుంది. దీని అర్థం మిగతా కులం వారు అక్కడ కూర్చుని కథ వినకూడదు అని అర్థం కాదు. కూర్చోవచ్చు కానీ అతని దాతృకులం రెడ్డి కులం వారే. అతనికి వారే మీరాసులు ఇస్తారు. అందువలన అతను కథ చెప్పేది కేవలం రెడ్లకు మాత్రమే. కూనపులి వారు సాలెవారికి కథ చెప్తారు. జెట్టివారు గౌండ్లకు చెప్తారు, చిందువారు గోసంగి వేషాన్ని మాదిగ వారికి మాత్రమే ప్రదర్శిస్తారు. ఇలా దాదాపుగా 60 కులాల వారికి వారి ఆశ్రితులు మాత్రమే వారికి కథను చెప్తున్నారు. ఇలాంటి వారిని ఆశ్రిత గాయకులు లేదా ఆశ్రిత కళాకారులు అని పిలవవచ్చు. తెలంగాణ జానపద కళా సంపద అపరిమితమైనది.

జానపద, సాంస్కృతిక కళలు, కళా రూపాలు మానవ శ్రమ నుండి పుట్టి పురుడు పోసుకొన్నవే. మానవ వికాసానికి,

శ్రమ నుంచి సేద తీరడానికి కళలను శ్రమజీవులే సృష్టించుకున్నారు. ప్రకృతిలో విహరిస్తూ పాటలు అల్లిన కష్టజీవులు, చెట్టు నుండి పుట్టవరకు అన్నింటిని తమ జానపదంలో శిల్పంగా తీర్చిదిద్దారు.

**ముగింపు :**

ఆంధ్ర, తెలంగాణ జిల్లా సంస్కృతిలో జానపద కళలు అంతర్భాగం. విభిన్న ప్రక్రియలతో అనాదిగా తమకు సంక్రమించిన సాహిత్యం, ప్రదర్శనా నైపుణ్యంతో సమాజంలో మనుగడ సాగిస్తున్నవి. వైవిద్యమైన ఈ మట్టి కళలు తెలంగాణ సంస్కృతిక వైభవానికి, చరిత్రకు ప్రతీకగా నిలుస్తున్నవి. జానపద కళలు ఆశ్రిత, ఆశ్రితేతర కళారూపాలుగా విభజింపబడ్డాయి. నేటి ఆధునిక కాలంలో కూడా తమ మూల సంస్కృతిని పరిరక్షించుకుంటూ మార్పులకను గుణంగా తమ అస్తిత్వాన్ని, ఉనికిని కాపాడుకుంటున్నాయి. ఆశ్రిత కళారూపాలు కేవలం ఒక ప్రత్యేక కులాన్ని మాత్రమే ఆశ్రయించి, కళా ప్రదర్శనల ద్వారా ప్రతిఫలం పొందడం ఆచారంగా వస్తుంది. కులపురాణాన్ని గాని, గోత్రాలను గాని లేదా ఇంద్రజాల విద్యల్ని గాని ప్రదర్శిస్తూ వంశపారంపర్యంగా సంక్రమించిన హక్కులు కలిగి ఉండటం ఆశ్రిత కులాల ప్రత్యేకత. ఆశ్రితేతర కళారూపాలు ఏ ఒక ప్రత్యేక కులాన్ని ఆశ్రయించకుండా అన్ని కులాలను ఆశ్రయించి కళాప్రదర్శనల ద్వారా జీవన భృతిని పొందుతాయి.

జానపద కళలే పల్లెలకు అందంగా, అలంకరణగా చూడముచ్చటగా ఉండేవి. ఇవి రాను రాను పెరుగుతున్న టెక్నాలజి, ప్రపంచీకరణ నేపథ్యంలో, డబ్బు సంపాదనలో "ఎవరికి వారే యమునాతీరే" అలాగే వ్యక్తిగత జీవిత స్వార్థం కోసం పరుగెత్తే ఈ తరం వారు ఈ కళల్ని ఆదరించక, వారిని పోషించక మర్చిపోతుండడంతో జానపద కూడా వారి వృత్తిని వదిలి వేరే జీవిత మార్గంను ఎంచుకుంటున్నారు. ఈ కళలు ఎప్పటిలాగే అలరించాలంటే "మనవంతు కళాకారుల్ని గౌరవిద్దాం. వారి కళల్ని ఆస్వాదిద్దాం". "భావితరాలవారికి జానపద కళలను అందిద్దాం.

**ఆధార గ్రంథాలు :**


1. ప్రజా కళా మండలి పాటలు 2014, ప్రజా కళామండలి ప్రచురణ, గుంటూరు.
2. జనగానం కె.దేవేంద్ర (సం) ప్రజా నాట్యమండలి, ముషీరాబాద్, హైదరాబాదు, అక్టోబరు, డిసెంబరు, 2011
3. అంతడుపుల అంతరంగం-వస్తున్నా, ప్రచురణ-2018
4. కృష్ణకుమారి, నాయని. 2007. తెలుగు జానపదగేయగాథలు. తెలుగు అకాడమి, హైదరాబాదు.
5. వెంకటేశ్వర్లు, బిట్టు. లింగారెడ్డి, గోపు. 1990. రాష్ట్రస్థాయి జానపద కళోత్సవాలు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.
6. వెంకటరామయ్య, జి. ప్రపంచీకరణ కథలు విమర్శనాత్మక పరిశీలన: (ఎంఫిల్)యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, 2005.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# తెలంగాణ ఉద్యమ కవిత్వం - ప్రజా చైతన్యం

డా॥. ఇలాసాగర్ ప్రభాకర్
మచ్చ బొల్లారం అల్వాల్, హైదరాబాద్.
ఫోన్ : 9000609815, prabhakarelasagar@gmail.com

సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.O.A) : 28-03-2026 ప్రచురణ (D.O.P) : 01-04-2026

**Keywords :**

ఆధునికం, నాగరిక సమాజం, ప్రజాచైతన్యం, ఉద్యమము, చరిత్ర, విశాలాంధ్ర, సంస్కృతి, పట్టణీకరణ, సాయుధపోరాటం.

**వ్యాసంగ్రహం :**

తెలంగాణ ఉద్యమం కొనసాగుతున్న దశలో తెలంగాణ కవులు ఉద్యమ ఆవేశాన్ని ఉద్యమ పంథాను ప్రజల్లోకి తీస్కునే విధంగా తొలి దశ ఉద్యమాన్ని ప్రేరణగా తీస్కున్న కవులు రచయితలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను అర్థం చేస్కొని మలిదశ ఉద్యమం జరుగుతున్న సందర్భంలో చాల మంది కవులు స్పందించి తెలంగాణ ప్రజల బాధలను అర్థం చేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సాంస్కృతిక, ఆర్థిక, సామజిక విషయాలలో తెలంగాణ పరిస్థితిని తెలియచేస్తూ తెలంగాణ ఉద్యమం 2009 నుడి ఒక క్రమమైన మార్గం ఏర్పడిన దశలో ఉద్యమ ఆవశ్యకతను తెలంగాణ ప్రజలను చైతన్యపరిచే విధంగా ఉద్యమానికి ఒక ఉపు తెచ్చే విధంగా కవితా సంకలనాలు తెచ్చారు. ఈ కవితా సంకలనాలు కవుల ఐక్యతకు చిహ్నాలు. ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రాంత కవులు రచయితలు ఉద్యమాన్ని ఉధృతంగా ముందుకు వెళ్లేందుకు చాలా కృషి చేసారు. ఈ కవిత్వ సంకలనలు తెలంగాణ ఉద్యమాన్ని ఎంతో బలోపేతం చేసాయి. తెలంగాణ జీవితమంటే అణచబడిన సమాజం. "ఎక్కడైతే. అణచివేతకు ఉంటుందో అక్కడే పోరాటం మొదలవుతుంది అంటారు. ఒక బంతిని ఎంత బలంగా నేలకు కొడితే అంతే బలంగా పాట పైకిలేసినట్లు తెలంగాణ కవిత్వం చైతన్యం పురివిప్పింది. ఉద్యమం పైకి లేసేలా కవిత్వం పచ్చజెండా ఊపి ఆశల్ని ఆరిపోకుండా చేసింది. తెలంగాణ ఉద్యమ చరిత్రకు ఎంత స్థానముందో కవిత్వానికి, పాటకు అంతే స్థానముంటుంది. తెలంగాణ సాహిత్యంలో ఉద్యమ సాహిత్యానికి విశిష్ట స్థానం ఉంది.

**ఉపోద్ఘాతం :**

తెలంగాణా తరతరాలుగా ప్రాంతీయ, ప్రాంతేతర నేతల మోసాలకూ, దోపిడీకీ, అణిచివేతకూ, అన్యాయానికి గురవుతూ వస్తున్న గడ్డ. అందుకే అది ప్రజా ఉద్యమాలకు, త్యాగాలకూ అడ్డా అయింది. తెలంగాణా నేల లోంచి గుప్పెడు మట్టిని చేతిలోకి తీసుకుని పలకరిస్తే అది పాటై ఎన్నో పోరాట గాథల్ని వినిపిస్తుంది. తెలంగాణాలో అక్షరం ముక్కరాని మట్టిమనిషి కూడా పోరాటాలకు పాఠాలు నేర్పిస్తాడు. ఉద్యమాలచేత ఓనమాలు దిద్దిస్తాడు. పాటకోసం ప్రాణాలిస్తాడు. కృష్ణా గోదావరి నదులు రెండు తెలంగాణ ప్రాంతం నుండి ఎక్కువ మొత్తంలో ప్రవహిస్తున్నపటికి న్యాయమైన నీటి పంపకానికి నోచుకోక అత్యధిక తెలంగాణా నేలలు బీడుబడ్డాయి. అందుకే ఆ నేలల్లో అలజడులూ, ఆందోళనలూ ఎప్పుడూ మొలకెత్తుతాయి. ఉద్యమాల తొలకరి జల్లులు కురిసి నప్పుడు వాటి దిగుబడి చెప్పనక్కరలేదు. కవితలకు మరిన్ని పాటలు జోడించి 'జాగో.. జగావో' తెలంగాణ ఉద్యమ కవిత్వం పేర 117 మందికి పైగా కవులతో సంకలనం వెలువడి మలి ముద్రణ కూడా.. పొందింది. ఈ సంకలనానికి ప్రధాన సంపాదకుడు స్కైబాబతో పాటు పసునూరి రవీందర్, షాజహా, గోగు శ్యామల, అన్వర్, వేముగంటి మురళికృష్ణ, అన్నవరం దేవేందర్, ఇలాంటి వారు సంపాదకత్వం వహించారు. ఇందులో తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన అణచివేతను కవిత్వం ద్వారా ఎదురించారు. ఈ సంకలనం లో కవిత్వంతో పాటు తెలంగాణ గేయం, ఉద్యమ నినాదాలు కూడా ఇవ్వబడ్డాయి 2009 డిసెంబర్ కెసిఆర్ నిరాహారదీక్ష తర్వాత నడిచిన ఉద్యమంలో ఈ సంకలనంలోని పాటలు, కవితలు విద్యార్థులకు, ఉద్యమకారులకు ఎంతో బలాన్ని ఇచ్చాయి. టాంక్‌బండ్ విగ్రహాల కూల్చివేత తరువాత 'దిమ్మిస' వినిర్మాణ కవిత్వం పేర 51. మందితో ఒక సంకలనం వెలువడడం, ఈ సంకలనం వల్ల కూల్చి వేత పట్ల ఎక్కువ వ్యతిరేకత రాకుండా తెలంగాణ కవులు చేయగలిగారు. శ్రీకృష్ణ కమిటీ రిపోర్టు వెలువడిన వెంటనే అగ్రహారాదగ్రులైన కవులు 31 మంది దాకా కలిసి తీసుకొచ్చిన 'క్విట్ తెలంగాణ' సంకలనంలోని కవితలు వివాదాస్పదమవడం తెలిసిందే. తెలంగాణ వ్యతిరేకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఈ కవులను మొత్తం ఆంధ్రా ప్రాంతం వారి వ్యతిరేకులుగా చిత్రించే ప్రయత్నం జరిగింది. ఇంకా ప్రసిద్ధమైన 50 వరకు ప్రసిద్ధ కవితా సంకలనాలు వెలువడ్డాయి. వీటిని ఈ వ్యాసంలో విశ్లేషించడమైనది.

**ఉద్యమ కవిత్వం – ప్రజాచైతన్యం – విశ్లేషణ :**

**ఉద్యమ నేపథ్యం :**

1946 నుంచి 1951 వరకూ సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటకాలంలోను, రైతులు వివిధ సామాజిక సంఘాల నాయకులు, నిజాం రాజ్యం పైన తిరగపడుతూ పాటలు కథలు, నవల ద్వారా ఆనాటి సాంఘిక పరిస్థితులను సాహిత్యంలో చూపించారు. 1968-69 నాటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమకాలంలోను ప్రజల్ని చైతన్య పరచడంలో కవులు కళాకారుల పూర్వం. ఇదే ఊపుతో మళ్లీ అదే వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని మలిదశ తెలంగాణా పోరాట పాటలు ఉద్యమ కవితలు వెలువడ్డాయి. కవిత సంకలనాలు రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలకు తెలంగాణ ఎడారిలా మారిందని హైదరాబాద్ తప్పితే రాష్ట్రమంతా అభివృద్ధికి నోచుకోలేదు నీళ్లు, బడ్జెట్ నిధులు, ఉద్యోగాల్లో తెలంగాణ ప్రాంత ప్రజలకు దేన్నీ దక్కకుండా చేసిన ఆనాటి పాలకుల మీద కవులు, రచయితలు తిరగబడ్డారు. ఇంతకు ముందు 1969లో జరిగిన తొలిదశ తెలంగాణ ఉద్యమం రాజకీయ నాయకుల చేతిలోన ఉద్యమం నీరుగారిపోయింది. ఉద్యమం కాని ఇవాళ నీతి నిజాయితీలేని దివాళాకోరు రాజకీయ నాయకుల వల్ల.. రాజకీయ పార్టీల దుర్మార్గమైన రెండు నాల్కల ధోరణి వల్ల... తెలంగాణ ప్రాంతం అబివృద్ధికి నోచుకోలేదు. ఇక్కడి ప్రాంత కవులు, కళాకారులు తెలంగాణ కోసం ఏర్పడ్డ ప్రజాసంఘాలు విస్తృతమైన సభలు సమావేశాలు ఏర్పాటు చేసి సాహిత్య సృష్టికి పాటుపడ్డాయి.

ఇందులో 1917 నుంచి 1952 వరకు ఒక విభాగం, 12 నుంచి 1998 వరకు రెండవ విభాగం, 1995 నుంచి 2002 వరకు మూడవ విభాగంగా విభజించి మొత్తంగా 258 మంది కవిత్వాన్ని సంకలనం చేశారు. 2002 నాటికి తెలంగాణలో పేరుబడ్డ కవులందరూ ఇందులో ఉన్నారనే చెప్పవచ్చు. 'మత్తడి' రూపుదిద్దుకుంటున్న సమయంలోనే జూలూరి గౌరీశంకర్ సంపాద కత్వంలో 'పొక్కిలి' (2002 మే) సంకలనం వెలువడింది. 129 మంది కవిత్వం ఇందులో చోటుచేసుకుంది.

నందిని సిధారెడ్డి ఆధ్వర్యంలో ఆయనే అధ్యక్షుడుగా తెలంగాణ రచయితల వేదిక ఏర్పడింది. తెరవే అన్ని జిల్లాలకు విస్తరించడమే కాకుండా ఎందరో కొత్త కవులకు ఊతమందించింది. 'సోయి' అనే పత్రికను వెలువరించింది. అనేక సభలు సమావేశాల ద్వారా ఉద్యమ కవిత్వం విరివిగా పుట్టుకొచ్చేలా కృషి చేసింది. 2007లో జూకంటి జగన్నాథం, జూలూరి గౌరీశంకర్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికై ఈ సంస్థ మరెన్నో కార్యక్రమాలు తీసుకుంది. 2012లో ఈ సంస్థకు సూరేపల్లి సుజాత కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2006లో సుంకిరెడ్డి, సంగి శెట్టి శ్రీనివాస్, స్కైబాబ, పసునూరి రవీందర్ తదితరుల పూనికతో 'సింగిడి' తెలంగాణ రచయితల సంఘం ఏర్పడి ఎన్నో సదస్సులు, సభలు నిర్వహించడంతోపాటు కొన్ని విశిష్టమైన సంకలనాలు వెలువరించింది. '1969-73 తెలంగాణ 'ఉద్యమ కవితా' సంకలనం కూడా ఈ సంస్థ వెలువరించింది.

తెలంగాణ వ్యతిరేకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఈ కవులను మొత్తం ఆంధ్రా ప్రాంతం వారి వ్యతిరేకులుగా చిత్రించే ప్రయత్నం జరిగింది. అనంతరం 'మునుం' పేర 256 మంది కవులతో మరో సంకలనం వేముగంటి మురళీకృష్ణ, వఝల శివకుమార్, అందెశ్రీ, కాంచనపల్లి, దాసరాజు రామారావు తీసుకొచ్చారు. అయితే ఈ సంకలనంలో తెలంగాణేతరులు కూడా రాసిన కవిత్వం చేర్చడం పలు విమర్శలకు దారితీసింది. తర్వాత అనిశెట్టి రజిత పూనికతో 100 మందికి పైగా కవులతో 'జిగర్' సంకలనం వెలువడింది. డా.ఖుతుబ్ సర్‌షార్, స్కైబాబ సంపాదకత్వంలో 'రజ్మియా' తెలుగు-ఉర్దూ సంకలనం (36 మంది తెలుగు ముస్లిం కవులు, 31 మంది ఉర్దూ కవులు) వెలువడింది. ఇవే కాక వివిధ జిల్లాల నుంచి ఎన్నో సంస్థలు ఎందరెందరో కవులతో సంకలనాలు వెలువరించాయి. కొన్ని జిల్లాల కవులతో ప్రత్యేకమైన సంకలనాలు కూడా వెలువడ్డాయి. ప్రత్యేక సంచికల్లోనూ కవిత్వం విరివిగా చోటుచేసుకుంది. రెండు సంచికలుగా వెలువడిన 'ముల్కి' పత్రికలోనూ, మరెన్నో ఛోటా మోటా పత్రికల్లోనూ తెలంగాణ కవిత్వమెంతో అచ్చయింది. అన్వర్, సుంకర రమేష్, అన్నవరం దేవేందర్ లాంటివారు పత్రికల్లో అచ్చయిన కవిత్వాన్ని సంకలనాలుగా వెలువరించారు. అఖిల భారత తెలంగాణ రచయితల వేదిక ఇతర రాష్ట్రాలలోని కవులను కూడా ఉద్యమంలో భాగం చేసింది. మొత్తంగా తెలంగాణ కవుల్లో తెలంగాణ రాష్ట్రం సాధించడమే లక్ష్యంగా పెట్టుకొని కవిత్వం రాశారు.

ఉద్యమం పక్కదారి పట్టినప్పుడల్లా తెలంగాణ కవులు హెచ్చరికలయ్యారు. ఉద్యమం వెనకపట్టు పట్టినప్పుడల్లా ముల్లుగర్రలతో అదిలించారు. ఈ క్రమంలో తెలంగాణ కవులు ఎక్కడా వెనకడుగు వేసిన దాఖలా కనిపించదు. ఆత్మవిశ్వాసంతో ఎక్కడికక్కడ, ఎప్పటికప్పుడు నిలదీస్తూ ముందుకు సాగారు. యుద్ధ వీరులని తలపించారు. రాజకీయ ఉద్యమం చతికిల పడిన సందర్భాలొచ్చి నప్పుడల్లా కవిత్వంతో జవసత్వాలనిచ్చే ప్రయత్నం చేశారు. తెలంగాణా మలిదశ ఉద్యమ సందర్భంలో ఈ మార్గాలన్నిటినీ కూర్చుకొని బలమైన ప్రాంతీయ కవిత ముందుకొచ్చింది. తెలంగాణా వచన కవిత్వంలో వేముల ఎల్లయ్య, గ్యార యాదయ్య, చిత్తంప్రసాద్, ఎం.వెంకట్, భూతం ముత్యాలు, అన్నవరం దేవేందర్, పొన్నాల బాలయ్య, జూపాక సుభద్ర, జాజుల గౌరి, సిద్ధార్థ మొదలైన అనేకమంది కవులు దళిత, బహుజన జీవితాలను వ్యక్తం చేసారు. ''మేమే''బహువచనం''లాంటి సంకలనాలు కొన్ని కవుల వ్యక్తిగత సంపుటాలు. ఇలాంటి కవిత్వానికి అద్దం పడుతాయి. వీటిలో వస్తువు, జీవితం, భాష అన్ని సమగ్రంగా తెలంగాణా ప్రాంతీయ కవితను వ్యక్తం చేసాయి. ఈ తాత్వికతనే మలిదశ ఉద్యమకవితలో వ్యక్తమయింది. కేవలం ఉద్యమ

సంబంధమైన గొంతును కూర్చుకుని జీవితం, సంస్కృతి, ఆచారాలు మొదలైన వాటినుంచి కవిత్వం వచ్చింది. ఈ కాలంలోనూ తెలంగాణా నుంచి వచ్చిన మొత్తం కవిత్వం ప్రజా చైతన్యం కలిగించింది ఇక్కడి తెలంగాణ భాష, మాండలికం అనుసరించి మూల పరికరంగా ఉపయోగించుకుని కవిత్వం రాసిన కవులు తెలంగాణ ఉద్యమంలో కవులు కవిత్వం రాశారు.

ఉద్యమంలో భాగంగా వివిధ సందర్భాల్లోనూ విభిన్నంగా, విరివిగా కవిత్వం వచ్చింది. 'తెలంగాణ ఎప్పుడు? ఎట్లా?' 'ఇప్పుడేం చేద్దాం', 'తెలంగాణ కవుల గర్జన', 'విద్రోహదినం', 'యుద్ధభేరి', 'సిర్ఫ్ తెలంగాణ' అంటూ పూట పూటంతా, రోజు రోజంతా కవిసమ్మేళనాలతో ఉద్యమం ఉద్రూతలూగింది. ఆత్మహత్యలు, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్, సాగరహారం ఇలా ఎన్నో సందర్భాలు పోరాట రూపాల్కె కవిత్వం పలి కాయి. తెలంగాణ ఉద్యమం పలికించిన వివిధ రూపాలు- దూలా, బతకమ్మ, బోనాలు, రాస్తారోకోలు, రహదారుల బంద్, రోడ్లమీద వంటావార్పు-సామూహిక భోజనాలు లాంటివన్నీ కవిత్వంలోనూ ప్రతీకలయ్యాయి. సబ్బండ వర్ణాల వృత్తులన్నీ ఉద్యమంలో నిరసన రూపాలవడం, ప్రతీకలవడం విశేషం. ఇట్లా ఒక ఉద్యమం ఇన్నేసి రకాల కవిత్వాన్ని అందివ్వడం అరుదేనేమో ! అయినప్పటికీ అవన్నీ ఉద్యమానికి ఊతమందించాయనడంలో సందేహం లేదు. తెలంగాణ ఏర్పడుతున్నది కాబట్టి ఇక ముందు తెలంగాణ కవులు రాశి కన్నా వాసి మీద ఎక్కువ దృష్టి పెట్టాల్సి ఉంది. మరింత బలమైన, లోతైన భావంతో, విభిన్న కోణాల నుంచి కవిత్వాన్ని అందించాల్సి ఉంది. తెలంగాణ కవిత్వం మరింత విస్తృతి పెంచుకోవాల్సి ఉంది.

**ఉద్యమం – ప్రజాచైతన్య :**

తెలంగాణ విశిష్టతల్ని, చారిత్రక కట్టడాలు, నదులు, పండుగలు, ఆచారాలు, సంస్కృతి, వైతాళికులు, జిల్లాల ప్రాశస్త్యం, చార్మినార్, గన్‌పార్క్ లాంటి ఘనవైభవ చరిత్రను రికార్డు చెయ్యాలనుకునే ఆలోచనలో భాగంగా తెలంగాణాలో వివిధ పార్శ్వాలను అనుసరించి ప్రజా చైతన్యం దిశగా కవిత్వం రాశారు. తెలంగాణ ఉద్యమం ముందుకు వెళ్ళడానికి ఈ కవిత్వం ఎంతో తోడ్పాటు అందించింది. అనిశెట్టి రజిత, ప్రధానసంపాదకురాలుగా వెలువడిన కవితా సంకలనం జిగర్ (2013). ఇది తెలంగాణ చరిత్ర, సంస్కృతికి అద్దం లాంటిది. జై తెలంగాణ విప్లవ ఢంకా (1969,2009) జి. యాదగిరి, రుక్నుద్దీన్. జయకేతనం, సుక్కపొడుపు (2002) - ఎన్.బాలకిషన్. అలుగు సాహితి స్రవంతి వరంగల్లు, నుడుగు పిడుగులు (ఉద్యమ కవిత్వం) - ఘనపురం దేవేందర్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, దెబ్బతిన్న బెబ్బులి (తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం పొట్లపల్లి), వల్లుబండ అన్నవరం దేవేందర్. తండ్లాట (2003) తెలంగాణ రచయితల వేదిక, సిమాంట, కరువు, కరీంనగర్ కవిత - అన్నవరం దేవేందర్, తెలంగాణ కవిత మూడు సంపుటాలు(2006, 2007, 2008) - సుంకర రమేష్, జాగో జగావో (2009) - స్కైబాబా, పసునూరి రవీందర్, మా మట్టి కోసం-మా హైదరాబాదు కోసం (2010) వడ్డెబోయిన శ్రీనివాస్, అబ్దుల్ బాసిత్, వంగాల సంపత్ రెడ్డి, స్పాట్ సిగ్నేచర్స్ నాళేశ్వరం శంకరం, గాయాలే గేయాలై (2010) రాజీవ, జ్వలిత, అమృతలత, క్విట్ తెలంగాణ (2010) తెలంగాణ ఉరుములు మెరుపులు, (2010) వీరాచారి, క్విట్ తెలంగాణ (2010), సింగిడి రచయితల సంఘం, హైదరాబాదు. కావడి కుండలు (2010) (సీమాంధ్ర కవుల కవితలు) కోయి కోటేశ్వర రావు, దిమ్మి (2011) తెలంగాణ జంగ్- నల్లెల్ల రాజయ్య, ధిక్కార స్వరం - నల్లెల్ల రాజయ్య, వడ్డెబోయిన శ్రీనివాస్, యుద్ధగానం-కందాల శోభారాణి, వంగాల సంపత్ రెడ్డి వడ్డెబోయిన శ్రీనివాస్, పాలమూరు కవిత(2012) -భీంపల్లి శ్రీకాంత్, పాలమూరు గోస, గాయి, (2011)- వేముగంటి మురళీకృష్ణ, కరీంనగర్ కవిత (2011) సాహితీ సోపతి కరీంనగర్, మెతుకుసీమ (2011) దప్పోల్ల రమేష్, తెలంగాణ(2012) విరసం వంటి మొదలగు రచనలు మలిదశ తెలంగాణ ఉద్యమ ప్రజల స్థితిగతులను తెలియజేశాయి. కవులు రచయితలు సింగిడి తెలంగాణ రచయితల

సంఘం ఆధ్వర్యంలో దిమ్మిస అనే కవితా సంకలనం వెలువరించారు. ఇది మిలియన్ మార్చ్ లో విగ్రహాల విధ్వంసం నేపథ్యంగా వచ్చింది.

సుంకర రమేష్ 2006 నుంచి మొదలుకొని 2010 వరకు వరుసగా ఐదు తెలంగాణ కవితా సంకలనాలను తీసుకువచ్చారు. జయ శిఖరం పేరిట వేముగంటి మురళీకృష్ణ సంపాదకత్వంలో తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ స్మృతి కవిత సంకలనం వెలువడింది ముత్తడి సంకలనాన్ని అంబటి సురేందర్ రాజు, డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి తీసుకువచ్చారు పొక్కిలి కవితాసంకలనాన్ని 2002లో జూలూరి గౌరీశంకర్ తీసుకువచ్చారు 1969-1973 తెలంగాణ ఉద్యమ కవిత్వం సంకలనాన్ని సంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి తీసుకువచ్చారు. ముండ్ల గర్ర జూలూరి గౌరీశంకర్ "నది పుట్టు బడి, ఇక్కడి చెట్ల గాలి"ని డాక్టర్ నందిని సిద్ధారెడ్డి, "చెట్టును దాటుకుంటూ"ను జూకంటి జగన్నాథం, పొద్దుపొడుపు, "పొక్కిలి వాళ్ళ పులకింత"ను అన్నవరం దేవేందర్, జఖ్మి ఆవాబ్‌ను స్కైబాబు వెలువరించారు. తెలంగాణ ప్రాంత పరిస్థితులను ఆర్థిక సామజిక విషయాలను ప్రస్తావిస్తూ, ఉద్యమ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్ళిన ఎన్నో కవిత సంకలనాలు వచ్చాయి. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సందర్భంలో విశాలాంధ్ర నినాదాన్ని ముందుకు తీసుకువచ్చిందెవరో ఇంతకు ముందే చెప్పి ఉన్నాను. వాస్తవానికి ఈ నినాదానికీ, సీమాంధ్ర ప్రజల అభిప్రాయానికి సంబంధం లేదు. అది కేవలం పెట్టుబడిదారుల స్వార్ధ నినాదం, ఆ నినాదంలోని అసలు ఉద్దేశ్యాలనూ, సారాంశాన్ని వివరించేదే వడ్డెబోయిన శ్రీనివాస్ రాసిన 'సమైక్య శాపం' దీర్ఘ కవిత.

> "కలిసుండీ విడగొట్టడం సమైక్యాంధ్రయితే
> విడిపోయి కలిసుండడం తెలంగాణ!" (శ్రీనివాస్, వడ్డెబోయిన, 2010 : 5)

స్థూలంగా ఈ కవిత్వం ప్రత్యక్షంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును బలపరిచింది. సమాజంలో ఉవ్వెత్తున ఎగిసిపడిన ఉద్యమానికి భావజాల రంగంలో బాసటగా నిలిచింది. కేవలం విద్యార్థులు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలు సృజనాత్మకంగా ఉద్యమాన్ని నిర్వహించారు. మొత్తంగా తెలంగాణ ఉద్యమమే కవిసమయమైన వాతావరణాన్ని స్కైబాబ 'షాయరీ' అనే కవిత వివరిస్తుంది.

కణకణ మండేడప్పు సూర్యుడి మీద/ చిందేసే చిత్రా చిటికెన పుల్ల/ ఉద్యమకారుడి కంటి ఎరుపు లేచిన పిడికిలి జవాన్ల కరకట్టల్ని ఛేదించే జన ప్రళయం/ ఉద్యమ ఉత్ప్రేరకమైన చదువుల బడి ఎగుస్తున్న విద్యార్థులే జెండాలు/ కాలబడుతున్న ఒంటిలోంచి సానబట్టిన కత్తిలా దూసుకొస్తున్న నినాదం/ మనసున్న కన్నులోంచి దూకుతున్న అశ్రుకణం అవును. కవిత్వం ఇవాళ తెలంగాణ" (మురళీకృష్ణ, వేముగంటి(సంపా). 2012: 318)

ఉస్మానియా విద్యార్థి ఉద్యమానికి 1970 నుండే ఘనమైన చరిత్ర ఉన్నది. తాము నమ్మిన రాజకీయ విశ్వాసాల కోసం ప్రాణాలను బలిచ్చిన విద్యార్థులు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నారు. ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ తెలంగాణ పల్లెల్ని మొత్తం మేల్కొల్పిన ఘనత ఉస్మానియా విద్యార్థులకే దక్కింది. ఆర్ట్స్ కాలేజీ వేదికగా పదిలక్షల మంది విద్యార్థులు, ప్రజలతో జరిపిన రెండు బహిరంగ సభలు కావచ్చు, ఊళ్లను మేల్కొలపడం కోసం నిర్వహించిన విద్యార్థి పాదయాత్ర కావచ్చు, తెలంగాణ ఉద్యమాన్ని వేగవంతం చేశాయి. అందుకే సీమాంధ్ర ప్రభుత్వం ఉస్మానియా విద్యార్థుల్ని అణచివేయడం కోసం నేరుగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని హాస్టల్లలోకి పోలీసులు, మిలట్రీని పంపి దాడులు చేయించింది. సరిగ్గా ఇదే సమయంలో తెలంగాణ ఉద్యమం ఆచరించవల్సిన వ్యూహాలను, ఎత్తుగడలను తెలియజేయడం కోసం శ్రీ మేధావులు, కళాకారులు, కవులు, రచయితలు ఎనలేని కృషి చేశారు. అలంటి వారు కవులు ఉద్యమ చైతన్యం కోసం రాసిన కవిత సంకలనాలు.

లడాయి - డా.పసునూరి రవీందర్, ఎర్ర మట్టి బండి - తదల అంజయ్య, పిడికిలి - బిళ్ళమహేందర్, ముల్కీ వేముల ఎల్లయ్య, యాళ్లయింది - డా.ఉదారి నారాయణ, నెగడు - చింతల ప్రవీణ్, జంగ్ - దానక్క ఉదయభాను, జాగో జాగావో, క్విట్ తెలంగాణ, రజ్మియా, జఖ్మి నవాబ్ - స్కైబాబా, ముని నం - 2012 సంవత్సరంలో వేముగంటి మురళీకృష్ణ, మల్లు బండ - అన్నవరం దేవేందర్, మశాల్ - దీర్ఘకవిత - వనపట్ల సుబ్బయ్య, జిగర్ - డా.కె.లావణ్య, అనిశెట్టి రజిత, కావడి కుండలు - డా.కోయి కోటేశ్వరరావు

తొలిదశ తెలంగాణా ఉద్యమం మలిదశకు మధ్య కాలంలో తెలంగాణా కవులు వివిధ సామాజిక, రాజకీయ ఉద్యమాలను మోయవలసి రావడం అందువల్ల వస్తువుగా తెలంగాణాను ప్రధానంగా వ్యక్తం చేయవలసిన అవసరానుంచి దూరం చేసింది. ఎమర్జెన్సీ, సాయుధ పోరాటాలు, రైతాంగ పోరాటాలు, తొలిదశ రాజకీయ ఆకాంక్ష ఇవన్నీ వస్తువులుగా తెలంగాణా కవుల కవితలను ఆక్రమించాయి. మలిదశకు కొంత ముందు భాగాల్లో ఉన్న ప్రపంచీకరణ, పారిశ్రామిక విధానాలు, పట్టణీకరణ మొదలైనవీ ఇందుకు మినహాయింపు కాదం తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రతి కవి ప్రజా సాంస్కృతిక కళ రూపాల ద్వారా ప్రతి రోడ్డు ఉద్యమ వేదికయి ఆటపాటలతో, పాదయాత్రలతో, నినాదాలతో మారు మ్రోగించారు. రోడ్డు మీదనే మహిళలు బతుకమ్మలు ఆడారు. బడిపిల్లలు రోడ్ల మీద చదువుకునారు, వివిధ కులాల వారు బట్టలు ఉతికారు, కుండలుచేసి, వంట వారు సడక్ బంద్, మిలియన్ మార్చ్ లాంటి కార్యాక్రమాలు తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎంతో ఉపయోగపడ్డాయి. ఇందులో ప్రజలకు పాటలు, నినాదాలు కవిత్వం ద్వారా ప్రజలు ఉద్యమాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లారు.

ఆదిమకాలం నుండి ఆధునిక కాలందాకా పాట ప్రజల జీవనాడియై వెన్నంటి ఉండి వాళ్ళను ఉత్తేజితుల్ని చేస్తునే వస్తున్నది. కష్టమొచ్చినా సుఖమొచ్చినా పాటే ఉతంగా చేసుకున్న తెలంగాణ ప్రజలు అడుగడుగునా తన కలాన్ని గళాన్ని ఝులిపిస్తూనే ఉంది. పాటను ప్రాణంకన్నా మిన్నగా భావించి పది తరాలకు ప్రసరింపజేస్తునే ఉంది. ఆధునికంగా వచ్చిన సాంకేతికతలో, పాశ్చాత్య సంగీతాల మీద మోజు ఎంతగా వ్యాపించినా తెలంగాణ ప్రజల్లో తిరిగి దేశభక్తిని, ఉద్యమ చైతన్యాన్ని రగుల్కొలిపేందుకు, పారవశ్యంలో ముంచి తేల్చేందుకు పాట ఎప్పుడు నిత్య నూతనంగా ఉద్భవిస్తునే ఉంటుంది. ప్రతి తెలుగువాడి ఎదను తట్టి లేపుతునే ఉంటుంది.

**ముగింపు :**

సమాజానికి సాహిత్యానికి అవినాభావ సంబంధం ఉంది. తెలుగుసాహిత్యం ఎపుడూ మనిషికి హితంను బోధిస్తూ ఉంటుంది. సాహిత్యం సమాజం నుండి ఉద్భవించినా అదే సమాజానికి తోడ్పడుతుంది. ప్రాచీన సాహిత్యం నుండి ఆధునిక సాహిత్యం వరకు అమృత బాండాగారం లాగా ఎన్నో మధురమైన రచనలొచ్చాయి. అక్షయపాత్ర లాగా తరగని సాహిత్యం పుడుతూనే ఉంది. అందులో ఆధునిక కవిత్వం క్రొత్త పుంతలు తొక్కుతూ సమాజంలోని సంఘటనలను సమస్యలను పాఠకుల మదిలో మెదిలేలా చేసింది. ఈ అత్యధునిక నాగరిక సమాజంలో విలువలకు విలువే లేదు. మానవత్వం మరుగున పడిపోయింది. డబ్బుకు మాత్రమే ప్రధాన్యత పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా మానవ సంబంధాలలో కొంత మార్పు జరిగినప్పటికి విలువలతో కూడిన మార్పులు ఇంకా జరుగవలసి ఉందని చెప్పాలి.

**ఆధార గ్రంథాలు :**

1. తెలంగాణ ప్రముఖులు, శ్రీ.జి.వెంకట రామారావు, తెలుగు అకాడమీ, 2017. 5. తెలుగు సాహితీ మంజీర, తెలుగు అకాడమీ, డిగ్రీ మొదటి సంవత్సరం, 2016.
2. కడుపు మండిన గోస, కపిలవాయి రవీందర్, కర్షక ఆర్ట్ ప్రింటర్స్, 2011.
3. పొక్కిలి, జూలూరి గౌరీ శంకర్ (సంపా) కోదాడ, 2002. 4. శ్రీశ్రీ మహాప్రస్థానం, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2016.
5. తిరగబడ్డ తెలంగాణ, ఇనుకొండ తిరుమలి, హైద్రాబాద్ బుక్ ట్రస్టు, 2008.

★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# కసిరెడ్డి వెంకటరెడ్డికి వివిధ సంస్థలతో అనుబంధం, సంపాదకీయ వ్యాసాల్లో వైవిధ్యం

జి. నరేందర్
పరిశోధక విద్యార్థి, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం.

సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.O.A): 28-03-2026 ప్రచురణ (D.P.O) : 01-04-2026

**కీలక పదాలు :**
సంపాదకీయం, సంస్కృతి, మానవీయ విలువలు, దేశభక్తి, జాతీయ భావాలు, హిందూధర్మం, ఆధ్యాత్మికత, జాగృతం, తాత్త్వికత, సాహితీ సంస్థలు.

**వ్యాస సంగ్రహం :**
కవిగా, కర్షకుని, వక్తగా, ఆచార్యునిగా, ఉపన్యాసకునిగా, పరిశోధకునిగా, పర్యవేక్షకునిగా, కథ, నవలాకారునిగా, సంపాదకునిగా, సాహిత్య రూపక ప్రయోక్తగా, జానపద విజ్ఞాన పరిశోధకుడిగా, జాతీయవాద సాహిత్య ప్రచారకునిగా.. ఆధ్యాత్మికవేత్తగా, నిరంతర అధ్యయనశీలిగా ఆయా రంగాలలో క్రియశీల కార్యకర్తగా అన్నింటి కన్నా మిన్నగా మానవతావాదిగా శిఖరాయమానంగా నిల్చిన ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి గారు "జాతీయ సాహిత్య ధర్మసేనాని"గా కీర్తించబడినారు.ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా ఆమన్‌గల్ మండలంలోని పోలేపల్లి గ్రామంలో జన్మించారు. వీరి తండ్రిగారు కసిరెడ్డి మేఘారెడ్డి. తల్లి ద్రౌపదమ్మా వీరు 1946లో జన్మించారు. కసిరెడ్డి వెంకటరెడ్డిగారు 55సంవత్సరాల సుదీర్ఘ సాహిత్య వ్యవసాయం చేసి కృషివలుడుగా పేరుపొందారు. 1985లో ఉస్మానియా తెలుగు శాఖలో చేరి ఉపన్యాసకులుగా, సహాయ ఆచార్యులుగా, ఆచార్యులుగా 21సంవత్సరాల పైబడి అనేక సేవలు చేశారు. ఉద్యోగ జీవితంలో తెలుగుశాఖ అధ్యక్షులుగా పాఠ్య ప్రణాళిక సంఘ అధ్యక్షులుగా అనేక సేవలు చేసి 2006లో పదవీవిరమణ పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేరక ముందు వీరు కామారెడ్డి డిగ్రీ కళాశాల్లో 12 సంవత్సరాలు తెలుగు అధ్యాపకులుగా పనిచేశారు. ఆ తరువాత వీరు సాహిత్య, సాంస్కృతిక, అధ్యాత్మిక పత్రికల్లో సుమారు 2000 వ్యాసాలు ప్రచురింపబడినాయి.

కసిరెడ్డి సంపాదకీయ వ్యాసాలు ఆధ్యాత్మికం, ధార్మికం, సామాజికం మొదలైన అంశాలలో భిన్న భిన్న కోణాలలో వెలువడినవి. ఇవి భారతీయ సంస్కృతిక ఆయువు పట్టుగా నిలుస్తాయి. ఈ వ్యాసాల ద్వారా సమాజాన్ని జాగృతం

చేసి మానవీయ విలువలు దేశభక్తి, జాతీయభావాలతో హిందుధర్మ పరిరక్షణ ధ్యేయంగా సమాజశ్రేయస్సును వారి ఆలోచనల ద్వారా మనకు అందిస్తున్నారు. భారతజాతిని జాగృతం చేస్తూ భారతీయత, జాతీయత, ధార్మికత, ఆధ్యాత్మికతను వెలుగెత్తి ఉత్తేజితుల్ని చేస్తున్నాయి. సాహిత్య, సాంస్క ృతిక, ఆధ్యాత్మిక, రంగాల ద్వారా కసిరెడ్డి సంపాదకీయ వ్యాసాలు శిఖరాయమానంగా నిలిపాయి.

**ఉపోద్ఘాతం :**

తెలుగు పత్రికల సంపాదకీయాలు ఆధ్యాత్మిక, తాత్త్విక, ధార్మిక, సామాజిక, సాంస్కృతిక వ్యాసాలలో వివిధ అంశాలను సమగ్రంగా విశ్లేషించారు. సంపాదకుడిగా పత్రిక రచనను తపస్సుగా భావించి ఏకాగ్రతతో దానిని ఆచరించినారు. అందువల్లనే ఆయన సంపాదకీయం చేసిన, చేస్తున్న ఆ పత్రికలన్నీ శాశ్వితంగా పాఠకుల మదిలో నిలిచిపోయాయి. ఆయన జాతీయవాద సాహిత్య ప్రచారకుడిగా ఆధ్యాత్మిక వేత్తగా నిరంతరం అధ్యాయనశీలిగా అర్ధవంతమైన సనాతన విద్య ఆయనకు అమితంగా అబ్బింది. స్వామి సత్యవ్రతానంద, శివానంద మొదలైన మహావ్యక్తుల శిష్యత్వంతో ఆధునిక విద్యతో ఆధునిక భావాలను కూడా జీర్ణం చేసుకున్నారు. జానపదాన్ని బోధించినా, భాషా శాస్త్రాన్ని వివరించినా జాతీయవాదాన్ని ప్రసంగించినా ఒక వ్యక్తి శక్తిగా మారడం ఎలానో చూపించారు. దేశమంతటా తిరిగి ఎన్నో జ్ఞాన యజ్ఞాల నిర్వహించి తమ గురువుల వాత్సల్యాన్ని పొంది సంపాదకీయమనే దీపానికి రూపమై నిలిచి సంపాదకీయ వ్యాసాలలో తన ప్రతిభను చాటుకున్నారు. శివానంద భారతి, విశ్వహిందు, ధర్మసారధి, గీతాజ్ఞానయోగ సమాచార్ మొదలైన పత్రికలకు సంపాదకీయం నెరపి కసిరెడ్డి అంతరంగాన్ని మనకు దర్శింప చేశారు. ఇలాంటి కవి, రచయిత సంపాదకీయ వ్యాసాలను పరిశోధించవలసిన అవసరం నాకు కన్పించి ఈ వ్యాసాన్ని చేపట్టాను.

**సాహితీ, కళ సంస్థలతో అనుబంధం :**

సాహిత్యంలో జాతీయభావం ప్రస్ఫుటించాలనే వారి ప్రయత్నంలో సమకాలీన పరిస్థితులు ప్రతిబింబించేలా నిర్భయంగా రచనలు చేయడం, స్ఫూర్తి నందించడం ఒక రచయితగా, ఒక కవిగా వారి విశిష్టత. నేను కూడ ఒక పత్రికా సంపాదకుడిని. వారు చూపిన బాటే. ఆ ఒరవడిలోనే నేనూ నడుస్తున్నాను. ఆచార్య కసిరెడ్డిగారు అఖిల భారత సాహిత్య పరిషత్తు అనే ఒక జాతీయ స్థాయి సాహితీ సంస్థకు జాతీయ అధ్యక్షుడై భారతీయ భాషలవారికి కూడా ప్రేరణనివ్వడం మనందరికీ గర్వకారణం. అంతేకాదు ఇది వారి ప్రతిభా పాటవాలకు నిదర్శనం. సాహిత్యాన్ని సాధనంగా చేసుకొని 'విధాయస్య ధర్మస్య సంరక్షణం' అన్నట్లుగా ధర్మ రక్షణే విధిగా భావించి ధ్యేయ సమర్పిత జీవనాన్ని కొనసాగిస్తున్న కసిరెడ్డి గారికి శతకోటి వందనాలు...రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ఇచ్చిన పిలుపునందుకుని మానవులందరిని ఏకతాటిపై నడిపించడానికి అనేకానేక ప్రసంగాలతో అంటరానితనాన్ని ఎండగట్టి సర్వమాన సౌరభాతృత్వానికి శంఖారావాన్ని పూరించిన సామాజిక సమరసతా సమ్రాట్టు కసిరెడ్డివారు. అత్యాధునిక మత ప్రవక్త శ్రీ వివేకానందుడు విశ్వమత మహా వేదికపై ఎలుగెత్తి చాటిన సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని విశ్వమానవ కళ్యాణాన్ని ప్రబోధించిన మహాప్రవక్త సందేశాన్ని వాడ వాడలా ఎలుగెత్తి చాటిన ఏకాత్మ మానవతావాది డా.కసిరెడ్డివారు.

"రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘంలో చేరి అంచలంచెలుగా ఎదిగి సంఘస్థాన్లో తాను నేర్చుకున్న హిందూధర్మ జాగరణాన్ని తన సాహిత్యంలో ప్రతిఫలింపజేసి సాహిత్య పాంచజన్య శంఖారావాన్ని పూరించి ఆంధ్రదేశమంతటా జాతీయ సాహిత్య చైతన్యాన్ని లక్షలాదిమందిలో జాతీయ స్ఫూర్తిని మేల్కొల్పిన దార్శనికుడు." (అక్షరాకాశం, డా॥. పొద్దుటూరి ఎల్లారెడ్డి, విశ్రాంత అధ్యాపకులు, పుట.38).

జాతీయ సాహిత్య పరిషత్ సమైకాంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కార్యదర్శిగా పనిచేసి రాష్ట్రమంతటా నిర్విరామంగా పర్యటించి అనేక శాఖలు స్థాపించి సమాజంలో జాతీయ సాహిత్య చైతన్యానికి ప్రస్థానకర్తగా, ప్రయోక్తగా వేలాదిమందికి ప్రేరణనందించిన సాహిత్యద్రష్ట, సాహిత్య స్రష్ట. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై నిలిచి జాతీయ సాహిత్య పరిషత్

లక్ష్యాలను ఉద్దేశాలను గళమెత్తి గర్జించి, గాండ్రించి, జాతీయ సాహిత్య పరిషత్ ధ్యేయమైన సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని విశ్వమానవ కళ్యాణాన్ని బలంగా వినిపించిన సాహిత్య ప్రచార భేరి డా॥కసిరెడ్డి.

**కసిరెడ్డి సంపాదకీయ వ్యాసాలు – విశ్లేషణ :**

కసిరెడ్డి సమాజాన్ని అనేక పార్శ్వాల నుండి దర్శిస్తూ ఉండడం వలన వీటిలో వైవిధ్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఆ వైవిధ్యాలను పాఠకుని కళ్ల ఎదుట నిల్పటంలోనూ తన దార్శనికతను స్పష్టం చేశాడు. ఈ సంపాదకీయ వ్యాసాలలో సంస్కృతిని గానం చేసినా, మానవతను గురించి రాసినా, పండగను వర్ణించినా, ఆధ్యాత్మికతను గురించి, అమ్మ, విద్య, స్త్రీ, దేశభక్తి, విశ్వజనీనత, దేశాభ్యుదయం, సనాతన ధర్మం, గురువుల గురించి, నాయకుల గురించి రాసిన అవి తేజస్వంతాలు, తేజస్సును సమాజ హృదయంలోని ప్రసరింపజేస్తాయి. పాఠకులను ఆలోచింపజేస్తాయి. అంతరాత్మలను పదిలపరిచి, సద్గుణ సౌజన్యాలను ప్రేరేపిస్తాయని అనుటలో అతిశయోక్తిలేదు.

శివానంద భారతి విశ్వహిందు పత్రిక గీతాజ్ఞానయోగ సమాచార్ ధర్మసారధి మొదలైన పత్రిక రచనల్లో ఉన్న సంపాదకీయ వ్యాసాలలో అనేక అంశాలను కసిరెడ్డిగారు పొందుపరిచారు. అవన్నీ కూడా వాస్తవికతను తెలిపేవే. ఎవరో మెప్పుకోసం ఉప్పుకోసం రాయబడినవి కావు.

సాహిత్య ప్రయోజనం సాహిత్యమే అని మల్లాది రామకృష్ణశాస్త్రి చెప్పినట్లు కసిరెడ్డి సమాజానికి మేలుచేసే సంపాదకీయ వ్యాసాలను రాశారు. అవన్నీయు మనిషిని మానవతా పథంలో ముందకు నడిపించే పద్ధతిలో ఉన్నాయి. ఈ వ్యాసాలన్నీ కలకాలం సమాజాన్ని సంస్కరించే విజ్ఞాన వీచికలుగా చెప్పవచ్చు.

కొన్ని వ్యాసాలలో మావనతావాదిగా, మరికొన్ని వ్యాసాలలో సంస్కర్తగా ఆదర్శ వ్యక్తిత్వం గల మనిషిగా విశ్వజనీన దృక్పథాన్ని వెల్లడిచేస్తూ సమాజానికి మార్గదర్శకుడిగా కనిపిస్తాడు. ఇవి అచ్చమైన ప్రజాకవి హృదయతత్త్వాన్ని తెలిపేవిగా ఉన్నాయి. వీటి ద్వారా ఆయన వ్యకిత్త్వంలోని విశాలదృక్పథం ప్రస్ఫుటమవుతుంది. కవి అంటే రుషివంటివాడనే అలంకారికోక్తికి అనుగుణంగా ఉంటారు. కవి ఉపదేశకుడు, సందేశకుడు కావాలని ఆయన అభిలషిస్తారు. ఇజాలకు దూరంగా నిజాలకు దగ్గరగా ఉండడం ఆయన ప్రత్యేకత. ఆయన హృదయం నుంచి వెలువడిన ప్రతి సంపాదకీయ వ్యాసం ఉజ్వలంగా ఉంటుంది. ఉదాహరణకు శివానంద భారతిలో వచ్చిన ధర్మరక్షణ-దేశరక్షణ, పిల్లల్లో ఏకాత్మ భావనలో ధార్మిక మానవుడు కమ్ము, అవివేకం నుండి వివేకం వైపుగా, మానవీయ విలువలు, లౌకిక జీవితంలో వేదం ఉదార చరితానాంతు వసుధైవ కుటుంబమ్ మొదలైనవి. గీతాజ్ఞానయోగ సమాచార్‌లో సనాతన ధర్మం-బ్రహ్మజ్ఞానం దైవం ద్వారా జాతిలో ఏకత, అవతారాలన్నీ ధర్మరక్షణకే, వేదాల్లో వ్యవసాయ విజ్ఞానం, శ్రీరాముడు గుణధాముడు, స్వధర్మాన్ని సంరక్షించాలి, పురాణాలు విజ్ఞాన మందిరాలు మొదలైనవి విశ్వహిందు పత్రికల్లో వచ్చిన విచిత్రవేషధారణతో మతం, మంత్రగాళ్లు, క్షుద్ర రాజకీయాల్లో హిందువులకు రక్షణహుష్, బలమే జీవనం- బలహీనతే మరణం, న్యాయదేవతా హిందువులను రక్షించు, వందేళ్ల వందేమాతరం ఉద్యమం, మన ఆలయాలు మానవతా వికాస కేంద్రాలు మొదలైనవి.

ధర్మసారధి పత్రికల్లో వచ్చిన సంపాదకీయ వ్యాసాలలో దుర్గుణాన్ని వదలిపెట్టాలి, శంకరులను మహామంత్రం వసుదైవ కుటుంబకమ్, దీపావళి, దివ్యార్థాలు, క్రాంతి వీరుడు. బసవేశ్వరుడు, భారతీయ చైతన్యాత్మ శ్రీ అరవిందులు మొదలైన వ్యాసాలలో కసిరెడ్డి వ్యక్తిత్వం కనబడుతుంది. ఇవేకాక దైవం, ప్రకృతి వంటి వస్తువులతో తీసుకొన్న సంపాదకీయ వ్యాసాలు కూడా మానవ చైతన్యానికి అవలంభంగానే గ్రహించారు. దైవారాధన నుంచి మనిషి పొందే వికాసాన్ని పొందుపరుస్తారు. ఈ వ్యాసాలు వర్తమానం నుండి భవిష్యత్తును మనోభిరామంగా పలికిస్తాయి. శ్రీరాముడు గురించి రాసినా, శ్రీకృష్ణుడు గురించి వివరించినా దశావతారాలను వర్ణించిన వాటిలో సామాజికాంశాలను ఔచిత్యానికి పుష్టిని చేకూర్చే విధంగా ప్రస్తావించారు. పాశ్చాత్య సంస్కృతికి బదులు దేశీయ సంస్కృతిని ప్రసాదించమనీ తద్వారా

భారత సమాజాన్ని ఆదుకొమ్మని దైవాన్ని వేడుకుంటాడు. వీటిని కేవలం సంపాదకీయ వ్యాసాలే అని అనలేం. సమాజ విజ్ఞానశాస్త్ర అని, మానవచైతన్య వ్యాసాలని చెప్పవచ్చు. వీటిలో అనేక వ్యాసాలకు పరిష్కారాలు సూచింపబడినాయి. ఈ వ్యాసాలలో కసిరెడ్డి అనుసరించిన నవ్య పోకడలు,సంప్రదాయ ధోరణులు అభివ్యక్తితో ఔచిత్యాన్ని కలిగి పాఠకులకు చైతన్యాన్ని తెచ్చి పెట్టేరీతిలో ఉన్నాయి. ఇంకా ఒక్క మాటలోచెప్పాలంటే కసిరెడ్డిగారు సమాజంలోని సకల కాలుష్యాలను కడిగివేసే మనిషిలో మానవతను దేవతగా నిలబెట్టే వ్యాసాలుగా కనిపిస్తాయి. పైన ఉదాహరించిన మాసపత్రికల్లో సంపాదకీయ వ్యాసాలు అన్నీ సమాజాన్ని సరిదిద్దేలా ఉన్నాయి. ఆయన దార్శనికుడైన కవి కావడం వలన మనిషిని కాపాడుతూ, సమాజాన్ని రక్షిస్తూ, సదా అభ్యుదయాన్ని ఆకాంక్షించేలా ఉన్నాయి. గాంధీ, నెహ్రూ, పటేల్ మొదలైనవారు భారతజాతికి సేవలందించిన మహాపురుషుల త్యాగాలను ఈ వ్యాసాలలో అభివర్ణింపబడినాయి. కసిరెడ్డి సంపాదకీయ వ్యాసాలరాశి చాలా విస్తృతమయింది. స్వామిశివానంద భారతి, నిత్య శుద్ధానందగిరి స్వామి భారతాభ్యుదయానికి దోహదపడిన ప్రేమ, కారుణ్యం, వాత్సల్యం, ఆత్మీయత, పవిత్రత, ప్రకృతి ధర్మం వంటిపలు అంశాలను గ్రహించి వారిని అనేక ఆధ్యాత్మిక కోణాల నుండి వివరించారు. ఇవి ఎప్పటికీ అమృతసందేశమైన సమాజాన్ని సక్రమపథంలో ముందుకు నడిపించేలాగ ఉన్నాయి. ఈ వ్యాసాలు కసిరెడ్డి సంపాదకీయానికి అమృతత్వాన్ని ప్రసాదించాయి.

కసిరెడ్డి సంపాదకీయ వ్యాసాలు ఆధ్యాత్మికం, ధార్మికం, సామాజికం మొదలైన అంశాలలో భిన్న భిన్న కోణాలలో వెలువడినవి. ఇవి భారతీయ సంస్కృతిక ఆయువు పట్టుగా నిలుస్తాయి. ఈ వ్యాసాల ద్వారా సమాజాన్ని జాగృతం చేసి మానవీయ విలువలు దేశభక్తి, జాతీయభావాలతో హిందుధర్మ పరిరక్షణ ధ్యేయంగా సమాజశ్రేయస్సును వారి ఆలోచనల ద్వారా మనకు అందిస్తున్నారు. భారతజాతిని జాగృతం చేస్తూ భారతీయత, జాతీయత, ధార్మికత, ఆధ్యాత్మికతను వెలుగెత్తి ఉత్తేజితుల్ని చేస్తున్నాయి. సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, రంగాల ద్వారా కసిరెడ్డి సంపాదకీయ వ్యాసాలు శిఖరాయమానంగా నిలిపాయి.

ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డిగారి సంపాదకీయాలు పైన వివరించిన విషయాన్ని ఋజువు చేయగలుగుతున్నాయి. కేవలం వార్తలు మాత్రమే సంపాదకీయాలుగా రూపొందవలసిన అవసరం లేదు. వార్తేతర విషయాలు సైతం సంపాదకీయాలుగా రూపుదిద్దుకోవచ్చు. సంపాదకీయానికి శీర్షిక అతిముఖ్యమైన అంశం. సంపాదకీయంలో ప్రసక్తమయ్యే విషయసారాన్ని క్లుప్తంగా సూటిగా ఒకటి రెండు మాటల్లో చెప్పగలిగే ఆకర్షణీయమైన శీర్షిక పాఠకుడిని తనవైపుకు త్రిప్పుకుంటుంది.

శీర్షికను చూడగానే ఆ సంపాదకీయాన్ని చదవడమో మానడమో పాఠకుడు మనసులోనే బేరీజు వేసుకొని నిశ్చయించుకుంటాడు. సంపాదకీయాల కూర్పు కథాత్మకంగా కానీ వివరణాత్మకంగా కానీ, విశ్లేషణాత్మకంగా కానీ ఉండవచ్చు. చర్చా రూపంగానో, సంవాదరూపంగానో తార్కికంగానో కూడా ఉండవచ్చు. ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ సమస్యలేవైనా సరే సంపాదకీయాలలో చర్చించవచ్చు. పత్రికా యాజమాన్యం సంపాదకుడు వేరువేరైతే సంపాదకుని బాధ్యత కత్తిమీద సాములాగ ఉంటుంది. యాజమాన్యంగానీ, విలేఖరులు గానీ తమ వార్తల ప్రచురణకు సంపాదకునిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒత్తిడి కలిగింపవచ్చు. ఉత్తమ సంపాదకుడు తన పత్రికాధిపత్యాన్నైనా వదులుకుంటాడు కానీ తన స్వేచ్ఛకు భంగం వాటిల్లితే మాత్రం భరించలేదు. కసిరెడ్డి సంపాదకీయం నిర్వహించే పత్రికలు- శివానంద భారతి, విశ్వహిందు, గీతాజ్ఞానయోగ సమాచార్, ధర్మసారధి మొదలైన పత్రికల్లో రెండవఫేజిలో గాని, మూడవ ఫేజిలోగాని ప్రచురించే వారు. కసిరెడ్డిగారి సంపాదకీయం సమగ్రంగా అర్థవంతంగా రాసేవారు. ఏ విషయాన్ని గ్రహించిన అసాంతం పాఠకులను ఉత్సుకతతో ఆగకుండా చదివించిన గలిగిన భావ పరిపుష్టగల రచనా సంవిధానం ఆయన ప్రత్యేకత. ఎత్తిన తల దించకుండా సాగిపోయే భావధార ఆయనచే సుదీర్ఘ సంపాదకీయాలు

రాయించింది.

పత్రికల్లోని సంపాదకీయాలు (Editorials) పత్రికకు ప్రాణవాయువు వంటివి. ఇవి వార్తాపత్రిక యొక్క అధికారిక అభిప్రాయాన్ని, విశ్లేషణను, మరియు సామాజిక/రాజకీయ సమస్యలపై స్పష్టతను తెలియజేస్తాయి. సంపాదకుడు లేదా సీనియర్ బృందం రాసే ఈ వ్యాసాలు, సంఘటనల పూర్వాపరాలను, అనుసరించాల్సిన వ్యూహాలను చదువరులకు వివరిస్తాయి.

కసిరెడ్డి సంపాదకీయాలను ప్రాధాన్యాన్ని బట్టి ఈ విధంగా వర్గీకరించుకోవచ్చు.

1. ఆధ్యాత్మిక అంశాలు, 2. ధార్మిక అంశాలు, 3.తాత్త్విక అంశాలు, 4. సామాజిక అంశాలు, 5. దేశభక్తి అంశాలు, 4. పండుగలు, ఉత్సవాలు మొదలైన అంశాలను విశ్లేషించడమైనది.

కసిరెడ్డి పత్రికా సంపాదకుడిగా భాష, వర్తనం, పాండిత్యం వ్యక్తిత్వం, మూర్తిమత్వం, దర్శనం అని కలిపిన సమన్వమూర్తిగా కనిపిస్తారు. ఆయన అక్షర రూపమే ఈ సంపాదకీయ వ్యాసాలు. ఈ పత్రికలో ఎన్నో విలువైన జాతీయ అంతర్జాతీయ ప్రాంతీయ విషయాలను విశ్లేషణం చేసి వ్యాఖ్యానించేవారు. దేశంలో నెలకొన్న సమకాలీన వాస్తవికతలను సంపాదకీయ వ్యాసాలలో ప్రతిఫలింపజేసేవారు. బహుజన అవగాహనమే లక్ష్యంగా పత్రికా సంపాదకీయాల కాలదోషం పట్టకుండా తాత్త్వికతలో సత్యదర్శనం ద్వారా కసిరెడ్డిగారు సంపాదకీయ వ్యాసాలకు శాశ్వతత్వాన్ని సమకూర్చి పెట్టారనిపిస్తుంది.

ఒక సంపాదకీయ వ్యాసాన్ని రాయడానికి సజీవమైన వస్తువు దొరకడం ఒక విశేషమైతే దాన్ని ఉత్తేజకరమైన శైలిలో చకచకాచదివింపగల రీతిలో నడిపింపగలడం విశేషం.

కసిరెడ్డిగారు బహుముఖ ప్రజ్ఞాశాలి, విలక్షణమైన వ్యక్తిత్వం కలిగి పద్యం గేయం, వచనం, శతక కవిత్వం, కథ, నవల, నాటకం, బుర్రకథ, వ్యాసం, సమీక్ష, పరిశీలన, జానపదం, జీవితచరిత్ర ఇలా ఏ రంగంలోనైనా అద్భుతమైన ప్రతిభను చూపించేవారు. అందుకే ఆయన సంపాదకీయం రచనల్లో సుస్థిర స్థానం సంపాదించుకొన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే సంపాదకులకే సంపాదకులుగా కీర్తింపబడ్డారు. పరిశోధన చివరలో అనుబంధంలో కసిరెడ్డిగారు సంపాదకీయాల శీర్షికలను కాలనుక్రమంలో పేర్కొనడం జరిగింది.

శివానంద భారతి, విశ్వహిందు, గీతజ్ఞానయోగ సమాచార్, ధర్మసారధి మొదలైన పత్రికలకు కసిరెడ్డిగారు ఎడిటర్ అయిన తరువాత సమకాలీన వర్తమానాల విషయాలతో పత్రికలు పఠనయోగ్యంగా ఉండేవి. ఈ పత్రికల కూడా సుదూర పట్టణాలలో కూడా చందాదారులు ఉండేవారు. ఆనాడు, ఈనాడు గాని పత్రిక తెలుగు వ్యవహారిక భాష స్వరూపాన్ని తెలుసుకోవచ్చు. ఈ పత్రికల్లో సంపాదకీయ వ్యాసాలను ఇప్పటికీ అనేక మంది భద్రపరచుకుంటున్నారంటే వైవిధ్య భరితమైన సంపాదకీయమే కారణం. ఈ పత్రికల్లో ముఖ్యంగా శివానందభారతి పేర్కొన్న దగినది. ఈ పత్రికల్లో పాఠకులు ఎంతో ఆసక్తిని అభిమాన్ని ప్రదర్శిస్తున్నారు. ఓపికా, దీక్షా ఉండాలేకానీ శివానంద భారతి పత్రికపై పెద్ద పరిశోధనా గ్రంధాన్ని రచించవచ్చు.

కసిరెడ్డిగారు ఎడిటర్‌గా నేడు వెలువడుతున్న పత్రికలు శివానంద భారతి, గీతాజ్ఞానయోగ సమాచార్, విశ్వహిందు, ధర్మసారధి తెలంగాణ ప్రాంతాలలో ముఖ్యంగా హైద్రాబాద్ రంగారెడ్డి. నల్గొండ, వరంగల్, మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, ఖమ్మం మొదలైన జిల్లాలు నేడు ముప్పైజిల్లాలు ఇంచుమించు అన్ని ప్రాంతాల వారికి అందుబాటులో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ అనే ప్రాంతాల వారు కూడా ఈ పత్రికలకు మంచి ఆదరణ ఉంది. ఈ పత్రికలను చదివిన పాఠకులు అనేక ఆధ్యాత్మిక, ధార్మిక, విషయాలతో పాటు భారతీయ సంస్కృతిని సరళమైన భాషలో చందాదారులకు అతి తక్కువరేటులో పత్రిక దొరుకుతుంది. ప్రజల్లో ఈ పత్రికల ద్వారా భక్తి భావాలేకాక,

పాఠకులను చైతన్యం దిశగా పయనిస్తూ క్రమేణామార్పులు రావడం మనం గమనించవచ్చు. దానికి గల కారణం కసిరెడ్డి సంపాదకీయ వ్యాసాలే. నేటికీ విజయవంతంగా కొనసాగడంలో వాటికున్న ఆదరణను మనం అర్థం చేసుకోవచ్చు. "శాంతియే దైవం, ప్రేమయే దైవం, సత్యమే దైవం అహింసయే పరమోత్తమ ధర్మం ఈ ధర్మం ప్రకారంగా ఈ దేశీయులందరు వ్యవహారించినపుడే ఈ దేశం కీర్తి నిలుస్తుందనినే భావిస్తున్నాను. అంటూ సత్యం-శాంతి-ప్రేమ-అహింస'(శివానంద భారతి, జూన్ 2014, పుట.5) వ్యాసంలో భారతీయుల శాంతి మార్గానికి భిన్నంగా వ్యవహరించడం మంచిది కాదని దేశాభ్యుదయాన్ని చక్కగా వివరించారు. "దైవభక్తి-దేశభక్తి సెప్టెంబరు 2004 వ్యాసంలో మనిషికి ఆత్మ స్వాతంత్ర్యం కావాలని" బలమే మన జీవనం/ బలహీనతయే మరణం/ బలమే ఆనందమూ/ బలం శాశ్వతామృతం" అని వివరించారు.

ఇక చరిత్రలోకి ప్రవేశిస్తే "ఆదిశంకరులు దేశమంతటా పర్యటించి ప్రబోధించడానికి ప్రేరణనిచ్చిన అంశం విభిన్నవాదాలు, అప్రేరణతోనే అద్వైత సంప్రదాయస్థాపనం జరిగింది. శివాజీకి తల్లి చూపించిన సింహగడంపై విదేశీయుల జెండా స్వతంత్ర పోరాటపథంలో నడవడానికి ప్రేరణ ఇచ్చింది. రాజారామోహనరాయలకు విభిన్న, ఆరాధనలు, దురాచారాలు, ప్రేరణనివ్వగా, ఏకేశ్వరోపాసనం, సదాచారాల నిర్మాణం వైపుగా పయనించారు. స్వామి శివానందులకు, భారతీయ జీవనంలోని లోపాలే దివ్య జీవనం వైపు పయనించేట్టు ప్రేరణనిచ్చాయి. అలాగే స్వాంత్రోద్యమం లక్షలాది మందికి ప్రేరణగా నిలిచింది.

**ముగింపు :**

జాతీయయోద్యమ కాలంలో వచ్చిన కసిరెడ్డిగారి సంపాదకీయా వ్యాసాలు నాటి ప్రజల సాంఘిక, రాజకీయ పరిస్థితులను, వారిని ఉద్యమాభిముఖంగా నడిపించిన ప్రజానాయకుల మహోన్నత వ్యక్తిత్వాలను కీర్తించటమేకాక బ్రిటిష్ వారి దుర్నీతిని ఎండగట్టడం జరిగింది. అశేషజనాన్ని కసిరెడ్డిగారి సంపాదకీయ వ్యాసాలు ఆకర్షించి కదంతొక్కేటట్లు చేశాయి. వారిలో ధైర్యమనే జవ సత్వాలను పెంపొదించాయి. ఉద్యమ ప్రేరణతో వచ్చిన ఈ వ్యాసాలన్నీ యావత్ జాతిని ఏకతాటిపైన నడిపించడానికి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూకటివేళ్ళతో పెకిలించడానికి గొప్పంగా ఉపయోగపడ్డాయి. తెలుగు ప్రజల్లో సాంఘిక చైతన్యాన్ని దేశాభిమానాన్ని జాగృతం చెయ్యడానికి కసిరెడ్డి వారి సంపాదకీయాలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఇక్కడ ప్రసిద్ధ సంపాదకులు కసిరెడ్డి వెంకటరెడ్డి గురించి, ఆయన రాసిన సంపాదకీయ వ్యాసాలు సమాజాన్ని ఏవిధంగా చైతన్యం చేశాయో అదే విధంగా ప్రజల్లో భారతీయ సంస్కృతిని పెంపోదిస్తూ సాంఘిక చైతన్యాన్ని తీసుకువచ్చాయి.

కొన్ని వ్యాసాలలో మావనతావాదిగా, మరికొన్ని వ్యాసాలలో సంస్కర్తగా ఆదర్శ వ్యక్తిత్వం గల మనిషిగా విశ్వజనీన దృక్పథాన్ని వెల్లడిచేస్తూ సమాజానికి మార్గదర్శకుడిగా కనిపిస్తాడు. ఇవి అచ్చమైన ప్రజాకవి హృదయతత్త్వాన్ని తెలిపేవిగా ఉన్నాయి. వీటి ద్వారా ఆయన వ్యకిత్త్వంలోని విశాలదృక్పథం ప్రస్ఫుటమవుతుంది. కవి అంటే రుషివంటివాడనే అలంకారికోక్తికి అనుగుణంగా ఉంటారు. కవి ఉపదేశకుడు, సందేశకుడు కావాలని ఆయన అభిలషిస్తారు. ఇజాలకు దూరంగా నిజాలకు దగ్గరగా ఉండడం ఆయన ప్రత్యేకత. ఆయన హృదయం నుంచి వెలువడిన ప్రతి సంపాదకీయ వ్యాసం ఉజ్వలంగా ఉంటుంది.

**ఆధార గ్రంథాలు :**

1. లక్ష్మణరెడ్డి, వి.1987. పత్రికా రచన బేధాలు. (సం) చేకూరి రామారావు, తెలుగు మౌలిక అంశాలు. హైదరాబాదు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం.

2. తెలుగు దినపత్రికలలో భాష ఆధునీకరణ(1914-1984), పగడాల చంద్రశేఖర్, పగడాల పబ్లికేషన్స్, సికింద్రబాద్.
3. తెలంగాణ సాహిత్య సంస్థలు- సేవ-ఆచార్య బన్న అయిలయ్య - తెలుగు అకాడమిలో ప్రచురణ, హైదరాబాద్
4. తెలంగాణ సాహిత్యం- కాశీం-స్నేహ ప్రచురణ, హైదరాబాద్
5. తెలుగుసాహిత్య సమీక్ష ద్వానాశస్త్రి విశాలాంధ్ర పబ్లిషర్స్, హైదరాబాద్
6. రామమూర్తి, గిడుగు వెంకట. 1913. నేటి తేట తెలుగు. సారస్వత వ్యాసములు - తృతీయ సంపుటము. (సం) జి.వి. సుబ్రహ్మణ్యం. హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.

★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/



# గిరిజన మహిళల అలంకారము ఆభరణములు, ఒక పరిశీలన

సునావత్ నాగలక్ష్మి

సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.O.A) : 28-03-2026 ప్రచురణ (D.O.P) : 01-04-2026

**వ్యాస సంగ్రహము**

అనుదినము మారుచున్న ఆధునిక పోకడలకు లోనుకాక తమతమ ప్రాచీన సంప్రదాయములను పరిరక్షించుకొను ఉద్దేశముతో నాగరిక ప్రపంచముతో సంపర్కమునకు విముఖత కలిగి, దుర్గమమైన కొండాకోనలలో నివసించుచున్న జాతులు, తెగలే గిరిజనులు. వీరినే ఆదిమ వాసులు ఆదిమ జాతులు, వనవాసులు అని కూడా వ్యవహరిస్తారు.

**కీలక పదాలు**

గిరిజన మహిళల అలంకారము, ఆభరణములు, కేశాలంకరణ, శిరోభూషణములు, ముఖాలంకరణ, కంఠాభరణములు, నాసికాభరణములు, కర్ణాభరణములు, కట్యాభరణములు, హస్తభూషణములు, పాదభూషణములు అనే ఉప శీర్షికలలో పలు రకాల అలంకరణ విధానములు, ఆభరణములు సచిత్రముగా చేర్చబడినవి. ఆయా నగల పేర్లు కూడా కొన్ని గిరిజన భాషలలో పేర్కొనబడినవి.

## ప్రవేశిక

గిరిజనులు మన దేశములో అనాదిగా నివసించుచున్నారు. వైదిక వాఙ్మయములోనూ భారత రామాయణాది గ్రంథములలోనూ ఈ గిరిజన తెగలు 'శబరులు'గా ప్రస్తావించబడిరి. స్కంద పురాణములోని కాళీఖండము ఆదిమ జాతులను వింధ్యమౌలికులు అని పేర్కొన్నది. క్రీస్తుశకము 100-170 సంవత్సరముల మధ్య నివసించిన ప్రఖ్యాత గ్రీకు భౌగోళిక శాస్త్రజ్ఞుడు టోలెమి (Ptolemy) చిత్రించిన భౌగోళిక పటము (Map)లో ఈ వింధ్యమౌలిక జనపదము చూపబడుట గిరిజన జాతుల ఆదిమతకు చారిత్రక నిదర్శనము.

## విషయ వివరణ

గిరిజనుల వస్త్రధారణ ఒక ప్రత్యేకతను కలిగి ఉంది. వారి పిల్లలు, యువకులు, వయో వృద్ధుల వేషధారణలో అంతగా వ్యత్యాసం లేకున్ననూ స్త్రీలు మాత్రం ఒక ప్రత్యేకమైన వస్త్రధారణ కలిగి ఉంటారు. బంజారాల్లో వివిధ

వయస్సుల్లో ఉన్నవారి వేషధారణ ఎలా ఉంటుందో పరిశీలించినట్లయితే వారి జీవన సరళిలోని విశిష్టత తెలుస్తుంది. బంజారా స్త్రీలు 'కాళి' (రవిక)ను ఛాతీ భాగానికి, 'ఫేట్యా' (లంగా)ను నడుముకు, 'టుక్రి' లేదా 'ఘూంగ్టో' (ముసుగు లేదా పవిట వంటి తలనూ, వంటినీ కప్పుకొనే దుపట్టా) ధరిస్తారు. కాళి, ఫేట్యా, ఘుంగ్టోలు కొన్ని రంగుల గుడ్డ ముక్కలను ముఖ్యంగా ఎరుపు, నీలం, పసుపు, నలుపు, ఆకుపచ్చ రంగుల్లో సమ్మిళితం చేసి కుడ్తారు. స్త్రీల వస్త్రాలపై చతురస్రాకార, వృత్తాకార అద్దపు ముక్కలను అలంకరణ కొరకు వాడ్తారు. ఇట్టి వస్త్రధారణ రంగులమయంగా ఉండి చూపరులను ఆకట్టుకొనే విధంగా ఉంటుంది.

బంజారా స్త్రీల వస్త్రాలు వారే కుట్టుకుంటారు. బంజారా స్త్రీలు కుట్టుపనిలో బాగా ఆరితేరినవారు. తమ కాళీ ఫేట్యాలపై ఒక ప్రత్యేకమైన అల్లికను కుడ్తారు.

రంగు రంగుల దారాలను, రంగురంగుల ఖాదీగుడ్డలను తమ వస్త్రాలంకరణలకు ఉపయోగిస్తారు. అద్దాలను, రూపాయి బిళ్లలను అక్కడక్కడా అమర్చి అందంగా కుడ్తారు.

ఈ మధ్య బంజారా కుట్టు చాలా ప్రాచుర్యాన్ని పొందుతున్నది. బంజారాల వేషధారణను పోలిన ఫ్యాన్సీ డ్రస్సులు ఆధునిక సమాజాన్ని ఆకర్షిస్తున్నాయి.

బంజారా పురుషులు అతి సాధారణ ధోవతి, చొక్కా ధరిస్తారు. ఒక ఎర్రని పొడవైన దుపట్టాను తలపై రుమాలుగా ధరిస్తారు. ఒక సామాన్య బంజారా వయోజనుడి ధోవతి, చొక్కా ఎర్ర మట్టిలో పులిమిన రంగులో ఉంటాయి. రుమాలు మాత్రం ముదురు ఎరుపు రంగు లేదా ఆకుపచ్చ రంగులో ఉండి తలభాగాన్ని పూర్తిగా కప్పే విధంగా చుట్టుకుంటారు. వీరి వేషధారణ భారతదేశంలోని రాజస్థానీ వేషధారణను పోలి ఉంటుంది. బంజారాలు రాజస్థాన్ నుండి వలస వచ్చి దేశంలోని నలుమూలలలో వ్యాపించారనడానికి ఇది ఒక ఆధారంగా పేర్కొనవచ్చు.

బంజారా కుట్టు ఒక ప్రత్యేకతను కలిగి ఉన్నందున, ఆ కుట్టుతో ఆధునికంగా తయారుచేస్తున్న బెడ్‌సీట్లు, పిల్లో కవర్లు, గృహోపకరణ, అలంకరణ వస్తువులకు మంచి మార్కెట్ వున్నందున ఔత్సాహిక యువతీయువకులను 'బంజారా మేడప్స్'లో వ్యాపారాన్ని పెట్టుకునేందుకు ప్రోత్సాహమిస్తే చాలామందికి స్వయం ఉపాధి కలుగుతుంది.

బంజారా స్త్రీలు తలపై నడి నెత్తిన పాపిడి తీసి తలను దువ్వుకొని వెండితో చేయబడిన వివిధ ఆభరణాలను తలలో అలంకరించుకుంటారు. వీటినే టోప్లిలు (బుట్టలు) అంటారు. 'టోప్లి'లను వెండితో చేయబడిన ప్రత్యేకమైన రెండు బుట్టలవంటి ఆభరణాలను తల వెంట్రుకలతో పాటు అల్లుకొని రెండు చెవులకు కొంత పై భాగంలో అలంకరించు కుంటారు. కన్యలు ధరించే టోప్లీలకు ఘుగ్రి ఉండదు. ఘుగ్రి కలిగిన టోప్లీలు ముత్తయిదువలు మాత్రమే ధరిస్తారు. తలపై 'టీకి' (పాపిడి బిళ్ల)ను కూడా ధరిస్తారు. స్త్రీలు మెడలో 'హాంస్లీ' లేదా 'హాంస్లో' అనే ఒక గుండ్రని వెండి ఆభరణాన్ని అలంకరించు కుంటారు. ఈ ఆభరణం ఒక గుండ్రని కడ్డీకి వివిధ వెండి ఝుంకాలు తగిలించబడి హారంలా ఉంటుంది. హాంస్లి సాధారణంగా చిన్నగా ఉండి పెళ్లి కాని యువతులు ధరిస్తారు. హాంస్లో ముత్తయిదువలు ధరిస్తారు. స్త్రీలు ముంజేతులకూ, భుజాలకూ 'బల్యా'లు (కొమ్ములతో చేయబడిన మందపు తెల్లని గాజులు) ధరిస్తారు. కన్యలు ముంజేతులకు మాత్రమే బల్యాలు ధరిస్తారు. ముత్తయిదువలు ముంజేతులకూ, భుజాలకూ బల్యాలు ధరిస్తారు. స్త్రీలు చేతులకు ఉంగరాలు సాధారణంగా ధరిస్తారు. పెళ్లయిన స్త్రీలు కాళ్లకు మెట్టెలు, 'కస్', 'వాంక్టీ'లు (మెట్టెలు, కాళ్ల పట్టీలు) ధరిస్తారు. పెళ్లి కాని కన్యలు కాళ్లకు 'ఘుగ్రా' (గజ్జెల) హారాలు కట్టుకుంటారు. చెవులకు 'పూలీ' (కమ్మలు), ముక్కుకు 'భూర్యా' (ముక్కుపోగు)ను అలంకరించు కుంటారు. బంజారా వయోజనులు కాళ్లకు, చేతులకు 'కొళ్లా' (కడియం), చెవులకు, ముక్కుకు 'నత్లి' (పోగు)ని అలంకరించడం పరిపాటి.

**కేశాలంకరణ, శిరోభూషణములు**

సాధారణముగా గిరిజన మహిళలకు అందరికి దట్టమైన పొడవాటి కేశసంపద ఉంటుంది. పొట్టి జుత్తుగల స్త్రీలు అరుదు. తమ కేశములకు తైలమును పూసుకొని, చక్కగా దువ్వుకొని, శిఖగా చుట్టుకొనుటలో ఎక్కువ శ్రద్ధ కనపరుస్తారు. ఈ శిఖలు (సిగ లేక కొప్పు) రకరకాలుగా తీర్చి దిద్దుకొంటారు. కొందరు శిఖలను ఎడమవైపు, మరికొందరు కుడిప్రక్కకు కట్టుకొంటారు. తల వెనుకకు శిఖ వచ్చేలాగ ముడివేసుకోడం కూడా ఉంది. దువ్వుకోడానికి కొమ్ముతోనూ, కఱ్ఱతోనూ దువ్వెనలను గిరిజనులు తామే చేసుకొటారు. ఇప్పుడు ప్లాస్టిక్ దువ్వెనలు కూడా వాడుతున్నారు. కేశాలంకరణ చెదిరిపోకుండా ఉండుటకు రకరకాల చంపపిన్నులు పెట్టుకొంటారు. ఈ చంపపిన్నులు కొమ్ముతోగాని, వైట్ మెటల్ తోగాని చేసినవి. కొందరు జడ వేసుకొంటారు. పువ్వులు పెట్టుకొంటారు. ధరువాలు ఖోసజ్క, దీంసుజ అనే ఆభరణాలను శిరస్సుపై ధరిస్తారు. వీరు పెట్టుకొనే చంపపిన్నులను చిప్న అంటారు.

**ముఖాలంకరణ**

కొందరు మహిళలు ముఖానికి దట్టముగా పసుపు పూసుకొంటారు. సిందూరముతోగాని, కుంకుమతోగాని ముఖముపై బొట్టు పెట్టుకొంటారు. కళ్ళకు కాటుక పెట్టుకొంటారు. కాటుకను అముదపు దీపమునుండి వెలువడిన మసితో చేసుకొంటారు. ముఖముపై రకరకాల ఆకృతులలో పచ్చబొట్లు వేయించుకొంటారు.

**కంఠాభరణములు**

గిరిజన జాతులలో కంఠాభరణములు చాలా రకాలు ఉన్నాయి. గదబా స్త్రీలు మెడకు వెండితోచేసిన బరువైన రెండు లేక మూడు ముతక రంగులనును ధరిస్తారు. కొన్ని గిరిజన జాతి స్త్రీలు తమ మెడచుట్టూ అల్యూమినియం వైరును చుట్టుకొంటారు. సవర మహిళలు పూసల దండలను మేడలో వేసుకొంటారు. ఖోండుజాతికి చెందిన గిరిజన స్త్రీలు వెండి నాణెములతో చేసిన పొడవైన గొలుసును మెడలో వేసుకొంటారు. వివాహిత స్త్రీలు పుస్తె తప్పనిసరిగా ధరిస్తారు. ఖగ్లా, నన్, ఖిప్రిమాలి, సధసోర, ధనమాలి, సధమాలి, కలియమాలి అనే కంఠాభరణములకు దాదాపుగా అన్ని గిరిజన భాషలలోనూ అవే పేర్లు గలవు.

**నాసికాభరణములు**

తమతమ ఆర్థిక స్థోమతనుబట్టి గిరిజన మహిళలు బంగారు, వెండి, ఇత్తడి ముక్కుపుడకలను, ముక్కెఱలను, రింగులను ధరిస్తారు. ముక్కుపుటాలకు పెట్టుకొనే రింగులను ముండి అని గదబాలు అంటారు. ధరువాలు ముక్కుపుడక, ముక్కెఱ, రింగులను పర్జీ భాషలో నాడియా, జులుపి, ఝుల్లక అని అంటారు. కొండదొఱలు తమ కువి భాషలో వీటిని ఘంటియా,సింగలా, ఝుల్లక అంటారు. పరోజాలు ముక్కెఱను ముంద్ర అంటారు. జాతాపుల నాసికాభరణములు కనిష్, కమ్ములు. గోండులు ధరించే రింగును గున అనీ, ఝురదండి అనికూడా అంటారు. పరెంగలు ముక్కుపుడకను లవంగకాడి అందురు; దండి, అల్గుణ, నట్, ముడి రింగుల పేర్లు.

**కర్ణాభరణములు**

దుద్దులు, ఝూకాలు, తమ్మెలు, రింగులు గిరిజన మహిళలు ధరించే కర్ణాభరణములు. గదబాల ఇతర నగల వలెనే రింగులు కూడా చాలా పెద్దవి; చెవి కుట్లునుండి వ్రేలాడే ఇవి భుజాలను తాకుతూ ఉంటాయి. ధరువాల ఝూకా పేరు ఘంటియా. లులి, హీరాబౌలీ, జులుపి కూడా ధరువాల చెవులకు పెట్టుకొనే నగలలో ఉన్నాయి. ఘంటియా, సింగలా, ఝుల్లక అనేవి కొండదొఱల కర్ణాభరణములు. ఫాసి, జిల్లిగట్, రింగులు పరోజా స్త్రీలు చెవులకు పెట్టుకొనే నగలు. జాతాపుల కర్ణాభరణాల పేర్లు నగుల్, బగ్దలు. వివాహ సమయములో గోండులు ధరించే చెవి రింగు పేరు మధుఝుర. పరెంగ స్త్రీలు ఖంజ, హీరాబౌలి, జులుపి, నదియమోడి అనే పేర్లుగల నగలను చెవులకు

పెట్టుకొంటారు. కుటియా ఖోండ్ మహిళలు చెవులకు మూడు లేక నాలుగేసి వెండి రింగులు ధరిస్తారు. కొన్ని జాతుల ఝుకాలకు దవడల వరకూ వ్రేలాడే పెద్ద తమ్మెలు ఉంటాయి.

**కట్యాభరణములు**

నడుము చుట్టూ ధరించే ఆభరణములను కట్యాభరణములు అంటారు; అంటే వడ్డాణము మొదలగునవి. ఈ ఆభరణము వెండితో గానీ, బంగారముతోగానీ చేసినది. ధరువాలు దీనిని అంతదార్ అంటారు. కొండదొఱ మహిళలు నడుముకు పెట్టుకొనే అడ్డాణము వడ్డాణము అనే తెలుగు పేరునుండే వచ్చింది.

**హస్తభూషణములు**

స్త్రీలు ముంజేతికి జబ్బలకు కొంచెము క్రిందుగా చేతిని పట్టి ఉండేలా ధరించే నగను తెలుగులో వంకె అంటారు. ఇదికూడా బంగారముతోగానీ, వెండితోగానీ తయారైనది. ధరువాలు, కొండదొఱలు దీనిని ఖగల, తడ్ అని అంటారు. పర్జీ భాషలోనూ, పరేంగాల గోరుమ్ భాషలోనూ ఇది బాజూబంధ్.

మోజేతులకు తొడుగుకొనే నగలు గాజులు. ధరువాల హస్తభూషణాలు పైలు, బండారియా, కతూరియా, కల్తూరి, గాజుల్. కువి భాషలో కూడా ఈ ఆభరణములకు ఇవే పేర్లు కలవు. గాజులు బంగారము, వెండి, ఇత్తడీ, ప్లేస్టిక్, గాజుతో చేసినవై ఉంటాయి.

బంగారము, వెండి, ఇత్తడితో చేసిన ఉంగరాలను గిరిజన స్త్రీపురుషులు ఇరువరు ధరిస్తారు. దాదాపుగా అన్ని గిరిజన భాషలలోనూ ఉంగరాలను ముడి అంటారు. పర్జీలో కుముదాతి అంటే ఉంగరము. నాణెము పొదిగియున్న ఉంగరమును పర్జీలో టాకెహజేర్ అంటారు. హితుధజేర్ అనే వేరొక రకం ఉంగరము కూడా ఉంది. పరేంగాలు ఉంగరాన్ని టింకిముడి అంటారు.

ఇవియేకాక గిరిజనులు ధరించే కొన్ని ప్రత్యేకమైన కంకణాలు కూడా ఉన్నాయి. గోండ్ తెగ మహిళలు ధరించే కొన్ని కంకణాళకు సూదిగా ఉన్న ముళ్ళు ఉంటాయి.

**పాదభూషణములు**

పలు రకాల అందెలు, నూపురాలు గిరిజనులు ధరిస్తారు. ఇవి సాధారణముగా వెండితో చేసినవి. ఇత్తడితో చేసిన నూపురాలు కూడా ఉంటాయి.

**పచ్చబొట్లు**

పచ్చబొట్లు పొడిపించుకొనుటపై గిరిజన స్త్రీలు మక్కువ చూపెడివారు. కేల అనే గిరిజన తెగ మహిళలు పచ్చబొట్లు వేయుటలో ఆరితేరినవారు. కుంబన, సికిడిబన, ఉదులిబన, హుల్బన, దన్బన, తోప అనే రకరకాల ఆకృతుల పచ్చబొట్లు ఉన్నాయి. కొండదొఱలలో వివాహిత స్త్రీలకు పచ్చబొట్లు తప్పనిసరి; అవి లేకపోతే వారి పూర్వీకులు కోపోద్రిక్తులౌతారని వారి నమ్మకము. కాళ్ళు, చేతులమీద పచ్చబొట్లు వేయించుకొనేవారు. గోండ్ తెగ గిరిజనులు పచ్చబొట్లను శాశ్వతమైన అలంకారముగా భావిస్తారు. బాలికలు రజస్వల లగుటకు పూర్వమే పచ్చబొట్లు వేయించుకోవాలని. అలా కాకపోతే అశుభమని నమ్ముతారు. నవతరం యువతులు మాత్రము పచ్చబొట్లపై మక్కువ చూపుటలేదు.

**ముగింపు**

లంబాడీల వస్త్రధారణ ప్రత్యేకమైంది. స్త్రీలకు కాళి, ఫేట్కా, టుక్రీ, ఘుంక్టో మొదలైన దుస్తులు ఆకర్షణీయంగా ఉంటాయి. ధోవతి, ఎర్రని రుమాలు పురుషులకు ప్రత్యేకమైనవి. అలంకరణ విషయానికొస్తే తలపై వెండితో చేయబడిన టీకి, టోప్లీలు చెప్పుకోదగ్గవి.

**ఉపయుక్త గ్రంథాలు**


1. నదీంహస్‌నైన్, భారతీయ గిరిజనులు
2. డా. మురళీ కృష్ణ, తూర్పు గోదావరి జిల్లా గిరిజన విజ్ఞానం ఒక పరిశీలన.
3. డా. జర్రా అప్పారావు, విశాఖపట్నం జిల్లా గిరిజన విజ్ఞానం ఒక పరిశీలన
4. డా. మునిరత్నం రెడ్డి, సామాజిక మానవశాస్త్రం (తెలుగు అకాడమీ ప్రచురణ)
5. ఆదివాసీ పదకోశం, సమత-ధాత్రి రీసోర్స్ సెంటర్ ఫర్ ఓమన్ అండ్ చిల్డ్రన్
6. డా. ఎ. చంద్రశేఖరరావు, 'సవర గ్రామర్'.
7. వెంకటరావు. టి, సవరల గిరిజన సరళి
8. సుగాలి సంస్కృతి, భాషా సాహిత్యాలు, సిద్ధాంత గ్రంథం - ఆచార్య ఎం. గోనానాయక్
9. నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం, జీవన చిత్రణ - ఆచార్య సూర్యాధనంజయ్


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# చాటు పద్యాలలో హాస్యం



మాచిరాజు దుర్గ
తెలుగు ఉపాధ్యాయిని, అన్నవరపు వారి ఉన్నత పాఠశాల, బాపట్ల.

సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.O.A) : 28-03-2026 ప్రచురణ (D.O.P) : 01-04-2026

**వ్యాస సంగ్రహం :**

మన సాహిత్యంలో చాటు పద్యాల ప్రత్యేక స్థానాన్ని గుర్తించి, వాటి చమత్కార ధ్వనిని పాఠకులకు తెలియజేయుట. శాస్త్రం తెలిసి శాస్త్రీయంగా చెప్పే మాట చాటువు. లోకాన్ని చదువుకోవడం కూడా శాస్త్రమే. కవి ప్రతిభను, ఆశు కవిత్వాన్ని తెలియజేసే ముఖ్యమైన రూపంగా చాటువులు నిలిచాయి. చాటువు అనే పదం 'చాటు' అనే సంస్కృత ధాతువు నుండి వచ్చింది. "చాటు" ధాతువు యొక్క తత్సమ రూపమే చాటువు. చాటువు అనే మాటకు ప్రియమైన మాట, స్తుతి వాక్యం అనే అర్థాలు ఉన్నాయి. చాటువులు ముక్తక లక్షణం కలిగి ఉంటాయని పెద్దన పేర్కొన్నాడు.

**కీలక పదాలు :**

చాటు పద్యాల చమత్కారం - హాస్యధోరణులు - చాటు పద్యాలలోని పద ప్రయోగం - చాటు పద్యాలలోని రసజ్ఞత - ఆశు కవిత్వం - స్తుతి - నిందాస్తుతి - సామాజిక విమర్శ - అలంకారాలు - ప్రాస - యతి - ప్రజా జీవితం - కవితా చాతుర్యం - సందర్భోచిత కవిత్వం - స్ఫూర్తి.

## 1. ప్రవేశిక :

తెలుగు సాహిత్యంలో చాటు పద్యాలు చమత్కారం, వ్యంగ్యం, హాస్యం వల్ల ప్రసిద్ధి చెందాయి. చాటు పద్యాలలో హాస్యం ద్వారా కవులు మనుషులు లోపాలను సరదాగా చూపిస్తూ నవ్వు పుట్టిస్తారు. ఈ హాస్యం వినోదాన్ని కలిగించడమే కాకుండా మంచి బోధన కూడా ఇస్తుంది.

చాటు పద్యాలు తెలుగు సాహిత్యంలో చిన్న పరిమాణంలో ఉండే చమత్కారభరితమైన పద్యాలు ఒక సందర్భాన్ని చూసి కవి వెంటనే చెప్పే సరదా పద్యాలనే చాటు పద్యాలు అంటారు. వీటిలో హాస్యం ప్రధాన లక్షణం. చాటు పద్యాలలో పద ప్రయోగం ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఒకే పదానికి ఉన్న వేర్వేరు అర్థాలను ఉపయోగించి కవి

చమత్కారం సృష్టిస్తాడు. అలాగే అతిశయోక్తి ద్వారా విషయాన్ని కొంచెం అతిగా చెప్పి హాస్యాన్ని కలిగిస్తాడు. అందువల్ల ఈ పద్యాలు వినేవారికి వెంటనే నవ్వు తెప్పిస్తాయి.

**2. విషయ వివరణ :**

**2.1 సిరిగలవానికి చెల్లును**

తరుణుల పదియారు వేల తగ పెండ్లాడన్
తిరిపెమున కిద్దరాండ్రా
పరమేశా ! గంగవిడుము పార్వతి చాలున్!

**భావం :**

పరమేశ్వరా ! పదహారు వేలమందినైనా పెళ్ళి చేసుకోవడానికి శ్రీమతుడైన వాడికి (శ్రీకృష్ణుడికి) చెల్లుతుంది గానీ, బిచ్చగాడికి నీకు ఇద్దరెందుకయ్యా ! పార్వతీదేవి చాలదూ, గంగని మాకు విడిచిపెట్టవయ్యా అని ఈ పద్య భావం. శివకేశవ సమ్మిళితమైన అపూర్వ భావ చమత్కారానికి గొప్ప ఉదాహరణ ఈ పద్యం.

**2.2 రసికుడు పోవడు పల్నా**

డెసగంగా రంభ యైన నేకులె వడుకున్ !
వసుధేశుడైన దున్నును
కుసుమాస్త్రుండైన జొన్న కూడే కుడుచున్ !

**భావం :**

రసికుడైన వాడు పల్నాడు ఎందుకు వెళ్ళడంటే - అక్కడ రంభ లాంటి స్త్రీ అయినా ఏకులు వడకాల్సిందే. రాజైనా భూమి దున్నాల్సిందే, మనథుడికైనా జొన్న కూడే అని చమత్కరిస్తున్నాడు.

**2.3 కొందఱు భైరవాశ్వములు, కొందఱు పార్థుని తేరి టెక్కెముల్,**

కొందఱు ప్రాక్కిటీశ్వరులు కొందఱు కాలుని యెక్కిరింతలున్,
కొందఱు కృష్ణజన్మమున కూసిన వారలు నీ సదస్సులో
సందఱు నందణే మఱియు నందఱు నందఱు యంద ఱందఱే !

- శ్రీనాథుడు ఈ పై పద్యాన్ని ఎవర్ని ఉద్దేశించి చెప్పాడో కాని అది నేటి కాలానికీ చక్కగా వర్తిస్తుంది. బహుశ ఆయన చిన్నతనంలో మిత్రులతో కలిసి కూర్చున్నప్పుడు ఎవరో మిత్రుడడిగిన సమస్యకు పూరణ అయి వుంటుంది.

**భావం :**

కొందరు కుక్కలు (భైరవాశ్వములు), కొందరు కోతులు (అర్జునుడి జెండా పైనుండే వారు), కొందరు పందులు (ప్రాక్కిటీశ్వరులు అంటే ఆదివరాహాలు), కొందరు దున్నపోతులు (యమధర్మరాజు వాహనాలు), కొందరు గాడిదలు (శ్రీకృష్ణుడు పుట్టినపుడు గాడిద ఓండ్రపెట్టిందని గదా) మొత్తానికి ఇక్కడ వున్నవాళ్ళు అందరూ అందరే ! ఎవ్వరికెవ్వరూ తీసిపోరు అని భావం.

**2.4 పరగగ నాల్గు పాదములు బాగుగ తుండము ఘీంకృతంబు మా**

కిరువురకున్ సమంబె మరి ఎక్కువ యొక్కటి పక్షయుగ్మ ఖే
చరడను నాకు సామ్య మొక సామజమా యని దోమపల్కు స
ట్లరయ మహానుభావులను నల్పుడు నోరి కొలందు లాడెడిన్.

**భావం :**

దోమ తనకు సర్వాంగాలు ఏనుగుకు వున్నట్టే వున్నాయి, పైపెచ్చు తనకు రెక్కలొకటి అధికం కాబట్టి తాను ఏనుగుకన్నా గొప్ప అనుకున్నట్లు, అల్పుడు మహానుభావులకు తక్కువజేసి మాట్లాడుతాడు.

**2.5 పర్వత శ్రేష్ఠ పుత్రికాపతి విరోధి**
యన్న పెండ్లాము నత్తనుగన్న తండ్రి
పేర్మి మీరిన ముద్దుల పెద్దబిడ్డ !
నున్నమించుక తేగదే సుందరాంగి

**భావం :**

పర్వత శ్రేష్ఠపుత్రిక (పార్వతి) భర్త శివుడు. శివునికి విరోధి మన్మథుడు. మన్మథుడూ విష్ణువు కుమారుడు కావడం వల్ల బ్రహ్మ మన్మధునికి అన్న, బ్రహ్మ భార్య అయిన సరస్వతికి అత్త అయిన లక్ష్మిని కన్న తండ్రి సముద్రునికి పెద్ద కూతురు పెద్దమ్మ (జ్యేష్ఠాదేవి), అందుచేత దరిద్రపుదానా నున్నముతే అని చమత్కరించాడు.

**2.6 శతపత్రంబుల మిత్రుని**
సుతుజంపినవాని బావ సూతుని మామన్
సతతము దాల్చెడునాతని
సుతవాహనవైరి సున్నంబిదిగో

**భావం :**

శతపత్రములనగా తామరలు. తామరల మిత్రుడైన సూర్య పుత్రుడు కర్ణున్ని చంపిన అర్జునుని బావ అయిన కృష్ణుని కుమారుడైన మన్మధుని మేనమామ చంద్రున్ని శిరముపై దాల్చు శివుని కుమారుడు వినాయకునికి వాహనము ఎలుక, ఆ ఎలుకకు శత్రువైన పిల్లికి శత్రువైన కుక్క సున్నమిదిగో అని అర్థం.

**2.7 "ఎవ్వడవీవు? కాళ్ళు మొగ మెఱ్ఱన?" 'హంసను', "ఎందునుందువో?"**
'దవ్వున మానసంబునను' "దాన విశేషములేమి తెల్పుమా?"
'మవ్వపు కాంచనాబ్జములు మౌక్తికముల్ గలవందు "నత్తలో?"
అవ్వి ఎరుంగమ'న్న నహహాయని నవ్వె బకంబు లన్నియున్.

**భావం :**

ఒక హంస దారి తప్పి ఒక మడుగు చేరిందట. అక్కడున్న కొంగలు హంసను చూచాయి. సర్వాంగలూ తమకున్నట్టే వున్నాయిగానీ, ఏదో అంతుబట్టని భిన్నత్వం - వైచిత్రి ఈ పక్షిలో వున్నాయి అనుకుని కొంగలు ఆ హంసను చుట్టుముట్టి "నీ వెవ్వరూ నీ కాళ్ళు మొఖం ఎర్రగా ఉన్నాయేమిటి? హంస చెప్పింది తను హంసనని. ఎందుంటావని కొంగల ప్రశ్న. చాలాదూరలో మానస సరోవరంలో ఉంటాను అంది హంస. అక్కడి విశేషాలు యేమిటని కొంగల ప్రశ్న. అక్కడ సొగసైన (మవ్వపు) బంగారు పుష్పాలు (కాంచనాబ్జములు) ముత్యాలు (మౌక్తికముల్) వుంటాయని చెప్పింది హంస. అవేమిటో అర్థంగాని కొంగలు, మరి నత్తలు లేవా అన్నాయి. 'నత్తలా' అవేమిటో నాకు తెలియదు అని హంస అనగానే కొంగలనీ హహహా అని ఆడంబరంగా నవ్వాయట.

2.8 "అందమున జూడగరాము బంటైనవాడు
నాగరికతన జమువాహనమున కీడు
శూరమున హిరణ్యాక్షు జంపిన శూరు జోడు
ఇలలోన లేడు మా బావ వంటి వాడు."

**భావం :**

అందములో రామబంటు (కోతి) వంటివాడు. నాగరికతలో యముని వాహనం (దున్నపోతు) వంటివాడు. శూరత్వంలో హిరణ్యాక్షుడిని చంపిన ఆది వరాహము (పంది) వంటివాడు. ఈ లోకంలో మా బావ వంటి వాడు లేడు.

**2.9 శివుడద్రిని శయనించుట,**
రవిచంరదులు మింట నుంట, రాజీవాక్షం
డవిరళముగ శేషునిపై
పవళించుటర నల్లి బాధ పడలేక సుమీ !

**భావం :**

శివుడు హిమాలయ పర్వతం మీద శయనిస్తాడు. సూర్యచంద్రులు ఆకాశంలో ఉంటారు. మహా విష్ణువు ఆదిశేషునిపై పవళిస్తాడు. నల్లుల బాధ పడలేక అలా ఉన్నారని ఈ చాటువు అర్థం.

**2.10 ఆడిన మాటలు తప్పిన**
'గాడిద కొడు'కంచు తిట్టుగా విని, మదిలో
'వీడా కొడు' కని యేడ్చును
గాడిదయును కుందవరపు కవి చౌడప్పా !

**భావం :**

ఆడిన మాట తప్పిన వారిని గాడిద కొడుకు అని జన వ్యవహారంలో తిడతాడు. వీడు నా కొడుకా అని గాడిద ఏడ్చిందని హాస్యంగా చెప్పడం జరిగింది.

2.11 "మేత గరిపిల్ల పోరున మేకపిల్ల
పారుబోతు తనంబునన్ బందిపిల్ల
ఎల్ల పనులను జరుపంగ బల్లిపిల్ల
అందమున కోతి పిల్లయూ అరవ పిల్ల"

**భావం :**

తిండి తినడంలో ఏనుగు పిల్ల, కొట్లాడేటప్పుడు మేకపిల్ల మాదిరి అరుస్తుందట, పిరికితనంలో పందిపిల్ల. అందానికి కోతిపిల్ల ఈ అరవ పిల్ల అని భావం.

2.12 సఢులీశోర్వి చలింప నిర్జరవరుల్ శంకింప భేరీనికా
య ఢమాత్కారత నిద్రలేచి దశకంఠామర్త్యవిద్వత్పరీ
వృఢసోదర్యుడు లేచి రా వ్యథ యొనర్చెన్ నాసికాంతస్థుమై
దృఢసత్త్వంబున చీమ, తుమ్మె గదరా దిగ్దంతు లల్లాడగన్ !

**భావం :**

మనిషి హఠాత్తుగా తుమ్మితే కొందరు పిల్లలు భయపడడం కద్దు. మహా బలవంతుడైన కుంభకర్ణుడు తమ్మితే ఉద్భవించిన శబ్ద తీవ్రతకు - నిర్జరవరులు ఏవో కష్టాలు రానున్నాయని శంకించారు, దిగ్గజాలు అల్లల్లాడాయి, ఆదికూర్మంతో సహా భూమి కంపించింది అని ఢకార ప్రాసతో ఇచ్చిన సమస్యను అట్టహాసాద్భుతంగా పూరించారు.

**2.13** చిన్నప్పుడు, రతికేళిని
నున్నప్పుడు, కవితలోన, యుద్ధములోనన్
వన్నె సుమీ 'రా' కొట్టుట
చెన్నగు నో పూసపాటి సీతారామ !

**భావం :**

పిల్లల విషయంలో, రతికేళి సమయంలో, కవిత్వంలో, యుద్ధ సమయంలో ఏకవచనం వాడితే తప్పులేదు అంటూ రాజు గారిని సమాధాన పరిచాడట సూరన.

## 3. ఉపసంహారం

చాటు పద్యాలలో హాస్యం ప్రధానమైన లక్షణంగా కనిపిస్తుంది. కవులు తమ చమత్కారం, ఆశు కవిత్వం ద్వారా చిన్న పద్యాలలోనే వినోదాన్ని పంచుతూ సమాజంలోని లోపాలను సున్నితంగా తెలియజేస్తారు. హాస్యం ద్వారా సందేశాన్ని అందించటం చాటు పద్యాల ప్రత్యేకత. అందువల్ల చాటు పద్యాలు ప్రజలకు వినోదంతో పాటు ఆలోచనను కలిగిస్తాయి. చాటు పద్యాలు రసానుభూతిని కలిగిస్తాయి.

**ఆధార గ్రంథాలు :**


1. చాటు కవిత్వం - డా॥. జొన్నలగడ్డ మార్కండేయులు, డా॥. దుర్వాసుల వెంకట సుబ్బారావు
2. చాటు పద్య మణిమంజరి - వేటూరి ప్రభాకరశాస్త్రి
3. చాటు పద్యా రత్నాకరం - దీపాల పిచ్చయ్య శాస్త్రి
4. ఆంధ్ర సాహిత్య చరిత్ర - డా॥. పింగళి లక్ష్మీకాంతం
5. మన చాటు పద్య సంపద - ఆచార్య అప్పాజోస్యులు సత్యనారాయణ


★★★

భావవీణ
BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

**Article Link :** *https://www.bhavaveena.com/*



# మనసు తలుపులు తెరిచే కవిత్వం - "అర్ర తలుపులు" కవిత్వం

పి. మృదుల
అధ్యాపకురాలు, తెలుగు పరిశోధక విద్యార్థి, బెస్ట్ విశ్వవిద్యాలయం, గోరంట్ల మండలం, సత్య సాయి జిల్లా (అనంతపురం), ఆంధ్రప్రదేశ్. Phone : 6303909565.

సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.O.A) : 28-03-2026 ప్రచురణ (D.O.P) : 01-04-2026

**వ్యాస సంగ్రహం :**

నేటి ఆధునిక యుగంలో ఏ తలుపులూ ఆపలేనంత వేగంగా దూసుకుపోతున్న ప్రపంచీకరణ ప్రభావాలను, వ్యక్తి దైనందిన జీవన పరుగులాటలో మరచిపోయిన ఆత్మీయ బంధాలను, తిరిగిరాని బాల్యాన్ని, మాయం చేసుకున్న పల్లె అందాలను, పట్టణపు కృత్రిమత్వం వంటి కలవరపెడుతున్న సున్నిత జ్ఞాపకాలకు కవయిత్రి కొండపల్లి నీహారిణి తనదైన శైలిలో అక్షరాకృతిని ఇవ్వడం ద్వారా పాఠకులను చేతనాన్వేషణ లోకి తీసుకెళ్లగలిగే కవితా సంపుటి "అర్ర తలుపులు"కవితా సంపుటి. మానవత్వాన్ని ఆశించినవి, అధికార దుర్వినియోగాన్ని హెచ్చరించినవి, తాజ్ హోటల్ దాడుల మత ఛాందసాన్ని ప్రశ్నించినవి, అమ్మ లేని శూన్యాన్ని గుర్తుచేసినవి, అస్తిత్వ చైతన్యాన్ని మేల్కొలిపినటువంటివి కవితలుగా దర్శనమిస్తాయి. పాత ఊసులలో కొత్తదనాన్ని వెతకడంతో బ్రతుకుతెరువుకు వలస వెళ్లిన నూతనత్వం చేత వచ్చి పడ్డ తిరోగమన అభివృద్ధికి గ్రామాలలో వెలసిన మందు షాపులు తోరణాలవలె స్వాగతం పలికిన తీరును వ్యతిరేకిస్తూ రాసిన కవితలు పాఠకుల మనసుకున్న తలుపులను భావోద్వేగాలతో కొట్టుమిట్టాడేలా చేసిన కవితా సంపుటి ఇది. చిన్ననాటి జ్ఞాపకాలకు, ఆ తీపి గురుతుల వెతుకులాటకు కవయిత్రి చేసిన 60 కవితల అక్షర నీరాజనం ఈ కవితా సంపుటి.

**కీలక పదాలు :**

బాల్య జ్ఞాపకాలు, మానవతా దృక్పథం, ప్రపంచీకరణ ప్రభావం, పల్లె స్మృతులు, సగటుజీవి వెతలు, అవినీతి రాజకీయాలు, రైతుల ఆర్థిక ఇబ్బందులు.

## 1. ఉపోద్ఘాతం :

డాక్టర్ కొండపల్లి నీహారిణీ గారి "అర్ర తలుపులు" అనే కవితా సంపుటి మనసు తలుపులు తెరిచే కవితా సంపుటిగా పాఠకులను ప్రభావితం చేసినటువంటి రచన. ఈ కవితా సంపుటి ఈమె కలం నుండి వెలువడిన

మొదటి కవితా సంపుటి. కుటుంబ వ్యవస్థ, ఆత్మీయ బంధాలు, సామాజిక వ్యసనాలు, ప్రపంచీకరణ ప్రభావాలు, ప్రభుత్వ విధానాల తీరు, సామాజిక చైతన్యం వంటి అంశాలతో కూడినటువంటి రచన ఇది. ఇంకా ఈమె కలం నుండి కవితా సంపుటాలుగా ఎనిమిదో అడుగు, కాల ప్రభంజనం వెలువడగా రాచిప్ప, ఘర్షణ కథా సంపుటాలు, అమెరికాలో 6 నెలలు అనే యాత్రా చరిత్ర, వ్యాసహారిక, సృజన రంజని వంటి వ్యాస సంపుటాలతో పాటు వివిధ జీవిత చరిత్రలను వెలువరించారు. వరంగల్ జిల్లాలో జన్మించి, కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎంఏ తెలుగు పూర్తి చేసిన ఈవిడ "ఒద్దిరాజుసోదరుల జీవితం - సాహిత్యం" అనే అంశంపై పరిశోధనను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పూర్తి చేశారు. ఇప్పటివరకు 20 పుస్తకాలను రచించి మయూఖ, తరుణి అనే అంతర్జాల పత్రికలను నడుపుతున్న నీహారిణీ గారు వివిధ సాహితీ సంస్థల ప్రతిష్టాత్మక బహుమతులను, సన్మానాలను అందుకున్నారు.

## 2.వ్యాస విశ్లేషణ :

ఈ కవితా సంపుటికి శీర్షికగా తీసుకున్నటువంటి కవిత "అర తలుపులు" ద్వారా బాల్యం విలువను తెలియజేస్తూ.....

బాల్యంలో అంబాడినట్లు/నా మది అర నిండా జ్ఞాపకాలే/అందిన వస్తువేదో అద్భుత నిధిలా తోచి/మోకాళ్లు మాసినా పట్టించుకోను/తోటి వారితో ఆడిన దొంగాటలు/భద్రంగా పెట్టెలో పెట్టి మురిసిపోతున్నా/ఇంటి కిటికీలన్ని కిటికీలు లేని నా మనసర పెద్దదే! అని మొత్తంగా 45 పంక్తులతో....... మళ్లీ రాని బాల్యం కోసం/ఇప్పుడు నా మది అర/తలుపులన్నీ తెరుచుకుంది! అని కవితను ముగించినా...... చిన్ననాటి జ్ఞాపకాలతో బరువుగా సాగిన కవిత ఇది. ఈ కవిత ద్వారా బాల్యం లోని తీపి ఆటలు, గాయాలు, అనుభవాలు అన్నింటినీ గుర్తు చేసుకుంటూ అవి జీవితంలో ఎంత విలువైనవో తెలియజేస్తుంది. చిన్నప్పటి రోజుల్లో బాల్యాకారాన్ని గుర్తుచేసుకొని తన మనసు అర (గది )నిండా జ్ఞాపకాలతో నిండిపోయిందని, బాల్యంలో లభించే చిన్న వస్తువులు కూడా అద్భుత నిధుల వలె అనిపించాయని, స్నేహితులతో ఆడిన దొంగాటలు" పెట్టెలో పెట్టుకున్న నిధుల మనసనే అర గదిలో" భద్రంగా ఉన్నాయని, ఆ అరకు కిటికీలు లేవని మనసులో ఉన్న జ్ఞాపకాలు బయటకు పోకుండా లోపలే నిలిచిపోయిన విలువైన అనుభవాలుగా బాల్యపు అమాయకత్వాన్ని భావోద్వేగంగా వ్యక్తపరచడం తో పాఠకులను సైతం బాల్యస్మృతులలోకి తీసుకెళు తుంది.

### 2.1 బతుకు తీపి :

"బతుకు తీపి" అనే కవిత ద్వారా చిటారు కొమ్మపై ఆకుపచ్చని చిగురు/ నూతన జీవితానికి ఉత్తమ నిర్వచనం/ పరపరాగ సంపర్కంలా/ ప్రకృతి క్రియల్లాంటివి/ మనుగడకు మార్గాన్నిస్తాయి!/ డోలాయమానంలో ఉన్న మనసుకు/ వృక్షమంతటి మూలం ఎవరందిస్తారు?/ లోతుల్లో పాతుకున్న వేర్ల లాంటి ధైర్యవచనాలు తప్ప!/ అంటూ నవ చిగురులందించాలి !! అని చెట్టులో కొత్తగా వచ్చే చిగురు ఎలా కొత్త జీవాన్ని సూచిస్తుందో, అలాగే మనిషి జీవితంలో కూడా కొత్త ఆశలు పుడుతుంటాయి. ప్రకృతిలో జరిగే పరపరాగ సంపర్కం వంటి ప్రక్రియలు జీవుల మనుగడకు మార్గం చూపుతాయని, మనసుకు కంగారుగా ఉన్న సమయంలో ఊతమిచ్చేది, నిలకడను కలిగించేది, మనసు లోతుల్లో పాతుకుపోయిన ధైర్యమే అని, ఆ ధైర్యపు వచనాలు సగటు జీవిని బాధల సందర్భాలనుండి అగాధాల్లో పడకుండా చేసే ప్రయత్నంలా ఉండాలని, ఆకలిని తీర్చే దాహంలా సేద తీర్చగలిగేలా ఉండాలని, తద్వారా సగటు జీవి బ్రతుకుకు కొత్త చిగురులందించినట్లవుతుందని జీవితపు ప్రాధాన్యతను, దానికి అందించాల్సిన సహకారాన్ని వివరించారు.

### 2.2 ఎదగనివ్వకున్న బ్రతకనివ్వండి :

సహకారం కొరవడితే జరిగే నష్టాన్ని సైతం "ఎదగనివ్వకున్నా బతకనివ్వండి" అనే కవిత ద్వారా సమాజం అనుసరిస్తున్న స్వార్థపూరితమైన చర్యలను వ్యంగ్యాస్త్రాలతో విమర్శించింది. ఈ కవితా శీర్షికను ఇలా ఎంచుకోవడంతోనే

కవిగా సమాజం పట్ల తనకున్న అనుభవాన్ని, అభిప్రాయాన్ని, బాధ్యతను చాటుతోంది. సహజసామర్థ్యం, ప్రతిభాపాటవాలు మెండుగా ఉన్నవారు ఈ సమాజంలో ఎదగరని మహాభారత పాత్ర ఐన "కర్ణుడిని "ఉదాహరణగా చూపించడం, అదేవిధంగా "నలదమయంతులు" అనే ప్రేమజంట తమ యవ్వనమంతా తమను నిరూపించుకునే పరీక్షలతోనే కోల్పోయారని, ప్రతిభ ఉన్న వాళ్ళని సమాజం ఎప్పుడూ ఏదో ఒకరకంగా అణచివేతకు గురి చేస్తుందని ఈ కవిత ద్వారా ఉదహరించడమే కాక అనగదొక్కడానికి ప్రత్యేకమైన కారణమేమిటో కూడా ఖచ్చితంగా చెప్పకుండా వర్ణమని, వర్గమని, కులమని, ప్రాంతమని, రూపమని, భాషని ఏదో ఒక కుంటి సాకుతో భారతీయులను గట్టిగా అణిచివేశారు తెల్లవారు (బ్రిటిష్ వారు) అని కవయిత్రి ఆవేదన చెందుతూ భాష ఏదైనా భావమొక్కటే కదా, యాస ఏదైనా బాధలొక్కటే కదా, మానవత్వపు పరిమళాలు వెదజల్లే వారే లేరా, ప్రజాస్వామ్యపు విలువలేవో పంచలేరా, సామర్థ్యాన్ని ఒక్కదాన్నే కాదు మరేదో ఒక భావం అడ్డు వస్తుందని ఆలస్యంగా అర్థమైన తీరుకి "ఎదగనివ్వకుండా మమ్ము బ్రతకనివ్వండి" అనే వాక్యాలతో కవితను పూర్తి చేసినా , అసంపూర్తి అసహనం నిండిన స్వార్థపూరిత ఎత్తులతో కూడిన రాచరిక వ్యవస్థలో సగటు మనిషిని తన ప్రతిభతో "ఎదగనివ్వకున్నా కనీసం బ్రతకనివ్వండి" అని సూటిగానే వ్యక్తపరిచారు.

**2.3 ప్రేమ ఆవరణం :**

"ప్రేమ ఆవరణలో" అనే కవిత ద్వారా జీవన ప్రయాణంలో కష్టనష్టాలు, సుఖదుఃఖాలు నన్ను భయపెట్టినప్పుడు నేనున్నానన్న ఆదర్శమే స్నేహ హస్తమై నిలబెట్టింది అని జీవిత భాగస్వామి ప్రేమబంధాన్ని "కల్తీ లేని తేనె లాంటి తీపిలా, హృదయార్పణ చేసే జీవనయానంగా" సహచరి ప్రేమను కీర్తిస్తూనే మరొకవైపు ప్రకృతి ప్రేమను కూడా.........

"ఖర వర్షమా ! కృపను కురిపించు" అనే కవితాపంకులతో...... కాలం ఎక్కడా ఆగలేదు తన పని తాను చేసుకు పోతూనే ఉంది ! ఈ అనంత విశ్వంలో మన మెంత? కంటికి కనిపించని అనువంత ! పృథ్వీ రేణువుల్లో మనిషి ఒదిగిపోవుటకు సూర్యచంద్రులే ప్రేరకాలు, పగలు రాత్రిళ్లలా! విజ్ఞానం అజ్ఞానమై విజృంభించిన వేళ పిడికెడు మెదడుతో మానవుడు చేయనిదేది? రుతు ధర్మాలన్నీ ప్రాణుల కోసమేనని సహజ వనరులు అతని మనుగడ కోసమేనని మరచి పచ్చని అడవుల ధ్వంసరచన చేసి సమాధులపై సౌదాలు నిర్మించాడు...... అంటూ మానవుడు ప్రకృతిని విధ్వంసం చేసే తీరుకు విస్తుపోయి ప్రకృతి ప్రసాదించిన పగలు-రాత్రులు, సూర్య - చంద్రుల చక్రభమణంతోనే మానవ జీవనానికి ఆధారమని మరిచి ప్రకృతి సమతుల్యతకు భంగం కలిగిస్తున్నాడని, నదులు సముద్రాలను సైతం కలుషితం చేస్తున్నాడని దీని పరిణామం పెద్ద ప్రమాదాలకు గురి చేస్తుందని ప్రకృతిపై మనం కరుణ చూపితే ప్రకృతి సైతం మనపై కరుణ చూపుతోందనే హితవు చేశారు.

**2.4 ఒక ప్రవేషనలో :**

అనాదిగా అణచివేతకు గురైన చరిత్రను చదువుతూ కలత చెందిన మనసు తీసింది కునుకు! కలలో కలిసిన కవులు ప్రేమగా ఒకరికొకరు పలకరించుకున్న సుందర దృశ్యం! ఈ కీర్తిశేషుల కవి సమ్మేళనంలో కవిత్వ పట్టణ కార్యక్రమం/ పోటీ కానే కాదది!..........అని "ఒక గవేషనలో " అనే కవితా పంక్తులతో అనాదిగా అణచివేతకు గురైన వారి చరిత్ర చదివి మనసులో కలిగిన బాధను నిద్రలో వచ్చే కల ద్వారా వ్యక్తపరిచే విధానాన్ని పాఠకులు అనుభూతి చెందుతారు. పూర్వకాలపు కవులు కవి సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు కానీ పోటీ భావం లేకుండా అధ్యక్షులు, విశిష్ట అతిథులు, ముఖ్య అతిథులు అవసరం లేరని, గతంలో అవార్డులు పొందిన వారు సైతం కవి సమ్మేళన వ్యవస్థను ప్రశ్నిస్తున్నారని, అంతర్గత సందేశంగా గతంలో పొందిన ఉపేక్ష, నిర్లక్ష్యం, అవహేళన వంటి అనుభవాల తో సమానత్వం, స్వేచ్ఛ కోరుకుంటున్నట్లు, మానవత్వం లో అందరూ ఒకటేనని" రాజు నిద్రకూ బంటు నిద్రకూ తేడా లేదని" ముక్తాయించడంతో పాఠకులను ఆలోచనలో పడవేస్తుంది.

**2.5 అమృతమయి :**

"అమృతమయి" అనే కవిత ద్వారా మహిళలకు సమున్నత స్థానాన్ని ఆపాదిస్తుంది కవయిత్రి. ఆడ శిశువు పుట్టుకనే ద్వేషించే సమాజంలో పుట్టి కూడా స్త్రీలు, బురద నీటిలో పుట్టిన తామరల వలె నిరంకుశత్వంతో కూడిన మురికి అంటకుండా, మనసులో ఆనందాన్ని పెంచుకొని, అనవసర సుఖాలను వదులుకుంటూ, వద్దనుకున్న కుటుంబానికే అండగా నిలుస్తారని కీర్తించింది. మరొకవైపు స్త్రీల జీవితాలకు గుదిబండలా తయారై ఆనందమైన కుటుంబ జీవితాన్ని సారాయి, మద్యం వంటి సామాజిక రుగ్మతల వల్ల కుటుంబీకులు అవస్థల పాలవుతున్నట్లు "సారాయి బొమ్మాలి" అనే శీర్షికతో ప్రభుత్వ విధానాలను ప్రశ్నించారు. ఇలాంటి ప్రమాదకరమైన వ్యవస్థలో అనాధలైన సంతానంగా బాలలు మిగులుతున్నారని కల్తీకల్లు వ్యాపారాన్ని నిషేధించడం ప్రభుత్వ, సామాజిక అత్యవసర బాధ్యతగా సూచించారు.

**3. ముగింపు :**

ప్రపంచీకరణ ప్రభావాన్ని తనదైన శైలిలో....ఒంటికన్ను రాక్షసి కానీ అది దిక్కులు చూస్తుంది/ కోట్ల కొలది సగటు జీవుల పేగులు పీల్చుకుంటుంది/ రోజుకొక ఇంటి నరమాంసం విందు కోరుకుంటుంది....... అని నిర్వేదిస్తూ ప్రశ్నల పరంపర ను కొనసాగిస్తూ సమకాలీన సామాజిక స్పృహతో రచయిత్రిగా, కవయిత్రిగా, ఉపాధ్యాయురాలిగా, సగటు మహిళగా తన జీవన ప్రస్థానంలో ఎదురైన ప్రతీ అంశాన్ని కవితా వస్తువుగా తీసుకొని సృజనాత్మకతతో, సున్నితత్వంతో తన కలం ఎప్పుడూ సామాన్యుల వైపు నిలబడి, వారిని చైతన్యం చేసే విధంగా,మానవత్వం వైపు, ఆత్మీయత వైపు అడుగులు వేయించే విధంగా ఉండే హితోదికమైన కవితలను ఈ "అర్ర తలుపులు" అనే కవితా సంపుటి ద్వారా పాఠక లోకానికి అందించారు.

**ఆధార గ్రంథాలు :**


1. అర్ర తలుపులు(కవితా సంపుటి).. డాక్టర్ కొండపల్లి నిహారిణి.
2. సమగ్ర ఆంధ్ర సాహిత్యం.. ఆరుద్ర
3. ఆధునికాంధ్ర సాహిత్యము : సాంప్రదాయములు-ప్రయోగములు .. సి.నారాయణ రెడ్డి.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# స్త్రీవాద ఉద్యమ పోరాటంలో 'నీలి మేఘాలు' సంకలనం - ఒక పరిశీలన

డా॥. డి. సత్యలత
ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్టణం - 530003.
9885910709 Phone : 6303909565.

సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.O.A) : 28-03-2026 ప్రచురణ (D.P.O) : 01-04-2026

**వ్యాస సంగ్రహం**

సమాజంలో పాతుకుపోయిన అభిప్రాయాల కన్నా భిన్నమైన అభిప్రాయాలు ప్రకటిస్తూ తమ ప్రత్యక్షానుభావాలు, అనుభూతులు ప్రకటిస్తూ పత్రికల్లో స్త్రీవాద సాహిత్యం వచ్చిరాగానే సంచలనం మొదలైంది. ఎన్ని విమర్శలు వచ్చినా గత కాలంగా స్త్రీ వాద సాహిత్యం వస్తూనే ఉంది. ప్రస్తుత సమాజంలో స్త్రీలు పట్ల జరుగుతున్న అఘాయిత్యా వాటి పరిష్కార మార్గాలను ఈ వ్యాసం వివరించబడింది. సమాజం స్త్రీలను రెండవ తరగతి ప్రజలకు చూసి వారిని వివక్షత కొలిచేస్తున్నాను. రాజ్యాంగంలో స్త్రీ స్వేచ్ఛ సమానత్వం గురించి ఎన్ని చట్టాలు చేసిన అవి వాస్తవం రూపం లో అవి సక్రమంగా అమలు పరచడం లేదు. స్త్రీ సంస్కరణ కోసం ఎన్నో స్త్రీవాద ఉద్యమాలు ప్రారంభమై ఎంతో కొంత విజయం సాధించాయి. తెలంగాణలో సాకలి ఐలమ్మ గొప్ప స్త్రీవాద ఉద్యమరాలు. తెలుగు సాహితీవేత్తలు, రచయితలు, కవులు, కళాకారులు వారి రచన వ్యాసాంగాల ద్వారా స్త్రీ జాతిని చైతన్య పరిచాయి. వోల్గా లాంటి రచయితలు స్త్రీ చైతన్య కోసం ఎన్నో రచనలు చేశారు.

**కీలక పదాలు**

స్త్రీ వాద సాహిత్యం, స్త్రీ వాద ఉద్యమాలు, వివక్ష ,హింస, స్త్రీలపై అత్యాచారాలు , వర్గ పోరాటాలు

## 1. ప్రవేశిక

ఐక్యరాజ్యసమితి అంతర్జాజాగృతి ఏర్పడింది. దానికి తగ్గట్లుపత్రికలు కూడా మహిళలకు ప్రత్యేక పేజీలు కేటాయించి ఈ విషయంలో తమ జాతీయ మహిళా దశాబ్దం (1975 - 85) ప్రకటించాక, మహిళా సమస్యల పట్ల సమాజంలో కొంత వంతు కృషి చేశాయి. మహిళల సమస్యల లోని పలు కోణాలు దీనితో చర్చకు రాసాగాయి. ఇటువంటి సమయంలో అలెగ్జాండ్రాకొల్లెంటాయ్ రాసిన రష్యన్ నవలకు " మూడు తరాలు " పేర ఆంధ్రానువాదం వచ్చింది. అప్పుడే సోషలిజం విజయం సాధించిన సోవిట్ యూనియన్ లోని వాతావరణం నేపథ్యంలో ఈ నవల రాయబడటం

వల్ల, స్త్రీసమస్యల పట్ల సైద్ధాంతిక దృష్టితో వాదించే ఓల్గావంటి వారు ఫెమినిస్టుడీ సర్కిల్ తరఫున దీనిని అనువదించటం వల్ల అభ్యుదయ దృష్టిగల అనేక మంది పాఠకులు ఆసక్తితో ఈ నవల చదవడం జరిగింది.

కాలం ముందుకు నడుస్తున్న కొద్దీ, స్త్రీలకు అనుకూల చట్టాలు ప్రభుత్వాలు అనేకం ప్రవేశపెడుతున్న కొద్దీస్త్రీలపైఅణిచివేత తగ్గటం లేదు సరికదా, పెరుగుతోంది. అనేక రంగాల్లోస్త్రీలు తమ ప్రతిభా సామర్థ్యాలను రుజువు చేసుకుంటూ ఉన్నత స్థితికి చేరుకుంటున్నా, సమాజంలోని కట్టుబాట్లకు తలవంచి స్త్రీలు పురుషుల అధిపత్యానికి తలవంచాల్సివస్తుంది. ఎంత ఉన్నత విద్యావంతులైనా, ఉన్నత ఉద్యోగాల్లోఉన్నా, స్త్రీలు వరకట్న హత్యలకు, మానభంగాలకు, తమ కార్యాలయాల్లోని మగ ఉద్యోగుల టీజింగ్ లకు బలవుతున్నారు. ఇక రోడ్లమీద సరేసరి. ఇటీవల వచ్చిన సరికొత్త ట్రెండ్ భార్య కట్నం తీసుకొచ్చినా, మరింత కట్నం మీద ఆశతో ఆమెను చంపి, మరొక స్త్రీని వివాహం చేసుకోవాలని చూడటం! ఇటువంటి వరకట్నం చావులు, వేధింపులు సామాన్యమైపోయాయి. కాలేజీల్లోచదివే విద్యార్థునుల గురించిన వేధింపులు అత్యంత హింసాత్మకంగా మారి పత్రికల పతాక శీర్షికల కెక్కుతున్నాయి. తమ ప్రేమను తిరస్కరించిన విద్యార్థినులను చంపటానికి కూడా కొందరు వెనుకాడటం లేదు. తనకు దక్కని ప్రేమ మరొకరికి దక్కరాదన్న కక్ష కొద్దీఉన్మాదులైఇటువంటి వారు పరమ కిరాతకంగా హత్యలకు పాల్పడుతున్నారు. ఇక ఉద్యోగాలలో చేరే స్త్రీల సంఖ్య పెరిగిపోతున్న కొద్దీ, వారి కష్టాలు కూడా మరింత పెరిగి పోతున్నాయి. ఇదివరకు ఇంటికే పరిమితమైన స్త్రీ, ఇంటిని తీర్చిదిద్దడం వరకే పరిమితం అయ్యేది. నేటి ఉద్యోగిని అయిన మహిళ ఉద్యోగ బాధ్యతతో పాటు, ఇంటి బాధ్యత కూడా నెరవేర్చాల్సివస్తుంది. ఇన్నిబాధ్యతలు నెరవేర్చుతున్నా, మగవారి నుండి వేధింపులు షరా మామూలే! ఇంటిలోనో, ఆఫీసులోనో, రోడ్డుమీదనో, లేక అన్నిచోట్లనో! ఇటువంటి పరిస్థితుల్లోస్త్రీసమస్యల గురించి ఎవరు పట్టించుకున్నావారికి సహజంగానే ఆదరణ ఉంటుంది. స్త్రీల సమస్యల్నిపట్టించుకునే, పోరాడే సంఘాలే ఏవి లేవని కాదు. నిజానికి చాలానే ఉన్నాయి . సి.పి.ఐ కి, సి.పి.ఎం కి, వివిధ విప్లవ గ్రూపులకు, మిగిలిన బూర్జువా పార్టీలకు, అలాగే ఆల్ ఇండియా ఉమెన్స్కాన్ఫరెన్స్యొక్క శాఖలు, అలాగే వివిధ బూర్జువాపార్టీలకు ప్రతీ దానికి అనుబంధ మహిళా సంఘాలు ఉండనే ఉన్నాయి. ఇక స్వతంత్ర మహిళా సంఘాలు, రోటరీ, లయన్స్క్లబ్ ల మహిళా విభాగాలు ఇలా వేలాది మహిళా సంఘాలు రాష్ట్రం అంతటా వ్యాపించి ఉన్నాయి. వీటిలో ఏ కొద్దోఉన్నత మధ్య తరగతి, ఉన్నత వర్గాలకు చెందిన మహిళలకు పరిమితమై ఉబుసుపోకకు పని చేస్తూ, నామమాత్రంగా ఉన్నా, మిగిలిన సంఘాలు శక్తిమేరకు స్త్రీల చైతన్యానికి కృషి చేస్తున్నాయి. రాజకీయ పార్టీలకు అనుసంధించి కూడా పనిచేయాల్సిఉంటుంది కనుక వీటి కృషికి పరిమితులు కూడా ఎక్కువే ఉంటాయి. అయితే ఏ అనుబంధ సంస్థల కన్నాకమ్యూనిస్టుపార్టీల అనుబంధ సంఘాలకు - మిగిలిన బూర్జువా పార్టీల అనుబంధ సంఘాల కన్నాఎక్కువ బాధ్యతలు ఉంటాయి. ఎందుకంటే వాటికి తమ సంఘాలను బలోపేతం చేసుకోవడంతో పాటు, సంఘాన్నిమార్చడానికి కృషి చేసే మార్క్సిజమ్ సిద్ధాంతంగా అవి పని చేస్తాయి కనుక. బూర్జువా పార్టీమహిళా సంఘాలు నామమాత్రంగా ఉంటూ పదవీ రాజకీయాలలో మునిగి తేలుతున్నా, వామపక్ష మహిళా సంఘాలు ఆంధ్రదేశంలో స్త్రీల సామాజిక వికాసానికి ఎంతో కృషి చేశాయి.

## 2. స్త్రీవాద సంస్కరణలు

భారతదేశంలోనే మొదటగా రాజారామ్మోహన్ రాయ్ చేపట్టిన సంస్కరణలకు తోడుగా ఈశ్వర చంద్ర విద్యాసాగర్ విశేష కృషి చేసిన విధవా వివాహ సంస్కరణలకు కొనసాగింపుగా ఆంధ్రదేశంలో మహనీయుడు కందుకూరి వీరేశలింగం స్త్రీజాతి సముద్ధరణకు తన జీవితాన్నిఅంకితం చేశాడు. బాల్యవివాహాలకు వ్యతిరేకంగానూ, విధవా వివాహాల కోసం, స్త్రీల చదువు కోసం ఎంతో కృషి చేశాడు. ఈయనకు పూర్వమే ఒకటి రెండు చోట్ల స్త్రీల పాఠశాలలు నెలకొల్పబడినా, ఈయన పూనుకున్న తర్వాతనే స్త్రీల చదువుల కోసం విశేష కృషి జరిగింది. స్వయంగా స్త్రీల కోసం 'సతీహితబోధిని'

పత్రిక పెట్టాడీయన. దాంతో స్త్రీలకోసం ఆ కాలంలో పలు పత్రికలు వెలిశాయి. బాలాంత్రపు శేషమ్మ గారి 'హిందూ సుందరి', పులకుర్తి లక్ష్మీనరసమాంబ గారి 'సావిత్రి', వింజమూరి వెంకటరత్నమాంబ గారి 'అనసూయ', రాయసం వెంకటశివుడు గారి 'జునా', కృపాబాయి సత్యనాథమ్మ గారి 'విద్యావతి', కే.ఎన్. కేసరి గారి 'గృహలక్ష్మి' మొదలగు పత్రికలు స్త్రీల చైతన్యానికి ఎంతో కృషి చేశాయి. వీరేశలింగం గారు స్త్రీలకోసం అనేక శాస్త్రీయ గ్రంథాలు రచించారు. వారి వికాసానికి పలు ఇంగ్లీషు పుస్తకాలను అనువదించాడు. స్త్రీల సముద్ధరణకు పెక్కు ప్రహసనాలు రచించాడు. స్వయంగా వితంతు స్త్రీలకోసం అనాధ శరణాలయాలు నెలకొల్పి, వారికి వృత్తివిద్యలు నేర్పి, ఆత్మస్థైర్యం కలిగించాడు. వారికి వివాహాలు చేయించి, ఆ జంటలకు బతుకు తెరువు కూడా చూపించి వారి జీవితాలకు ఒక దారి చూపించాడు.

ఈయన సహచరుడు రఘుపతి వెంకటరత్నం నాయుడు, వీరేశలింగం గారి సంస్కరణలకు చేదోడుగా ఉండటమే కాక, దేవదాసీ వృత్తినిర్మూలనకు విశేష కృషి చేశాడు. వారికి తోడు గురజాడ కన్యాశుల్కం నాటకంతో పాటు పూర్ణమ్మ వంటి పెక్కు ఖండ కావ్యాలు రచించి సాహిత్య రంగంలో స్త్రీల వికాసానికి, సంఘంలో స్త్రీల పట్ల ఉన్న మూఢ విశ్వాసాల ఖండనకు కృషి చేశాడు. యామినీ పూర్ణ తిలకం వీరి కృషికి కొనసాగింపుగా కళావంతుల సంఘాలు స్థాపించి వేశ్యావృత్తిని మాన్పించి, వారు వివాహాలు చేసుకునేందుకు కృషి చేశారు. ఎవరైనా తనకు అన్యాయం జరిగిందని గుర్తించడమే చైతన్యం, ఆ చైతన్యం తర్వాత ఆ అన్యాయాన్ని ఎదుర్కోవడానికి ఎవరికి తోచిన పద్ధతిలో వారు ప్రయత్నిస్తారు. అయితే అన్యాయం ఏ ఒక్కరికో కాక, సమాజంలోని మొత్తం ప్రజానీకంలో సగం సంఖ్యలో ఉన్న స్త్రీలందరి మీద అయినప్పుడు, ఆ అన్యాయాన్నిఎదుర్కోవడానికి ప్రయత్నించే వాళ్ళ సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. అలాంటి వారి పోరాటం సంఘటితరూపం తీసుకున్నప్పుడు అది ఉద్యమ స్వభావాన్ని సంతరించుకుంటుంది. అయితే ఏ ఉద్యమమైనా దాని స్వరూపం - ఆ ఉద్యమంలో పాల్గొనే వారి చైతన్య స్థాయిని బట్టిఉంటుంది. అలాగే వివిధ మహిళా సంఘాలు తమ స్థాయిని బట్టిరకరకాల పోరాట రూపాల ద్వారా తమకు జరుగుతున్న అన్యాయాల్ని, అణచివేతను ఎదుర్కొనేందుకు ప్రయత్నిస్తున్నారు. స్త్రీవాదులు ముఖ్యంగా సోషలిస్టు స్త్రీవాదులు తమ లక్ష్యాలను ఏ విధంగా సాధించాలనుకుంటున్నదీ, ఆ లక్ష్యాలు ఏమిటన్నదీ ప్రస్తుత కవితా సంకలనంలో కొంత మేరకు వివరించడానికి ప్రయత్నించారు. కొన్నికవితలు సోషలిస్టుస్త్రీవాదులు పూర్వం విప్లవ అనుకూల ప్రజా సంఘాల్లోపనిచేస్తున్నప్పుడు రాసినవి కూడా ఉండటము గమనార్హం. ఈ విధంగా కమ్యూనిస్టు అనుకూల, వ్యతిరేక కవితలు చోటు చేసుకోవడంతో ఒక వైరుధ్యం కూడా చోటు చేసుకోవడం గమనించవచ్చు. 'ఉద్యమం' అనే ప్రస్తుత అంశానికి చెందిన కవితలు కనిపిస్తాయి. ఈ కవితల్ని మూడు విభాగాలుగా విభజించవచ్చు అవి : 1. పోరాట కవితలు, 2. వర్గ పోరాట అనుకూల కవితలు, 3 . వర్గ పోరాట వ్యతిరేక కవితలు.

**పోరాట కవితలు**

పురుషాధిక్య ప్రపంచం ఇంతవరకు తమను అణచి ఉంచడాన్ని ప్రశ్నిస్తూ స్త్రీలు చేస్తున్న తిరుగుబాటును ప్రతిబింబించే కవితలు ఉన్నాయి. 'ఎవరి యుద్ధం వాళ్లేచెయ్యాలని, ఇతరులు నీకోసం యుద్ధం చేస్తే నిలువునా మునిగిపోతావని చెబుతున్న కవిత సుధ రాసిన "నువ్వే" అనేది'. ఎవరైనా సమస్యలు ఎదురైనప్పుడు ఎవరోవచ్చి తమకు సాయపడతారని ఎదురు చూడకుండా తమకు తామే పోరాడటం ఎప్పుడూ మంచిదే. అయితే ఆ పోరాటానికి ఎవరు సహకరించినా, వారి తోడ్పాటు తీసుకున్నందువలన ఆ పోరాటం మరింత బలోపేతమై, త్వరగా విజయం లభిస్తుంది. ఇది ఏ పోరాటానికైనా అవసరమైన వ్యూహమే. అయితే స్త్రీలు 'ఎవరి యుద్ధం వాళ్లేచేయాలని అసలు అన్యాయం, నీ కత్తి, డాలు ఎవరైనా చేసి ఇవ్వడమే' అని కవయిత్రి చెప్పడం ఉద్యమాల పట్ల ఆమెకు గల అవగాహనా రాహిత్యాన్ని తెలపడమే గాక, తొందరపాటుదనాన్ని కూడా చెబుతుంది. స్త్రీలకు జరుగుతున్న అన్యాయాల్ని గుర్తించి తెలియజెప్పి సమాజంలో చైతన్యాన్ని తీసుకువచ్చింది మొదట పురుషులే అని అందరికీ తెలిసిన విషయమే.

వాస్తవాలు ఇలా ఉండగా, "నిన్నుబెదిరించి, నీకోసం శస్త్రధారులయ్యారు" అని చెప్పడం అవాస్తవమే కాక, అన్యాయం కూడా.ఈ విషయాన్నిసోషలిస్ట్స్త్రీవాద సిద్ధాంత వేత్తల్లోఒకరిగా చలామణి అవుతున్న ఓల్గాసమర్థించడం ఒక సమర్థింపుగా ఉంది తప్ప, హేతుబద్ధంగా లేదు. అనేక వందల సంవత్సరాల నుంచి స్త్రీల గురించి పురుషులే తమ దృష్టినుంచే రాశారనీ, ఈ నలభైయేళ్ల నుండే స్త్రీలు తమ గురించి విరివిగా రాయడం మొదలుపెట్టారనీ, దీన్నిసహించలేని పురుషులు ఆ సాహిత్యాన్నిఅశ్లీలమనీ, సామాజిక చైతన్యం లేదని విమర్శించడం వల్ల, దీనికి సమాధానంగా వచ్చిన ప్రతివిమర్శలో స్త్రీల జీవితాలను స్త్రీలే బాగా అర్థం చేసుకుని చిత్రించగలరని కొందరు స్త్రీవాదులు చెప్పారనీ ఆమె సమర్థించడం జరిగింది. స్త్రీవాదుల సాహిత్యంలోని అశ్లీలాన్నిచాలామంది విమర్శించారు. అశ్లీలం పురుషుల రచనలలో ఉంటే తప్పు, స్త్రీల రచనలలో ఉంటేఒప్పుకాదు. అశ్లీలాన్నివ్యతిరేకించేవారు ఎవరిలో అశ్లీలశీ ఉన్నావ్యతిరేకిస్తారు. సమర్థించేవారు ఎవరిలో ఉన్నాసమర్థిస్తారు. అది వారి వారి దృక్పథాలకు సంబంధించిన విషయం. అలాగాక ఒకరు చేస్తేవిమర్శించి, మరొకరు చేస్తేసమర్థిస్తేఅది పక్షపాతం అవుతుందని వేరే చెప్పనవసరం లేదు. స్త్రీల మేధస్సు పనిచేయనీయకుండా, సంతానాన్నికనే ఓ పరికరం గానే ఇప్పటిదాకా పురుష ప్రపంచం చూసింది. ఆమె కలలు జారిపడటం, కళ్ళ నుండి నెత్తుటి చుక్కలు రాలడం, హృదయం బద్దలవడం - వాళ్ళువినలేదు. కనుక "ఓ పునరుత్పత్తిపరికరమా!, నీ కలల ప్రపంచంలోకి ఎవ్వరూ, స్వేచ్ఛాపుష్పాల్నిమోసుకురారు" అంటారు కవయిత్రి. అందువల్ల నీ కలల్ని, దుఃఖాల్నిఆపేయమంటారు. ఆకాశం నుంచి నక్షత్రాలు రాలిపడుతున్నట్లు, స్త్రీలు హత్యాఆత్మహత్యలవల్ల చనిపోతున్న విషయాన్ని గుర్తించారా! అని పురుషుల్ని ప్రశ్నించారు. చాకిరీలో బందీ అయిన స్త్రీల గర్భంపై ప్రసవచారికలు మాత్రమే దక్కిన స్త్రీలు, శరీరంగానో, దుఃఖంగానో చూడబడిన స్త్రీలు - నేడు పోరాటంతో పిడికెళ్లెత్తడాన్ని మీరు చూడక తప్పదని పురుషుల్ని హెచ్చరిస్తారు కవయిత్రి. పురుషస్వామ్య భావజాల ప్రభావం వల్ల తమ దాస్యశీ, న్యాయమైన దాస్యంగానే భావించే స్త్రీలు - ముందు తమ మనసుపై తామే యుద్ధం చేయాలని ఊర్మిళ అంటారు "యుద్ధం" కవితలో. యుద్ధం మొదలవుతుంది అంతరంగంలో, శత్రువులు ఎవరూ ఉండరు, కళ్ళ ఎదుట నాకు నేనే అంటారామె.

అన్ని అస్త్రాలు నాపైనేనే సంధించుకోవాలి, ఉన్న రెండు చేతుల్నికత్తి,డాలుగా ఉపయోగించాలి అంటారు. అంతేకాదు, నా ఎర్రని రక్తాన్నినేనే స్రవింపజేసుకోవాలి, బొట్టుబొట్టుగా కారే రక్తాన్ని, దోసిలిపట్టినా దాహాన్ని, నేనే తీర్చుకోవాలి అని కూడా అంటారు. ఈ వర్ణనల్ని- గోపీచంద్ " అసమర్థుని జీవయాత్ర" నవలలో సీతారామారావు తననుతానే హింసించుకుని, ఆత్మహత్య చేసుకోవడంతో పోల్చవచ్చు. అయితే ఆ నవలలో సీతారామారావు చనిపోవడం నిజంగా జరిగింది. ఈ కవితలో అలా జరగదు. ఈ వర్ణనల సారాంశం ఆత్మసంఘర్షణ! పురుషుణ్ణి ప్రేమిస్తూ, సెక్సుఖం అనుభవిస్తూ, గృహ బానిసగా పని చేస్తున్న స్త్రీ - తన బానిసత్వాన్ని గుర్తించినా, భర్తకు వ్యతిరేకంగా పూర్తిస్థాయిలో పోరాడలేదు. ముందు తనపైతానే పోరాడి, తన మనస్సుని స్థిరపరచుకుని, అతనితో సమాన స్థాయి కోసం నిత్యసంఘర్షణ చెయ్యాలి. అయితే ఈ సంఘర్షణ అంత తేలికైన పని కాదు.

తరతరాల భావజాలాన్ని తొలగించుకోవాలంటే ఎంతో హింసతో కూడిన పని. అందుకు సింబాలిక్ గా కవయిత్రిఇలా ఆత్మహనన వర్ణన చేయడం జరిగింది. "చూపులు" కవితలో జయప్రభ స్త్రీల శరీరాలపైసూదుల్లాగుచ్చుకునే పురుషుల చూపులపైముళ్లలాంటి తన చూపులతోనే ఎదుర్కొంటాను అంటారు. "రెండు కళ్ళ నుంచి, చూపులు, సూదుల్లావచ్చి, మాంసపు ముద్దల పై, విచ్చలవిడిగా తిరుగుతూ ఉంటాయి" అంటారామె మగవాళ్ళుస్త్రీలను చూసే చూపుల్నిగురించి చెబుతూ, కేవలం అంత మాత్రం తోనే సరిపుచ్చుకుంటాయా ఆ చూపులు? కనిపించినప్పుడల్లా, కంపరం పుట్టేలా, వంటిమీద "చెదల్లాపాకుతూ ఉంటాయి. పురుషుల్లోలక్ష వర్గాలు ఉన్నా, చూపులకు మాత్రం వర్గవిబేధాలు

లేవంటారామె''. ఆ చూపుల్లో ఎప్పుడూ ఒక్కటే సంకేతం ఉంటుంది. చొంగ కార్చేకుక్కలాంటి ఆకలుంటుంది. అంటూ తీవ్రంగా ఆ చూపులు చూసే మగాళ్ళని ద్వేషిస్తారు.

అనాదిగా స్త్రీ ప్రకృతిలో సహజీవనం చేస్తూ, భర్త కోసం, పిల్లల కోసం ఆహార సంపాదన చేస్తుంటే, భర్త ఆయుధాలు తయారు చేస్తూప్రకృతిని ధ్వంసం చేస్తున్నాడని, స్త్రీని కూడా ప్రకృతిగా మార్చిపశువులాగా పశువుతాడుతో కట్టి, నేడు ఆమెను ఒక సరుకులాగా చేశాడని, అందువల్ల ఇప్పుడు తాను - తననూ, ప్రకృతినీ రక్షించుకోవటానికి, అతన్నీ, ప్రపంచాన్నీమార్చడానికి ' ఉద్యమించి లేస్తున్నా' నంటారు కవయిత్రి.

**వర్గపోరాట అనుకూల కవితలు**

పురుషస్వామ్యంపైస్త్రీలు చేస్తున్న తిరుగుబాటు వర్గపోరాటంలో భాగంగానే జరుగుతున్నట్లు చెప్పడం ఈ కవితల విశిష్టత. మొత్తం మూడు కవితలు ఈ విభాగంలో ఉన్నాయి. ఇప్పుడు వాటిని పరిశీలిద్దాం.

ఇప్పటిదాకా సమాజం చేత దోపిడీకి గురైన స్త్రీనేడు - శ్రీకాకుళం పోరాటంలో తుపాకీ పట్టిదొరల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన విప్లవనారి పంచాది నిర్మలకు వారసురాలని చెబుతారు ఓల్గా. ''ప్రతి స్త్రీఒక నిర్మల కావాలి'' కవితలో. పూర్వం అబలగా భావించబడ్డ స్త్రీనేడు కథనరంగంలో నిలిచిన కామ్రేడ్ అని చెబుతారు రత్నమాల ''ఆదిమానవిని''లో సమాజం స్త్రీని అబలగా, వంటింటి పిల్లిగా భావిస్తే, దొరలు తమ కామానికి బలి తీసుకున్నారని, కానీ ఇప్పుడు భూమి కోసం పోరాడే 'ఐలమ్మ'నని, భూస్వామి ఆబోతు అధికారాన్ని ప్రశ్నించిన 'రాజవ్వ'ననీ అంటారు రత్నమాల. అంతేకాదు. ''పీడిత ప్రజల పోరులో సగాన్నికదనంలో నిలిచిన కామ్రేడ్ ని'' అని ప్రకటిస్తారామె. పూర్వం దొరల చేత లైంగిక దోపిడీకి గురైన స్త్రీనేడు సంఘంలో చేరి దొరలసంగతేందో తెలుసుకున్నానంటున్న కర్త తెలియని, ప్రజల పాట ఇది. తెలంగాణా జిల్లాల్లోప్రజలు పాడుకునే ఈ పాట మహిళా మార్గం నుంచి గ్రహించబడింది. చుక్క బొట్టుపెట్టుకుని నిలుచుంటే దొర చూసాడు. దాంతో చుక్క కాస్తాసున్నమయింది. కాటుక పెట్టుకుని కలుపు తియ్యబోతే వాడి చూపులకు కాటుక కాస్తాకారమైంది. అయితే ఈ దొరల ఆగడాలు ఎంత కాలం? ''గొడ్డలి చేత బట్టుకోని చంద్రన్న గడి ముందు నిలుచుంటిరో చంద్రన్న గొడ్డలి చూసి దొరగాడు చంద్రన్న గోడ దుంకి పారిపోయెరో చంద్రన్న సంఘంలోన చేరిపోయి చంద్రన్న సంగతేందో తెలుసుకుంటురో సంగతేందో తెలుసుకుంటిరో'' అంటుందా పోరాట యోధురాలు.

**వర్గపోరాట వ్యతిరేక కవితలు**

వర్గ పోరాటంలో భాగంగానే స్త్రీల పోరాటం ఉండాలన్న భావనను వ్యతిరేకిస్తున్న కవితలు వర్గ పోరాటం పట్ల తీవ్రమైన ద్వేషాన్ని ప్రదర్శిస్తూ, కమ్యూనిస్టు నాయకుల్ని అపహాస్యం చేసే ధోరణిలో రాయబడ్డ కవిత ఒకటి, సతీసహగమనం వంటి అణచివేత చర్యల్ని వ్యతిరేకిస్తూనే సామాజిక న్యాయ పోరాటం పట్ల ద్వేషాన్ని వ్యక్తీకరించే కవిత ఒకటీ, మొత్తం రెండు కవితలు ఈ విభాగంలో ఉన్నాయి. సందర్భానికి అవసరం ఉన్నాలేకున్నా, కమ్యూనిజం పట్ల ద్వేషాన్ని వెలిబుచ్చుతూ తమ సోషలిస్టు స్త్రీవాదంతో పాటు, దళితవాదాన్ని కలుపుతూ వసంత కన్నబిరాన్ రాసిన కవిత ''ఆకాశంలో సగం''. కమ్యూనిస్టులు ఆర్థిక పోరాటాల నుంచి వర్గ పోరాటాన్ని అభివృద్ధి చేయాలని భావిస్తారు. వర్గ పోరాట విజయం ద్వారానే సమాజంలోని అన్ని అసమానతలు నశిస్తాయని చెబుతారు. 'వాళ్లు', అంటే ' మార్క్సిస్టులు' - వర్గ పోరాటాన్నిగురించి చర్చిస్తుంటే, కంఠంలో నిలుపుకున్న నీలకంఠులం'' అంటారామె. వర్గ పోరాటాలు మన దేశంలో, అంతకంటే మన రాష్ట్రంలోనే గొప్ప ప్రభావాన్ని చూపించాయి. సిద్ధాంతరీత్యా వర్గ పోరాటాన్ని వ్యతిరేకించే సోషలిస్టు స్త్రీవాదులు ఉమ్మేయాలని కసిని వ్యక్తం చేయటం ఎందుకో అర్థం కాదు. వీరి సిద్ధాంతాలకు ఆదరణ ఈ రాష్ట్రంలో లభించకపోవటానికి కారణం ఇక్కడ కమ్యూనిస్టు ఉద్యమం బలంగా వేరూనుకుని ఉన్నందువల్ల - ఆ కసి అంతగా వ్యక్తమవుతున్నదేమో ఆలోచించాలి.

"నన్నుపెరగనివ్వని ప్రపంచం మీద... కసి, కన్నీళ్లుకలసి బ్రద్దలైన, భయంకర నిరసన నాది" అనడం పై అభిప్రాయాన్ని బలపరిచేటట్లు కనబడుతుంది. నీలి మేఘాలు కవితా సంకలనంలో స్త్రీవాదులు స్త్రీల సమస్యలను ఏ విధంగా కవితా రూపంలో సాధారణ, మార్క్సిస్టుస్రీవాదుల కవితలు కూడా కొన్నిఉన్నప్పటికీ, ఎక్కువ సంఖ్యలోని కవితలు సోషలిస్టుస్త్రీవాదులవే ఉన్నాయి.

**3. ముగింపు**

స్త్రీలకు జరిగే ఈ అన్యాయాలకు ఏ ఒక్క పురుషుడో కారణము కాదు. వేలాది సంవత్సరాల నుంచీ ఈ వ్యవస్థ యొక్క లక్షణంగా వచ్చాయి. ఈ లక్షణాన్ని మార్చాలంటే పురుషుల ఆలోచనా విధానంతో పాటు, స్త్రీల ఆలోచనా విధానాలూ మారాలి. దీంతో పాటు రాజ్యం స్వభావం కూడా మారాలి. అందుచేత పురుషుల్ని ద్వేషించి వారిని శత్రువులుగా చూసినందువల్ల ఉపయోగం లేదు. వారిని మార్చడానికి ప్రయత్నించాలి. స్త్రీలంతా సమిష్టిగా ఉద్యమించాలి. కలసి వచ్చేపురుషుల తోడ్పాటును తీసుకోవాలి. రాజ్య స్వభావం మార్పుకు కూడా ప్రయత్నించాలి.

**ఉపయుక్త గ్రంథాలు**


1. వసంత కన్నబిరాన్, "స్త్రీగారాయటమంటే...", సూచిక-2, పుట-7-8.
2. మల్లాది వెంకట సుబ్బమ్మ, " స్త్రీ విమోచన సిద్ధాంతాలు", ఆంధ్ర ప్రదేశ్ మహిళా ప్రజాస్వామ్య ప్రచురణలు ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్, 1985, పుట -- 182, 192.
3. చేకూరి రామారావు, "స్త్రీ విముక్తి ఉద్యమంలో సీనియర్ నాయకురాలు", స్మృతి కిణాంకం, చేరాపబ్లికేషన్స్, హైదరాబాద్, 2000, పుట-63, 65.
4. యం. రవీంద్రారెడ్డి-శాస్త్రీయ కమ్యూనిజం, తెలుగు సాహిత్యంపై మార్క్సిజం ప్రభావం అనుబంధం, ఫ్రెండ్సు బ్లికేషన్స్, హైదరాబాద్, పు-323.
5. అద్దేపల్లి రామమోహనరావు- స్త్రీవాద కవిత్వం - ఒక పరిశీలన- అద్దేపల్లి సాహిత్య వ్యాసాలు - 2, పల్లవి పబ్లికేషన్స్, విజయవాడ - 1998, పు - 268.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# చిత్తూరు జిల్లా స్త్రీవాద రచయిత్రుల కథలు - స్త్రీ జీవిత చిత్రణ

**టి. కుంజల**
పరిశోధక విద్యార్థి, తెలుగు మరియు అనువాద అధ్యయన శాఖ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం - 517 426. చరవాణి : 94943 79155.

సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.O.A): 28-03-2026 ప్రచురణ (D.O.P) : 01-04-2026

**వ్యాస సంగ్రహం :**

చిత్తూరు జిల్లాలో పేరు ప్రఖ్యాతులు గాంచిన ఎందరో తెలుగు సాహితీ వేత్తలు, కవులు, కళాకారులు, రచయితలు మరియు రచయిత్రులు కలరు. చిత్తూరు జిల్లాలో రచయిత్రులు తన కథ సాహిత్యంలో స్త్రీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలను సూచించారు. కాలానుగుణంగా రచయితలు తన అనుభవాలను, ఆలోచనలను మరియు సామాజిక దృక్పథాలను వివిధ ప్రక్రియల రూపంలో వ్యక్తపరిచారు. ఆధునిక తెలుగు ప్రక్రియలలో బహుళ ప్రాచుర్యం పొందిన ప్రక్రియ కథా సాహిత్యం. మనిషి జీవితం లో మంచితనాన్ని పెంపొంది ,ఉన్నత సంస్కారాన్ని అలవర్చుకోవటానికి కథా సాహిత్యం ఎంతగానో దోహదపడుతుంది. మనిషి నిద్ర లేచినది మొదలుకొని తిరిగి పడుకున్నంత వరకు తన నిత్యజీవితంలో జరిగిన ఏదో ఒక చిన్న సంఘటను ప్రధాన కథా ఇదివృత్తంగా స్వీకరించి అద్భుతమైన రచనలు చేశారు చిత్తూరు జిల్లా రచయిత్రులు. వాస్తవిక లేదా కాల్పనిక సంఘటన సమాహారమే లేదు కదా సాహిత్యం. ఆనాటి సమాజంలో స్థితిగతులకు అనుగుణంగా చిత్తూరు జిల్లా రచయిత్రులు ఈ కథా సాహిత్యాన్ని ఎంచుకున్నారు.

**కీలకాంశాలు :**

కాల్పనిక సంఘటన, అంకురార్పణ, వైరుధ్యం, దృక్పథం, ప్రోద్బలం....

## 1. స్త్రీవాదం :

స్త్రీవాదాన్ని ఆంగ్లంలో ఫెమినిజం అంటారు. స్త్రీలకు సామాజికపరమైన న్యాయం కోసం మొదలైన ఉద్యమమే స్త్రీవాదం అని చెప్పవచ్చు. తెలుగులో స్త్రీల సమస్యల్ని చిత్రించే సాహిత్యం 1920 నుండే చలం గారి రచనలతో ప్రారంభమైంది. ఆనాటి సామాజిక ఆర్థిక పరిస్థితులకు అనుకూలంగా రచయిత్రులు చేసిన రచనలు, కథలు స్త్రీవాద సాహిత్య ప్రోద్భలానికి నాంది పలికాయని చెప్పవచ్చు. స్త్రీవాదం ఒక పటిష్ఠ ఉద్యమంగా 1980 నుంచి

ప్రారంభమైంది. స్త్రీలే స్త్రీల సమస్యల్ని చిత్రిస్తూ కథలు, నవలలూ, కవితలూ విస్తృతంగా రాయడం ఆనాటి తెలుగు సాహిత్యంలో ఒక ప్రధానమైన ధోరని అని చెప్పవచ్చు. ఆ ధోరణిలోంచి వెలువడినవే ఈ స్త్రీవాద కథలు.

**ఆశయాలు :**

- పురుషాధిక్యత నశించాలి.
- స్త్రీలు వివక్షతకు గురికాకుండా ఉండాలి.
- స్త్రీలు అబలలు కాదు సబలలు అనే భావన రావాలి.
- విద్య ఉద్యోగాలలో సమాన ప్రతిపత్తి రావాలి.
- స్త్రీలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం రావాలి.

**2. విషయ వివరణ :**

చిత్తూరు జిల్లాలో కొంతమంది రచయిత్రులు ఆనాటి సామాజిక పరిస్థితులను అప్పటి పురుషాధిక్యత సమాజంలో తీవ్రమైన అణచివేతకు గురవుతున్న స్త్రీల సమస్యల్ని, స్త్రీల పట్ల జరుగుతున్న దోపిడీని చిత్రించడానికి ప్రయత్నించారు. అందుకు కథా సాహిత్యం చాలా వరకు దోహదపడిందని చెప్పవచ్చు. వారు వారి కథా రచనల ద్వారా స్త్రీల సమస్యల్ని ప్రపంచానికి తెలియజెప్పాలనుకున్నారు.

స్త్రీవాద రచయిత్రుల కథలు స్త్రీ జీవిత వికాసానికి, చైతన్యానికి అంకురార్పణ చేశాయనటంలో సందేహం లేదు.

**3. చిత్తూరు జిల్లా స్త్రీవాద రచయిత్రులు :**

- ఎం.ఆర్. అరుణకుమారి
- డా॥. కె.వి. లక్ష్మీరాఘువ
- పుష్పాంజలి
- వసుంధరాదేవి
- యం.కె. దేవకి
- పద్మావతి వాచస్పతి

**ఎం.ఆర్. అరుణకుమారి :**

గ్రామసీమల్లోని కర్షక, కార్మికుల హక్కుల కోసం పోరాడి నాలుగు శతాబ్దాల కాలం అవిరళ కృషి సాగించిన 'పల్లెసీమ' వారపత్రిక సంపాదకులు, ప్రచురణ కర్త ప్రజాకవి శ్రీ యం. ఆర్. చంద్ర, శ్రీ యం.ఆర్. చంద్ర గార్ల నుంచి సాహితీ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న గారాల పట్టి ఎం. ఆర్. అరుణకుమారి గారు.

ఎం.ఆర్. అరుణకుమారి గారు జీవితం పట్ల, సమాజంలోని స్థితిగతుల పట్ల చక్కని అవగాహనా దృక్పథం కలిగిన రచయిత్రి. చెప్పదలచుకున్న విషయాన్ని స్పష్టంగా, సూటిగా చెప్పే నిజాయితీ కలిగిన స్త్రీవాద సాహితీమూర్తి అని చెప్పవచ్చు.

ఆమె కథా శిల్పం చాలా సులభశైలిలో అక్కడక్కడ సామెతలతో విషయాన్ని స్పష్టంగా వివరించేలా ఉంటుంది. మానవ హక్కులే మహిళా హక్కులు కావాలన్న తపనతో రాసిన కథా సంపుటి వేగుచుక్క.

వేగుచుక్క కథా సంపుటిలో "అమ్మ సిగ్గు" అనే కథలో ఒక కొడుకు తన స్వార్థపూరిత అవసరాల నిమిత్తం తన అమ్మ స్త్రీతనాన్నే ఫణంగా పెట్టిన దుర్మార్గుడు. అతని నీచబుద్ధిని, ఆడవారి యొక్క మనోవేదను ఈ కథ ద్వారా రచయిత్రి తెలియజేస్తుంది.

"సమిదలు" అనే కథలో ప్రణీత పాత్ర ద్వారా ఆడవాళ్ళు ఈ సమాజంలో "బురిడీ బాబా"ల మంత్రతంత్రాలని

నమ్మి మోసపోయి సమిదలుగా మిగిలిపోవటాన్ని తెలియజేస్తుంది. చివరికి ఆవేదన నుంచి పుట్టుకొచ్చిన ఆవేశానికి విచక్షణ కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ కథలో ప్రణీత పెళ్ళి అయిన తర్వాత చాలా రోజుల వరకు పిల్లలు కలగటం లేదని అత్తమామలు చెప్పటంతో ప్రణవానంద బాబా దగ్గరకు వెళుతుంది. తర్వాత ఆ బాబా మోసపూరితవాడని పత్రికలో చూసి తన గర్భానికి కారణం ఆ బాబానే అని తెలుసుకుని అత్తమామల సూటిపోటి మాటలు భరించలేక ఆత్మహత్యకు పాల్పడటం జరుగుతుంది. తనను చూడటానికి వచ్చిన వినిత (స్నేహితురాలు) ప్రణీతకు బుద్ధిమాటలు చెప్పి ధైర్యాన్ని నింపి తిరిగి తన జీవితంలో కొత్త ఆశల్ని చిగురింపజేస్తుంది.

"కేర్‌కేర్" అనే కథలో ఒక స్త్రీ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. పుట్టింది ఆడబిడ్డ అని రాత్రికి రాత్రే చెత్తకుప్పలో పడేసి వెళ్ళిపోతుంది. ఉదయం ఆ బిడ్డ అరుపు చూసి చెత్తకుప్ప చుట్టూ జనాలు చేరుతారు. ఆ బిడ్డ కేర్‌కేర్‌మంటూ అరుస్తూ ఉంటే ఆ అరుపు అమ్మా, కేర్‌మనగానే కేర్ తీసుకోవాల్సిన నువ్వే నన్ను ఎందుకు వదిలేశావమ్మా అంటూ తన తల్లిని ప్రశ్నిస్తున్నట్లుగా కథను చిత్రీకరించింది రచయిత్రి.

"సంక్రాంతి లేని రోజులు" అనే కథలో అమాయకపు ఆడపిల్లలు బలి అవుతున్న విధానాన్ని ఇలా చిత్రీకరించింది. తల్లిదండ్రులు తమ ఆడపిల్లను (రోజా)ను ఉన్నత కుటుంబంలో చిన్న పిల్లలను చూసుకునే పనిమనిషిగా నియమిస్తారు. రోజా ఈ సారి సంక్రాంతి పండుగకు తన తండ్రి వచ్చి తమ ఇంటికి తీసుకెళ్తారని పండుగ సంభరాలు సంతోషంగా తన ఇంట్లో వాళ్ళతో జరుపుకోవచ్చని సంబరపడుతుంది. వాళ్ళ నాన్న తనను తీసుకెళ్ళడానికి రావటం లేదని నిరాశ చెంది తను ఒక్కతే బస్సు ఎక్కి ఊరికి వెళ్ళడానికి బయలుదేరుతుంది. ఆ మరుసటిరోజు రోజా కనపడడం లేదన్న వార్త పత్రికలో రావటం జరుగుతుంది. "కాంక్రీటు జనారణ్యంలోకి అడుగుపెట్టిన ఆ అమాయకపు లేడికూన ఏ కామంధపులి వాత పడిందో" ఎవరు చెప్తారు అంటూ 'రోజా' పాత్ర ద్వారా రచయిత్రి తన ఆవేదనను వ్యక్తపరిచింది. ఆ ఇల్లు రోజా లేని సంక్రాంతిలా అయిపోయింది.

"శ్వేత" అనే పాత్ర ద్వారా "న్యాయపోరాటం" అనే కథలో "స్త్రీ అబల కాదు సబల, న్యాయం కోసం పోరాటం చేయగలదు, ఎంతదూరం అయినా వెళ్ళగలదు" అని తెలియపరిచింది.

అరుణకుమారి గారి మరొక కథా సంచలనం "వేగుచుక్క". వేగుచుక్క కథా సంపుటిలో "మాతృదేవోభవ" కథలో కులదీపకుడు కన్నతల్లిని మన్నన చేసిన వైనం, "పితృదేవోభవ" కథలో కుర్రవాడి పసి మనసులో నుంచి బయటపడిన సదాశయం. "శ్రీవారికి ప్రేమలేఖ"లో అమృతం కోసం మధిస్తే గరళం పెల్లుబికి వచ్చిన తీరు పాఠకులను కథ వైపు ఆకర్షితులను చేస్తాయి.

ఈమె రచనాశైలి నివురు కప్పిన నిప్పు లాంటిదని చెప్పవచ్చు.

**డా॥. కె.వి. లక్ష్మీరాఘవ :**

సమాజం ఎలా వుండాలో ఎలా ఉండకూడదో ఎలా ఉంటే బాగుంటుందో తెలుసుకొని రచనలు చేసిన రచయిత్రి శ్రీమతి లక్ష్మీరాఘవ. మనిషిలోని మంచితనాన్ని పెంపొందింపచేసి, ఉన్నత సంస్కారాలను అలవరచుకునేలా చేయటానికి సహకరించగలిగే అదు&భత ప్రక్రియ కథ అనేది రచయిత్రి అభిప్రాయం. అటువంటి కథా రచన ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని ఇవ్వాలని సమాజంలో మార్పు తీసుకురావాలిన లక్ష్మీరాఘవ గారు ప్రయత్నం చేశారు.

ప్రపంచంలో వెలకట్టలేని వాటిలో ముఖ్యమైనది తల్లిప్రేమ. ఆ తల్లి ప్రేమను వెలకట్టగలిగే తూనికలు ఉన్నాయా? ఈ ప్రపంచంలో లేవు. అటువంటి తల్లి ప్రేమను "భద్రమ్మ కొడుకు" ద్వారా రచయిత్రి సమాజానికి తెలియజేసింది.

నవమాసాలు మోసి మఋత్యువుతో పోరాడి, కని తన రక్తాన్ని పాలధారగా మలచి ఆకలి తీర్చి పెంచి పెద్ద చేసిన ఆ తల్లికి మాత్రమే తెలుస్తుంది. తల్లిపేగు బంధం.

బిడ్డ ముద్దల మూటగట్టే సుందరరూపుడైనా అష్ట వక్రుడైనా తల్లికి సమానమే. ఒకే ప్రేమను అందివ్వగలగుతుంది. ప్రాణం పెట్టగలుగుతుంది అనే విషయాన్ని ఈ కథలో తెలియజేసింది.

"అనుకోకుండా" అనే కథలో భర్త చనిపోవడంతో ఒంటరినయ్యానా అని బాధపడుతున్న శ్యామలకు తమ కూతుళు&ళ మేము నీకు ఎప్పుడూ అండగా ఉంటాము అని తెలియజేయటం ఆనందాన్నిస్తుంది. కూతుళు&ళ ఇద్దరూ అమ్మ (శ్యామల) పుట్టినరోజును ఒకే పండుగలా జరపటం తల్లి శ్యామలకు అమిత ఆనందాన్ని ఇచ్చింది. రచయిత్రి కథలోని కూతుళ్ళు మీరా, మాలా పాత్రల ద్వారా భారతీయ కుటుంబ పద్ధతి మారలేదని, ఉద్యోగరీత్యా దగ్గరగా ఉండే టైమ్ తక్కువయినా ఆప్యాయత పంచి ఇచ్చే మనసులకు కొరత లేదనీ, తల్లిదండ్రుల పట్ల ప్రేమని భారతీయుల యువత ఎప్పటికీ మరవలేదని తెలియజేసింది.

**పుష్పాంజలి :**

ఈమె మదనపల్లెలోని గవర్నమెంట్ కాలేజిలో జువాలజీ లెక్చరర్‌గా పనిచేస్తుండేవారు. ఆమె కాలేజీలో విద్యార్థిగా ఉన్నప్పటి నుంచి సాహిత్యంలో అభిరుచి వలన విశేషంగా గ్రంథపఠనం, నాటకాలలో పాల్గొనడం చేస్తూ ఉండేవారు. అలా నాటకా రచన మంచి కథానికా ప్రక్రియలోకి అడుగుపెట్టారు.

తమ కథా సాహిత్యం ద్వారా అప్పట్లో స్త్రీ పరిస్థితి పట్ల సంఘం చూపుతున్న బాధ్యతారాహిత్యాన్ని స్త్రీకి జరుగుతున్న అపకారాన్ని ఎత్తి చూపే ప్రయత్నం చేశారు.

ఈమె కథల్లో సంభాషణలు సహజమూ, స్వాభావికమూ చలాకీగా, పఠితులను ఆకట్టుకునేలా ఉంటాయి.

ఒక స్త్రీ ఈ సమాజంలో అడుగడుగునా మోసపూరిత మనుషుల మధ్య ఎలా వ్యవహరించాలి అనే విషయాన్ని "ఈక్వేషన్" అనే కథ ద్వారా తెలియజేస్తుంది.

"వైరుధ్యం" అనే కథలో "పారిపో పారిపో దూరతీరాలకు పారిపో... ప్రతీకారం నిప్పులా కాలుస్తోంది అందుకే పారిపో పారిపో అంటూ కవిత ద్వారా రచయిత్రి ప్రజానీకాన్ని ఆలోచింప చేస్తుంది. మనకు ఎదుటివారు ఎంత నష్టం కలిగించినా మన జీవితంలో జరిగిన సంఘటనను ఎదుటి వారి మీద రుద్ది వాళ్ళకు నష్టం కలిగించేలా ప్రవర్తించకూడదు. మనం దేనివల్ల బాధపడ్డామో అదే బాధను మనం ఇంకొకరికి ఇవ్వకూడదు అనే విషయాన్ని పుష్పాంజలి గారు "వసంత" అనే పాత్ర ద్వారా ఈ కథలో మనకు తెలియజేశారు.

"అలా ఇలా" అనే కథను పుష్పాంజలి గారు చాలా చమత్కారంగా రాశారు. ఈ కథలో కుటుంబరావు ఒక ప్రభుత్వ ఉద్యోగి. తన కుమార్తె రాజశ్రీ. భార్య గారాబంతో కూతురు అల్లారుముద్దుగా పెరిగింది. పెళ్ళి అయి అత్తవారింటికి వెళ్లిన కూతురు తండ్రికి ఉత్తరం రాస్తుంది. తాను ఆ పల్లెటూరులో ఉండనని తనకు నచ్చటం లేదని బోర్ కొడుతోందని తాను పుట్టింటికి వచ్చేస్తానని ఉత్తరం రాస్తుంది. తండ్రి తన కుమార్తెలో మార్పు తీసుకురావడానికి ఒక కథను రాసి పంపుతాడు. కథ పేరు "అలా ఇలా".

ఆ కథలో "అలా"లో నాయకి అహంకారంతో, గర్వంతో మసలుకుంటూ పుట్టింటిలో కాపురం పెట్టి విలాసాలకు, డబ్బు ఖర్చు పెడుతూ ఆలోచన లేని విచక్షణా జ్ఞానంతో భర్తను ఎదురించి తెగదెంపులు చేసుకున్న స్త్రీ.

"ఇలా"లో నాయకి అత్తను గౌరవిస్తూ పల్లెటూరులోని పచ్చని పొలాల మధ్య సంతోషకర వాతావరణంలో జీవిస్తూ భర్త మనస్సులో స్థానం సంపాదించుకున్న స్త్రీ అంటూ కుటుంబరావు తన కుమార్తెను ఎలా ఉండగలవో నీకు నువ్వే నిర్ణయించుకో అని ఉత్తరంలో తెలియజేస్తాడు. ఆ ఉత్తరం చదివిన కూతురు రాజశ్రీ తనను తాను మార్చుకుని

"అలా"లో నాయకి లా కాకుండా "ఇలా"లో నాయకిలా మారి తన జీవితాన్ని సంతోషమయం చేసుకుంటానని తండ్రికి థ్యాంక్స్ చెబుతుంది. తన తండ్రి తనకు కనువిప్పు కలిగించాడని ఆనందపడుతుంది. సంబరపడుతుంది. 'ఇలా'లో నాయకిలా జీవిస్తుంది. ఈ కథ పాఠకులకు చాలా ఆకర్షితులను చేస్తుంది.

"తల్లిదండ్రులు లేని పిల్లల జీవితాలు నరకం. మీరీ ఆడపిల్లల జీవితాలు అస్తవ్యస్తం అవుతాయి. ఇదే విషయాన్ని రచయిత్రి "ఏడవకూ... ఏడవకూ" అనే కథలో లక్ష్మీకాంతం పాత్ర ద్వారా తెలియజేస్తుంది.

లక్ష్మీకాంతం యుక్త వయసులో తండ్రి చనిపోవటం వాళ్ల అక్క ఆమెను తన మెట్టినింటికి తీసుకెళ్ళడం. అక్కడ కాంతం వాళ్ళ అక్క భర్త (బావ) తన స్నేహితుని భార్యకు పిల్లలు కలగటం లేదని వయసులో చాలా పెద్దవాడైన అతనికి కాంతంను ఇచ్చి పెళ్లి చేయాలనుకోవటం లక్ష్మీకాంతం భయంతో బావి ప్రక్కన కూర్చొని బోరుమని విలపించడం. తన బాధను పట్టించుకోకుండా "తన స్నేహితునికి బలవంతంగా ఇచ్చి పెళ్ళి చేస్తారు".

ఆ ఇంట్లో మొదటి భార్య కాంతంని పనిమనిషిలా చూడటం ఆమె ఆ ఇంట్లో బతికి ఉన్న జీవచ్ఛవంలా గడపటం కొద్దిరోజులకి ఆ ముసలిభర్త చనిపోయినా కన్నీరు కార్చనటువంటి పరిస్థితి తనది. వాళ్ళ నాన్నమ్మ చిన్నప్పుడు పాడిన పాట "ఏడవకు ఏడవకు ఎర్రి నా తల్లి ఏడిస్తే నిన్నెవరు ఎత్తుకుంటారు" పాటను తలచుకుంటూ తన బతుకును గడిపేస్తూ ఉంటుంది. ఈ కథలో కాంతం పాత్ర పాఠకుల మనస్సును చలింపచేస్తుంది.

**వసుంధరా దేవి :**

తెలుగులో తాత్విక స్పర్శతో కథలు రాసిన స్త్రీవాద రచయిత్రి వసుంధరా దేవి. చిత్తూరు జిల్లా మదనపల్లె ప్రాంతం వీరిది.

వసుంధరాదేవి కథల్లో సహనం, సంయమనం ఎక్కువగానే ఉంటాయని చెప్పవచ్చు. సంభాషణలు ఎక్కువ సందర్భాలలో మనోగతం రూపంలో ఉంటాయి. ఈ ధోరణి వసుంధరా దేవి కథల్లో చాలా ఎక్కువగానే కన్పిస్తుంది. అలాగే మనసు తమ బాధను ఫిర్యాదుగా ప్రపంచానికి మనోగత సంభాషణ రూపంలోనే వ్యక్తం చేస్తుంది. ఉదాహరణకు 'బదిలీ', 'చెరువు దగ్గర' కథల్లోని ఈ వాక్యాలలో చూడవచ్చు.

వీరి కథల్లో 'చెరువు దగ్గర', 'గాలిరథం', 'బ్రిడ్జిక్రింద', 'తోలుబొమ్మలు', 'కనిపించని నిజాలు' చాలా ప్రసిద్ధిగాంచాయి.

**యం.కె. దేవకి :**

దేవకి గారు తెలుగు తులనాత్మక సాహిత్యశాఖలో (మే 2001-మే 2004) అధ్యక్షురాలిగా ఉన్నారు. అప్పుడు పనుల ఒత్తిడిలో సతమతమవుతున్న రోజుల్లోనే విరామం దొరికించుకుని కథలు రాశారు.

మహాసముద్రం దేవకి గారు బ్రతుకును ఒక తాత్విక దృష్టికోణంలో చూసి రచన చేయలేదు. ఆమె దృష్టిలో బ్రతుకంటే ఓ అన్వేషణ, విస్మయం. తాము చూచిన, పొందిన అనుభవాలనే వారు ఇందులో ప్రామాణికంగా పొందుపరిచారు.

"టెన్షన్" అనే కథలో ఆధునిక యాంత్రికయుగంలో మధ్యమవర్గం మహిళ బ్రతుకులో సంఘర్షణని సమర్థవంతంగా చిత్రీకరించారు. శ్యామల మనస్సును చిత్రిస్తూ "మగమహారాజులు ఎంజాయ్ చేయడానికే పుట్టారు. ఇల్లు గురించి పిల్లల గురించి అసలు పట్టించుకోరు" అని మనసులోనే గొణుక్కున్నా, బ్రతుకులో కష్టసుఖాల్ని 'అందరూ పంచుకుని, అందరూ ఎంజాయ్' చేయాలన్నదే ఆమె మనసులో అభిప్రాయం, ఆంతర్యం. ఆమెలో ద్వేషం లేదు. అందరూ తమ బాధ్యతల్ని తెలుసుకునేలా చేసే పట్టుదల మాత్రమే కన్పిస్తుంది.

మరోకథ "సంకెళ్ళు" కథలో రచయిత్రి సంకెళ్ళు వేసి కామాన్ని అదుపులో పెట్టవచ్చునుకోవడం వట్టి భ్రమ. ఈ భ్రమ కారణంగానే ఆడవాళ్ళు కాళ్ళకు గొలుసులు వేసే పద్ధతి వచ్చింది. ఈ కథలో రచయిత్రి పురుషులకు ఎందుకు

ఇలా గొలుసులు బిగించరని వాచ్చంగా ఎక్కడా ప్రశ్నించకుండా, మగవాడి గొలుసులకి ఓటమినిచ్చిన బ్రతుకులోని వైచిత్రిని ధ్వని పూర్వకంగా తెలిపారని చెప్పవచ్చు.

ఈమె రచించిన కథలో 'అంగడి సరుకు', 'గూటిలో గువ్వ', 'ముళ్లకంప', 'రాబందు' మొదలునవి చాలా ప్రసద్ధి చెందిన కథలు అని చెప్పవచ్చు.

**పద్మావతి వాచస్పతి :**

ఈమె 'జ్ఞాననేత్రం' సంపుటి ద్వారా రాధ, జీవితానికి అర్థం, మనుషులు-మమతలు, జ్ఞాననేత్రం, మనిషి దేవుడు మొదలగు కథలు అందించారు.

**3. ముగింపు :**

రచయిత్రులు తమ కథల ద్వారా పురుషాధిక్యాన్ని తగ్గించాలనుకున్నారే కాని పురుష సంఘానికి, పురుషులకు వ్యతిరేకంగా కాదు. అప్పటి సమాజంలో స్త్రీలపై జరుగుచున్న అత్యాచారాలకు అడ్డువేయాలనుకున్నారే తప్ప పురుషుల మనోభావాలు దెబ్బతీయాలని ఆశించలేదు. స్త్రీల సమస్యల్ని ఎత్తిచూపుతూ వారికి స్వేచ్ఛ కావాలి సమానత్వం కావాలి అని పోరాటం చేసి స్త్రీల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని చెప్పవచ్చు. ఆనాటి స్త్రీకి ఈనాటి స్త్రీకి ఎంతో వ్యత్యాసం ఉంది. ఆనాటి స్త్రీ వంటింటికి కుందేలుగా జీవితాన్ని గడిపింది. ఈనాటి స్త్రీ చంద్రమండలంలోనే అడుగుపెట్టి అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతోంది. దీనికి కారణం, ఒక విధంగా స్త్రీవాద రచయిత్రులు, స్త్రీ సంఘాల కృషి, పోరాటం అని చెప్పవచ్చు.

**ఆధార గ్రంథాలు :**


1. సాగరకోయిల, యం.ఆర్. అరుణకుమారి, పృథ్వీ పబ్లికేషన్స్, 2003.
2. జ్ఞాననేత్రం, పద్మావతి వాచస్పతి, విక్టరీ ప్రెస్, 1965.
3. నా వాళ్ళు, డా॥. లక్ష్మీరాఘవ, జయంతి పబ్లికేషన్స్, 2014.
4. యం.కె. దేవకి, యం.కె. దేవకి, దీప్తి టెక్నికల్ ప్రింటర్స్, 2005.


★★★

భావవీణ
BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/

# డిజిటల్ యుగంలో తెలుగు సాహిత్యం



కళ్ళెం ధనోజ
అతిథి అధ్యాపకురాలు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల(స్వ), నల్లగొండ.

సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.O.A) : 28-03-2026 ప్రచురణ (D.O.P) : 01-04-2026

**వ్యాస సంగ్రహం :**

పుస్తకము నుంచే స్క్రీన్ కి, సభ నుండి సోషల్ మీడియాకి, పాఠకుల నుండి “ఫాలోవర్స్” వరకు ఈ ప్రయాణమే డిజిటల్ యుగం. ఇది సాహిత్యానికి కొత్త వేదిక. ఈ యుగంలో రచయిత - ప్రచురణ కర్త - పాటకుడు అనే మద్యస్థ వ్యవస్థ తొలి పోయింది. రచయిత నేరుగా పాఠకుడితో మాట్లాడగలుగుతున్నారు. స్పందన తక్షణమే లభిస్తుంది. ఈ డిజిటల్ యుగంలో తెలుగు సాహిత్యం లో నిశ్శబ్ద విప్లవం వచ్చింది. ఒకప్పుడు పుస్తకాల్లో బంధీలుగా ఉన్న తెలుగు పదాలు ఇప్పుడు మొబైల్ స్క్రీన్ పై స్వేచ్ఛగా తిరుగు తున్నారు. అప్పట్లో కవి తన కలంను పదును పెట్టేవాడు.. ఇప్పుడు మాత్రం ఇంటర్నెట్ స్పీడ్ ని పరీక్షించుకుంటున్నారు. డిజిటల్ వేదికలైనా బ్లాగులు, పేస్ బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రాం, యూట్యూబ్ మొదలుకున్నవి తెలుగు సాహిత్యానికి కొత్త ఊపిరి పోశాయి.

**కీలకాంశాలు :**

డిజిటల్, నిశ్శబ్ద విప్లవం, స్విట్టర్, ట్విట్ సాహిత్యం, రీల్స్ కవిత్వం, మౌఖిక సంప్రదాయ, వ్యంగ్యం.

## 1. ప్రవేశిక :

సాహిత్యం కాలానికి అద్దం. కాలం మారినప్పుడు సాహిత్య రూపం, భాష, ప్రసారం మారటం సహజం. ముద్రణ యుగం నుంచి డిటిజల్ యుగానికి మారుతున్న ఈ దశలో తెలుగు సాహిత్యం ఒక విప్లవాత్మక పరిణామాన్ని అనుభవిస్తోంది. పుస్తకం నుంచి స్క్రీన్‌కి, సభ నుంచి సోషల్ మీడియాలోకి, పాఠకుడు నుంచి “ఫాలోవర్” వరకు వచ్చిన ఈ ప్రయాణమే డిజిటల్ యుగంలో తెలుగు సాహిత్య వికాసం. డిజిటల్ యుగం - సాహిత్యానికి కొత్త వేదిక. డిజిటల్ యుగం సాహిత్యానికి ప్రసార స్వేచ్ఛను ఇచ్చింది. ఒకప్పుడు ప్రచురణకర్త. పత్రిక, వేదిక లేకుండా రచయితకు గుర్తింపు రావడం కష్టమైంది. కానీ నేడు ఒక మొబైల్ ఫోన్, ఇంటర్నెట్ కనెక్షన్ ఉంటే చాలు - కవి, కథకుడు, విమర్శకుడు కావచ్చు.

ఈ యుగంలో - రచయిత - ప్రచురణకర్త - పాఠకుడు అనే మధ్యస్థ వ్యవస్థ తొలగిపోయింది. రచయిత నేరుగా పాఠకుడితో మాట్లాడగలుగుతున్నాడు. స్పందన తక్షణమే లభిస్తోంది. డిజిటల్ యుగంలో తెలుగు సాహిత్యం ఒక నిశ్శబ్ద విప్లవాన్ని అనుభవిస్తోంది. ఒకప్పుడు పుస్తకాల్లో బందీగా ఉన్న పదాలు, ఇప్పుడు మొబైల్ స్క్రీన్‌లపై స్వేచ్ఛగా తిరుగుతున్నాయి. అప్పట్లో కవి తన కలాన్ని పదునుపెట్టుకునేవాడు; ఇప్పుడు మాత్రం నెట్ స్పీడ్‌ని పరీక్షించుకుంటున్నాడు.

**2. విషయ వివరణ :**

**2.1 డిజటిల్ యుగంలో తెలుగు సాహిత్యం మార్పులు :**

కాలం మారింది, కాలానికి తగ్గట్టే సాహిత్యరూపం కూడా మారింది. “ఒకప్పుడు కవిత చదవడానికి సమయం చూసుకునేవారు. ఇప్పుడు కవిత కనిపించడానికి టైమ్‌లైన్ సరిపోతుంది”. డిజిటల్ వేదికలు తెలుగు సాహిత్యానికి కొత్త ఊపిరి పోశాయి. ప్రచురణకర్తల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా, రచయిత నేరుగా పాఠకుడి ముందుకు వచ్చాడు. బ్లాగులు, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ మొదలగు వేదికలు సాహిత్యానికి పాఠకుడిని దగ్గర చేశాయి. ఎవరి గొంతు వారిదే, ఎవరి పదం వారిదే అన్న భావన బలపడింది.

**2.2 బ్లాగులో తెలుగు సాహిత్యం :**

బ్లాగుల కాలంలో రచయిత తన సాహిత్యానికి తానే వేదిక, తానే ప్రేక్షకుడు. అక్కడ భావం స్వేచ్ఛగా ప్రవహించింది. కొన్నిసార్లు విమర్శ తక్కువగా ఉండి, స్వీయ సంతృప్తి ఎక్కువగా కనిపించినా, కొత్త రచయితలకు అది ధైర్యం ఇచ్చిన వేదికగా నిలిచింది.

బ్లాగులో కవి ఒంటరిగా రాస్తాడు
కానీ ఆ ఒంటరితనం ఇంటర్నెట్‌లో బహిరంగమే

**2.3 ఫేస్‌బుక్‌లో తెలుగు సాహిత్యం :**

ఫేస్‌బుక్ వచ్చాక సాహిత్యం సభల నుంచి టైమ్‌లైన్‌లోకి వచ్చింది. కవిత పఠనానికి ముందు ‘లైక్’ వచ్చింది. విమర్శకు ముందు ‘షేర్’ వచ్చింది. ఇక్కడ కవిత చదవకుండానే మెచ్చుకోవడం ఒక అలవాటుగా మారింది. అయినా, అదే వేదిక సామాజికక వేదనలను, రాజకీయ స్పందనలను వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. ఫేస్‌బుక్ పాఠకుడిని మౌనంగా ఉండనివ్వలేదు. లైక్, కామెంట్, షేర్‌ల ద్వారా పాఠకుడు తన అభిప్రాయాన్ని వెంటనే వ్యక్తపరుస్తున్నాడు. దీనివల్ల రచయిత తన రచన ప్రభావాన్ని తక్షణమే తెలుసుకునే అవకాశం లభించింది. ఈ ప్రత్యక్ష స్పందన సాహిత్యంలో కొత్త చైతన్యాన్ని తెచ్చింది.

ఫేస్‌బుక్‌లో కవిత గొప్పదా కాదా అన్నది కాదు,
ఎంతమందికి కనిపించిందన్నదే ప్రశ్న

**2.4 ట్విట్టర్‌లో తెలుగు సాహిత్యం :**

ట్విట్టర్‌లో తెలుగు సాహిత్యం అక్షరాల డైట్‌లోకి వెళ్లింది. తక్కువ మాటల్లో ఎక్కువ భావాన్ని చెప్పే ప్రయత్నం పెరిగింది. సూక్తులు, మినీ కవితలు, హైకూలు విస్తృతంగా వచ్చాయి. అయితే ఆలోచనకంటే స్పందన వేగంగా ఉండటం వల్ల లోతు కొంత తగ్గిందన్న విమర్శ కూడా ఉంది. ట్విట్టర్ ప్రధాన లక్షణం అక్షర పరిమితి. ఈ పరిమితి రచయితను విస్తృత వివరణల నుంచి సంక్షిప్తత వైపు నడిపించింది. ఒకటి రెండు వాక్యాల్లోనే లోతైన భావాన్ని వ్యక్తపరచే ప్రయత్నం తెలుగు రచనలో బలంగా కనిపించింది. దీనివల్ల సూక్తులు, వ్యంగ్య వ్యాఖ్యలు, సంక్షిప్త కవిత్వం వంటి రూపాలు విస్తరించాయి. మాటల బరువు తగ్గినా, భావాల బరువు పెరిగింది.

కొత్త రచనా శైలుల ఆవిర్భావం ట్విట్టర్ వచ్చిన తర్వాత "ట్వీట్ సాహిత్యం" అనే కొత్త భావన ఏర్పడింది. ట్వీట్ కవితలు, ట్వీట్ సూక్తులు, థ్రెడ్ రూపంలో వచ్చే చిన్న వ్యాసాలు తెలుగు సాహిత్యంలో కొత్త ప్రక్రియలుగా మారాయి. ఇవి సంప్రదాయ కవిత్వంలా దీర్ఘంగా ఉండకపోయినా, సమకాలీన అంశాలను తక్షణమే పట్టించుకునే శక్తిని కలిగి ఉన్నాయి.

**ట్విట్టర్ కవిత**

చదివేలోపే అయిపోతుంది
ఆలోచించడానికి మాత్రం ఆలస్యం చేస్తుంది

**2.5 ఇన్‌స్టాగ్రామ్‌లో తెలుగు సాహిత్యం :**

ఇన్‌స్టాగ్రామ్‌లో సాహిత్యం మరింత అందంగా కనిపించసాగింది. పదం కన్నా ఫాంట్ ముఖ్యమైంది. భావం కన్నా రంగు ఆకర్షణీయమైంది. కవిత దృశ్యంలో కలిసి ఒక కొత్త అనుభూతిని ఇచ్చింది. అయితే ఈ అందం మధ్యలో భావ లోతు మెల్లగా వెనక్కి నెట్టబడుతున్నదన్న సందేహం కూడా తలెత్తుతోంది. ఇన్‌స్టాగ్రామ్ వల్ల "ఇమేజ్ కవిత్వం", "రీల్స్ కవిత్వం", "వాయిస్-విజువల్ రచనలు" వంటి కొత్త ప్రక్రియలు రూపుదిద్దుకున్నాయి. పదం, చిత్రం, సంగీతం కలిసి ఒక సమగ్ర అనుభూతిని సృష్టిస్తున్నాయి. ఇది సాహిత్యాన్ని ఏకైక మాధ్యమం నుండి బహుళ మాధ్యమ కళగా మార్చింది.

**యువత భావజాలం మరియు సాహిత్యం :** ఇన్‌స్టాగ్రామ్ యువత ప్రధానంగా వినియోగించే వేదిక కావడంతో, తెలుగు సాహిత్యం యువత భావజాలాన్ని ఎక్కువగా ప్రతిబింబిస్తోంది. స్వీయ అన్వేషణ, మానసిక ఒత్తిడి, ప్రేమ సంబంధాల సంక్లిష్టత వంటి అంశాలు సాహిత్యంలో ప్రాధాన్యం పొందాయి. ఈ రచనలు సమకాలీన యువ సమాజానికి ఒక భావోద్వేగ దస్తావేజులుగా నిలుస్తున్నాయి.

ఇన్‌స్టాగ్రామ్ కవి
కళ్లకు నచ్చుతుంది
మెదడుకు టైమ్ తీసుకుంటుంది

**2.6 యూట్యూబ్‌లో తెలుగు సాహిత్యం :**

యూట్యూబ్ తెలుగు సాహిత్యానికి మౌఖిక సంప్రదాయాన్ని తిరిగి తీసుకొచ్చింది. కవితలు వినిపించాయి, కథలు చెప్పబడ్డాయి, సాహిత్య ప్రసంగాలు వీడియోలయ్యాయి. అయితే ఇక్కడ కవిత కన్నా గొంతు, భావం కన్నా ప్రజెంటేషన్ ఎక్కువ ప్రభావం చూపుతోంది. యూట్యూబ్ ప్రధానంగా వీడియో ఆధారిత మాధ్యమం. ఈ వేదిక సాహిత్యాన్ని కేవలం చదివే అంశంగా కాకుండా, వినే - చూసే కళగా మార్చింది. కవితల వాచకం, కథా వర్ణన, సాహిత్య ప్రసంగాలు వీడియో రూపంలో ప్రజల ముందుకు రావడం వల్ల సాహిత్యం మళ్లీ వాచిక సంప్రదాయాన్ని సంతరించుకుంది. వాచిక సాహిత్యానికి పునర్జన్మ పూర్వం హరికథలు, బుర్రకథలు, జానపద గేయాలు ప్రజల్లో ప్రాచుర్యంలో ఉండేవి. యూట్యూబ్ ఈ వాచిక సంప్రదాయాన్ని ఆధునిక రూపంలో తిరిగి తీసుకొచ్చింది. కవులు తమ కవితలను స్వయంగా చదివి వినిపించడం, కథకులు కథను భావోద్వేగ్యంతో చెప్పడం వల్ల సాహిత్యానికి కొత్త జీవం వచ్చింది.

"యూట్యూబ్‌లో
కవిత బాగుంటే సరిపోదు,
వాయిస్ కూడా నచ్చాలి"

ఈ మొత్తం ప్రయాణంలో తెలుగు భాష కూడా మారింది. సరళత పెరిగింది, మాండలికాలు వెలుగులోకి వచ్చాయి, ఇంగ్లీష్ పదాలు సహజంగా కలిసిపోయాయి. ఇది భాషకు ప్రమాదమా లేక జీవత్వమా అన్న చర్చ కొనసాగుతూ ఉంది.

డిజిటల్ తెలుగులో
భావం ఉంది
స్పెల్లింగ్‌కు మాత్రం సెలవు ఉంటుంది

అయితే డిజిటల్ సాహిత్యానికి కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. నాణ్యత కన్నా సంఖ్యకు ప్రాధాన్యం పెరగడం, లోతైన విమర్శ తగ్గిపోవడం, తాత్కాలిక ప్రసిద్ధి కోసం సాహిత్యం రాయడం వంటి ప్రమాదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

లైక్‌లు ఎక్కువైతే
కవిత గొప్పది అనుకుంటున్నారు

**3. ఉపసంహరణ :**

మొత్తానికి డిజిటల్ యుగంలో తెలుగు సాహిత్యం రూపం మార్చుకుంది గానీ ఆత్మను కోల్పోలేదు. పుస్తకం నుంచి పోస్టుకు, కలం నుచి కీబోర్డ్‌కు మారినా, మనిషి భావలను వ్యక్తపరచాలనే తపన మాత్రం అదే. అల్గారిథమ్ పని చేసినట్టే. అన్ని లోపాల మధ్య కూడా డిజిటల్ యుగం తెలుగు సాహిత్యానికి ఇచ్చిన అవకాశాలు అపారమైనవి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు పాఠకులను ఒకే వేదికపైకి తెచ్చింది. అణగారిన గొంతులకు స్వరం ఇచ్చింది. యువతను సాహిత్యానికి దగ్గర చేసింది.

సాహిత్యం మారలేదు,
మనం చదివే విధానమే మారింది

పదం స్క్రీన్‌పైకి వచ్చింది. భావం వైరల్ అయింది, కవి ప్రపంచవ్యాప్తంగా వినిపించాడు, కనిపించాడు. ఇది సాహిత్యానికి ఒక సవాల్ అయినప్పటికీ ఒక అపూర్వ అవకాశమూ. డిజిటల్ వేదికలను సాహిత్య బాధ్యతతో వినియోగిస్తే, తెలుగు సాహిత్యం భవిష్యత్తులో మరింత విస్తారంగా వికసిస్తుంది.

**ఆధార గ్రంథాలు :**


1. డా॥. కాత్యాయనీ విద్మహే - "డిజిటల్ వేదికలలో స్త్రీల సాహిత్యం స్వరం"
2. ఎన్. వేణుగోపాల్ - "ఫేస్‌బుక్ కవిత్వం : సాహిత్యమా? సంచలనమా?"
3. యండమూరి వీరేంద్రనాథ్ - సాహిత్యం - సమాజం - సాంకేతికత.
4. తుమ్మేటి రఘునాథరెడ్డి - డిజిటల్ మీడియా మరియు తెలుగు సాహిత్య ప్రజాస్వామీకరణ.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# తెలంగాణ ధూం ధాం ప్రదర్శనలు, పాటల్లో సామజిక చైతన్యం

**బంటు నర్సిములు**
పరిశోధక విద్యార్థి, తెలుగుఅధ్యాపకులు, ప్రభుత్వ డీగ్రీ కళాశాల,
కొడంగల్ వికారాబాద్ జిల్లా.

**సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.A.O) : 28-03-2026 ప్రచురణ (D.O.P) : 01-04-2026**

**వ్యాస సంగ్రహం :**

జానపద సాహిత్యంలో విభిన్న రకాల ప్రక్రియ లున్నాయి. అవి జానపద గేయాలు, పాటలు, కథలు, సామెతలు, పొడుపు కథలు, కళలు, కళారూపాలు, జానపద నృత్యాలు మొదలగునవి. ప్రాంతాలను బట్టి నృత్యాలు అనేక రకాలున్నాయి. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క నృత్యం చేస్తుంటారు. ఇవి పాటలకు అనుగుణంగా లయబద్ధంగా నృత్యాలు చేస్తుంటారు నృత్య కళాకారులు. జానపద, సాంస్కృతిక కళలు, కళా రూపాలు మానవ శ్రమ నుండి పుట్టి పురుడు పోసుకొన్నవే. మానవ వికాసానికి, శ్రమ నుంచి సేద తీరడానికి కళలను శ్రమజీవులే సృష్టించుకున్నారు. ప్రకృతిలో విహరిస్తూ పాటలు అల్లిన కష్టజీవులు, చెట్టు నుండి పుట్టవరకు అన్నింటిని తమ జానపదంలో శిల్పంగా తీర్చిదిద్దారు. మిగిలిన సాహిత్య ప్రక్రియలకంటే పాటకు ఉండే ఆకర్షణ గుణం తెలంగాణ ప్రజలను ఒక్కటి చేయగలిగింది. పోరాట పాటకు ఒక ఒరవడిని ఏర్పరచిన గద్దర్ తెలంగాణ ఉద్యమంలో అనేక మంది కళాకారులు రూపొందడానికి ప్రేరణగా నిలిచాడు. పాట తెలంగాణకు జరిగిన జరుగుతున్న అన్యాయాలను విడమరిచి చెప్పింది. ఈరోజు ప్రజావాగ్గేయ కారులు సృజించిన సాహిత్యం అత్యంత శక్తి వంత మైంది కావడం మూలంగా అనేక పాటలు ప్రజల నిత్య జీవితంలో భాగమయ్యాయి.

“సాహిత్యప్రక్రియల్లో పాట పండిత పామర రంజకంగా వర్ధిల్లుతుంది. శ్లోకం కన్నా పద్యం కన్నా పురాతనమైనది పాట. ధూం ధాం వంటి ప్రదర్శనలు, పాటలు ఈ తరం తెలంగాణ యువకులకు, విద్యార్థులకు వెనుకటి తెలంగాణ పల్లెలు, జనజీవనం, కట్టుబాట్లు, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఏ విధంగా ఉండేవో తెలుపుతూ సమకాలీన సమాజాన్ని ధూంధాం ప్రదర్శనలు, పాటలు చైతన్యం చేస్తున్నాయి.

**Keywords :**

ధూంధాం ప్రదర్శనలు, సామాజిక వాస్తవికత, జానపద కళారూపాలు, ఆర్థిక సమానత్వం, గోరుకొయ్యలు, మోటగిలక, పల్లె మట్టి వాసనలు, తంగేడు పువ్వులు, శ్రమైక సౌందర్యం ప్రపంచీకరణ.

**ఉపోద్ఘాతం :**

తెలంగాణ కళలకు నిలయం. కళాకారులకు స్వర్గదామం. తెలంగాణలో ప్రపంచానికి తెలియని నైపుణ్యంతో కూడిన ఇటువంటి ఎన్నో కళలు మరెంతో మంది కళాకారులు ఉన్నారు. తెలంగాణలో కులాలు, ఉప కులాల మధ్య సాంస్కృతిక బదిలీకి, ఆర్థిక బదిలీకి ఈ కళలు వారధిగా పని చేస్తున్నాయి. అయితే సాంకేతిక విప్లవం, సామాజిక మాధ్యమాలు ఈ కళలు ఆదరణ కోల్పోడానికి కారణం అవుతున్నాయి. అంతేకాకుండా ఈ కళలు, కళాకారుల గురించి తెలియజేసే సరైన సాహిత్యం లేక ప్రాచీన కళలు, కళాకారుల నైపుణ్యాలు మరుగున పడుతున్నాయి.

ధూంధాం కళారూపాలు ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులను, స్త్రీల పరిస్థితులను, మానవ సంబంధాలను సామాజిక రుగ్మతలను తెలియజేసేవి. ఆయకాలాల్లో వస్తున్న సమూల మార్పులను తెలుపేవి. తెలంగాణలోని కళలు ఆర్థిక ప్రాముఖ్యం కలిగినవి. ఈ కళారూపాల ప్రదర్శన ద్వారా ద్రవ్యం బదిలీతో పాటు వివిధ సామాజిక వర్గాల మధ్య ఆర్థిక సమానత్వానికి దోహదపడేవి. గ్రామాల్లో ఉన్నత కులాలవారు వారి ఆర్థికస్థితిని ఈ కళారూపాలను ప్రదర్శించే వెనుకబడిన బలహీన వర్గాల వారితో పంచుకుంటారు. ఈ విధంగా ఆర్థిక సమానత్వం సాధిచడంలో, దారిద్ర్యాన్ని తొలగించడంలో ఈ కళారూపాలు దోహదపడుతున్నాయి.తెలంగాణలో ధూంధాం ప్రదర్శనలు ప్రజలను చైతన్యవంతం చేశాయి. తెలంగాణ ఉద్యమ పోరాటానికి ఒక ఒరవడిని ఏర్పరచినాయని చెప్పడంలో అతిశయోక్తిలేదు.

**ధూంధాం ప్రదర్శనలు పాటలు – ఆదరణ :**

తెలంగాణ ధూం ధాం తొలి ప్రదర్శన 2002 సెప్టెంబర్ 30న కామారెడ్డిలో ప్రదర్శించడం జరిగింది. ఈ సభకు సుమారు 50వేల మందికి పైగా జనం హాజరైనారు. తెలంగాణ ధూం ధాం సభను ఆ తర్వాత హైదరాబాద్లోని 'తెలుగు లలిత కళాతోరణం' ఓపెనర్ ఆడిటోరియం (పబ్లిక్ గార్డెన్)లో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో గద్దర్ సహ తెలంగాణ కళాకారులు, గాయకులంతా పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులంతా వేదిక పైన కాకుండా సభలో కూర్చోవడం 'తెలంగాణ ధూం ధాం' ప్రారంభంలో రసమయి బాలకిషన్, అంతడుపుల నాగరాజుల కృషి, కేసీఆర్ మార్గదర్శకత్వంలోనే 'తెలంగాణ ధూం ధాం' ప్రారంభమైనా ఆ తర్వాత కాలంలో ఇదొక కళాకారుల ఉద్యమకారుల సమిష్టి కృషిగా కొనసాగింది. ప్రఖ్యాత తెలంగాణ కవి గూడ అంజయ్య ధూం ధాం గురించి ఇలా వ్యాఖ్యానించారు. ''తెలంగాణ ధూం ధాం' రూపకల్పనతో పాటు సభా నిర్వహణను భుజాలపై వేసుకున్న రసమయి బాలకిషన్ ఒక కొత్త కెరటం. ఒక కొత్త నాయకత్వం.

తెలంగాణ కళాకారులందరిని ఒకే వేదికమీదికి తెచ్చిన రసమయి బాలకిషన్ కృషి చారిత్రక ప్రాధాన్యత సంతరించుకుంది. 'తెలంగాణ ధూం ధాం' అనేది ఒక సమిష్టి కృషి. ప్రజా యుద్ధనౌక, వాగ్గేయకారుడు గద్దర్ మొదలుకుని ఎందరో కళాకారుల చెమటచుక్కల, ఆలోచనల ఫలితమిది. ఊరు మనదిరా గూడ అంజన్న, పల్లె కన్నీరు గోరటి వెంకన్న, చూడచక్కని తల్లి అందెశ్రీ, వందనాలమ్మ జయరాజు, నీ ఆరు గుర్రాలు- వరంగల్ శంకరన్న, తయందతై - వరంగల్ శ్రీను, నేలమ్మ - రచ్చభారతి, ఏపీ మన పల్లెల్లోన - రసమయి బాలకిషన్, శాంతికవిత - నిర్నాల కిషోర్, రమాదేవి, చీకోటి కృష్ణ, ఎ.నాగరాజు బృందం, ఆకునూరి దేవన్న, గర్జన, దయా నర్సింగ్, బిక్షపతి, అశ్విని, అంతడుపులు జంగిరెడ్డి, స్వర్ణరెడ్డి, ఆడదాం డప్పుల దరువెయ్యిరా అన్న ఉద్యమాల గాయని - విమలక్క, సంతోష్, అరుణోదయ ప్రజా కళామండలి, గుస్సాడి, గోండు నృత్యాలు, లంబాడి ఆట పాటలు, పీర్లపండుగ, దూల ఆటలు, కోలాటలు ఒకటేమిటి ఎన్నో కళారూపాలతో, ఎందరో కళాకారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం తెలంగాణ ప్రజలను చైతన్యం పరిచారు.

ఇటు రాజకీయంగా ప్రజా ఉద్యమంగా ఏవరైన, ఏ పార్టీఅయిన ఎవరి సిద్ధాంతం వారికున్న తెలంగాణ ఆకాంక్షను

తెలియజేయలంటే కళాకారులు మారినా, కళారూపం మాత్రం అదే, సాహిత్యం అదే ఇలా ధూంధాం ప్రస్థానం కొనసాగింది. ధూంధాం అనే కళారూపాల ద్వారా అనేక అంశాలు ఈ వ్యాసం ద్వారా వెలుగులోనికి వచ్చాయి.

**ధూంధాం పాటల్లో సామాజిక చైతన్యం :**

ధూంధాం కళారూపాలలో సామాజిక అంశాలు ఇమిడి ఉంటాయి. సంస్కృతిక సంశ్లేషతకు తోడ్పడుతున్నాయి. మానవ సంబంధాల ప్రాధాన్యత తెలియజేసే అంశాలు జీవులపట్ల చూపించాల్సిన అహింసా విధానం, జంతువుపై ప్రేమ విశ్వమానవ సౌభ్రాతృత్వం, విశ్వశాంతి మొదలైన ఉన్నత ఆదర్శాలు ఈ కళా రూపాల ద్వారా ప్రచారం చేయబడుతున్నాయి. ప్రజల్లో రాజకీయ చైతన్యం ఈ కళారూపాల ద్వారానే వ్యాప్తిలోకి వచ్చింది.

పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల
నా తల్లి బందీయై పోతుందో కనిపించని కుట్రల...
కుమ్మరి వాములు తుమ్మలు మొలిసెను
కమ్మరి కొలిమిల దుమ్ము బేరెను
పెద్ద బాడిస మొద్దు బారినది
సాలెల మగ్గం సడుగులిరిగినవి
చేతివృత్తుల చేతులిరిగిపాయే నా పల్లెల్లోనా
అయ్యో గ్రామ స్వరాజ్యం గంగలోన పాయే ఈ దేశంలో - గోరటి వెంకన్న

గోరటి వెంకన్న "పల్లె కన్నీరు పెడుతుందో'.. పాట గీతంలో కూలిపోయిన చేతివృత్తుల చిట్టా అంతా వుంది. సామ్రాజ్యవాద విషం" గ్రామస్వరాజ్యాన్ని ఏలా నష్ట పరుస్తున్నయో చెప్పాడు కవి. చేతిలో పని లేని పల్లె వలసపోవలసిన పరిస్థితులను కళ్ళకు గట్టిండు కవి.

కాళీదాస కావ్యాలకు భాష్యాలను రాసినట్టి
'మల్లినాథసూరి' మా మెతుకు సీమ కన్నబిడ్డ
ధూళికట్టనేలినట్టి బౌద్ధానికి బంధువతడు
'ధిజ్ఞాగుని' గన్న నేల ధిక్కారమే జన్మహక్కు
'పోతన' దీ పురిటిగడ్డ 'రుద్రమ' దీ వీరగడ్డ
గండర గండడు 'కొమురం భీముడే' నీ బిడ్డ
కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప
గోలుకొండ భాగ్యనగరి గొప్ప వెలుగు చార్మినారు
రాచకొండ ఏలుబడిగా రంజిల్లిన రేచర్ల
'సర్వజ్ఞ సింగభూపాలుని' బంగరు భూమి
వాణీ నా రాణీ అంటు నినదించిన కవి కులరవి
'పిల్లలమఱి పినవీరభద్రుడు' మాలో రుద్రుడు" - అందెశ్రీ

ఏ ఉద్యమమైనా నిలదొక్కు కోవాలంటే దానికి ఆత్మాభిమానమనే పునాది కావాలి. ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం ఉద్యుక్తమైన తెలంగాణ తన సంస్క ృతి వలస పాలకుల సంస్కృతి కన్నా సుక్ష్మదృష్టితో పరిశీలించినపుడు ఏలా వేరుగా వున్నదో తెలిపే ప్రయత్నం చేసింది. ఆత్మగౌరవంకై తన ఇతిహాసపు సాంస్కృతిక వైభవాన్ని నెమరేసుకుంది.

రాష్ట్రగీతంగా బహుళ ప్రచారాన్ని పొందిన అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ" గీతంలో కవులను,

కావ్యాలను, కాకతీయలను, సబ్బండవర్గాల సాహసాలను, స్థానిక సంగీత పరిక రాలను, సహజవనరులను, యదపొంగి పాడేలా నినదించింది.

ఓ పొడుస్తున్న పొద్దు వందనం వందనం
హా! పొడుస్తున్న భళీ భళీ భళీ భళీ భళె హాఁ హాఁ హాఁ హాఁ
పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా
పోరు తెలంగాణమా
పోరు తెలంగాణమా కోట్లాది ప్రాణమా...
భలె భళె భళె భళి భళి భళె హాఁ హాఁ హాఁ హాఁ
పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా
పోరు తెలంగాణమా
పోరు తెలంగాణమా కోట్లాది ప్రాణమా.. - గద్దర్

ఉదయించే సూర్యునితో పోటీ పడుతూ నడిచే కాలంలో మర్ల బడ్డ గానమై, తిరగ బడ్డ రాగమై, మాపాలన మాకేనని మండుతున్న గోళమై అమరవీరుల స్వప్నమై తెలంగాణ ఉద్యమం సాగుతోందని గద్దర్ రాసిన గేయం చాలా పేరుపొందినది. తెలుగాణ ఉద్యమ స్ఫూర్తిని పాలకుల శ్రవణేంద్రియాలవద్దకు హోరుగా తీసుకెళ్ళిన గేయాలలో తలమానికం.

రేలా దూల తాలెల్లాడె నేలో నా తెలంగాణ
సుడిగాలికి సెదిరిన పక్షులు గూడోలాయె నా తెలంగాణ
కొట్టమెక్కి కోడిపుంజు కొక్కొరొకో అని కూతలు పెడ్తాది
కొమ్మలసివర కూసాని కోయిల కమ్మటి గాలిన్విస్తుంటది
గంటనూపుతు బాల సంతులు ఇంట ముంగిట దీవెనియ్యంగ
సెంగు సెంగున లేగదూడలు అంబా అంటూ పరుగులు పెట్టగ
పక్షుల కిలకిల రావాలతో పల్లే తెల్లారేనమ్మో
కక్ష్య గట్టిన హింసలతోన పల్లె అల్లాడెనమ్మ
గోరుకొయ్యలు పొడువగ లేసి అరకటెద్దుల మోటలు గట్టి
తేనె లొలికె గొంతులనెత్తి జానపాటలు పాడుతుంటే
పాటకు ఎన్నెల పరవశించి మోట దోనను ముద్దాడేది.
సుట్టు ఆమడ దూరం దాక సెట్టు సేమలు ఊగి ఆడేవి.
పక్షులు అడవి జీవరాశులు పరుగులు పెడ్తాయి పిలక బావికి
ఈ ఊట బావి మోటగిలక సడి ఏది నా పల్లెల్లోన
ఆ దాపటి వెలుపటెద్దుల తెల్లారేది నా పల్లెల్లోన - గోరెటి వెంకన్న

"రేలా దూల తాలెల్లాడెనేల" గీతంలో గోరటి వెంకన్న ప్రతి చరణంలో తెలంగాణ పల్లె సంస్కృతిని నిశిదంగా వర్ణిస్తాడు . వర్తమానంలో ఆ పండుగ పబ్బం సందడి పోయి, పదిమంది కూచుండె భాగ్యమైపోయిందని చివరి రెండు పాటల్లో చెప్పి సాంస్కృతిక వైభవం యాదికి తెచ్చే ప్రయత్నం చేసాడు. భారత దేశానికి పల్లె సీమలే పట్టు కొమ్ములని అంటారు. గ్రామస్వరాజ్యం గాంధీజీ కన్నకల. అటువంటి పల్లెలు దగాపడ్డాయి. సర్కారు పట్టణాన్ని

పట్టించుకున్న రీతిలో  పల్లెను పల్లెను పట్టించుకోలేదు. తెలంగాణ ఉద్యమం నేపథ్యంలో పల్లె జీవితాన్ని, పల్లె వర్తమానంలో దగాపడ్డ వైనాన్ని చాలా గీతాల్లో చిత్రించారు కవులు. గోరేటి వెంకన్న "రేలా దూల తాలెల్లాడ నేల" గీతంలో పల్లె పకృతిని, పల్లె స్వభావాన్ని, పల్లె పల్లె సంస్కృతిని, పల్లె వినోదాన్ని వర్ణిస్తూ, వర్తమానంలో అవి ఆవిరయ్యిపోయిన విషయాన్న గుర్తు చేసుకుంటాడు.

సురా రాసిన గేయం' తెలంగాణ అచ్చేదాక" నిజాంపాలన పోయి, సమైక్యాంధ్ర పాలన వచ్చినంక, పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందనే సంగతి నిష్కర్షగా చెబుతాడు.

తెలంగాణ అచ్చేదాక తెగించి కొట్లాడుడే
జయించి జంగుకురుకుడే...
లగాయించి లడాయి జేసుడే...

ఏడికైతే గాడికాయె ఎట్లైతే గట్లయే
ఏరు తెలంగాణ కొరకు ఎగబడుదాం ఎగాదిగా.. ఛల్..
ధన్ ధానాధన్.. తెలంగాణ ధూం.. ధాం... జేసుడే
అరె ! దబాయించి దంచుడే దండెత్తి దగడు జూపుడే...

ఎనకబడిన ప్రాంతం ముమ్మాటికి మాదికాదు
వలసపాలన వంచెనతో మమ్మెనక బడేసింద్రు
మా ఎదల మంటబెట్టి మము ఎనకకు దొబ్బింద్రు
మా జాగలాల్ల జాగిరేంది ఏరుబడితే ఆళ్ళకేంది
మన ఇలాకకచ్చి మనల పరాయెల్ల జేయవటే... ఛల్..

(సురా, నిప్పులవాగు, తెలంగాణ ఉద్యమ పాట, పుట.27)

రేలారే రేలారే నీళ్ళల్లో నిప్పల్లే
వచ్చింది నిజమల్లే
పడిలేచి నిలిచే రణములో నా తెలంగాణ
లేచి నిలిచి గెలిచే రణములో
ఓఓఓ.... రేలారే రేలారే...
పల్లె మట్టి వాసనలే స్వచ్ఛమైన మనుషులే
అందమైన భూమీ జగములో నా తెలంగాణ
బంగారు భూమీ జగములో - కందికొండ

'రేలారే రేలారే  నీళ్ళల్లో నిప్పల్లే" గీతంలో కందికొండ సంస్కృతిక వైభవం వర్ణిస్తూ పడిలేచి నిలిచే రణంలో తెలంగాణమును వర్తిస్తాడు నిస్సార్. విప్లవాల ఖిల్ల అయిన తెలంగాణ రగిలింది, అయిదు వేలమంది త్యాగధనుల ప్రాణాలను అర్పించిన చరిత్ర తెలంగాణది ఇపుడు పోరు కల్లమయ్యిందని వర్ణిస్తాడు. 'రేలారే రేలారే... "గీతంలో తెలంగాణ కావాలె, అత్మగౌరవం నిలిపే తెలంగాణ తేవాలె అని వరవరరావు నినదించిన తీరు కనిపిస్తుంది. పోరు బాట పడితేనే తెలంగాణ వర్తమానంలో పూర్వపు ఔన్యతాన్ని పొందుతుందని ప్రబోధిస్తుంది.

ఢిల్లీ ఖిల్లలో బిల్లు పెట్టాలని

గోల్కొండ ఖిల్లెత్తె నినాదం
మనది మనమేలుకుందాం తెలంగాణ
మార్చ్ కెల్దాం తెలంగాణ
మన ఆర్చీ పెద్దాం తెలంగాణ
సబ్బండ వర్ణాలు సాన్‌ధాన్‌గా
సరాసర్‌గా రాజ్‌ధాని చేరుకొని
పరేడ్ జేద్దాం తెలంగాణ
ఛలో బింబా తెద్దాం తెలంగాణ - సురా

'తెలంగాణ మర్చి సాంగ్ ' రాసిన సురా ఢిల్లి ఖిల్లలో బిల్లు పెట్టాలని సబ్బంబవర్గాలు పరేడ్‌చేద్దాం ఇంటికో మనిషి చేతిలో జెండా, అరె రానున్న రోజుల్లో ఏలుకుందాం, ఆంధ్రా పార్టీలకు కొక నమస్కారం పెడదాం అని నినదించాడు.

ఎస్వీ సత్యనారాయణ ఉస్మానియా క్యాంపస్సు, కాకతీయ క్యాంపస్సులు చైతన్య జ్వాలలు ఎలా ఎగజిమ్ముతున్నాయో వివరించాడు. 'సమరగీతం..'' అనే గేయంలో

ఉస్మానియా ప్రాంగణాన అగ్గి రగులుతుందిరా
తెలంగాణ సోదరా...
కాకతీయ క్యాంపస్ లో కదనభేరి మ్రోగెరా
తెలంగాణ సోదరా..
విద్యాలయాలన్ని నేడు యుద్ధభూములాయెనే
తెలంగాణ సోదరీ..
తుది సమరం మొదలైనది పద పద పద కదులుదాము
తెలంగాణ సోదరీ..
ఇది ఆఖరి పోరాటం విశ్రాంతికి వీలులేదు
క్షణం విశ్రమిస్తే ఒక యుగం వెనుకబడిపోతాం
ప్యాకేజీ ప్రయోగాలు సయోధ్యలకు తావులేదు
రాజీ మార్గాలకు ఇక రానుపోను దారిలేదు - ఎస్వీ సత్యనారాయణ

నందిని సిద్ధారెడ్డి "నాగేటి సాల్లల్ల నా తెలంగాణ..." గేయంలో కొన్ని ప్రకృతి పరమైన ఝులక్కులు మెరిపిస్తాయి.

పారేటి నీళ్ళల్ల పానాదులల్ల
పూసేటి పువ్వుల్ల పూనాసలల్ల
తంగేడు పువ్వులు తంబాలమంత
తీరొక్క రంగుల్ల తీరిచ్చిన పువ్వు
తీరొక్క రంగుల్లు తీరిచ్చిన పువ్వు
బంగారు చీరలు బజారులన్ని - నందిని సిధారెడ్డి

ప్రకృతి వర్ణన కవిత్వంలో అంతర్భాగం. తెలుగు సాహిత్యంలో భావకవిత్వంలో ప్రకృతి వర్ణన ప్రధాన విశేషం, ఒక శాఖ వంటిది కూడా ! తెలంగాణ ప్రాంతకవుల్లో తమ అస్తిత్వ వర్ణనలో భాగంగా నైసర్గికంగా తెలంగాణ వనరులు

వర్ణన చేశారు. పల్లె సౌందర్యాన్ని గేయాల్లో చూపే ప్రయత్నం చేశారు. ఉద్యమ నేపథ్యంలో వచ్చినా తెలంగాణ పకృతి వర్ణన వీటిల్లో కన్పిస్తుంది. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో శ్రమ దోపిడి, ఆంధ్ర పాలకుల ఉపేక్ష భావనలపై గీతాలు కనిపిస్తాయి. శ్రామిక కర్షక తెలంగాణములో శ్రమైక సౌందర్యాన్ని తెలియచేస్తూనే వారి బ్రతుకులు కళాకాంతులు లేక ఏలా మోడుపోయాయో చెప్పే గీతాలను చూడవచ్చు.

**ముగింపు :**

మారుతున్న జీవన శైలితో ప్రతి గ్రామం నేడు అంతర్జా లానికి, అంతర్జాతీయతకి చేరువైంది. చేతిలోనే ప్రపంచాన్ని చూపించే స్మార్ట్ ఫోన్ల యుగంలో కళారూపాలు మనుగడ, వాటి ప్రాముఖ్యాన్ని, అవసరాన్ని గుర్తించి ఆదరించాల్సిన అవసరం ఉంది. పని సౌందర్యాన్ని చాటిచెప్పే కళారూపాలకు ఆదరణ తగ్గిపోవడం, ప్రజలలో సౌందర్యానుభూతి, రసానుభూతి, ప్రకృతికి పరవశించే గుణం లోపించడంతో మనుషులు కృత్రిమయంత్రాలు మారుతున్నారు. కళలు ముఖ్యంగా సహానుభూతిని పెంపొందిస్తాయి. ఈ సహానుభూతి లోపించడమే నేడు సమాజంలో పెరుగుతున్న అల్లరులు, అమానుషా లకు పునాది. కాబట్టి ప్రపంచీకరణ ప్రభావానికతీతంగా ధూంధాం జానపద కళారూపాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 'ముఖేముఖే సరస్వతి' అన్నట్లుగా ఒకరి ముఖతః మరొకరికి ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వ్యాపించి ప్రజల్లో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపిన ఈ జానపద సాహిత్యం మరియు కళలు ఈనాడు ప్రపంచీకరణ ప్రభావం వలన కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందంటే అంతకంటే బాధాకరమైన స్థితి మరొకటి ఉండదు. ఈ ఆధునిక జన జీవితంలోని యాంత్రికతను, స్తబ్దతను బద్దలుకొట్టి ఉత్సాహాన్ని నింపేకళలు నిస్సందేహంగా జానపద కళారూపాలే. అటువంటి కళారూపాలు పునరుజ్జీవింపచేయవలసిన బాధ్యత కూడా మనపైనే ఉంది.

**ఆధార గ్రంథాలు :**


1. నిప్పులవాగు - తెలంగాణ ఉద్యమపాటలు, సం. అందెశ్రీ, వాక్కులమ్మ ప్రచురణలు, 2022
2. గద్దర్- The Voice of Liberation జనం పాట పబ్లికేషన్స్, సికింద్రబాద్ 2002
3. అంతడుపుల అంతరంగం-వస్తున్నా, ప్రచురణ - 2018
4. ప్రజా యుద్ధ పాటకు చావులేదు - కూర్పు - సత్యం గద్దర్‌పై దాడిని ఖండిస్తూ వచ్చిన స్పందన - ప్రతి స్పందనలు, జనం పాట ప్రచురణలు 1999, సికింద్రబాద్
5. శ్రీధర్, వెల్దండి. (సంపా) పుంజీతం (కథ సంకలనం) : హాసిని పబ్లిషర్స్, హైదరాబాద్, 2019
6. కడుపు మండిన గోస, కపిలవాయి రవీందర్, కర్షక ఆర్ట్ ప్రింటర్స్, 2011.
7. మన తెలంగాణ, కరీంనగర్ జిల్లా ప్రత్యేక సంచిక, కర్ర ఎల్లారెడ్డి, 2007.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** https://www.bhavaveena.com/

# నల్గొండ జిల్లా రైతాంగ పోరాట కవిత్వం - వస్తు విశ్లేషణ



పల్లె ప్రేమ్ కుమార్
పరిశోధక విద్యార్థి, తెలంగాణ విశ్వవిద్యాలయం.
సెల్ : 7659079067, E-mail : palle1626@gmail.com

సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.O.A) : 28-03-2026 ప్రచురణ (D.O.P) : 01-04-2026

**వ్యాస సంగ్రహం :**
తెలుగు సాహిత్యంలో సామాజిక ఉద్యమాలు ముఖ్యమైన పాత్రను పోషించాయి. ఈ ఉద్యమాలలో తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం ఒక చారిత్రక ఉద్యమంగా నిలిచింది. ఈ పోరాటం నల్లగొండ జిల్లా కేంద్రం నుండే అత్యధికంగా కొనసాగింది. ఈ జిల్లా నుండి కవులు వెలువరించిన కవిత్వాన్ని ఈ పత్రంలో ప్రధాన వస్తువులు, నాటి ప్రాంతీయ అనుభవాలు, ప్రజల పోరాటాన్ని విశ్లేషణ చేయవలసిన అవసరం ఉంది.

**కీలక పదాలు :**
తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం, నల్లగొండ జిల్లా ఉద్యమ కవిత్వం, నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య పోరాటం, వెట్టిచాకిరి.

## 1. ఉపోద్ఘాతం :

తెలంగాణ ప్రాంతంలో జరిగిన రైతాంగ సాయుధ పోరాటం సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో ప్రధాన పాత్ర పోషించింది. ఈ పోరాటం తెలంగాణ సమాజంలో నిజాం రాజ్యంపై తీవ్రమైన నిరసనతో కొనసాగింది.ఈ పోరాటంలో నల్లగొండ జిల్లా కేంద్రంగా నిలిచి ప్రజల ఆశయాలు, అనుభవాలు వారి పోరాట స్ఫూర్తి కవిత్వం రూపంలో కవులు ప్రజల ముందుకు తీసుకొచ్చారు. ఈ కవిత్వంలో ముఖ్యంగా పాటల రూపంలో వెలుగులోకి వచ్చాయి.ఈ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేపథ్యంలోజిల్లా నుండి వచ్చిన కవిత్వంలో ప్రధాన వస్తువులు, ప్రాంతీయ అనుభవాలు, ఇది ప్రధాన ఉద్యమంగా ఎలా కొనసాగిందనే అంశాలను పరిశోధన చేశాను.

## 2. రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వామ్య దోపిడి :

రైతాంగ పోరాటానికి ముందు తెలంగాణలో ఎక్కువ భూభాగం దొరలు, భూస్వాములు, దేశముఖ్, పటేల్, పట్వారీ వద్దనే ఆక్రమణలో ఉన్నాయి. అందులో ఎక్కువ నల్గొండ జిల్లాలోనే ఎక్కువ భూభాగం ఆక్రమణలో

ఉంది.దీని వాళ్ళ ప్రజలు తమ భూమిలో వారే పని వారిగా కొనసాగుతూ, శ్రమ దోపిడీకి గురవుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి నిరంకుశ భూస్వామ్య దోపిడిపై సుద్దాలహన్మంతు భూస్వాములను తీవ్రంగా ప్రశ్నిస్తూ కవిత్వాన్ని ఆయుధంగా ఉపయోగించాడు.

ఓ ధనికులార! ఓ పెత్తందారులార!
మీరలింక...భుస్వాములార...
మీ పనులు మనరెందుకు

(సత్యనారాయణ ఎస్వీ, తెలుగులో ఉద్యమ గీతాలు. పుట.266)

అంటూ నిరంకుశ విధానాన్ని ప్రశ్నించాడు.

**2.1 వెట్టిచాకిరి – బానిసత్వానికి వ్యతిరేక స్వరం :**

రైతాంగ పోరాటం ప్రధానంగా రెండు సమస్యల ఆధారంగా ప్రారంభం అయింది. ఒకటి భూమి, రెండు వెట్టిచాకిరి. భూమి ఉన్న వాళ్లకు లేని వాళ్ళకు మధ్య పోరాటం జరిగింది. భూములపై సర్వహక్కులు దొరల వద్ద ఉండటం వలన ప్రజలు జీవనోపాధికి దొరల ఇండ్లలో, భూములలోవారికి భయంకరమైన వెట్టిచాకిరీలో కొనసాగేవారు. ఈ పరిస్థితులను వివరిస్తూ బట్టి ప్రజాకవి సుద్దాల హనుమంతు ఆ వెట్టిచాకిరి విధానాన్ని వివరిస్తూ...

వెట్టిచాకిరి విధానము రైతన్న
ఎంతజెప్పిన తీరదో కూలన్న
మాదిగన్న మంగలన్న చాకలన్న
అన్ని పనులు వాళ్ళతో దొరలు చేయించుకొనెడి!

(గౌరీశంకర్జులూరి (ప్ర.సం), తెలంగాణ సమగ్ర సాహిత్య చరిత్ర, పుట. 422)

అన్ని కులాలవాళ్ళని దొరలు పనులు చేపించుకునే విధానాన్ని వివరణ చేసాడు. దీనిలో బానిస సమాజపు ఆనవాళ్లు తెలంగాణలో ఏ విధంగా ఉన్నాయో చిత్రీకరించాడు. అన్ని వృత్తులవారిని ఏకంచేసి బానిససంకెళ్ళను తొలగించుకోవడానికి సమరానికి సిద్ధంకావాలని సుద్దాలహన్మంతు వివరించారు.

పల్లెటూరి పిల్లగాడ
పసులుగాచే మొనగాడ
పాలుమరిచి ఎన్నాళ్లయిందో

(శ్రీహరిరవ్వా (ప్ర.సం), తెలంగాణ ఆధునిక సాహిత్య చరిత్ర, పుట. 216)

అని గ్రామాలలో వయస్సుతో సంబంధం పశువుల దొడ్లలలో పశువుల కాళ్ళకింద నలిగిన బాల్యాన్ని తెలిపాడు.

**2.2 నైజం నిరంకుశత్వానికి వ్యతిరేక దృక్పథం :**

జమీందారులు, దేశముఖ్, భూస్వాములపై ప్రజలు చేసిన పోరాటం రాజ్యంలో గ్రామస్థాయి వరకు ప్రభావం చూపించింది. అధికార యంత్రాంగానికి నిజాం సర్కార్ అనుకూలంగా ఉండటంవల్ల ప్రజలను తీవ్రంగా పీడించివ వానప్రాణాలకు రక్షణ లేకుండా చేశారు. దీనివల్లనే ప్రజలు చేసే ప్రతిచిన్న పోరాటం కూడా నిజాంసర్కారుపైన వ్యతిరేకతను చూపించింది. ఇదే సూర్యాపేట నివాసి భూస్వామి అయిన చెన్నారెడ్డి ప్రతాపరెడ్డి వద్ద వ్యవసాయ కార్మికుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి దళసభ్యుడు రజాకారుల సైన్యానికి పట్టుబడి చిత్రహింసలు పాలయ్యాడు. ఆ దళాధికారి యాదగిరి యొక్క ధైర్యసాహసాలను మెచ్చి రజాకార్లసైన్యంలో చేరమని అడిగినప్పుడు సైనిక అధికారి ముఖంమీద ఉమ్మువేసి బండి యాదగిరి ప్రజల ఆవేశానికి సంకేతంగా నిజాంను ఎదిరిస్తూ పాటను పాడారు.

బండెనుక బండిగట్టి..
పదహారు బండ్లుగట్టి..
ఏ బండ్లెవస్తవు కొడుకో
నైజాం సర్కరోడా...!
(తిరుమలి ఇనుకొండ, తిరగబడ్డ తెలంగాణ (1938-1948), పుట. 168)

తమ లక్ష్యసాధనకై ప్రజలు కంకణంకట్టి ముందుకు వెళ్లాలని సుద్దాల హనుమంతు తెలంగాణ మహిళామణులను చైతన్యం చేసాడు.

తెల్లవీరులు బాలచంద్రులై లేవాలి
మగువలందరూ రుద్రమాంబలే కదలాలి
(శ్రీహరిరవ్వా (సం), తెలంగాణ ఆధునిక సాహిత్య చరిత్ర, పుట. 217)

**2.3 స్మృతి కవిత్వం మరియు స్ఫూర్తి :**

రైతాంగ సాయుధపోరాటంలో దాదాపు వేలమంది మరణించారు. ఈ పోరాటంలో మరణం అనేది వ్యక్తిగత ప్రయోజనాలకోసం కాక విముక్తికోసం, ప్రజాశ్రేయస్సు కోసం చేసిన త్యాగంగా గుర్తింపు పొందింది. వెట్టిచాకిరీ విధానం, నైజాంరాజుల దౌర్జన్యాలపై ప్రజాకవి బండియాదగిరి ప్రాణాలు వదిలినప్పుడు ప్రజలే తన పోరాటస్ఫూర్తిని గుర్తుచేస్తూ తన గుండెధైర్యాన్ని పొగిడారు. వారికి జోహార్లు అర్పించారు.

అందుకో జోహార్లు యాదన్న!
నీపేరు నిలబెడుతం
యాదన్న మొండిపోలీసోళ్ళు దండిబల్గంతోడ.
దండెత్తివచ్చినా నీ గుండెచెదరదు యాదన్న
నువ్వునేర్పిన బాటలో మేం నడుస్తాం
(రామారెడ్డి వెలపాటి (సం), తెలంగాణ సాయుధ పోరాటం - 1948, పుట. 248)

**2.4 ప్రాంతీయ భావన – నల్గొండ జిల్లా ప్రత్యేకత :**

నైజాం పాలన అంతంచేయటానికి సర్వశక్తులు కుడా గట్టి అగ్రస్థానంలో నిలిచి తమ పోరాటశక్తిని చాటి పోరాటాలఖిల్లాగా నల్లగొండ పేరు పొందింది. దీనివాళ్ళ ఈ జిల్లాను ప్రజాకవి కాళోజి నారాయణరావు, తిరునగరి రామాంజనేయులు, నార్ల చిరంజీవి కొనియాడారు. అగ్ని పద్మమౌ తెలంగాణాలో... విచ్చిన తొలిరేకు నల్లగొండ రా... అంటూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నల్లగొండ జిల్లా యొక్క ప్రత్యేకతను తెలిపారు.

3.ముగింపు:అణచివేతకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చేసిన పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటిన తిరుగుబాటు "తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం" భూమికోసం భుక్తికోసం విముక్తికోసం నిరుపేదలు సాగించిన పోరాటంలో నల్లగొండ జిల్లా పాత్ర మరువలేనిది.దీనిలో నల్గొండ జిల్లా కవులు అధికంగా అమరుల మీద, పోరాటం సాగించిన ప్రాంతాల మీద పాటలు రాసి తెలంగాణ ప్రజానీకాన్ని చైతన్యం కలిగేలా చేసారు. ఈ పాటనే జన హృదయాలకు సమీపంగా వెళ్ళే శక్తివంతమైన సాధనంగా పని చేసింది. ఈ జిల్లా కవులు ప్రజలను చైతన్యవంతం చేయటానికి చేసిన కవిత్వ సేద్యం సాహిత్య చరిత్రలో ఒక విలువైన అధ్యాయంగా నిలిచింది.

**ఆధార గ్రంథసూచి :**


1. ఎల్లారెడ్డి కర్ర.2007. మన తెలంగాణ (నల్లగొండ జిల్లా ప్రత్యేక సంచిక). తెలంగాణ సాహితి. వరంగల్.
2. గౌరీశంకర్జులూరి(ప్ర.సం).2022.తెలంగాణ సమగ్ర సాహిత్య చరిత్ర. తెలంగాణ సాహిత్య అకాడమి. హైదరాబాద్.
3. తిరుమలరావు జయధీర్.1988. తెలంగాణ రైతాంగ పోరాటం ప్రజాసాహిత్యం. సాహితి సర్కిల్. హైదరాబాద్.
4. నారాయణరెడ్డి సుంకిరెడ్డి.2016.తెలంగాణ ఆధునిక సాహిత్య చరిత్ర. తెలుగు అకాడమి. హైదరాబాద్.
5. రామారెడ్డి వెలపాటి.2014.తెలంగాణ సాయుధ పోరాటం.తెలుగు అకాడమి.హైదరాబాద్.


★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# పోరాటంలో రూపుదిద్దుకున్న నూతన మానవుడు 'రాగో'

ఎ. మల్లేష్
రీసెర్చ్ స్కాలర్, ఉస్మానియా యూనివర్సిటీ, తెలంగాణ.
సెల్ : 9603870734.

సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.O.A) : 28-03-2026 ప్రచురణ (D.O.P) : 01-04-2026

**వ్యాస సంగ్రహం**

ఏ సాహిత్య ప్రక్రియ రూపుదిద్దుకుంటున్న సమయంలో ఆ సాహిత్య ప్రక్రియ స్థల, కాలానికి తగిన భాషా, సంస్కృతి అంశాలు ఆ ప్రక్రియలో వ్యక్తమవుతాయి. ఇలా జరగడం సహజమే. ఇవి ఆ ప్రక్రియకు ప్రత్యేకతని చెప్పవచ్చు. భాష మానవుల సృజనాత్మక శక్తికి ప్రాథమిక ఫలితం. భాష ఒకరి చేత పుట్టదు. ఒకరి చేత అభివృద్ధి చెందదు. భాష సమాజంతో పుడుతుంది. సమాజంతో అభివృద్ధి చెందుతుంది. రాగో నవల రచయిత సాధన చేత రూపుదిద్దుకుంటున్న సమయంలో కొన్ని గోండి భాషకు సంబంధించిన పదాలు ఈ నవలలో ప్రవేశిస్తాయి. అలాగే పాఠకులు నవలను పఠిస్తున్న క్రమంలో కొన్ని గోండి భాషా పదాలు తారసపడుతాయి. రచయిత ఆ పదాలను పరిచయం చేస్తూ, అర్థ వివరణ ఇస్తాడు.

సమాజంలో గాని, విప్లవోద్యమ జీవితంలో గాని ప్రయనిస్తున్న, పని చేస్తున్న ఉమ్మడి కార్యక్షేత్రంలో ఉన్న సభ్యులందరి శక్తి సామర్థ్యాలు సమానంగా ఉండవు. అది సాధ్యం కాదు కూడా. ఎందుకంటే ఒక్కొక్క వ్యక్తి ఒక్కొక్క రకమైన నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను కలిగి ఉంటారు. నైపుణ్యాలను బట్టి, శక్తి సామర్థ్యాలను బట్టి సమాజంలో మనుషులకు గుర్తింపు, వస్తుంది. దక్కుతుంది. విప్లవ జీవితం నిత్యం మృత్యువుతో తలపడే జీవితం. ఆ జీవిత అనుభవం నుంచి ఎంతో చైతన్యంతో కూడిన శక్తి సామర్థ్యాలను పొందుతుంది. రాగో శక్తి సామర్థ్యాలను గుర్తించిన విప్లవోద్యమం ఆమెను డిప్యూటీ కమాండర్‌గా చేస్తుంది. ఇక్కడ రచయిత ఒక మనిషి ఎదుగుదలకు సామాజిక స్థితిగతులు, పరిస్థితులు, వాతావరణ అనుకూల, ప్రతికూల పరిస్థితులు ఏ విధంగా ఉపయోగపడతాయో, వినియోగించుకోబడతాయో చూపెడతాడు. పార్టీలో పని చేసే ప్రతి దళ సభ్యుడు తన శక్తి మేరకు పని చేస్తూనే ఉంటాడు. నిత్యం కార్యాచరణలోనే ఉంటాడు. అట్లా రాగో అక్షరాలకు నోచుకోని జీవితం నుంచి ప్రారంభమై పార్టీ డిప్యూటీ కమాండర్‌గా ఎదిగిన తీరు మనకు ఎంతో అద్భుతాన్ని అందిస్తుంది. వాస్తవానికి మనుషులు ఏదైనా

తెలుసుకోవడం, నేర్చుకోవడం, జ్ఞానాన్ని పొందడం అనేది మానవ సంబంధాల మధ్య, కార్యచరణ మధ్య సాధ్యమవుతుందని రచయిత చెపుతున్నాడు. ఇది వాస్తవం కూడా. రాగో నవలలో రచయిత మానవ సంబంధాలను విప్లవాత్మకంగా, మానవీయంగా, ప్రజాస్వామికంగా, వాస్తవికంగా చిత్రీకరించాడు. వాస్తవాన్ని గ్రహించకుండా మనిషి ఏం తెలుసుకున్న అదంతా నిరుపయోగమే అవుతుందని రచయిత అంటున్నాడు. నిజానికి ఆదివాసి బిడ్డలకు కాలంతో పాటు వయస్సు పెరుగుతున్న కూడా అక్షరానికి కాకుండా అడవికి, పనికి దగ్గరవుతారు. అక్షరాలు పట్టవలసిన చేతులు పనిముట్లను పట్టుకుంటాయి. అలాంటి సమాజం నుంచి వచ్చిన ఎంతో మంది ఆదివాసి బిడ్డలు విప్లవోద్యమంలో చేరి అక్షరాలు నేర్చుకొని ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నారని రచయిత చెపుతాడు. విప్లవం ద్వారానే మనిషికి నిజమైన స్వేచ్ఛ లభిస్తుందని రాగో పాత్ర మనకు బోధిస్తుంది. అలాగే ప్రతికూలత స్థితిలోనే అనుకూలతలను సృష్టించుకొని, పట్టుకోవడంలోనే విప్లవ రహస్యం దాగుందని ఈ నవల తెలియజేస్తుంది.

**కీలక పదాలు :**

కూచి - పిన్ని; కూచిని - తల్లి; పేరి - పెద్దమ్మ; బావల్ - నాన్న; బెయ్యే - అమ్మ; జీవసారెనే - కన్యాశుల్కం; గోటుల్ - కచ్చీరు; బేగర్ - సర్కారు ఇల్లు; దట్ - నడువు; జోల్ - అబద్ధం; ఆటుం - సంత; ఖేతుల్ - పొలంలోని గుడిసె; పంజాన్నడ్ - గొడ్రాలు; డోంట్ - మైదానం; సక్ రే - పొద్దున; రాగో - రామచిలుక;

## 1. కథా ప్రవేశిక

'రాగో' నవల సాధన రచించారు. ఈ నవల రచయిత, రచయిత మాత్రమే కాదు విప్లకారుడు, విప్లవోద్యమ నాయకుడు కూడా. ఈ నవల రచయిత స్వీయ చరిత్ర నుంచి పుట్టిందనే కంటే తన స్వీయ అనుభవం, ఆచరణ నుంచి పుట్టిందని చెప్పవచ్చు. ఈ నవల స్థల కాలం దండకారణ్యంలోని గడ్చిరోలి ప్రాంతం, 1993 కథా సమయం. దండకారణ్యంలోని గడ్చిరోలి ప్రాంతానికి చెందిన మాడియా గోండు జాతికి చెందిన రాగో జీవిత కథ ఈ నవల. ప్రతి స్థానిక సమాజానికి తనదైన మూలాలు, కట్టుబాట్లు ఉంటాయి. అలాగే వాటిలో ఆ సమాజంలో చిక్కుకొని ఉం టుంది. ఈ నవలలో మాడియా గోండు జాతిలో ఉండే ఆచారాలు, సంప్రదాయాలు, రివాజులు మనకు అడుగడుగున మనకు నవలను అధ్యయనం చేస్తుంటే ఎదురుపడుతాయి. వాస్తవానికి మాడియా గోండు సమాజంలో పితృస్వామిక స్వభావం కలిగిన వ్యవస్థ. అక్కడి ఆచార వలన, పురుషాధిక్యత వలన ఆదివాసి స్త్రీలు తరతరాలుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు. అక్కడి స్త్రీలకు గౌరవ, మర్యాదలు తక్కువే అని చెప్పవచ్చు. అంటే పురుషులను నుంచి వారికి ఎలాంటి మర్యాదలు లభించవని చెప్పవచ్చు. ఇక్కడి స్త్రీ పురుష సమాజం నుంచి స్వేచ్ఛను కోరుకుంటున్నారని అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా ఆదివాసి సమాజంలో ఉన్న వివాహ వ్యవస్థ కన్నా దాని వలన వచ్చే జీవసారెనే (కన్యాశుల్కం) ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పవచ్చు. ఈ జీవసారె వలన ఆదివాసి మహిళలకు స్వేచ్ఛాగాని, తమ ఇష్టాన్ని వ్యక్తం చేసే హక్కు గాని, అవకాశం గాని లేకుండా పోతుందని రచయిత అంటారు. నిజానికి మానవుడు జీవిస్తున్న ఏ సమాజమైన ప్రకృతిలా సహజంగా ఏర్పడింది కాదని రూసో అంటాడు. ఇది వాస్తవం. ప్రకృతిలో అంతర్భాగం సమాజం. మనుషుల ప్రమేయం లేకుండా సమాజం ఏర్పడలేదని చెప్పవచ్చు. మనుషుల ప్రమేయంతోనే ఈ సమాజం నడుస్తుందని కూడా చెప్పవచ్చు. సామాజిక నిర్మాణంలోని లోపాలను గుర్తించకుండా, ఆ లోపాలను సరి చేయకుండా ఈ సమాజాన్ని మనం మార్చలేం. ఒకవేళ సమాజంలోని లోపాలను గుర్తించిన, వాటిని సరి చేయకున్నా అసమానతలను ప్రతిఒక్కరు తన నిత్య జీవితంలో ఎదురకోక తప్పదు. ఆదివాసి సమాజంలోని లోపాలను, అసమానలను గుర్తించి, వాటిని సరి చేయడానికి విప్లవోద్యమం చేసిన పోరాటాలను, ఆచరణను రాగో నవల తెలియజేస్తుంది. విప్లవోద్యమం ప్రజల పట్ల ప్రేమతో, సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తుందని చెప్పవచ్చు.

అందుకే విప్లవోద్యమం, విప్లవ పార్టీలు వీటికి ప్రత్యామ్నాయ అభివృద్ధి మార్గంలో అనేక ఆచరణతో కూడిన కార్యక్రమాలను తీసుకోస్తాయి. విప్లవ పార్టీ నేతృత్వంలో దళం ప్రజలను సమీకరించి, చైనత్యం చేసే పనిని మొదట చేస్తుంది. నిజానికి ప్రజలతో పని చేసే వారు ప్రజలతో మమేకం కావాలి. ప్రజల్లో విశ్వాసం తీసుకొని రావాలి. విప్లవ పార్టీ దండకారణ్యంలో మొదట చేసింది ఇదే. దేశంలో ఇతర ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలతో పోల్చితే దండకారణ్యం ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని చెప్పవచ్చు. అలాంటి ప్రాంతంలో విప్లవోద్యమం దృఢ సంకల్పంతో చాలా కఠినమైన లక్ష్యాలతో, నిర్ణయాలతో, క్రమశిక్షణతో, ఆచరణతో ప్రజలకు దగ్గరవుతుంది. ఒక కొత్త జీవిత ఆచరణను ఆదివాసి సమాజంలో విప్లవోద్యమం తీసుకొస్తుంది. ఈ కొత్త ఆచరణ వలన విప్లవోద్యమ నేతృత్వంలో పని చేసే దళానికి ఎదురైయే అనేక అనుభవాలను, విషయాలను ఈ నవల మన ముందుకు తీసుకొని వస్తుంది.

## 2. కథా వివరణ

ఇక కథలోకి ప్రవేశిస్తే మాడియా గోండు జాతి చెందిన రాగో మనసు తన గూడేంకు చెందిన, ఇంతకు ముందే పెళ్లయిన నాన్సు మీద పడుతుంది. చాలా కాలం పాటు ఆమె అతనితో చనువుగా మెలుగుతూ, ఇష్టపడుతూ ఉంటుంది. రాగో అంటే కూడా నాన్సుకు ఇష్టమే. నాన్సుకు పెండ్లయి మూడేళ్లయిన ఇంకా పిల్లలు పుట్టలేదు. కాబట్టి అతను రెండవ పెండ్లికి సిద్ధపడ్డాడు. ఇక్కడ పెళ్లీడొచ్చినాంక పెండ్లి ఎట్లయినా చేయాలి. కాని ఆ పెళ్లి మనసైన వాణ్ణితోనా, మరొక్క మగాడితోనా అనేదే గూడెంలోని ఆడ పిల్లలను బెంగపెడుతున్న సమస్యగా ఎంతో కాలం నుంచి ఉందని రచయిత అంటారు. నచ్చని వాణ్ణి కట్టుకొని జీవితాంతం బాధలనుభవించే బదులు, నచ్చిన వాణ్ణితో లేచిపోవడం గోండులలో ఆనవాయితీగా వస్తుందని రచయిత అంటారు. ఇవన్ని పెద్దమనుషులకు తెలియకుండా జరుతాయని, నాలుగు రోజుల తరువాత అన్ని సాధారణమే అవుతాయిని ఈ నవల పాఠకులకు తెలుపుతుంది. రాగోకు నాన్సును పెండ్లి చేసుకోవాలని ఇష్టముంటుంది. లేచిపోవడానికి కూడా రాగో సిద్ధమే. కాని నాన్సు సిద్ధంగా లేడు. అందుకు రచయిత కథను మరోవైపు మళ్లించాడనే ఈ విషయాన్ని ఇక్కడ మనం గమనించవచ్చు. అలాగే రాగో తల్లిదండ్రులు తను తెచ్చిన సంబంధమే చేసుకోవాలని ఆచార పట్టింపు గలవారు. ఇక రాగోకు ఇంటి నుంచి పారిపోవడమే ఏకైక మార్గంగా రచయిత దారి చూపుతాడు.

రాగో పెళ్లి కంటే ఒక రోజు ముందే తన కూచి(పిన్ని)కి మాయమాటలు చెప్పి నుంచి ఇంటి బయటపడి, అక్కడి నుంచి పారిపోయి తన చిన్ననాటి స్నేహితురాలైన మైని అత్తగారింటికి వెళ్తుంది. అక్కడ కొన్ని రోజులున్న తరువాత తన వాళ్ల కంట్లో పడుతుంది. వారి నుంచి రాగో తప్పించుకోవడానికి అనేక విశ్వ ప్రయత్నాలు చేస్తుంది. అడవి తల్లి కడుపులో జాగ్రత్తగా దాక్కున్న, కంటపడ్డ జంతువునే వదలని ఆదివాసి మగవాళ్లకి ఆడ పిల్లైన రాగోను పట్టుకోవడం ఒక పెద్ద కష్టమా అంటాడు రచయిత. చివరికి రాగోను వేటకెళ్లి జంతువును పట్టుకున్నట్టు పట్టుకుంటారు. రాగో ఆడపిల్లనే సంగతే వారు మరచిపోయి పురుషాంకారంతో ఆమె మీద దాడి చేస్తారు. దెబ్బలు కొట్టుకుంటూ ఇంటికి తీసుకొస్తారు. మళ్లీ పెళ్లి తంతు మొదలుపెడతారు. ఈసారి ఈ నరకం నుంచి బయటపడే మార్గాన్ని మళ్లీ రాగో వెతుక్కుంటుంది. మళ్లీ తన వారి నుంచి తప్పించుకొని పారిపోతుంది. ఈసారి అక్కడి నుంచి పారిపోయి చివరికి గ్రామ రక్షక దళంలో కలుస్తుంది. మొదట రాగోను చూసి గ్రామ రక్షక దళానికి అనుమానం వస్తుంది. కొత్త వ్యక్తులను చూసినప్పుడు ఎవరికైన అనుమానం వస్తుంది. దళానికి అనుమానం రావడం కూడా సహజమే. కాని ఆమెను అనుమానించాల్సిన పరిస్థితులు రాగో ముఖంలో లేవు. ఏమాత్రం కనిపంచవు కూడా. అప్పుడు గ్రామ రక్షక దళానికి చెందిన రూపి రాగోను మొదట నెమ్మదిగా తన మాటలతో, చూపులతో కదిలించి పలుకరిస్తుంది. రూపికి దగ్గరవుతున్న క్రమంలో రూపి మాటలు రాగోను చాలా ఆశ్చర్యానికి గురిచేస్తాయి. మాట్లాడితే గాని ఎదుటివారు ఎలాంటివారో

తెలియదు. ఒకరి మనసులోని మాటను మరొకరి మనుసులోకి పంపించడం గొప్ప కళే అని చెప్పవచ్చు. రూపి మాటలు, ఆమె పరిచయం రాగోకు ఎంతో సంతోషాన్ని, ధైర్యానిస్తాయి. రూపే ఇక నుంచి నాకు దిక్కని రాగో మనుసులో అనుకుంటుంది. ఇక్కడ మనం ఒక విషయాన్ని గమనించాలి. రాగో ఇంట్లో నుంచి పారిపోవడం బాగానే ఆలోచిస్తుంది. ఆమె ఎక్కడికి పోవాలో ఆమెకు మాత్రం తెలియదు. రచయిత విప్లవోద్యమ నాయకుడు కాబట్టి విప్లవాత్మకంగా ఆమెను ఉద్యమంలోకి ప్రవేశించే విధంగా కథను నడుపుతాడు. ఇది మనం గమనించవలసిన విషయం. అదే నాన్ను తన వెంట వస్తే ఆమె దళంలో కలిసేది కాదు. ఆమెకు దళం పరిచయం అయ్యేది కాదు. కాబట్టి రచయిత తన జీవితాచరణలో భాగంగా నవలను చిత్రించాడు. ఏ సాహిత్య ప్రక్రియ అయిన రచయిత జీవితాచరణలోంచే పుట్టి, రూపు దిద్దుకుంటుదని చెప్పవచ్చు. రచయిత ఆచరణకు దూరంగా ఉన్న కథా వస్తువు సామాజిక జీవితాన్ని సరిగ్గా ప్రతిఫలనం చేయదని చెప్పవచ్చు. తను ఎంపిక చేసుకున్న కథా కోసం నవల వస్తువునే అలా ఎంపిక చేసుకున్నాడని కూడా ఒక రకంగా చెప్పవచ్చు. ఎందుకంటే రచయిత జీవితమే విప్లవం కాబట్టి.

ఆదివాసి సమాజంలో జీవిస్తున్న ఆదివాసి మహిళలకు స్వేచ్ఛనివ్వని సమాజంగా ఈ నవల మొత్తంగా మనకు బోధిస్తుంది. రచయిత ఆదివాసి సమాజాన్ని నవలలో చూపించిన విధంగా ఆలోచిస్తే ఆదివాసి మహిళల మీద ఎంత తీవ్రమైన పితృస్వామిక అణచివేత ఉందో ఈ నవలలో మనం గమనించవచ్చు. అలాంటి పరిస్థితుల్లో రాగో ఏ నమ్మకంతో, ఎక్కడికి వెళ్లాలో తెలియకుండానే ఇంటి నుంచి పారిపోయే విధంగా నవలను రచయిత నడిపిస్తాడు. ఇది ఈ నవలలో మనం పరిశీలించవలసిన విషయం కూడా. తరువాత రూపి సహకారం ద్వారా రాగో నక్సలైట్ పార్టీలో చేరుతుంది. నిజానికి రూపికి కూడా అందరు ఉన్నా ఆమె గ్రామ రక్షణ దళంలో పని చేస్తూ ఒంటరిగానే బతుకుతుంది. నిజానికి ఆదివాసి సమాజంలో ఉన్న పురిషాధిక్య ప్రభావం వలన చాలా మంది ఆదివాసి మహిళలు కుటుంబాలకు దూరంగా ఒంటరిగా జీవిస్తూ ఉంటారని ఈ నవల మనకు వెల్లడిస్తుంది.

దళంలో చేరిన తరువాత దళం గురించి ఏమీ తెలియని రాగో దళం వెంట, దళ సభ్యుల వెంట ఆత్మవిశ్వాసంతో కవాతు చేస్తూ నడుస్తుంది. రాగోకు దళంలో దక్కిన అప్యాయత గాని, గౌరవం గాని ఆమె గూడెంలలో ఆమెకి ఇప్పటి వరకు దక్కలేదని రచయిత వ్యక్తం చేస్తాడు. వాస్తవానికి మనిషికి గౌరవం, ఆత్మగౌరవం, మర్యాద లేని దగ్గర ఎక్కువ సమయం ఉండలేడు. అందుకే రాగో తాను పుట్టి పెరిగిన పరిస్థితుల నుంచి, తన ఇంటి నుంచి బయటపడి పారిపోతుంది. ఆ పారిపోయిన విధానాన్ని, అలాగే ఆమె దళంలో చేరిన పద్ధతిని రచయిత చాలా చక్కగా వివరిస్తాడు. ఆచరణ నుంచి జ్ఞానమొస్తుందని అంటారు. రాగోకు కూడా తన దళం, దళ జీవిత ఆచరణ తనకు జ్ఞానాన్ని అందిస్తుంది. గొడలి పట్టిన చేతులు బలపం పట్టడానికి మెల్లగా అలవాటు పడుతాయి. వాస్తవానికి నవలా వచ్చిన కాలం పరిస్థితుల్లో ఆదివాసి సమాజంలో పుట్టిన ప్రతి ఆదివాసి బిడ్డ బలపానికి బదులు గొడ్డలె పడుతాడని రచయిత అంటాడు. అలాంటి పరిస్థితుల ప్రభావం నుంచి వచ్చిన రాగో దళంలో చేరి దళాన్ని, దళ సభ్యులను అనుసరించి విద్యను పొందడం నేర్చుకుంటుంది. ఏ తరహా విద్యకైన లక్ష్యం లేదా ప్రయోజనమే కీలకం అవుతుంది. రాగో నవలలో విద్య ప్రాథమిక లక్ష్యం, ప్రయోజనం మనిషిని మనిషిగా మానవీయంగా, ప్రజాస్వామికంగా, నూతన మానవుడిగా తీర్చిదిద్దే విధంగా కొనసాగుతుంది. విద్యకు ప్రాథమిక విద్య గట్టి పునాదని విద్యావేత్తలు అంటారు. కాని విప్లవోద్యమం గానీ, దాని ఆధ్వర్యంలో పని చేసే దళంగాని ఏ స్థాయి విద్యకైనా ఆచరణనే పునాదిగా భావిస్తుంది. పుస్తకాలు చదవడం ద్వారా మాత్రమే కాకుండా, శ్రమ చేయడం ద్వారా(ఆచరణ ద్వారా) నూతన విషయాలు నేర్చుకునే కృషిని, పద్ధతిని దళం, దళ సభ్యులకు నేర్పిస్తుందని రచయిత అంటారు. ప్రకృతికీ, సమాజానికీ, మనిషికీ మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది. దీని ఎవరు కాదన్న ఇది సత్యం. అందుకే సమాజం నుంచి, ప్రజల నుంచి, ప్రకృతి నుంచి నేర్చుకోకపోతే అది నిష్ఫలమే అవుతుందని విషయాన్ని ఈ నవల మనకు తెలియపరుస్తుంది.

అందుకే ఇతరుల ప్రవర్తనను, పద్ధతులను, అలవాట్లను చూసి గమనించడం ద్వారా నేర్చుకోవడం, నేర్చుకున్న దానిని జ్ఞాపకం ఉంచుకోవడానికి కావల్సిన మెలకువల గురించి ఈ నవల మనకు తెలుపుతుంది. చలనశీలనతో కూడిన చైతన్యం ఈ నవలలో మనకు కనిపిస్తుంది. ఈ ప్రపంచంలో జరిగే కార్యకలాపాలతో మనిషి ఏదో ఒక రకంగా సంబంధాలను కలిగి ఉంటాడు. ఆ కార్యకలాపాలతో సంబంధం కలిగి, వాటిలో భాగస్వామి అయి పని చేస్తున్న క్రమంలో మనిషి నేర్చుకుంటాడు. ఆ నేర్చుకుంటున్న క్రమంలోనే ప్రతి మనిషిలో చాలా చైతన్యవంతంతో కూడిన మార్పులు వస్తాయి. అలాగే దళంలో చేరిన తర్వాత రాగో జీవితంలో చాలా మార్పులు వస్తాయి. ఆ వచ్చిన మానసిక ప్రగతి మార్పులను రచయిత చక్కగా గుర్తించి, చిత్రీకరిస్తాడు. నిజానికి జీవితానికి, జీవిత ఆచరణకు విభిన్నంగా ఉండే ఏ విద్య అయిన ఆసక్తిని కలిగించదు. ఆకట్టుకోదు. జీవితానికి సంబంధించిన, ప్రతిబింబించిన విద్యనే మనిషిలో ఆసక్తిని, జ్ఞానాన్ని కలిగిస్తుందని చెప్పవచ్చు. మనిషి అంటే ఆచరణ. ఆచరణకు శాస్త్రీయ దృక్పథం ఉండాలి. అలాగే వాస్తవం ఒక్కటే, దృక్పథాలు అనేకం. శాస్త్రీయ దృక్పథమే మనిషిని మనిషిగా నిలబెడుతుంది. ఆచరణ నుంచే మనిషి నూతన మానవునిగా రూపొందుతాడు.

రాగో దళంలో చేరినప్పుడు మొత్తం 12 మంది సభ్యులు ఉంటారు. ఇందులో గిరిజ, మిన్కో, సిదోలు ముగ్గురే మహిళ సభ్యులు. ఈ ముగ్గురు మొదట దళంలో చేరిన పరిస్థితులను రచయిత నవలలో ఎక్కడ చెప్పడు. మొదట రాగో తన బాధలను, సమస్యలను, తాను ఇంటి నుంచి పారిపోవడానికి గల కారణాలను గిరిజకు కండ్ల ముందు కనిపించే విధంగా వివరించి చెపుతుంది. చెపుతున్న క్రమంలోనే రాగోలోని అమాయకత్వాన్ని, ఆవేదనను గుర్తించి గిరిజ తన దగ్గరికి చేర్చుకుంటుంది. ఇలా దళంలోని ఒక్కొకరికి పరిచయం అవుతుంది. ఒక్కొక్కరి మాటలకు, తన మాటలను కలుపుతూ అందరికి సన్నిహితంగా అవుతుంది. మొదట దళం జీవితం అంత సులువైనది కాదని గిరిజ, రాగోకు చెప్పుతూనే, ఎవరికైన దళం జీవితం అలవాటు కావడానికి కొంత సమయం పడుతుందని చెపుతుంది. అలా ఆమె నుంచి రాగో చాలా కొత్త విషయాలు నేర్చుకుంటుంది. మొదట రాగో దళంలో ఉన్న వారితో ఎక్కువగా మాట్లాడేది కాదు. మౌనంగానే ఉండేది. కానీ దళంలో చేరిన స్వల్పకాలంలోనే ఏ దళ సభ్యులైన ప్రకృతి పరిస్థితుల వలన కావచ్చు, నిత్య ఆచరణ వలన కావచ్చు కాలం గడుస్తున్న కొద్దీ వారిలో చాలా మార్పులు వస్తాయి. ఆ మార్పులు రాగోలో కూడా వస్తాయి. అలాగే కొన్నిసార్లు కొంతమంది కొంతకాలం దళంలో ఉండి, పార్టీని విడిపోవడం కూడా జరుగుతుందని, కొత్తగా వచ్చిన ఉత్సాహాన్ని ఆ తర్వాత చూపకుండా వెనుదిరిగి వెళ్లొచ్చని, వెళ్లిపోతారని రచయిత వివరిస్తాడు. ఇది వారి వారి బలహీనతలను బట్టి, చైతన్యాన్ని బట్టి ఉంటుందని చెప్పవచ్చు. కానీ రాగో ఎప్పుడు కూడా ఇంటికి వెళ్లే పరిస్థితి గురించి ఆలోచించదు. ఎందుకంటే ఆమె వచ్చిన సమాజం నుంచి దూరంగా ఉండి బతకాలని నిశ్చయించుకొని వచ్చింది. పార్టీలోకి వచ్చిన తరువాత ప్రతి ఒక్కరు తిండికి, నిద్రకు, సెంట్రికి, నడకకు అలవాటు పడాలి. ప్రతికూల పరిస్థితులను అనుకూల పరిస్థితులుగా మార్చుకొని అలవాటు పడాలి. వీటిని రాగో తొందరనే అలవాటు చేసుకుంటుంది. పార్టీలో చేరిన తర్వాత పార్టీ ఆమెకు జైని అనే పేరు పెడుతుంది. ఆ పేరు మీకు ఓకేనా అని రాగో అభిప్రాయాన్ని పార్టీ అడుగుతుంది. ఇక్కడ పార్టీలో ప్రతి ఒక్కరి ఇష్టాలకు, అభిప్రాయాలకు స్థానాన్ని ఇస్తుంది. సరియైన అభిప్రాయం కానప్పుడు సరిచేస్తుంది. సరైన అభిప్రాయం అయినప్పుడు స్వీకరిస్తుంది. ఇక్కడ సమానత సూత్రం దళంలో ఏ విధంగా ఉంటుందో రచయిత చాలా సందర్భాల్లో గుర్తు చేస్తాడు. రాగో దళంలో చేరిన కొత్తలో కామ్రేడ్ గిరిజ పాట పాడితే ఆ పాటలో రాగోకు తన జీవితం కనబడుతుంది. ఆడదాని జీవితం పంజరంలో ఉన్న రాగో(రామచిలుక) బతుకేనని రాగోకు అర్థమవుతుంది.

ఈ నవలలో రచయిత ఆదివాసి సమాజంలో ఉండే స్త్రీల అభిప్రాయాలకు, ఇష్టాలకు పెద్దగా గౌరవం ఉండదని ఈ నవల ద్వారా మనకు తెలుపుతారు. ఈ నవలలో రచయిత ఆదివాసి మహిళల, మానసిక జీవితాన్ని,

మనోభావాలను చక్కగా చిత్రీకరిస్తాడు. అభిప్రాయాలు, ఇష్టాలు ప్రతి మనిషికి ఉంటాయి. అలాగే ప్రతి ఒక్కరికి అభిప్రాయాలు, ఇష్టాలు చెప్పుకునే అవకాశం కూడా ఉండాలంటాడు రచయిత. నిజమే వీటి వలనే మనుషుల మధ్య మానవీయ బంధాలు ఏర్పడుతాయి. పెరుగుతాయి. ఇవి ఆదివాసి సమాజంలోని మహిళలకు సరిగా లేవని రచయిత చెపుతాడు.

అలాగే దళంలో రాగో ప్రవేశించిన తర్వాత ఆమెలో జరిగే సామాజిక, మానసిక పరిణామాలను కూడా చాలా చక్కగా చిత్రీకరించాడు. మొదట తన నోటి నుండి మాటేరాని రాగోకు అనేక మంది ముందు ఉపన్యాసాలు ఇచ్చే స్థాయికి ఎదుగుతుంది. ఇది కేవలం అనుభవం, ఆచరణ, విప్లవోద్యమంతో మమేకం కావడం ద్వారానే సాధ్యమవుతుందనే విషయాన్ని ఈ నవలలో మనం గమనించవచ్చు. అలాగే అక్కడి ప్రజల సమస్యలను, ముఖ్యంగా ఆదివాసి సమాజంలో నివసిస్తున్న మహిళ సమస్యలను తన మాటల ద్వారా కండ్లకు కట్టినట్లు వివరించే స్థాయికి రాగో చేరుకుంటుంది. ఇదంతా ఎలా సాధ్యమైందని ఒక్కసారి ఆలోచిస్తే, జీవిత ఆచరణ (Practical Life)తో, సామూహిక జీవితం (Collective Life)తో సాధ్యమైందని చెప్పవచ్చు. ఆదివాసి సమాజంలో ఆదివాసి మహిళల మీద పితృస్వామ్య అణచివేత ఎట్లా ఉంటుందో రచయిత రాగో, గిరిజ, సిడో, మినుకో మాటల ద్వారా మనకు తెలియజేస్తాడు.

**3. ముగింపు**

ఈ నవల 'రాగో' విప్లవోద్యమ ప్రస్థానంలో ఎదిగిన తీరును మనకు తెలియజేస్తుంది. రాగో విప్లవోద్యమంలో నేర్చుకున్న విలువలకు కట్టుబడి జీవిస్తుంది. విప్లవం సాధారమైన మనుషుల్ని అసాధారణమైన మానవులుగా తీర్చిదిద్దుతుందని ఈ నవలలో రాగో మనకు కనిపిస్తుంది. నేడు సామూహిక జీవితాలు వ్యక్తిగత జీవితాలుగా మారిపోతున్నాయి. కాని వ్యక్తిగత జీవితం, సామూహిక జీవితంగా మారుతున్న క్రమంలోనే మానవ జీవితం విప్లవాత్మకంగా సాగుతుందని రాగో నవల తెలియజేస్తుంది.

**ఆధార గ్రంథాలు**


1. సృజన మాస పత్రిక - వరవరరావు
2. అరుణతార మాస పత్రిక - రివేరా
3. ప్రజాసాహితి మాస పత్రిక - పి.ఎస్. నాగరాజు
4. వెన్నెల కోనలు సాహిత్య విమర్శ - అల్లం రాజయ్య
5. సమాజ చలనం - మదునూరి భారతి


★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-4 | April 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/

# శ్రీకృష్ణ తులాభారం నాందీ పద్యం - ద్వ్యర్థీభావం



తాలిజన నరసింహమూర్తి
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ,
ద్రావిడ విశ్వవిద్యాలయం,
కుప్పం. ఫోన్ : 97043 40153.

డా. ఎ.కె. వేణుగోపాల రెడ్డి
ప్రొఫెసర్, తెలుగుశాఖ,
ద్రావిడ విశ్వవిద్యాలయం,
కుప్పం.



సమర్పణ (D.O.S) : 20-03-2026 ఎంపిక (D.O.A) : 28-03-2026 ప్రచురణ (D.O.P) : 01-04-2026

**వ్యాస సంగ్రహం :**

ఈ వ్యాసంలో "నాంది పద్యం" యొక్క స్వరూపం, ప్రాముఖ్యత మరియు దాని అంతర్గత భావాన్ని వివరించారు. నాటకం ప్రారంభానికి ముందు చేసే ప్రార్థనను నాంది అని అంటారు. ఇది దేవతలను స్మరించి నాటకానికి శుభారంభం కలిగించడానికి ఉపయోగపడుతుంది.

ఈ విశ్వం మొత్తం ఒక నాటకంలా ఉందని రచయిత భావించారు. ఇందులో మనుషులు పాత్రధారలు కాగా, పరమాత్మ నాటక రచయిత, దర్శకుడు, నటుడు అన్నీ ఆయనే. అంటే జగత్తులో జరిగే ప్రతిచర్య కూడా దైవ సంకల్పం ద్వారా జుగుతుందని భావం.

పరమాత్మ సర్వవ్యాపి; ఆయనలోనే జగత్తు ఉంది. మనిషి చేసే పాపపుణ్యాలు అతనికే సంబంధించినవి. కానీ వాటికి మూలం దైవం కాదు. దేవుడు మనకు ఇచ్చిన చైతన్యం (జ్ఞానం) ద్వారా మంచి-చెడును నిర్ణయించుకోవాలి.

వ్యాసంలో ఒక రాజు - పేదవాడి కథ ద్వార ఒక ముఖ్య సందేశం చెప్పబడింది; రాజు ఇచ్చిన విలువైన సంపదను అర్థం చేసుకోకుండా చిన్న లాభం కోసం వాడుకున్నాడు. దీనివల్ల మనుషులు తమలోని దైవసంపద (జ్ఞానం, చైతన్యం)ను సరిగా వినియోగించుకోవడం లేదని సూచించారు.

మనిషి తనకు వచ్చిన చైతన్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మంచిన చేస్తే పుణ్యం, చెడును చేస్తే పాపం పొందుతాడు. ఆరోగ్యం, జ్ఞానం వంటి వరాలు నిజమైన సంపద.

మనిషికి లభించిన జ్ఞానం, శక్తి, చైతన్యం అన్నీ దేవుని వరాలు. వాటిని సరిగ్గా ఉపయోగిస్తే జీవితం సార్థకం అవుతుంది. లేని పక్షంలో, మనం ఉన్న గొప్ప విలువను గుర్తించలేము.

**కీలకాశాలు :**

మంగళపూర్వక, శుభార్థక, ఆశీర్వాదం, ద్వైతభావం.

**1. ప్రవేశిక :**

నాటక ప్రారంభానికి ముందు ప్రదర్శనకు ఎటువంటి విఘ్నాలూ ఏర్పడకుండా నిర్విఘ్నంగా కొనసాగడానికి నాటక కవులు ఇష్టదేవతా ప్రార్థన చేస్తారు. దీన్నే పూర్వాంగ విధి అంటారు. ఇది క్రియారూపం, వాగ్రూపం అని రెండు రకాలు. రంగస్థలం మీద తెరలోపల చేసే పూజా కార్యక్రమాలు 'క్రియారూప'మని, పూజ తర్వాత సూత్రధారుడు చదివే ప్రార్థనా పద్యాన్ని 'వాగ్రూప'మని అంటారు. తెరలోపల నాటక ప్రదర్శనకు ముందు జరిగే ఈ కార్యక్రమాన్ని 'నాంది' అని అంటారు. చదివే ప్రార్థనా పద్యాన్ని "నాందీ పద్యం" అని అంటారు. నందీశ్వరునికి ప్రియమైనది కాబట్టి లాక్షణికులు దీన్ని 'నాంది' అన్నారు. పూర్వం నటరాజు నాట్యం చేయడానికి నందీశ్వరుడు తన మూపును రంగస్థలంగా చేశాడని, అందువల్ల నందీశ్వరునికి ప్రియమైన ఈ పూర్వరంగ విధికి నాంది అన్న పేరు సార్థకమైంది. ఇంకా "నందంతీ దేవతా ఇతి నాందీ". దేనివల్ల దేవతలు ఆనందిస్తారో అది 'నాందీ' అని భావం.

**2. విషయ వివరణ :**

ఈ నాందీ పద్యం ఎనిమిదిగాని, పంద్రెండుగాని, పద్నెనిమిదిగాని, ఇరవైరెండు పదాలు ఉండి, ఆశీర్నమస్క్రియతో కూడి స్తుతిరూపంలో ఉండాలన్న అర్థం చేతగాని, శబ్దం చేతగాని కావ్యార్థం సూచితం కావాలని లాక్షనికులు నిర్దేశించారు. ప్రస్తుతం ముత్తరాజు సుబ్బారావు కవి రచించిన 'శ్రీకృష్ణ తులాభారం' నాటకంలో ఉన్న నాందీ పద్యంలో కూడా ఈ లక్షణాలు ఉన్నాయి.

**2.1 నాందీ పద్యం ద్వ్యర్థీభావం – గూఢార్థం :**

శా॥ తానే నాటక సర్వపాత్రధరుడై తానే సభాస్తారుడై
తానే నాటక కార్యసూత్రవహుడై తానే కవిశ్రేష్ఠుడై
తానే నాటకమై నిరంతర వినోదంబందు సాత్రాజితీ
ప్రాణేశుండలరించుగాత మిము సంపద్వ్రాత సంధాతయై

ఈ నాందీపద్యం పైకి ప్రార్థనా పద్యంగానే ఉన్నప్పటికీ నాటక ఇతివృత్తాన్ని సూచించేదిగా ఉంది. ముత్తరాజు సుబ్బారావు కవి కూడా ఈ సాంప్రదాయాన్ని పాటించాడు. పరమాత్మ తత్త్వాన్ని సూచిస్తూనే ప్రధాన కథ ఏ పాత్రల గురించి ఉంటుందో వాటిని తెలియజేసేటట్లుగా కవి తన ప్రతిభ చేత ఈ నాందీ పద్యాన్ని నిర్మించాడు.

**2.2 పారమార్థిక దృక్కోణం :**

పరమాత్ముని లక్షణాలతో సర్వ వ్యాపకత్వం (ఆమ్నీ ప్రజెన్స్) ఒకటి. ఈ జగత్తు ఒక నాటకం. అందులోని మానవులు పాత్రధారులు. నిజానికి జగత్తూ తానే; అంటే నాటకమూ తానే; అందులోని పాత్రధారుడూ తానే; తానే ఆ నాటక సూత్రధారి; ఆ నాటక కార్యసూత్రాన్ని నడిపించే వాడూ తానే; కవి శ్రేష్ఠుడూ తానే; అంటే ఈ నాటక రచన చేసేవాడు కూడా పరమాత్ముడే అని భావం. ఎందువల్ల అంటే సర్వప్రాణులకు చైతన్యం ఇచ్చేవాడు. పరమాత్ముడే కాబట్టి ఈ రచన చేయగలిగే శక్తి వచ్చింది కూడా పరమాత్మునినుంచే అన్నది కవి భావన. తానే నాటకమై అన్నాడు కవి. అంటే మొత్తం ఈ విశ్వమంతా నాటకంగా ఉంది. ఈ విశ్వమే ఒక నాటకం. ఆ నాటకంలోని వివిధ పాత్రలను ఆడిస్తూ వినోదిస్తూ ఉంటాడు పరమాత్ముడు. విశ్వరూపధరుడైనటువంటి, సంపదల సమూహానికి నిలయుడైనటువంటి మహదైశ్వర్యాన్ని మానవులకు ఇస్తున్నటువంటి, సత్రాజిత్తు కూతురైన సత్యభామ ప్రాణేశుడైనటువంటి, శ్రీకృష్ణ పరమాత్ముడు మిమ్ములను (ప్రేక్షకులు) కాపాడుగాక!

తానే నాటక సర్వపాత్రధారుడై - భగవంతుడు విశ్వరూపధరుడు, ఈ మాట తిరుపతి వేంకటకవులు తమ పాండవోద్యోగం నాటకంలో ప్రయోగించారు. ఇక్కడ ఈ కవి కూడా సర్వపాత్రధరుడు (ఆమ్నీప్రజెన్స్) ఉంటుంది. ఆ కేంద్ర బిందువు నుంచి మొత్తం విశ్వాన్ని చూస్తే అది సుందరంగా కన్పిస్తుంది. విశ్వరూపధారణ కూడా అక్కడి నుంచే జరుగుతుంది. అంటే అక్కడ నుంచే సర్వవ్యాపకత్వం జరుగుతుందని తాత్పర్యం. పరమాత్ముడు నిత్యనూతనుడు, సర్వసుందరుడు, సమస్తాన్ని భరించేవాడు, అన్నింటిలోనూ తానుంటాడు, తనలో అన్నీ ఉంటాయి. అన్ని రూపాలను ధరించగలడు. కాబట్టే విశ్వరూపధరుడు అయ్యాడు. అందుకే ఇక్కడ సర్వపాత్రధరుడు అని కవి ప్రయోగించాడు. విశ్వమంతా నాటకరంగమైతే, ఆ నాటకంలో అనిన జీవులూ పాత్రలైతే, పాత్రధారుడు పరమాత్ముడు. అయితే పాత్రధారుడు పరమాత్ముడైనపుడు పాపపుణ్యాలు జీవులకు సంబంధం లేదా అంటే, జీవులకు మాత్రమే సంబంధం ఉంటుంది. పరమాత్మునికి సంబంధం లేదు. అదెట్లా అంటే పరమాత్మడు జీవులకు చైతన్యం ఇచ్చేవాడు మాత్రమే. ఆ చైతన్యాన్ని సత్కార్యాలకు ఉపయోగించుకుంటే పుణ్యం దక్కుతుంది. పాపకార్యాలకు వినియోగించు కుంటే పాపఫలం అనుభవించవలసి వస్తుంది. ఉదా : పరమాత్ముడు జ్ఞాన స్వరూపుడు (అమ్నీసైంట్) అనే లక్షణాన్ని తీసుకుంటే, మానవుని లక్షణమైన మరపు అనే అజ్ఞానాన్ని పోగొడుతుంటాడు. ఇంకో ఉదాహరణ తీసుకొన మనం పరిశీలించవచ్చు. దేవుడు శబ్దరూపుడై నాలుక అనే గురులక్షణంతో కూడుకొని నరుని లక్షణమైన మూగతనాన్ని పోగొట్టి ఇహపరవాక్కులు పలికిస్తున్నాడు. దేవుడు శ్రవణం (వినికిడి) అనే లక్షణ స్వరూపుడై చెవులు అనే గురులక్షణంతో కూడుకుని, నరుని లక్షణమైన చెవిటితనాన్ని పోగొట్టి ఇహపరవాక్కులు వినిపిస్తున్నాడు. దేవుడు దృష్టి (చూపు) స్వరూపుడై గురులక్షణమైన నేత్రాలతో కూడుకుని మానవుని లక్షణమైన గుడ్డితనాన్ని పోగొట్టి ఈ రంగుల ప్రపంచాన్ని, దాని సౌందర్యాన్ని చూపిస్తున్నాడు. అందుకే

మూగవాని పలికించే బృందావనం
గ్రుడ్డివాడు చూడగలుగు బృందావనం
కుంటివాని నడిపించే బృందావనం
అన్న పాటలోని పరమార్థం కూడా ఇదే. (రారా కృష్ణయ్యా.... దాశరథీ కృష్ణమాచార్యులు)

దేవుడు ఇచ్ఛా (కోరిక - విల్ పవర్) స్వరూపుడై గురులక్షణమై చిత్తంతో కూడుకుని, మానవుని లక్షణమైన తత్తర తల్లటాన్ని పోగొడుతున్నాడు. (ఇది చేయాలి. అది చేయాలి, అది సంపాదించాలి. అది కూడబెట్టాలి మొదలైన విధంగా పరిపరి విధాలా వ్యాకులపడి చింత జేయడమే తత్తర తల్లటం) దేవుడు శక్తిస్వరూపుడై, గురులక్షణమైన తనువుతో కూడుకొని మానవుని లక్షణమైన అధమ పంథతనాన్ని (చేతగానితనాన్ని) పోగొడుతున్నాడు. దేవుడు జీవ స్వరూపుడై గురు లక్షణమైన శవతత్త్వాన్ని పోగొట్టి దేహాన్ని లేపి ఆడిస్తున్నాడు. అందుకే జీవము నీవే కదా, బ్రోచే వాడవు నీవే కదా! అని భగవంతుణ్ణి స్తుతించే పాటలున్నాయి. తానే సభాస్తారుడై - సభలోని సభ్యులు తానే అని భావం. అంటే రంగస్థలం మీద నటించే పాత్రధరుడూ తానే. దాన్ని చూసే ప్రేక్షకుడూ తానే. తానే నాటక కార్య సూత్రవహుడై - నాటక కార్య భారాన్ని మోసేవాడు తానే. అంటే నాటక కార్య సూత్రాన్ని కదిపేవాడు తానే అని అర్థం. తానే కవి శ్రేష్ఠుడై - ఈ నాటకాన్ని రచించినటువంటి వాడూ పరమాత్ముడే. ఇక్కడ కవి శ్రేష్ఠుడని ఉంది. శ్రేష్ఠుడనే విశేషణం దేన్ని తెలుపుతుందంటే పురుషోత్తమ తత్త్వాన్ని తెలియజేస్తుంది. అందుకే గీతలో కృష్ణపరమాత్ముడు దేవసైనికులలో కుమారస్వామిని నేనే... దేవుతల్లో దేవేంద్రుణ్ణి నేనే, గురువులలో బృహస్పతిని నేనే.. అని అన్నాడు. ఆ విధంగానే కవులలో కవిశ్రేష్ఠుడు పరమాత్మడే. తానే నాటకమై - మొత్తం నాటక ఇతివృత్తం కూడా తానే. ఆ నాటకంలో కవులలో కవి శ్రేష్ఠుడు పరమాత్ముడే. తానే నాటకమై - మొత్తం నాటక ఇతివృత్తం కూడా తానే. ఆ

నాటకంలో వివిధ పాత్రలు ఉంటాయి. నిరంతర వినోదంబందు - ఆ నాటకంలోని పాత్రలతో ఆడుకుని వినోదించడం పరమాత్ముడి లీల. సంపద్వ్రాత సంధాతయై సంపదల సమూహాన్ని ఇచ్చే దాతయై - సంపదలు సమూహాలనిచ్చే దాత. సంపదల సృష్టికర్త పరమాత్ముడు. మహదైశ్వర్యాన్ని ఇచ్చేవాడు పరమాత్ముడు. ఇక్కడ ఐశ్వర్యమంటే ఏమిటంటే మానవునికి శక్తిసామర్థ్యాలు పరమాత్ముని వల్లనే సిద్ధిస్తాయి. ఒకరికి మిద్దె ఇచ్చాడు, మరొకరికి మేడ ఇచ్చాడు. మరికొందరికి అద్దాల మేడ ఇచ్చాడు, మరి నాకేమిచ్చాడని అనుకుంటారు సాధారణంగా మానవులు. ధన కనక వస్తు వాహనాదులన్నీ ఉన్నాయనుకుందాం. ఆరోగ్యం బాగా లేకపోతే అవి ఉండీ ఏమిటి లాభం! కాబట్టి నిజమైన ఐశ్వర్యం ఆరోగ్యం. కుంటివాడిగా పుట్టి ఉంటే ఏమి చేసి ఉండేవారం! అదేవిధంగా గ్రుడ్డివారై ఉంటే ఏమిచే చేసి ఉండేవారం! మూగ, చెవుడు, మందబుద్ధి మొదలైన అవిటి లక్షణాలతో ఉంటే ఏమి చేసి ఉండేవారం! అందుకని పరమాత్మున్ని సంపద్వ్రాత సంధాతగా కవి చెప్పాడు. తిరుపతి వేంకటకవులు ఈ సందర్భంగా తమ నాందీ పద్యంలో పరమాత్ముణ్ని 'ఉచ్చైశ్రీ వదాన్యు'డన్నారు. మానవుడికి అచేతనలను పోగొట్టగలిగే 'చైతన్యాలు' అనే అమోఘమైన మహత్సంపదలు ఇచ్చాడు దేవుడు. కాని మానవులు వాటిని వృథా చేసుకుంటున్నారు, తత్త్వవేత్తలు దీనికొక దృష్టాంతం చెబుతుంటారు. అందుకే 'హెల్త్ ఈజ్ వెల్త్' అన్నారు. ఈ విధంగా పరమాత్ముడు చైతన్యములనే సర్వసంపదలనూ మానవుడి సొంతం చేశాడు. అందుకే భగవంతుడు నిజంగా సంపద్వ్రాత సంధాతయే. సాత్రాజితీ ప్రాణేశుండు - సత్యభామా వల్లభుడైన శ్రీకృష్ణపరమాత్ముడు మిము - మిమ్మిల్ని అంటే ప్రేక్షకులను - సభాసదులను - ప్రజలను అలరించుగాత - కాపాడుగాక!

ఒకరాజు తన సైనికులతో పాటుగా అడవికి వేటకు బయలుదేరాడు. ప్రొద్దుగూకే వరకు అడవిలో తిరుగుతూనే ఉన్నాడు. ప్రొద్దుగ్రుంకిన తర్వాత మసక చీకటిలో సైనికులెటు పోయారో కనబడలేదు. తన రాజనగరానికి ఎటు వెళ్లాలో కూడా దిక్కు తోచలేదు. ఎటువైపు పోతే తన రాజధాని వస్తుందో కూడి దిక్కులు గుర్తుపట్టలేకపోయాడన్నమాట. ఏమైతేనేం దాహంతో మూలుగుతూనే అలాగే ఒదిగి పడుకున్నాడు. ఇంతలో ఒకడు కట్టెలు కొట్టి, బొగ్గులు చేసి అమ్ముకునేవాడు రాజు. వెంటనే వీడు తన గుడిసెకు పోయి నీళ్లు తెచ్చి తాగించాడు. అతను రాజును ఆ రాత్రికి తన గుడిసెకు తీసుకుపోయి తనకేదో ఉన్న బోజనాన్నే పెట్టి వాడి దగ్గర ఉన్న ఈత చాపను పరచి "మీరు నిద్రించండి, ఉదయం లేచి, మీ నగరానికి మీరు వెళ్లవచ్చులే" అన్నాడు. రాజు ఆ రాత్రికి చేసేది లేక పడుకున్నాడు. ఉదయం లేచాడు. అయ్యా బొగ్గుల వ్యాపారీ! నీ ఋణం తీర్చుకోలేను. నేను ఈ రాజ్యానికి మహారాజును. నేనొక గంధపువనాన్ని నీకు దానం చేస్తా"నని నగరానికి తీసుకువెళ్లి, మంత్రులతో మాట్లాడి గంధపు వనం ఇతనికి దానం ఇచ్చాడు. ఇతనిని గంధపు వనానికి తీసుకువెళ్లి చూపించండి. ఇకనుంచి ఇతను ఆ గంధపు వనంలో నివసిస్తాడని రాజు సైనికులతో అన్నాడు. వారు రాజాజ్ఞ ప్రకారం గంధపువనం ఉండేచోట చూపించి తిరిగి వచ్చారు.

ఇలా కొంతకాలం గడిచింది. కొన్నాళ్లకు రాజుకు 'నేను గంధపువనం ఇప్పించాను కదా! గంధపు చెక్కలను అమ్ముకొని, మంచి ధనవంతుడే అయిపోయి సుఖంగా ఉండి ఉంటాడు కదా' అని మనసులో తలచుకొని ఉత్సకతను ఆపుకోలేక ఎలా ఉన్నాడో చూసివద్దామని గుర్రం వేసుకొని వనానికి బయలుదేరాడు. అక్కడికి పోయి చూస్తే ఏముంది! మొత్తం గంధపు చెట్లన్నీ అయిపోయాయి. ఇక కొన్ని మాత్రమే మిగిలి ఉన్నాయి. పదిశాతమో, పదిహేను శాతమో ఉన్నాయి అంతే. ఇతను ఎక్కడ ఉన్నాడా అని రాజు చూశాడు. దూరాన పూరిపాక ఒకటి కనిపించింది. అక్కడక్కడ కాల్చిన బొగ్గులు కనిపిస్తున్నాయి. బొగ్గులు కమరువాసన ముక్కుపుటాలను సోకుతోంది. ఈ దశలో రాజు ఆ పూరిపాక దగ్గరికి పోయి చూస్తే అప్పుడు వీడు ఎలా ఉన్నాడో ఇప్పుడు కూడా అదే స్థితిలోనే ఉన్నాడు. చూస్తుంటే వీడు ధనికుడు అయినట్లుగా కనిపించలేదేమిటి అనుకుంటూ రాజు తలపంకించి "ఏమయ్యా వ్యాపారీ! నేను నీకిచ్చిన గంధపు చెట్లవల్ల లాభం రాలేదా! మరీ ఇంత దీనస్థితిలో ఉన్నావే" నేను నీకు ఉపకారబుద్ధితో

నా కృతజ్ఞత వెల్లడించుకోవడానికి ఈ గంధపుచెట్లు ఇచ్చాను. వీటిని అమ్మలేదా నీవు” అన్నాడు. “అమ్మాను మహారాజా! పరవాలేదు. జీవనానికి సరిపడేటట్లుగా ఆదాయం వస్తున్నది” అని సమాధానమిచ్చాడతను. ‘అవునయ్యా! ఎలా అమ్ముతున్నావు? అన్నాడు రాజు. ఏం లేదు రాజా! చెట్లను కొట్టి బొగ్గులు చేసి అమ్ముతున్నాను అన్నాడు వీడు. రాజుకు పరిస్థితి అర్థమైంది. ‘అరే నేన్చిన విలువైన గంధపు చెట్లను నరికి, వీడు బొగ్గులు చేసి వృథా చేశాడు కదా’ అని రాజు బాధపడి తిరిగి వాడితో ఏమయ్యా ఈ గంధపు కొమ్మను తీసుకొని ఇక్కడికి దగ్గరలోని ఊళ్ళోకి పోయి సెట్టి దగ్గర దీన్ని ఇచ్చి ఎంత ఇస్తావు?” అని అడుగు. అయితే అది వాడికివ్వద్దు. మరొక్క చోటికి పో, అక్కడ కూడా ధర కనుక్కో. కాని ఇవ్వవద్దు. ఇలా నాలుగు చోట్ల అడిగి, అమ్మి తిరిగి ఇక్కడికి రా పో’ అన్నాడు.

వాడు ఆ విధంగానే ఊళ్లోకి వెళ్లి, సెట్టి దగ్గర, సెట్టీ ! దీనిని (గంధపు కొమ్మను) తీసుకొని ఎంత ఇస్తా”వన్నాడు. ఒక నూరు రూపాయలు ఇస్తా”నన్నాడు సెట్టి. నేనివ్వనని దాన్ని వాసపసు తీసుకొని ఇంకో సెట్టి దగ్గరకు పోయాడు. ..వాడు ‘రెండు వందలు ఇస్తా’నన్నాడు. మూడవ వ్యక్తి దగ్గరికిపోయాడు. వాడు నాలుగువందల రూపాయలు ఇస్తానన్నాడు. మళ్లీ నాల్గవ వ్యక్తి దగ్గరికి వెళ్లాడు. అతను ‘ఎనిమిది వందల రూపాయలనిస్తా’నన్నాడు. నాల్గవ వాడికి దానినమ్మి రాజు ఉండే తన గుడిసె దగ్గరికి బయలుదేరాడు. దాంతో మిక్కిలి చింతించాడు. ‘అయ్యో! అన్యాయంగా నేను గంధపువనంలో ఉండే చెట్టన్నింటిని నరికి బొగ్గులు చేసి అగ్గవగా (చౌకగా) అమ్ముకున్నాను కదా’ అని వాపోతూ రాజు దగ్గరికి చేరుకున్నాడు. జరిగిన విషయం చెప్పాడు. అయితే అప్పటికే దాని విలువ తెలియక వాడు బొగ్గులు చేసి అమ్ముకున్నాడు. అలా కాకుండా గంధపు చెక్కలను బొగ్గు చేయకుండా అమ్ముకొని ఉంటే ఎంతో అధికరమైన ధనం నాకు చేకూరి ఉండేది కదా’ అని బొగ్గులు చేసి అమ్మిన వాడి బాధ అంతాయింతా కాదు. ఎందుకంటే విలువైన సంపదను అగ్గవగా మూడు బొట్లకు అమ్ముకున్నాడు.

ఈ దృష్టాంతం ఏం చెబుతుందంటే పై చూపిన దైవ ప్రకాశములనే (చైతన్యములు అనే) విలువైన సంపదను భగవంతుడు మానవులకిచ్చాడు. అందువల్ల భగవంతుడు ఉచ్చైశ్రీ వదాన్యుడయ్యాడు. పై దృష్టాంతంలో రాజు బగవంతుడున్నట్లు గంధపు చెక్కలు బొగ్గులు చేసి అమ్మేవాడు నరుడున్నట్లు, గంధపుచెక్కలు విలువైన దైవ చైతన్యములనే సంపద ఉన్నట్లుగా అర్థం చేసుకోవాలి. చూపు అనే లక్షణమివ్వకుండా గ్రుడ్డితనమిచ్చి ఉంటే మనేం చేసి ఉండేవారం! వినేశక్తి లేకుండా చెవిటితనం ఇచ్చి ఉంటే ఏం చేసి ఉండేవారం! కుంటితనం ఇచ్చి ఉంటే ఏం చేసి ఉండేవారం! మూగతనాన్ని ఇచ్చి ఉంటే ఏమి చేసి ఉండేవారం! ద్రవ్యం (డబ్బు) ఉండి కూడా ఆరోగ్యం లేకండా చేసి ఉంటే ఏమి చేసి ఉండేవారం! భోజనం తృప్తిగా ఆరగించడానికి యోగ్యత ఉండేది కాదు. తృప్తిగా భోజనానికి నోచుకోని జీవితం ఎంత దుర్భరంగా ఉంటుంది! డబ్బు కడుక్కు తాగుతావా! ఈ విధంగా పరమాత్ముడు చైతన్యములనే సర్వ సంపదలను మానవుడి సొంతం చేశాడు.

అందుకే ‘హెల్త్ ఈజ్ వెల్త్’ అన్నారు. ఈ విధంగా పరమాత్ముడు చైతన్యములనే సర్వసంపదలనూ మానవుడి సొంతం చేశాడు. అందుకే భగవంతుడు నిజంగా సంపద్వ్రాత సంధాతయే. సాత్రాజితీ ప్రాణేశుండు - సత్యభామా వల్లభుడైన శ్రీకృష్ణపరమాత్ముడు మిము - మిమ్మల్ని అంటే ప్రేక్షకులను - సభాసదులను - ప్రజలను అలరించుగాత - కాపాడు గాక!

**2.3 నాటక దృక్కోణం :**

తానే శ్రీకృష్ణపరమాత్ముడు నాటకసర్వపాత్రధరుడై - నాటకంలోని సర్వపాత్రలలోనూ తాను ప్రవేశించి - అంటే అన్ని పాత్రలను తానే ధరించి తానే నాటక కార్యసూత్రవహుడై స్వయంగా శ్రీకృష్ణుడే ఈ నాటకానికి సూత్రధారుడై - నారదుడు నిమిత్తమాత్రుడై ఆంతరంగికంగా శ్రీకృష్ణుని అనుమతితోనే సత్యభామకు బుద్ధి చెప్పాలన్న భావంతో ఈ

కథను నడిపించాడు. తానే కవిశ్రేష్ఠుడై - శ్రీకృష్ణుడే అన్ని పాత్రలలో దూరి మాట్లాడాడు. అన్ని పాత్రల మాటలూ తాను రచించాడని భావం. కవి రచించిన మాటలను పాత్రధారులు రంగస్థలం మీద పలుకుతారు. ఆ విధంగా మిగిలిన పాత్రల మాటలను శ్రీకృష్ణుడు పలికించాడని భావం. తానే నాటకమై - శ్రీకృష్ణుడే స్వయంగా నాటకమయ్యాడు. పారమార్థికంగా జగన్నాటకం. ఇక్కడ శ్రీకృష్ణుడు 'శ్రీకృష్ణతులాభార'మనే నాటకమయ్యాడని అర్థం. నిరంతర వినోదంబందు - ఏ ఉద్దేశంతో ఈ నాటకాన్ని ఆడించడం ద్వారా సత్యభామకు పరిపూర్ణజ్ఞానం వస్తుందో ఆ నాటకాన్ని ఆడించేటప్పుడు, ఆడించకమునుపు, ఆడిన తర్వాత ఈ విధంగా నిరంతరమూ ఒక విధమైన అనుభూతిని చెందుతూ, వినోదిస్తూ సాత్రాజితీ ప్రాణేశుండు - సత్రాజిత్తు కుమార్తె అయిన సత్యభామ ప్రాణపతి అయిన శ్రీకృష్ణుడు. సత్యభామా వల్లభుడని అనడం ద్వారా ప్రధాన ఇతివృత్తం. సత్యభామ చుట్టూ జరుగుతుందని సూచించినట్లయింది.

నాందీ పద్యంలోని భావం పూర్తిగా ఇతివృత్తాన్ని చెప్పేదిగానే ఉంటుంది. "తానే నాటక సర్వపాత్రధారుడై, తానే సభాస్తారుడై, తానే నాటక కార్యసూత్రవహుడై, తానే కవిశ్రేష్ఠుడై, తానే నాటకమై నిరంతర వినోదంబందు" అని ప్రార్థనా పద్యంలో ఉంది. ఇదే విషయాన్ని కృష్ణుడు నారదునితో అంతా తలవల్లనే జరిగినదని, జరుగుతున్నదని, జరుగబోతుందని చెప్పాడు. దీన్ని తృతీయాంకం ప్రథమరంగంలో గమనించవచ్చు.

**కృష్ణుడు** : నారదా ! నీ భక్తికెంతయు సంతసించితిని. నీ మనోభీప్సితంబు గనుగొంటి. అది నేడే యీడేరును. సత్యప్రేమను భక్తిగా మార్పనెంచి నేనే దేనినంతయు పన్ని నిన్ను కారణమాత్రునిగా నొనర్చితి. శచీదేవి కసంతుష్టి గల్పించినది నేను. నీ పశ్చాత్తాపబుద్ధిని పరోపకారచింతను జేకూర్చినది నేను. రుక్మిణికి పుట్టినదినమని నన్నాహ్వానింప ప్రేరేపించినది నేన. సత్య పుణ్యకవ్రతాచరణాసక్తి సమకూర్చినది నేన. నేడు సత్య అవిద్యాధ్వంసన మొనర్చి భక్తురాలిని జేయునది నేన. ఇదంతయు కావశ్యకమయ్యె (తృ. అం.ప్ర. రం)

### 3. ఉపసంహారం :

పారిజాతం సత్యాశ్రీకృష్ణులు భూలోకానికి కొనిపోవడంతో శచీదేవికి అసంతుష్టి ఏర్పరచినది శ్రీకృష్ణుడు. సత్యకు శ్రీకృష్ణునిపై అపారమైన ప్రేమ ఉంది. దాన్ని భక్తిగా మార్చడానికి నారదుణ్ణి నిమిత్తమాత్రునిగా జేసినది తానే (కృష్ణుడే). నారదుని పరోపకారచింతను కలుగజేసిని తానే. రుక్మిణికి పుట్టినదినమని తననాహ్వానించేటట్లు ప్రేరేపిచినది తానే. సత్యాదేవికి పుణ్యకవ్రతం చేయాలనే ఆసక్తి పుట్టించింది తానే. ఇప్పుడు సత్యాదేవి అవిద్యను ధ్వంసం చేసి, విద్య (జ్ఞానం) వచ్చేట్టు చేసి భక్తురాలిగా మార్చబోయేది తానే. నాటక సంభారానికి కావలసినట్లుగా మిగిలిన పాత్రలు నిమిత్తమాత్రంగా కృష్ణునికి కావలసి వచ్చింది. ఆ విషయమే నారదునికి కృష్ణుడు చెప్పాడు. ఇలా నాందీ పద్యంలోని భావాన్ని నాటక దృక్కోణంతో చూసినప్పుడు ఇతివృత్తానికి తాకేట్టుగా సమన్వయం పొందుతోంది.

### ఉపయుక్త రచనలు :



1. ఆదవాని హనుమంతప్ప : 'మహాప్రసాదం', కుమారభారతీ దర్శనం (1993), కార్తికేయ పబ్లికేషన్స్, అనంతపురం, పు. 2-3.
2. ఆదవాని హనుమంతప్ప & కిష్టప్ప : 'పాండవోద్యోగ నాందీ పద్యం - ద్వ్యర్థిభావం - గూఢార్థం' స్రవంతి (ఏప్రి. 1999) పు. 16-17.


★★★

భావవీణ
April 2026

Journal of Arts, Literary, Culture & Language Study

Reffered Journal & Peer Reviewed Journals
ISSN No. 2456-4702 | RNI No. APTEL/2003/12253
Web : www.bhavaveena.com




Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002.
Andhra Pradesh, Cell : 7386529274, 7989781963, Web : www.bhavaveena.com,
E-mail : parisodhanatelugu@gmail.com, Printed at : GLS Enterprises,
Guntur - 522 002. Ph. 9494 660 509.